# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, డిసెంబరు 19, 2005

12 వ శా. స. V స. వాల్యూం -- IX నంబరు --6

శక సంవత్సరము - 1927, అగ్రహాయణం - 28

## MONDAY, THE 19th DECEMBER, 2005

### 12 L.A. V S. VOL-- IX No. - 6

28 **- Agrahayan , 1927 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీమతి కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. అశోక్‌రావు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**
**( ఐదవ సమావేశము : పన్నెండవరోజు )**
**సోమవారము, డిసెంబరు 19, 2005**
**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము –2)

5. ప్రభుత్వ బిల్లులు

    1. 2005, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ఆర్థిక జోన్ల బిల్లు (ప్రతిపాదించబడినది)

    2. 2005,ఎన్.టి.ఆర్.ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు (2005/ఎల్.ఏ.బిల్లు నెం.49)(ఆమోదించబడినది)

    3. 2005, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ, క్రమబద్ధీకరణ)(సవరణ)బిల్లు (2005/ఎల్.ఏ.బిల్లు నెం.50 )(ఆమోదించబడినది)

    4. 2005, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక బాధ్యత, బడ్జెట్ నిర్వహణ (సవరణ) బిల్లు(ప్రతిపాదించబడినది)

6. ప్రకటన

7. వివరణ

    ఆరోగ్య రంగంలో సంస్కరణలపై ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె.రోశయ్యగారి వివరణ

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: The following Adjournment Motions have been received today.

1. Adjournment Motion given notice of by Dr. N.Janardhan Reddy garu and others regarding indiscriminate lathi charge by the police on B.C. students at Vizayanagaram Collectorate is disallowed.

2. Adjournment Motion given notice of by Dr. . Vijaya Rama Rao garu and others regarding action to be taken by the Government, against the persons evading crores of rupees of commercial taxes – is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding agitation among the poor B.C. students for non-payment of scholarships is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding evading of crores of rupees of sales tax by the dealers of hero-honda in Krishna, Prakasam and Guntur districts is disallowed.

5. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy garu regarding inaction of the Government in re-opening the closed industries and providing employment to the lakhs of industrial workers in the State is disallowed.

6. Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu, Sri P. Shashidhar Reddy, Sri L. Raja Rao and Smt. D.K.Aruna regarding action to be taken by the Government against the persons evading crores of rupees of commercial taxes in the state is disallowed.

As the today's agenda is quite heavy, I request all the Members to kindly cooperate with the Chair. Now, let us go to the Question Hour.

డా.జి .విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): సార్, ఎవేజన్ అఫ్ టాక్స్‌కి సంబంధించి ....

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): చాలా దారుణంగా ఉంది సార్.

డా.జి. విజయరామా రావు: పన్నుల ఎగవేత సార్.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): ఆ డబ్బు తీసుకొని పేదవారికి ఇవ్వమంటున్నాము సార్.

Mr. SPEAKER: You please come under different rule, I will definitely examine it.

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్‌కి చెందినసభ్యులు " ***Naidu in Family Scam*** " అనే ప్లకార్డును ప్రదర్శించసాగారు)

మిస్టర్ స్పీకర్: అందరూ కూర్చోండి.

("బడాబాబులు ప్రభుత్వానికి ఆటోమొబైల్స్‌లో కోట్లు ఎగవేస్తుంటే పట్టించుకోరే? '' , '' బి.సి. విద్యార్థుల ఉపకార వేతనాలను వెంటనే చెల్లించాలి", " పన్నుల ఎగవేసిన వెంకయ్య నాయుడి బంధువులపై చర్యలు చేపట్టాలి " , " స్కాలర్‌షిప్స్ అడిగిన బి.సి విద్యార్థుల పై పోలీస్ లాఠీఛార్జ్‌ని ఖండించాలి " అనే ప్లకార్డులు వివిధ పక్షాలకు చెందిన శాసనసభ్యులు ప్రదర్శించసాగారు)

MR. SPEAKER: The matter is very important. Adjournrment Motions have been dis-allowed అని చెప్పాను కదా.

(ఇంటరప్షన్స్)

ఈ రోజు అజెండా చాలా హెవీగా ఉంది. Unless, you co-operate with the Chair, it is very difficult ......

(ఇంటరప్షన్స్)

డా. జి.విజయరామా రావు గారు! మీరు నాకు నోటీసు ఇవ్వండి. వెంకట్‌రెడ్డి గారు! మీరు కూడా!

(ఇంటరప్షన్స్)

మీరు డిఫరెంట్ రూల్‌లో రండి. నోముల నర్సింహయ్య గారు, అచ్చంనాయుడు గారు , కిషన్ రెడ్డి గారు మీరు కూడా వేరే రూపంలో రండి. ఈరోజు ఆల్‌మోస్ట్ 6 అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వచ్చాయి. అందులో మూడు డిఫరెంట్‌గా ఉన్నాయి. You come under a different rule, I will examine that. We will take up the Question Hour.

శ్రీ నోముల నర్సింహయ్య: స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెం. 4119.......

(ఇంటరప్షన్స్)

ఈరోజు అజెండా హెవీగా ఉంది. అజెండా చాలా ఉంది. Please cooperate with the Chair.

శ్రీమతి పడాల అరుణ (గజపతినగరం): సార్, ఇది అన్యాయం.

MR. SPEAKER: You come under a different form. ......

డా.జి. విజయరామారావు: ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా?

శ్రీ నోముల నర్సింహయ్య: మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

డా.జి.విజయరామారావు: కోట్లాది రూపాయలు ఎగవేసి విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉంది.

MR. SPEAKER: You come under a different rule.

శ్రీ నోముల నర్సింహయ్య: స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

MR. SPEAKER: Let me go on to the ...... క్వశ్చన్ అవర్ అయిన తరువాత మిమ్మల్ని పిలుస్తాను. Other Members could also meet me.

శ్రీ నోముల నర్సింహయ్య: ముప్పై కోట్లు సార్! వట్టిగా వెళ్లిపోయాయి.

శ్రీమతి పడాల అరుణ: సార్ ఏంటి ఇది?

MR. SPEAKER: Aruna garu, the issue is very important. I am not disputing it.

The matter is important.

(INTERRUPTIONS)

This is not the way. ఈరోజు 3 డిఫరెంట్ ఇష్యూస్ వచ్చాయి. Under Adjournment Motions I cannot take-up the issues for discussion.

(INTERRUPTIONS)

ఉ.8.40

మీరు లేవనెత్తిన అంశం చాలా ఇంపార్టెంట్. మీరు నోటీసు ఇవ్వండి. ఐ విల్ ఎగ్జామిన్ ఇట్. ఆరు అడ్జర్న్‌మెంట్ మోషన్సు వచ్చాయి. All of them have been disallowed. After Question Hour, you please meet me in my chambers, I will find a way out.

/అంతరాయం/

శ్రీ పి. శశిధర రెడ్డి (మెదక్): ఈ రాష్ట్ర ఖజానాకు రావలసిన ఆదాయాన్ని ఎగవేస్తున్నారు.

MR.SPEAKER: After Question Hour, you please meet me in my chambers, I will find a way out.

/తెలుగుదేశం సభ్యులు వెల్ వద్దకు వచ్చి అంతరాయం కలిగించసాగారు./

ఈ రోజు ఆరు అడ్జర్న్‌మెంట్ మోషన్సు వచ్చాయి. మూడు సబ్జక్టులున్నాయి. అయామ్‌నాట్ డిస్ప్యూటింగ్ that, but as the today's agenda is very heavy, under what rule they can be taken-up, will be examined, if you can come and meet me in my chambers.
ఇప్పటికే పది నిమిషాలు అయింది.

శ్రీ కె. అచ్చన్నాయుడు: ఇది చాలా ఇంపార్టెంట్ సార్.

శ్రీమతి పడాల అరుణ: అధ్యక్షా............

(Interruptions)

MR.SPEAKER: After Question Hour, you please meet me in my chambers, I will find a way out.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) : ప్రభుత్వానికి ఆదాయం వచ్చే దాని గురించి చెబుతున్నాము.

MR.SPEAKER: I request you to please resume your seats. క్వశ్చన్ అవర్ అయిన తరువాత ఏ రూల్ క్రింద టేకప్ చేయాలో I will decide. Please cooperate with the Chair.

(Interruptions)

The House is adjourned for ten minutes.

(The House then adjourned at 8.44 a.m. for ten minutes)

(సభ తిరిగి 8.56 నిముషములకు ప్రారంభం అయ్యింది)
(గౌరవసభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

(ఈ సందర్భంగా తెలుగుదేశం, సి.పి.ఐ, సి.పి.ఐ (యం), టి.ఆర్.ఎస్‌కి చెందిన శాసనసభ్యులు తమ తమ సీట్లలో నిలబడి తమ తమ వాయిదాతీర్మానాలకు సంబంధించి స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరారు)

మిస్టర్ స్పీకర్: అందరూ కూర్చోండి.

శ్రీ కె. కళావెంకట్రావు (ఉణుకూరు): సార్, జి.ఒ.నెం.17ని విత్‌డ్రా చేసుకోమనండి.

మిస్టర్ స్పీకర్: దయాకర్ రావు గారు ! కూర్చోండి.

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట): మైక్ ఇవ్వండి సార్.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, విజయనగరం జిల్లాలో జరిగిన సంఘటన గురించి సభ్యుల ఆందోళన అర్థం చేసుకున్నాను. దానికి సంబంధించి అవసరమైన స్టేట్‌మెంట్ ఇస్తాము.

(Interruptions)

MR. SPEAKER: The Government has stated that it would give a statement.

Now. Question No. 4119

(INTERRUPTIONS)

శ్రీ చాడా వెంకట రెడ్డి: సార్, 22 వేల కోట్ల రూపాయలు సేల్స్ టాక్స్ కట్టారు. దానికి సంబంధించి కూడా స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

డా.జి. విజయరామా రావు: సార్, పన్ను ఎగవేసి రాష్ట్రం నుండి, దేశం నుండి పారిపోయే ప్రమాదం ఉంది. వారిని తక్షణమే చట్టప్రకారం అదుపులోకితీసుకోవలసిన అవసరం ఉంది. ఇంతకు ముంది మంత్రిగారు స్టేట్‌మెంట్ ఏ విధంగా ఇచ్చారో, ఇప్పుడు కూడా అదే విధంగా ముందుకు రావాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి: సార్, కోట్లాది రూపాయల పన్నుల ఎగవేతకు సంబంధించిన అంశం సార్.

MR. SPEAKER: You give me a notice under different Rule. I will examine it.

శ్రీ చాడా వెంకటరెడ్డి: దీనికి సంబంధించి కూడా ............

మిస్టర్ స్పీకర్: మీరు నాకు నోటీసు ఇవ్వండి. Please take your seats. Now, Question No. ...........

శ్రీ చాడా వెంకటరెడ్డి: సార్, దీని మీద కూడా స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

MR. SPEAKER: Unless, you co-operate with the Chair, it will be difficult to complete the listed agenda. దీని మీద you give me a notice. మీకు ఆ ప్రివిలేజ్ ఉంది. Under a different Rule if you can come, I will examine.

డా.జి.విజయరామా రావు: సార్, ఓన్లీ 2 డేస్ మాత్రమే ఉంది.

MR. SPEAKER: Unless you co-operate how can I complete the agenda.

డా.జి.విజయరామా రావు: సార్, అందుకొరకే ..........

MR. SPEAKER: No, this is not done .............

శ్రీ చాడా వెంకట రెడ్డి: సార్, దీని మీద కూడా స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. అసలు ప్రభుత్వానికి పట్టింపు ఉందా, లేదా? ఇది అన్యాయం.

MR. SPEAKER: Let us go on to the Question Hour.

శ్రీ చాడా వెంకట రెడ్డి: దీని మీద కూడా స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

ఉ.9.00

శ్రీ చాడా వెంకట రెడ్డి : ఇది అన్యాయం, సభా సాంప్రదాయాలకు న్యాయం కాదు. ఈరోజున 22 కోట్ల రూ.ల పన్ను ఎగవేతకు సంబంధించి మేము అడిగాము. దానిపైన ప్రభుత్వ స్పందన ఏమిటో చెప్పమనండి

MR.SPEAKER: I am not disputing that. I request you to kindly meet me in my chambers after the Question Hour, so that I will find a way out as to how to take-up your issues for discussion.

శ్రీ చాడా వెంకట రెడ్డి : డిఫరెంటు రూల్ ఏముంది? అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.

MR.SPEAKER: When the Adjournment Motions are disallowed, you have the other options to avail under different rules. You please come under different rule.

శ్రీ చాడా వెంకట రెడ్డి : గవర్నమెంట్‌కు ఆదాయం వచ్చేది చెపుతున్నాము. కళ్లు తెరిచి చూడమంటున్నాము. గవర్నమెంట్ నుండి స్పందన రావలసిన అవసరం ఉంది.

డా.జి. విజయ రామారావు : కోట్లాది రూపాయలను ఎగవేసే ప్రయత్నంలో వ్యక్తులు దేశాన్ని విడిచి పారిపోయే ప్రయత్నంలో ఉన్నారు.

MR.SPEAKER: I am not disputing that. I request you to kindly meet me in my chambers after the Question Hour, so that I will find a way out as to how to take-up your issues for discussion.

డా. విజయ రామారావు : ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. దేశాన్ని విడిచి పారిపోయే ప్రయత్నంలో ఉన్నారు. ఇది ప్రభుత్వ ఖజానాకు రావలసిన కోట్లాది రూపాయల సమస్య సార్.

శ్రీ చాడా వెంకట రెడ్డి : సి.ఐ.డి.తో ఎంక్వయిరీ జరిపించమనండి.....

మిస్టర్ స్పీకర్ : విజయరామారావుగారూ, వెంకటరెడ్డిగారూ let us not waste our time.

శ్రీ చాడా వెంకట రెడ్డి : స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. మేము చెప్పిన విషయం వాస్తవమా కాదా చెప్పమనండి.

MR.SPEAKER: If you can meet me in my chambers after the Question Hour, I will find a way out.

శ్రీ చాడా వెంకట రెడ్డి : డిఫరెంట్ రూల్ ఏముంది? ఇంతకు ముందే మీరు ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద మీ ఆధ్వర్యంలో స్టేట్‌మెంట్ ఇప్పించేందుకు ఒప్పించారు. మాకు కూడా ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి. ఇది ప్రభుత్వానికి ఆదాయం వచ్చే సమస్య.

డా.జి. విజయరామారావు : స్కాలర్‌షిప్పుల విషయమై ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ అంశం పట్ల కూడా ప్రభుత్వం సానుకూలంగా ఎందుకు స్పందించదు? ఇది ప్రభుత్వానికి ఆదాయం వచ్చే సమస్య.

MR.SPEAKER: Please cooperate with the Chair. The matters raised by all of you are of utmost important, I am not disputing, but the question is as to how take them for and when to take them up for discussion on the Floor of the House.

డా. జి. విజయరామారావు : దేశాన్ని విడిచిపోయే ప్రయత్నంలో ఉన్నారు సార్.

శ్రీ చాడా వెంకట రెడ్డి : కోట్లాది రూపాయల పన్ను ఎగవేస్తున్నారు. అధికారులు ఏమి చేస్తున్నారు? ప్రభుత్వ స్పందన లేదు. చాలా అన్యాయంగా ఉంది సార్. దీని మీద ప్రభుత్వంతో స్టేట్‌మెంట్ ఇప్పించండి.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, మినిస్టర్‌గారిని పిలవండి.

MR.SPEAKER: I am not disputing that. I request you to kindly meet me in my chambers after the Question Hour, so that I will find a way out as to how to take-up your issues for discussion.

డా.జి. విజయరామారావు : ఒక వాయిదా తీర్మానం మీద స్టేట్‌మెంట్ ఇప్పించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. దీని మీద కూడా ఇవ్వమనండి.

MR.SPEAKER: You cannot demand the Chair to react for everything as I have got my own limitations.

శ్రీ చాడా వెంకట రెడ్డి : ఇప్పటికే ఒక దాని మీద స్టేట్‌మెంట్ ఇస్తామని ప్రభుత్వం ముందుకు వచ్చింది. దీని మీద ఎందుకు ఇవ్వరు? గవర్నమెంట్‌కు ఆదాయం అవసరం లేదా? 22 కోట్ల రూ.ల పన్ను ఎగవేతకు సంబంధించినది. దీని మీద సిఐడి ద్వారా ఎంక్వయిరీ చేయిస్తారా లేదా?

MR.SPEAKER: I will examine and find a way out , if you can meet me in my chambers after the Question Hour. . ఇప్పుడు చర్చ ఈ విధంగా జరుగుతూ పోతే సమస్యకు పరిష్కారం దొరకదు.

డా.జి. విజయరామారావు : ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల గండి పడుతున్న సందర్భంగా దానికి సంబంధించిన వ్యక్తులు దేశాన్ని విడిచిపోయే ప్రయత్నంలో ఉన్న సందర్భంగా ప్రభుత్వం ఎందుకు శ్రద్ధ వహించడం లేదు?

MR.SPEAKER: Let us not waste the time of the House. Already more than half an hour time is lost. Please cooperate with the Chair.

(టిఆర్ఎస్, సిపిఐ పార్టీలకు చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు )

MR.SPEAKER: Please resume your seats. During Tea Break, you meet me, I will find a way out.

శ్రీ చాడా వెంకట రెడ్డి : మినిస్టర్‌గారిని మీ ఛాంబర్స్‌కు పిలవండి, మాట్లాడుదాము.

MR.SPEAKER: You meet me after Question Hour, I will examine the issue and find a way out.

శ్రీ చాడా వెంకట రెడ్డి : ఎగ్జామిన్ కాదు సార్, పిలుస్తాం అని చెప్పండి . అవసరం లేదు సార్, కమర్షియల్ ట్యాక్సెస్ మినిస్టర్‌గారిని మీ ఛాంబర్స్‌కు పిలవండి.

మిస్టర్ స్పీకర్ : అవునండీ, పిలిచి పరిష్కారం కనుగొందాము. I cannot find a way out now itself, as the Chair has got its own limitations.

(అంతరాయం )

we have already lost more than half an hour time విజయరామారా వుగారూ, ఇప్పటికే 35 నిమిషాలైపోయింది.

శ్రీ చాడా వెంకట రెడ్డి : మినిస్టర్‌గారిని మీ ఛాంబర్స్‌కు పిలవండి.

మిస్టర్ స్పీకర్ : ఏ విధంగా చర్చకు తీసుకోవాలో మీతో మాట్లాడి, I will decide.

శ్రీ చాడా వెంకట రెడ్డి : మినిస్టర్లను మీ ఛాంబర్స్‌కు పిలిచి మాట్లాడిన సందర్భాలు గతంలో అనేకం ఉన్నాయి.

(వాణిజ్యపన్నుల ఎగవేతదార్ల పేర్లను బయట పెట్టాలి అని వ్రాసి ఉన్న ప్లకార్డులను టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గౌ.సభ్యులు ప్రదర్శించసాగారు )

డా. జి. విజయరామారావు : ఇంతకు ముందు ఒక వాయిదా తీర్మానం మీద స్టేట్‌మెంట్ ఇస్తామని ప్రభుత్వం స్పందించగల్గింది. దీని మీద ఎందుకు స్పందించదు?

మిస్టర్ స్పీకర్ : మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను ఏ విధంగా చర్చకు తీసుకోవాలి, ఏ రూల్ పర్మిట్ చేస్తుంది అనే ఇష్యూలను ఇక్కడ మనం చర్చించడానికి వీలు కాదు. అందుకే చెపుతున్నాను you please meet me in my chambers after the Question Hour is over.

(అంతరాయం కొనసాగింపు)

I will find a way out after the Question Hour is over, if you can meet me in my chambers. ఈరోజు అంతా మీ ఎజెండానే ఉంది.

శ్రీ చాడా వెంకట రెడ్డి : వే అవుట్ కాదు సార్, మీరు మినిస్టర్‌గారిని పిలవండి. మేము మాట్లాడుతాము. గతంలో అనేక సందర్భాల్లో పిలిచారు. ఈ సభలోనే పిలిచారు. గవర్నమెంట్ నుండి స్పందన లేకపోతే మీ ఛాంబర్స్‌కు మినిస్టర్‌గారిని పిలవండి.

ఉ.9.10

మాకు హక్కు లేదా సార్? ఒక వాయిదా తీర్మానం మీద ప్రభుత్వం స్పందించింది కదా, మరి ఈ విషయం మీద ఎందుకు స్పందించదు సార్? మీరు సారీ అంటే మేము చెప్పగలిందేమీ లేదు, ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి?

డా. జి. విజయరామారావు : కోట్ల రూపాయల పన్నుల ఎగవేతదారులు దేశాన్ని విడిచిపెట్టి విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉంది సార్.

(టిఆర్ఎస్ పార్టీ సభ్యులు – వాణిజ్య పన్నుల ఎగవేతదారుల పేర్లను బయటపెట్టాలి, Naidu in family scam, వాణిజ్య పన్నుల ఎగవేతదారులను కఠినంగా శిక్షించాలి – అని వ్రాసివున్న ప్లకార్డులను హౌస్‌లో ప్రదర్శించారు.)

MR. SPEAKER : What is that you want? Under what rule, you can take it up, I will explain. Beyond that, I cannot help you. I am sorry. It cannot happen. Kindly take your seats now.

డా. జి. విజయరామారావు : సార్, బిసి ల స్కాలర్‌షిప్స్‌కు సంబంధించిన విషయంపై ప్రభుత్వం చాలా పాజిటివ్‌గా స్పందించి, దీని మీద కూడా స్పందించమని చెప్పండి సార్ . రూ. 24కోట్ల వాణిజ్య పన్నుల ఎగవేతకు సంబంధించింది, ప్రభుత్వ ఖజానాకు గండిపడుతోంది సార్. దీనిపై ప్రభుత్వం స్పందించకపోవడానికి కారణమేమిటి సార్?

MR. SPEAKER : All of you are Senior Legislators and Floor Leaders. I can only request the leaders who have been pressing for the Adjournment Motion that I am seized of the matter. I will enlighten you on the various rules under which we can it take up. You kindly explore under those rules and come back to the House. But let us not waste the time of the House.

(INTERRUPTIONS FROM SRI K. RAMULU)

Ramulu Garu, I will call all of you to my Chambers and I will try to sort out the matter but not here. Please cooperate. Take your seats. The House has been in disorder for a long long time. We cannot permit such things. Yes, anything from the Government side?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఈరోజు అనంతపురం జిల్లాకు సంబంధించిన సబ్జెక్ట్ ఎజెండాలో ఉంది. గౌరవ సభ్యులను రిక్వెస్ట్ చేసేదేమంటే, దయచేసి సహకరించండి, ఈనాటి ఎజెండాను పూర్తి చేసుకుందాం, కావాలంటే వారు అడుగుతున్న అంశాన్ని రేపు తీసుకోవచ్చు . ముందు ఎజెండాను పూర్తి చేసుకోవడానికి గౌరవ సభ్యులు సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : అధ్యక్షా, ఈ విషయం మీద ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన ప్రకటన చేస్తే సరిపోతుంది, స్పందించమని చెప్పండి.

MR. SPEAKER : I will call all of you and I will sort it out.

డా. జి. విజయరామారావు : ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న వారి విషయంపై ప్రభుత్వం స్పందించాలి సార్.

మిస్టర్ స్పీకర్ : మీరు అదే అంశంపై పట్టుబడితే ఎలా? దానికి నేనొక మార్గాన్ని చూపించాను. Now, you cannot be allowed. I am sorry. You meet me in my Chambers and I will try to find a way out to bring this matter.

డా. జి. విజయరామారావు : సార్, ప్రభుత్వం ఈ విషయంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. మంత్రిగారు దీనిపై స్పందించమని చెప్పండి.

MR. SPEAKER : You have to cooperate. I am sorry. How to run the House? It cannot happen like this. I am trying to find a way out. I have told you a way out. You have to cooperate on this.

డా. జి. విజయరామారావు : ప్రభుత్వ వైఖరి చూస్తోంటే దీన్ని ప్రాధాన్యత గల అంశంగా పరిగణించడం లేదు సార్.

శ్రీ చాడా వెంకటరెడ్డి : ప్రభుత్వానికి వచ్చే కోట్ల రూపాయల ఆదాయం పోతోంది సార్, మంత్రిగారిని స్పందించాలని కోరుతున్నాం .

మిస్టర్ స్పీకర్: ఈరోజు మనకు సుమారుగా పది ప్రశ్నలున్నాయి, మరో మూడు షార్ట్ నోటీసు ప్రశ్నలు కూడా వున్నాయి, Question Hour is important. Almost thirteen Questions are before the House and after that, we have matters posted under Rule 74 and Rule 304. I have suggested a way out. You explore that. After that, if you are not satisfied, you have your options. The Chair cannot help you more than this. I am sorry.

శ్రీ పి. శశిధర రెడ్డి : పన్ను కట్టకుంటే ఎంతోమంది పేద వాళ్లను జైళ్లలో పెట్టారు సార్. గతంలో కరెంటు బిల్లులు కట్టక పోతే కేసులు పెట్టారు, మరి ఈరోజు రూ. 24కోట్ల పన్నును ఎగవేస్తే చర్యలు తీసుకోరా? ప్రభుత్వం దీని మీద స్పందించాలని కోరుతున్నాను.

డా. జి. విజయరామారావు : సార్, వాళ్లకు హోం డిపార్టుమెంటు నుంచి యాంటిసిపేటరీ బెయిల్ ఇప్పించారు, వాళ్లు విదేశాలకు వెళ్లిపోయే పరిస్థితులున్నాయి, వాళ్లు దేశాన్ని దాటిపోయే పరిస్థితుల్లో వున్నారు.

MR. SPEAKER : These are matters before the court. You meet me in my Chambers. I will find a way out. But not now.

ఇప్పటికే 45 నిముషాలు అయిపోయింది.

శ్రీ పి. శశిధర రెడ్డి : ఇంత ముఖ్యమైన అంశం మీద ప్రభుత్వం స్పందించకపోతే ఎలా సార్?

MR. SPEAKER : I am advising you. We have already lost enough time. I cannot allow the House to be in this state too long. I am telling you a way out. It is not that your Adjournment Motion has been ignored. Yes, it has only been disallowed with an option of exploring other options. I am sorry. I have called all of you to my Chambers. This is not the way the House should run. I am only cautioning the Hon'ble Members. This is not proper. Kindly cooperate. This is not done.

(INTERRUPTIONS)

How do I run the business in such a stage ? I will take up the question hour and nothing more. First hour is question hour. Your Adjournment Motions have been disallowed. You have been given an option. You meet me in my Chambers. I will find a way out. Beyond this, nothing more. I cannot allow anything more than this. I request the Members once again to take their seats and cooperate in completing the question hour.

డా. జి. విజయరామారావు : ప్రభుత్వం ఇంతకు ముందు ఒక విషయం మీద స్పందించింది, ఈ అంశం మీద కూడా ఎందుకు స్పందించదు? ఈ అంశాన్ని ప్రాధాన్యత లేని అంశంగా పరిగణిస్తున్నారు, రూ. 24కోట్ల కు సంబంధించిన విషయం సార్?

MR. SPEAKER : I cannot run the House like this. I am requesting all of you to kindly take your seats.

శ్రీ పి. శశిధర రెడ్డి ః దీనిమీద ఏక వాక్య ప్రకటన చేయమని ప్రభుత్వానికి చెప్పండి సార్. పన్ను ఎగవేస్తున్నారా, లేదా? చెప్పమనండి.

MR. SPEAKER : I cannot help beyond this. Lot of flexibility has been adopted. I have shown you the way. You have to use that. What is this? I am sorry. The House is adjourned for ten minutes.

(Then the House adjourned at 9.16 a.m. for ten minutes.)

**(టీ విరామం అనంతరం సభ ఉదయం 9.34 నిముషలకు ప్రారంభమైనది)**
**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

డా. జి. విజయరామా రావు:–అధ్యక్షా, వాయిదా తీర్మానం ఇచ్చినప్పుడు ప్రభుత్వం స్పందించాలి. ఇతర వాయిదా తీర్మానాలకు ఎలా స్పందిస్తారో అదే విధంగా ఇది చాలా ప్రాముఖ్యం కలిగిన ప్రధానమైన అంశం. రాష్ట్ర ఖజానాకు గండి పడుతున్న సమయం కాబట్టి ---

మిస్టర్ స్పీకర్:– ఏ రూలు క్రింద టేకప్ చేయాలి అన్నది చెప్పాను కదా?

డా. జి. విజయరామా రావు:– అండర్ రూల్ 74 సర్.

MR. SPEAKER: You give me notice and I will take it up.
ప్రశ్న నెం.101(4119) . ఇప్పుడు 9.35 గంటలయింది. ఓన్లీ సింగిల్ సప్లమెంటరీ.

## నక్షత్రపుగుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## హైదరాబాద్‌లోను, దాని చుట్టుప్రక్కల నాలెడ్జ్ కారిడార్ అభివృద్ధి

ప్రశ్న నెంబరు 101 (4119)

శ్రీ డి. శ్రీధర్ బాబు (మంథని) – గౌరవనీయులైన గనులు, భూగర్భ శాస్త్రం, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు, మౌలిక సదుపాయలు, పెట్టుబడుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) హైదరాబాదులోనూ, హైదరాబాదు చుట్టుపక్కల నాలెడ్జి కారిడార్ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ప్రాజెక్టు వివరాలు ఏమిటి?
ఇ) నాలెడ్జి కారిడార్‌ను ఏర్పాటు చేయడానికి ఎంతకాలం పడుతుంది?

**గనులు, భూగర్భ శాస్త్రం శాఖ మంత్రి (శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి)**

అ) అవునండీ
ఆ,ఇ) నాలెడ్జ్ కారిడార్ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యం ప్రారంభ దశలో ఉన్నది. స్థలం, నీరు, విద్యుత్, టెలికాం సదుపాయాలు మున్నగువాటి లభ్యతను సంబంధించిన వివరాలను సేకరించడమవుతున్నది.

SRI D. SRIDHARA BABU: I was apprehending that today my question may also get postponed or deemed to have been answered. Luckily I got this opportunity.

MR. SPEAKER: Make best use of it.

శ్రీ డి. శ్రీధర్ బాబు:– అధ్యక్షా, ఈ రోజు మన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి చేయాలనే ఆకాంక్షతో ప్రత్యేకమైన రూపకల్పనతో ఒక పక్కన నాలెడ్జ్ క్యారిడార్ అదే విధంగా క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులను చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఈ అంశాన్ని ముందుకు తీసుకువెళుతున్నందుకు ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న ఆకాంక్షను ఆహ్వానిస్తున్నాము. ఈనాడు అధిక శాతం పరిశ్రమలను ప్రోత్సాహం చేయాలని ప్రత్యేకంగా ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ఎనేబుల్డ్ సర్వీసెస్, బయో టెక్నాలజీ నాలెడ్జ్ బేస్డ్ ఇండస్ట్రీస్‌ని ఎంకరేజ్ చేయాలని ప్రభుత్వం ఉద్దేశ్యమని

మంత్రి గారు చెప్పారు. ఈనాడు హైదరాబాదులో జరుగుతున్న అభివృద్ధి ఒక పక్కన ఔటర్ రింగ్ రోడ్‌ను ఒక ప్రత్యేకమైన దృష్టితో 165 కి. మీ ఔటర్ రింగ్ రోడ్‌ను ఏర్పాటు చేయడానికి అదే విధంగా ఇక్కడ పరిశ్రమలను పెంపొందించాలనే ఉద్దేశ్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నేపథ్యంలో మేము కోరుతున్నాము. ఈనాడు కేవలం హైదరాబాదు ఒక్క దానికే పరిమితం చేయడం కాకుండా పరిసర ప్రాం తాలలో టౌన్స్ ఏవైతే ఉన్నాయో నల్గొండ, కరీంనగర్, వరంగల్ తెలంగాణా లోని ముఖ్య పట్టణాలలో నాలెడ్జ్ కారిడార్‌ను విస్తరింప చేసే ప్రయత్నం గురించి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తున్నదా? అదే విధంగా ఈ నాలెడ్జ్ పార్క్ ఏదైతే సంకల్పంతో చేశారో దానికి హైదరాబాద్‌లో ఎక్కడైనా స్థలాన్ని కేటాయింపు చేసేందుకు పరిశీలన చేస్తున్నారా? నాలెడ్జ్ పార్క్ ఎప్పటికి రూపుదిద్దుకునే అవకాశం ఉంది? నాలెడ్జ్ పార్క్ వల్ల రాష్ట్రానికి ఎంతవరకు మేలు జరుగుతుంది? దీనితోబాటు రాష్ట్రంలో మరెక్కడైనా నాలెడ్జ్ పార్క్‌ను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన చేయడం జరిగిందా? హైదరాబాదులో ఏర్పాటు చేసే నాలెడ్జ్ కారిడార్‌లో భాగస్వామ్యానికి వచ్చే సంస్థలకు ఎటువంటి ప్రోత్సహకాలు ఇస్తున్నారు? అదే విధంగా ఇప్పటివరకు నాలెడ్జ్ కారిడార్‌కు ఏదైతే ఒక గొప్ప సంకల్పం ముఖ్యమంత్రి గారు తీసుకున్నారో ఇప్పటి వరకు చేస్తున్న పురోగతి గురించి కొద్దిగా వివరిస్తారా? అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను. ఈ నాలెడ్జ్ కారిడార్‌ను పూర్తి స్థాయిలో డెవలప్ చేయడానికి ఏదైనా దేశాలు కాని, గవర్నమెంట్ కానీ ప్రైవేటు సంస్థలు కానీ ముందుకు రావడం జరిగిందా? మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత ఇంద్రా రెడ్డి:- అధ్యక్షా, ఏటేటా హైదరాబాదు నగరంలో వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతులైన ఉద్యోగస్థులు పెరిగిపోతున్నారు. వారి ప్రతిభా సామర్థ్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవలసిన అవసరం ఉంది. వివిధ రకాల సంస్థలను మన రాష్ట్రానికి ఆహ్వానించడం ద్వారా రాష్ట్రాభివృద్ధి తోబాటు రాష్ట్రంలోని మానవ వనరులను సద్వినియోగం చేసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారు భావించడం జరిగింది. ఈ టెక్నాలజీ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో పరపతి గల సంస్థలను ఆకర్షించడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ప్రస్తుత పరిస్థితి దృష్టిలో ఉంచుకుని రంగారెడ్డి, మెదక్ జిల్లాల పరిధిలో 30 రెవిన్యూ గ్రామాలలో 20 వేల ఎకరాలలో నాలెడ్జ్ క్యారిడార్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ నిర్ణయం. హైటెక్ సిటీ పక్క నుంచి ఖానామెట్ నుంచి కొల్లూరు వరకు ఏర్పాటు చేస్తున్న నాలెడ్జ్ క్యారిడార్ ఏర్పాటైన సంస్థలు పని చేయడానికి ఉన్నత ప్రమాణాలతో మౌలిక సదుపాయాలను కలుగచేయడానికి ప్రభుత్వం నివాసం, రిక్రియేషన్ సౌకర్యాలను కల్పించడం జరుగుతోంది. ఈ నాలెడ్జ్ కారిడార్ అంతర్జాతీయ స్థాయిలో బాగా డిమాండ్ ఉన్న ఐటి, లైఫ్ సైన్సెస్ ఆర్థికపరమైన రంగాలలో ఇన్స్యూరెన్స్ కానీ ఐ.టి సర్వీసెస్ శిక్షణ మరియు పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. ఈ కారిడార్‌కు కావలసిన బడ్జెట్ మాస్టర్ ప్లాన్ మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఎ.పి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అథారిటీ చర్యలు చేపట్టడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయించడం జరిగింది. ఈ కారిడార్‌కు అవసరమైన నీరు కానీ, డ్రైనేజ్ వ్యవస్థను కానీ రోడ్స్, రైల్వే లైన్స్ కానీ టెలికమ్ సర్వీసెస్ సౌకర్యాలు కల్పించడం కోసం ప్లాన్ రూపొందించాలని ప్రభుత్వం ఆలోచించింది. మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు ఐ.టి అండ్ సి, ఎమ్. సి. హెచ్, హుడా, ఎ.పి. ట్రాన్స్కో, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, ఎ.పి.ఐ.ఐ.సి., ఇన్‌ఫ్యాబ్ వంటి సంబంధిత సంస్థల అధికారులతో సమావేశం కూడా నిర్వహించడం జరిగింది.

ఉ.9.40

ఈ కారిడార్‌కి కావలసిన మౌలిక సదుపాయాలను పబ్లిక్ మరియు ప్రైవేట్ పార్టనర్‌షిప్స్‌తో కల్పించనున్నాము. గౌరవ సభ్యులు అడిగినట్లు ఈ కారిడార్‌లో భాగం పంచుకోవడానికి విదేశీ గవర్నమెంట్లు కూడా ముందుకు వస్తున్నాయి. దుబాయ్ దేశ ఆర్థిక శాఖ డైరెక్టర్ జనరల్ ఈ కారిడార్ అభివృద్ధిలో ఆసక్తి కనబరుస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారికి లేఖ రాయడం జరిగింది. దుబాయ్ ప్రభుత్వ ప్రతిపాదనలతో బాటు ఈ కారిడార్ అభివృద్ధికి అవసరమైన చర్యలు, ప్రత్యామ్నాయ మార్గాలు ప్రభుత్వం చేపడుతోంది. జపాన్ గవర్నమెంటు కూడ ముందుకు రావడం జరిగింది.

గౌరవ సభ్యులకు తెలియజేసేది, ఈ కారిడార్‌లో ఏర్పాటయ్యే సంస్థలకు ప్రైవేటు భూ యజమానులకు మధ్య ఏ.పి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అథారిటీ ఏజెన్సీగా వ్యవహరిస్తూ ఉద్యోగ అవకాశాలను, ఆ వస్తున్న సంస్థలను ఎంకరేజ్ చేయడానికి గాను చర్యలు తీసుకుంటున్నాం.

గౌరవ సభ్యులు చెప్పినట్లు 2 టైర్ సిటీస్‌లో నాలెడ్జి కారిడార్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ఆలోచన లేదు. ప్రధానంగా అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తి అయ్యేలోగా అవుటర్ రింగ్ రోడ్డు, శాటిలైట్ టౌన్‌షిప్‌తో బాటు నాలెడ్జి కారిడార్ ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉంది. ఇది ప్రారంభదశలోఉంది. గౌరవ సభ్యులు అడిగినట్లు 2 టైర్ సిటీస్‌లో ఐ.టి. డెవలప్ చేయడం జరుగుతుంది.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, ఈ రోజు మనం చూస్తున్నాం, పూర్తి స్థాయిలో హైదరాబాదులోగాని, వైజాగ్‌లో గాని కేంద్రీకరించి, ప్రతి పరిశ్రమను మోటివేట్ చేస్తున్నాము. ఏ ప్రభుత్వం వచ్చినా చేస్తున్నాం. మేము కోరేది, ఐ.టి.లో పెద్ద పరిశ్రమలను కూడా మోటివేట్ చేసి, ఈనాడు 2 టైర్ సిటీలలో పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి ప్రత్యేకమైన ప్రోత్సాహకాలను ప్రభుత్వపరంగా చేయాలి. దీనిని గురించి ఖచ్చితమైన నిర్ణయంతో ప్రభుత్వం ముందుకు పోవలసిన అవసరం ఉంది. ఈక్వల్ డెవలప్‌మెంట్, ఈక్వల్ పేరామీటర్సు ఉండాలి. అప్పుడు అక్కడ కూడా ఇన్‌ఫ్రాస్ట్రక్చరు డెవలప్ అవుతుంది. మౌలిక సదుపాయాలకు వీలుంటుంది. దానిని గురించి ప్రత్యేకమైన ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగింది సమంజసంగానే ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా దీనిని గ్రహించడం జరిగింది. ఐ.టి. ఏదైతే ఉందో అది సిటీ సరౌండింగ్సులో కాదు, 2 టైర్ సిటీలలో కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. ఐ.టి. డిపార్టుమెంటు ఆ విధంగా చర్యలు తీసుకుంటుంది. ఇది ఇన్‌ఫ్రాస్ట్రక్చరు డెవలప్‌మెంటుకు సంబంధించింది. నాలెడ్జి కారిడార్ మాత్రం 2 టైర్ సిటీస్‌లో పెట్టే ఆలోచన లేదు. గౌరవ శాసనసభ్యులు చేసిన సూచనను ఆలోచిస్తాము.

## కాలువల నిర్మాణానికి భూసేకరణ

ప్రశ్న నెం. 102(4292)

సర్వశ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల), యనమల రామకృష్ణుడు (తుని), కె. కళా వెంకటరావు, ఎస్. మారుతి (చొప్పదండి), వి. నరేందర్‌రెడ్డి (మహబూబాబాద్), డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు), కె. బలరామకృష్ణమూర్తి (అద్దంకి), కె. సుబ్బారాయుడు (నర్సాపురం), పి. కేశవ్ (ఉరవకొండ) – గౌరవనీయులైన భారీ సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. సాగునీటి ప్రాజెక్టుల కాలువల నిర్మాణానికి సేకరించిన, సేకరించబోయే ప్రయివేటు భూమి విస్తీర్ణం ఎంత?

ఆ. ప్రాజెక్టులకు కేటాయించిన బడ్జెటులో భూమి సేకరణ కోసం కేటాయించిన మొత్తం ఎంత?

ఇ. ఇప్పటి వరకూ సేకరించిన భూములకు చెల్లించిన నష్టపరిహారం మొత్తం ఎంత; ఇంకా చెల్లించవలసి ఉన్న నష్టపరిహారం మొత్తం ఎంత?

ఈ . నిర్వాసితులైన వ్యవసాయ భూములను కోల్పోయిన రైతులకు, న్యాయం చేయడానికి ప్రస్తుతం అమలు చేస్తున్న కార్య విధానం ఏమిటి?

**భారీ సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య) :**

అ. ఇప్పటి వరకూ కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల నిమిత్తం 1.14 లక్షల ఎకరాల ప్రయివేటు భూమిని సేకరించడమయింది. ఇంకా 4.27 లక్షల ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. ఇప్పటికే సేకరించిన, సేకరణలో ఉన్న భూములలో సాగునీటి ప్రాజెక్టులు, కాలువల కింద ముంపుకు గురయ్యే భూములు, ఇతర నిర్మాణాలు చేరి ఉన్నాయి.
ఆ. 2005-06 సంవత్సరానికి ప్రాజెక్టుల నిమిత్తం రూ.6,374.12 కోట్ల మొత్తాన్ని కేటాయించగా, ఇందులో భూముల నిమిత్తం రూ.895.74 కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది.
ఇ. భూములను సేకరిస్తున్న సమయంలోనే నష్టపరిహారాన్ని చెల్లించడమవుతున్నది.
ఈ. కన్సెంట్ అవార్డుల ద్వారాను, అంతేకాకుండా భూమి సేకరణ చట్టం కింద రెగ్యులరు ప్రొసీజరు ద్వారాను సాగునీటి ప్రాజెక్టుల కింద సేకరించిన భూముల రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించడమవుతున్నది.

శ్రీ ఎస్. మారుతి : స్పీకర్ సర్, మంత్రి గారు 3వ ప్రశ్నకు సమాధానం 'వేగ్' గా ఇచ్చారు. Compensation is being paid as and when lands are being acquired అన్నారు. నిజానికి అన్ని ప్రాజెక్టుల చర్చలలో నేను పాల్గొన్నాను. ఏకరేజ్ 20 శాతం ఎక్వయిర్ చేశామన్నారు. ఎమౌంటు ఎంత పే చేశారు? నిజానికి ఎంత తీసుకున్నారో చెప్పలేదు. కొన్ని ప్రాజెక్టులలో ఒక ఎకరం ల్యాండు కూడా ఇంతవరకూ ఎక్వయిర్ చేయలేదు. ఓవరాల్‌గా 10 శాతం కూడా కాలేదు. ఎక్కడెక్కడ గవర్నమెంటు ల్యాండ్ ఉందో అక్కడ పని చేస్తున్నారు తప్ప నిజానికి ల్యాండ్ ఎక్విజిషను కాలేదు. జలయజ్ఞానికి, ప్రాజెక్టులకు తెలుగుదేశం వారు అడ్డు పడుతున్నారని అంటున్నారు. నిజానికి ప్రతిబంధకం ల్యాండ్ ఎక్విజిషనే. అదే సమస్య. ఇంతవరకూ 10 శాతం కూడా యాక్చ్యువల్‌గా తీసుకోలేదు. ఇప్పటికి 9 నెలలు ఖచ్చితంగా అయింది. ఇంతవరకూ ల్యాండ్ ఎక్విజిషను కాలేదు. ఈ డిలే వల్ల కాంట్రాక్టర్సు సి.పి.సి. పద్ధతిలో కాబట్టి ల్యాండ్ ఎక్విజిషను పూర్తి కాలేదు కాబట్టి రైతులను ఎగదోసి, ల్యాండ్‌కి ముందు అడగండి అని ఆపే ప్రమాదం ఉంది. ఆదిలాబాదుకి ఒక రేటు, కరీం నగరుకు ఒక రేటు ఇస్తున్నారు. కరీంనగరులో గతంలో ఒప్పుకున్నవాళ్లు కూడా ఎక్కువ రేటు కావాలని అడుగుతున్నారు. ఈ విధంగా, కావాలనే ప్రాజెక్ట్సు డిలేను కప్పిపుచ్చుకోడానికి చూస్తున్నారు. ఆదిలాబాదులో 5-6 మీడియం ప్రాజెక్టులు ఉన్నాయి. అక్కడ రైతులు ఒప్పుకున్నవి, మాకు సరైన కాంపెన్సేషను ఇస్తే తప్ప పని చేయనివ్వం అంటూ అడ్డు పెట్టడం జరిగింది. అలాగే హంద్రీనీవాలో ఒక ఎకరం కూడా ఎక్వయిర్ కాలేదు.

రెండవది, ఫ్లడ్‌ఫ్లో కెనాల్ ఒక ఏరియాలో 3 కెనాల్స్ ఉన్నాయి. ఫ్లడ్‌ఫ్లో ఎస్ఆర్ఎస్పి, ఎల్లంపల్లి సెకండ్ స్టేజ్ నడుస్తోంది. రైల్వే లైను కూడా నడుస్తోంది. ఒకే ఏరియాలో మూడు రకాల కాంపెన్సేషను ఇవ్వడం జరుగుతోంది. దాని వల్ల కూడా డిలే జరుగుతోంది. గొడవలు జరుగుతున్నాయి.

పండ్లతోటలకు ఎప్పుడో 1992లో ఇచ్చిన జీవో ప్రకారం ఇప్పుడు కాంపెన్సేషను ఇస్తున్నారు. దాని వల్ల 4వ వంతు కూడా ఇప్పుడు లేదు. వాటిని అప్‌డేట్ చేసి, దాని ప్రకారం వందల ఎకరాలు నష్టపోతున్న రైతులకు మేలు జరిగేలా చూడాలి. ఇప్పుడు కెనాల్ ఊస్టింగ్సుకి ఆర్ అండ్ ఆర్ పోలసీ నిర్వాసితులు ఉండాలి. ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌లో మొత్తం భూమి, ఇళ్లు కొందరికి పోతున్నాయి. కెనాల్ సిస్టంకి కూడా నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని, దీనికి సరైన జవాబు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : కాంపెన్సేషను ఎంత పే చేశారని అడిగేరు. ఇది 2-3 దశాబ్దాల నుంచి నడుస్తున్న కార్యక్రమం. 2003-04లో ఈ భూములకు నష్టపరిహారం కింద రూ.195 కోట్లు, 2004-05లో రూ.358 కోట్ల 45 లక్షలు, 2005-06లో ఇప్పటి వరకూ రూ.451 కోట్లు భూ సేకరణ కింద పేమెంటు చేయడం జరిగింది. గౌరవ శాసన సభ్యులు మారుతి గారు ల్యాండ్ సేకరణ చాలా నత్తనడక నడుస్తోందని కేవలం ప్రభుత్వ భూములలో మాత్రమే పనులు జరుగుతున్నాయని ప్రైవేటు భూములు ఎక్వయిర్ చేయలేదని అన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కి ఒక ఎకరం కూడా తీసుకోలేదని అన్నారు. అది వాస్తవం కాదు. అన్ని ప్రాజెక్టుల కింద, హెచ్ఎన్ఎస్ఎస్ కింద సైతం, 189 ఎకరాల 20 గుంటలు సేకరణ జరిగింది. అవి వివిధ స్థాయిల్లో

జరుగుతున్నాయి. వివరిస్తాను. డి అండ్ డిడి లో 815 ఎకరాలు, పి.వి.లో 1187 ఎకరాలు, గవర్నమెంటు ల్యాండు 646 ఎకరాలు ఉంది. సబ్ డివిజినల్ రికార్డులో హెచ్ఎన్ఎస్ఎస్ 2239 ఎకరాలు, ఇవన్నీ వివిధ స్థాయిల్లో జరుగుతున్నాయి. ఇప్పటివరకూ ఫారెస్టు మొత్తం భూమి వచ్చి, మార్చి నాటికి మేజర్ ఇరిగేషన్ కింద 77 వేల ఎకరాలు మధ్య తరహా ప్రాజెక్టుల కింద 11 వేల ఎకరాలు మార్చి నాటికి మొత్తం 88 వేల ఎకరాలను సేకరించడం జరుగుతుంది. నత్త నడక విషయంలో కొంత వాస్తవం ఉన్నప్పటికీ దానిని సరిదిద్దడానికి ఈ ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టింది. దానిలో భాగంగా గతంలో 5 స్పెషల్ కలెక్టర్ డివిజన్సు ఉంటే మరో 3ను పొడిగించి 8 చేశాం. అదే విధంగా స్పెషల్ డెప్యూటీ కలెక్టర్లు గతంలో 50 ఉండగా ఇప్పుడు 35 కలిపి మొత్తం 85 స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ల యూనిట్సు ద్వారా భూ సేకరణ జరుగుతోంది. స్పెషల్ కలెక్టర్సు ల్యాండ్ ఎక్విజిషన్ చేస్తున్నారు. అట్లాగే శ్రీకాకుళం, విజయనగరం, పశ్చిమ గోదావరి, వరంగల్, ఖమ్మం అక్కడి రెగ్యులర్ కలెక్టర్సును భూ సేకరణ నిమిత్తం నియమించడం జరిగింది.

ఉ 9 . 50

స్పెషల్ డెప్యూటి కలక్టర్స్ కాకుండా ఆర్ . డి . వోలు కూడా ల్యాండ్ ఎక్విజిషన్ ఎసైన్ చేయడం అయింది . అదేవిధంగా, ఈ 19 మాసాలలో సేకరించిన భూములు కూడా కేవలం కన్సెంట్ అవార్డులతో చేపట్టడం జరిగింది . కొంతమంది కంట్రాక్టర్లు ఆలస్యం చేసి క్లెయిం సంపాదించుకోడానికి రైతులను రెచ్చగొడుతున్నారు అనే మాట అంటున్నారు . దానిపై తప్పకుండా విచారణ జరిపిస్తాము . కాంపెన్సేషన్ ఒకేచోట మూడు రకాలుగా చేస్తున్నారు అంటున్నారు అందులో వాస్తవం లేదు . ఇప్పటివరకు కాంపెన్సేషన్ రైతుల సమ్మతి మేరకే ఇచ్చిన విషయం సభదృష్టికి తెస్తున్నాను . ఈ విషయం జిల్లా స్థాయి కమిటీ 50 శాతం పెంచే విధంగాను, రాష్ట్రస్థాయి కమిటీ 100 శాతం మేరకు పెంచేవిధంగా కన్సెంట్ అవార్డులు ఉన్నాయి . ప్రభుత్వం వద్ద నిర్బంధ భూసేకరణ చట్టం ఉన్నా ఒక్క ఎకరం కూడా ఆచట్టం ద్వారా ఈ 18 మాసాల కాలంలో చేపట్టడం జరగలేదు . రాష్ట్ర స్థాయి కమిటీ ముందు కన్సెంట్ ఆవార్డుల ద్వారా వచ్చినవి సబ్జక్టు టు కరక్షన్ మూడు కేసులు మాత్రమే . రైతుల అనుమతితో ఓపెన్‌గా భూసేకరణ కార్యక్రమం జరుగుతుంది . పనులు ఆగకుండా, నిర్మాణ కార్యక్రమాలు కూడా సమన్వయం చేసి భూ సేకరణ చేసే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది .

శ్రీ ఎస్ . మారుతి : సార్, ఫ్లడ్ ఫ్లో కెనాల్ గురించి అడిగాను . ఎల్లంపల్లి సెకండ్ స్టేజ్ ఒకేచోట జరుగుతున్నది . ఫ్లడ్ ఫ్లో కెనాల్ కొరకు లోక్ అదాలత్ వీసి క్యాటగరైజ్ చేసి రేట్స్ ఫిక్స్ చేశారు కాబట్టి అది చక్కగా జరుగుతున్నది . ఎల్లంపల్లి సెకండ్ స్టేజ్ కూడా అదే ఏరియాలో ఉన్నా ల్యాండ్ ఎక్విజిషన్ జరగడంలేదు . వారు చెప్పేది కరక్టు కాదు . ఆర్చడ్స్ గురించి అడిగాను . దాని గురించి కూడా మంత్రిగారు జవాబు చెప్పలేదు . ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇంతవరకు స్టార్ట్ కాలేదు . ఇందులో ల్యాండ్ ఎక్విజిషన్ ప్రధానమయింది . దానివలన మీడియం వర్క్స్ కూడా ఆగిపోవడం జరిగింది . దానికి సమాధానం చెప్పలేదు . హంద్రీ నీవా గురించి మొన్ననే చర్చకు వెళ్లాము . అది చెప్పలేదు . గవర్నెంట్ ల్యాండ్ ఉన్న చోట వాళ్లు కంట్రాక్టర్లను ఒప్పించుకుని పనిచేశారు గానీ ఇంతవరకు ఒక్క ఎకరం ల్యాండ్ కూడా తీసుకోలేదు . సబ్ డివిజన్ పనులు చేసి ఉం టారు .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఆర్చడ్స్ 1992 జివో గురించి సభ్యులు ప్రస్తావించారు . అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది . మొన్ననే ల్యాండ్ ఎక్విజిషన్ గురించి రెండు రోజుల వర్క్‌షాప్ జరిగింది . దానిపై తుది నిర్ణయం ప్రభుత్వం త్వరలోనే తీసుకోవడం జరుగుతుంది . ఫ్లడ్ ఫ్లో కెనాల్ విషయంలో చేసినట్లు ఎల్లంపల్లి కి కూడా చేయాలనే మాట అన్నారు . కరీంనగర్, ఆదిలాబాద్ ప్రాంతాలలో భూమి విలువలలో వ్యత్యాసం ఉంది కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకుని , మార్కెట్ రేటు దృష్టిలో పెట్టుకుని వారి అనుమతి మేరకు రెండు ప్రాంతాలలోను కన్సెంట్ ఆవార్డుల పూర్వకంగా ఇచ్చారు . సమస్యలు ఉంటే తప్పకుండా పరిష్కారం చేస్తాము . పనులు ప్రారంభం అయినాయని గుర్తు చేస్తున్నాను . హెచ్ . ఎన్ . ఎస్ . ఎస్ . చర్యల

సందర్భంగా చెబుతున్నాను . ముఖ్యంగా 189 ఎకరాల 20 గుంటల భూ సేకరణ జరిగింది . రిక్విజిషన్‌లో ఎస్ . బి . ఆర్ స్టేజిలో 4022 ఎకరాలు, డి . ఎన్ అండ్ డి . డి స్టేజిలో 815 ఎకరాలు, పి . వి . స్టేజ్‌లో ఒక మాసం లోపలనే భూసేకరణ జరిగింది 3403 ఎకరాలు. అవార్డు పాస్ అయింది 405 ఎకరాలు . గవర్నమెంట్ ల్యాండ్ 295 ఎకరాలు . ఇది చాలా స్పష్టంగా ప్రభుత్వ పరంగా ఇచ్చే సమాధానం . ఇందులో ఏ మాత్రం వ్యత్యాసం లేదు .

## గుంటూరు ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్.లోపోస్టుల భర్తీ

ప్రశ్న నెం.103(4253)

Sri T. Gopala Krishna(Peddapuram), Sri B. Krishnarjuna Chowdary (Alamur) and Sri T. Narasimham (Jaggampet) - Will the Hon'ble Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the APSPDCL, Operation Circle, Guntur has issued paper notification to fill up the vacant posts as per the Court directions against B.P.Ms.No.36 under 50% quota;
(b) whether it is a fact that no posting orders were issued to the eligible persons selected so far and whether the un-employed has represented their grievance to Chief Minister; and
(c) if so, the steps taken by the Government in this regard?

**MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS (SRI MOHD. SHABBIR ALI):**

(a) Yes, Sir.
(b) Yes, Sir.
(c) A.P.Transco has constituted a committee, after receipt of the Committee report, the issue of appointment of contract labour will be finalised.

శ్రీ తోట గోపాల కృష్ణః అధ్యక్షా, మీద్వారా మంత్రివర్యులను ఒక విషయం అడగదలచుకున్నాను . మన స్టేట్‌లో ఉన్న జిల్లాల్లో ఏదన్నా పక్కన ఉన్న తమిళనాడుకు లీజుకు ఇచ్చారేమోనని నాకు అనుమానంగా ఉంది . కారణం ఏమిటంటే, గుంటూరు , ప్రకాశం జిల్లాలు ఉన్నాయి . ప్రకాశం జిల్లాలోని ఒంగోలులో ఎ . పి . ఎస్ . పి . డి . ఎల్ వారి ఆపరేషన్‌కు సంబంధించి ఆ సర్కిల్ వారు పత్రికా ముఖంగా ఉద్యోగాలకు ప్రకటన ఇచ్చారు . ఒంగోలులో 21 ఉద్యోగాలు ఉంటే డిసెంబరు, 2002 లో ఇవ్వడం జరిగింది . గుంటూరులో ఇవ్వలేదు . కారణం ఏమిటి ఎవరికీ అర్థం కాలేదు . 2000 అప్లికేషన్లు వస్తే విజిలెన్స్ వారు 35 మాత్రమే తీసుకుని వచ్చారు . సబ్ ఇంజనీర్స్ కొంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు . టైపిస్టులు, ఎల్‌డిసిలకు ఉద్యోగాలు ఇవ్వడం జరగలేదు . రేపు ఇస్తాము, మాపు ఇస్తాము అని అన్నారు కానీ ఇవ్వలేదు . మూడవ దానికి సమాధనంగా ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో కమిటీ ఏర్పాటుచేసింది, కమిటీ నివేదిక అందిన తరువాత , కాంట్రాక్టు కార్మికులను నియామకం చేసే విషయాన్ని ఖరారు చేయడం అవుతుంది అని అన్నారు . ఎ . పి . స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ సి . ఎం . ని కలిసినపుడు కమిటీని వేస్తాము ఎజుజీటపోయిన తరువాత తప్పకుండా ఇస్తామని చెప్పారు . 10 . 1 . 2005 లో కమిటీ వేశారు . రిపోర్టు ఇచ్చేవరకు ఉద్యోగాలు ఇవ్వడం కుదరదు అంటే వాళ్ల బ్రతుకు ఏమిటి ఆలోచించండి . ఏజ్ బార్ అయింది అంటే వారు చేసేది ఏమీ లేదు . పక్కనే ఉన్న ఒంగోలులో ఇచ్చినపుడు, గుంటూరు జిల్లాలో వాళ్లకు ఇవ్వకపోవడానికి కారణం ఏమిటి చెప్పాలని తమరిద్వారా కోరుతున్నాను .

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ ః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు లైన్‌మెన్ పోస్టులు 93 ఉంటే వారిని అపాయింట్ చేయడం జరిగింది . ఎల్ . డి . సిలు 64 ఉంటే 13 చేశాము . టైపిస్టులు 5 ఉంటే చేయలేదు . సబ్ ఇంజనీర్స్ పోస్టులకు 33 మందిని ఇంటర్వ్యూలకు పిలిచి 20 మంది ఎలిజిబుల్ క్యాండిడేట్లుగా గుర్తించారు . కమిటీ 10 . 1 . 2005 వేయడం

జరిగింది . ఇందులో నాలుగు డిస్కంలు ఉన్నాయి . నార్త్, సౌత్, ఈస్ట్, సెంట్రల్ ఉంటే ఈ నాలుగు డైరెక్టర్లు కమిటీలో ఉండాలని నిర్ణయం తీసుకున్నారు . ఈ కమిటీలో డైరెక్టర్‌ను నియమించడం జరుగుతుంది . త్వరగా ఈ కమిటీ రిపోర్టు తెప్పించుకుని వారికి న్యాయం చేస్తామని సభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ తోట గోపాల కృష్ణ : అధ్యక్షా, చిన్న విషయం అడిగాను . మీరు ఒంగోలులో ఉద్యోగాలు ఇచ్చారు . పక్కనే ఉన్న గుంటూరులో ఇవ్వకపోవడానికి కారణం ఏమిటి ? విజిలెన్స్ ద్వారా ఎంక్వయిరీ చేస్తే 35 జెన్యుయన్ క్యాండిడేట్స్ ఉన్నారని విజిలెన్స్ డి . ఎస్ . పి చెప్పారని అంటున్నారు . మళ్లీ కమిటీ ఉంది . ఒంగోలులో లేని కమిటీని ఇక్కడి ఎందుకు తెచ్చారు అనేది ఆశ్చర్యంగా ఉంది . 2004 తరువాత తమిళనాడుకు దానిని లీజుకు ఇచ్చారా ?

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, కొంతమంది అభ్యర్థులు బోగస్ సర్టిఫికెట్లు పెట్టడం వలన విజిలెన్స్‌కు ఇవ్వవలసి వచ్చింది . అందుకనే పెండింగ్‌లో ఉండిపోయింది . కమిటీ త్వరగా ఫైనలైజ్ చేసి న్యాయం చేస్తారు .

## మూసీనది కలుషిత జలాలతో కూరగాయల సాగు

ప్రశ్న నెం . 104(4359)

శ్రీ టి . పద్మారావు (సికింద్రాబాద్) – గౌరవనీయులైన ఆర్థిక, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా :

అ . కలుషితమైన మూసినది నీటిలో పెంచుతూ జంటనగరాలలోని రైతుబజార్లలో విక్రయిస్తున్న కాయగూరలను వినియోగిస్తున్న ప్రజలు కాలుష్య దుష్ప్రభావాలకు లోనవుతున్న విషయం వాస్తవమేనా ?

ఆ . మూసినది పరీవాహక ప్రాంతంలో పెంచుతున్న కాయగూరలలో కాలుష్య అవశేషాలను గుర్తించడానికి ఏదైనా రసాయనిక పరీక్షలను ప్రభుత్వం నిర్వహించిందా ?

**ఆర్థిక, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె . రోశయ్య):**

అ . లేదండీ .

ఆ . ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

ఉ.10.00

అధ్యక్షా, ఈ ప్రశ్నకు జవాబుగా, చివరగా ఒక్క మాటను మనవి చేస్తున్నాను. ఈ ప్రశ్న ఆర్థిక శాఖ క్రిందకు రాదు, వైద్య, ఆరోగ్య శాఖ క్రిందకు రాదు. కాని మన మిత్రులు పద్మారావు గారు ప్రశ్న వేశారు కాబట్టి మిగిలిన ఎ.పి. పొల్యూషన్ కంట్రోలు బోర్డు తోనూ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ వారితోనూ, కమీషనర్, హార్టీ కల్చర్ – ఇన్ని డిపార్ట్‌మెంట్లతో కరస్పాండెన్స్ చేసి, దీని విషయం ఏమిటనేది తెలుసుకున్నాము. లేదని చెప్పడానికి ఒకటే కారణం.

మూసీ నది నీటిలో కాలుష్యం వుందనే విషయం తెలుసుకున్న తరువాత వారు 2003లో అక్కడ వేసుకుంటున్న పంటల సాగును నిలుపుదల చేసారు. ఇప్పుడు అక్కడ మాత్రం ఎటువంటి పంటా పండించడం లేదు.

శ్రీ టి.పద్మారావు : అధ్యక్షా, మంత్రి గారు క్షమించాలి, నేను ఏమైనా పొరపాట్లు చేస్తే. మూసీ కాలుష్యం పేరుతో పండించిన పంటలలో రసాయిన వ్యర్థాలు వుంటున్నాయని పత్రికలలో రక రకాల శీర్షికలలో వస్తున్నాయి. జంట నగరాలలో వివిధ రైతు బజారులలో పండించిన కూరగాయలు మెహిదీపట్నం కాని, గుడి మల్కాపూర్ కాని, బోయినపల్లి మార్కెట్ కాని, – ఇప్పటికీ మూసీ పరీవాహక ప్రాంతాలలో ఆకు కూరల పంటలను పండిస్తున్నారు. ఇండియా టుడే పత్రిక ఒక సర్వేను నిర్వహించి, ఏ మాత్రమూ కాలుష్యం లేని నీటితో పండించే కూరగాయలలో 42 శాతం రసాయినాల ప్రభావం వుందని తెలిపారు. విచ్చల విడిగా పెస్టిసైడ్లను వాడుతున్న ప్రభావం చాలా ఎక్కువగా ప్రజలపై వుంటోంది. పెస్టిసైడ్లతోపాటు మూసీ నదిలో వున్న కాలుష్య ప్రభావం నగర ప్రజలపై ఖచ్చితంగా వుంటుంది. కావాలంటే ఇన్వెస్టిగేషన్ చేస్తే తెలుస్తుంది. నిన్ననే నేను వెళ్లి చూసి వచ్చాను. వివిధ రకాలైన కూరగాయలు పండిస్తూన్నారు. పాలకూర, మెంతికూర, గోబీ – ఇవన్నీ పండుతున్నాయి. ఆకు కూరలు ఆరోగ్యానికి చాలా మంచివని డాక్టర్లు చెబుతారు. ఈ రోజు ఆకు కూరలను ఎంత ఎక్కువ మోతాదులో తింటే, అన్ని రకాల రోగాలు పెరిగే అవకాశం వుంటుంది. మూసీ నది కాలుష్యపు నీటిలో పండుతున్న కూరగాయలలో ఆ రసాయినాల వ్యర్థాలు ఎంత శాతంలో వుంటున్నాయి, ఇటువంటి వాటిని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందా లేదా అనేది తెలియజేయాలని మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, క్యాచ్మెంట్ ఏరియా క్రిందకు వచ్చే ప్రాంతాలు ఉప్పల్, ఇబ్రహీంపట్నం, హయత్నగర్ ప్రాంతాలు. 2003లో అక్కడ మూసీ నీటితో పండించిన కూరగాయలను పరీక్షించిన తరువాత వాటిల్లో పొల్యూషన్ వుందా లేదా అని తెలుసుకున్న తరువాత, అక్కడ రైతాంగాన్ని, ఎటువంటి పంటలూ వేయవద్దని చెప్పారు. ఇది నా దగ్గర వున్న సమాచారం ప్రకారంగా తెలియజేస్తున్నాను, అక్కడ పంటలు వేయడం లేదు. ఏ రైతు బజార్లకైనా ప్రత్యేకంగా ఒక ప్రాంతంలో పండిన పంటలు రావు. ఎక్కడ నుంచైనా రావచ్చు.

పద్మారావు గారు ఒక బాధ్యత కలిగిన శాసన సభ్యులు కనుక, వారు వెళ్లి చూసి వచ్చారు కాబట్టి అక్కడ ఇంకా పంటలు పండిస్తున్నారనే మాట చెబుతున్నారు. ఇటువంటి ప్రమాదం వుంది, అనారోగ్యాన్ని పంపిణీ చేయడానికి ప్రయత్నించ వద్దని, దయచేసి అక్కడ ఎటువంటి కూరగాయలూ పండించవద్దని ఆ ప్రాంతవాసులకు చెప్పాల్సిందిగా మా అధికారులకు మరొకసారి చెబుతాను.

ఏ రకమైన కూరగాయలు ఎక్కడ నుంచి వస్తాయో నిర్ధారించడం కష్టం కాబట్టి నేను పద్మారావు గారిని కోరుతున్నాను. వారికి పరిచయం వున్న ప్రదేశం కాబట్టి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడకుండా వుండడానికి, అక్కడ రైతాంగం పంటలు పండించకుండా, ప్రత్యామ్నాయంగా, ప్రమాదం లేకుండా వుండే పంటలను వేసుకుంటే, ప్రభుత్వం కూడా ఏమైనా అవసరమైతే సహాయం చేస్తుంది, మీరు కూడా కృషి చేయాలని కోరుతున్నాను.

## పాఠశాలలు ఉన్న ప్రాంతాలలో అస్తవ్యస్తమవుతున్న ట్రాఫిక్

ప్రశ్న నెం.105( 4104)

శ్రీ టి.వెంకట్రావు (గుంటూరు 2) –గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైదరాబాదులోని పాఠశాల జోన్లలో ట్రాఫిక్ గందరగోళం లేకుండా చేయడానికి ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా ?

ఆ) కొన్ని పాఠశాలలు వంతుల వారీ వేళలతో తమ పాఠశాలలను నిర్వహించడానికి ముందుకు వచ్చిన విషయం వాస్తవమేనా?

ఇ) ఆంధ్రప్రదేశ్‌లోని మెట్రో నగరాలు, పట్టణాలన్నింటిలో ఈ ప్రణాళికను ప్రవేశపెట్టేందుకు ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా ?

ఈ ) అయితే, వాటి వివరాలు ఏమిటి ?

**పాఠశాల విద్యా శాఖా మంత్రి ( శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి ):**

అ) అవునండీ. 27-8-2005 తేదీ గల హోమ్ శాఖ జి.ఒ. ఆర్‌టి. 1290 ద్వారా సమన్వయ విధానం కలిగి వుండడానికి హైదరాబాదు జంటనగరాలలో ట్రాఫిక్ నియంత్రణ చర్య కోసం ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది.

ఆ) అవునండీ

ఇ) వాస్తవమేనండి

ఈ ) ప్రభుత్వ పరిశీలనలోవుంది.

శ్రీ టి.వెంకట్రావు : అధ్యక్షా, పాఠశాలల్లో నుంచి బయటకు వచ్చి ఇళ్లకు వెళ్లే సమయాలలో కాని, లేక పాఠశాలలకు వెళ్లే సమయాలలో కాని విద్యార్థినీ విద్యార్థులు ప్రమాదాలకుగురై ప్రాణాలు కోల్పోతూ వుండడం ఈ సభలో చాలా మంది హృదయాలను కలచివేస్తోంది. చాలా సందర్భాలలో ప్రభుత్వాలతో సంబంధం లేకపోయినా, ఒక పటిష్టమైన ప్రణాళిక లేకపోవడం వల్ల, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వల్ల, మానవీయత లేకపోవడం వల్ల, పోలీసు వ్యవస్థ సజావుగా తమ బాధ్యతలను నిర్వర్తించలేకపోవడం వల్ల భాగ్యనగరంలోనూ, మరియు రాష్ట్ర వ్యాప్తంగానూ, స్కూల్ పిల్లలు యాక్సిడెంట్ల వల్లనూ, మరియు ఆటో ప్రమాదాలతోనూ చనిపోవడం జరుగుతోంది.

గౌరవ పాఠశాల విద్యా శాఖా మంత్రి గారే కాకుండా గౌరవ హోమ్ మంత్రి గారు కూడా బాధ్యత వహించి, సమాధానం చెప్పాలి. తమరి ద్వారా గౌరవ పాఠశాల విద్యా శాఖా మంత్రి వర్యులు, హోంశాఖా మాత్యుల దృష్టికి తీసుకువచ్చేది ఏమిటంటే, పాఠశాలలు హైదరాబాదు నగరంలో చాలా ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయాయి. పాఠశాలలు విడిచిపెట్టినపుడు ఒకే టైమింగ్స్‌ను పాటిస్తూ, అన్ని పాఠశాలలూ ఒకటేసారి ఒదిలిపెట్టడం వల్ల ట్రాఫిక్ జామ్ అవుతోంది.

ట్రాఫిక్ జామ్ అయిన తరువాత దానిని క్లియర్ చేయడానికి పోలీసు శాఖ దాని మీద శ్రద్ధ చూపించడం లేదు. ఎక్కడైతే మెరుగైన సేవలు కావాలో, అక్కడ లీస్ట్ ప్రయారిటీ ఇచ్చి, మిగతా అనవసరమైన విషయాలలో ఎక్కువ ఉత్సాహం చూపిస్తూ, ఉదాహరణకు హెల్మెట్లు లేని వారిని పట్టుకోవడం వంటివి చేస్తున్నారు కాని, మానవతా దృక్పథంతో వ్యవహరించి, ఈ విషయంపై తీవ్రంగా చర్చించి, లోతుగా వెళ్లి పరిష్కార మార్గం చూడాలి. గౌరవ హోం మంత్రిగారు దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, ట్రాఫిక్ సమస్య గురించి సభ్యులందరికీ తెలుసు. రోజు రోజుకీ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడానికి, పౌరులకు రక్షణ కల్పించడానికీ అనేకమైన చర్యలు తీసుకుంటున్నాము. అందులో భాగంగా ఈ ప్రశ్నకు సంబంధించినంత వరకూ, అన్ని రకాలుగా ట్రాఫిక్‌ను రెగ్యులేట్ చేస్తూ ఎన్‌ఫోర్స్ చేస్తున్నాము. ఒక ఆటోలో ఆరుగురు కంటే ఎక్కువ మందిని ఎక్కించుకోకుండా వుండేందుకు చర్యలు తీసుకుంటున్నాము. ఆ తరువాత ఒకే

స్ట్రెచ్‌లో 20, 30 పాఠశాలలు వుండడం వల్ల ఒకేసారి వేలాది మంది విద్యార్థులు బయటకు వచ్చి తమ ఇళ్లకు చేరుకోవడం చాలా ఇబ్బందవుతోంది.

అందుకని ఆ టైమింగ్స్ మార్చేలా ప్రయత్నాలు చేస్తున్నాము. దాని తరువాత మునిసిపల్ కార్పొరేషన్‌తో సైన్ బోర్డులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, మునిసిపల్ కార్పొరేషన్ వారిని సమన్వయ పరచి, ఆ డిపార్టుమెంట్లు చేయవలసిన వాటికి ప్రతిపాదనలను పంపించడం జరిగింది. ఆ విధంగా రెగ్యులేటర్ చేయడానికి పోలీసు డిపార్ట్‌మెంట్ ద్వారా తీసుకోవలసిన అనేక చర్యలను తీసుకుంటున్నాము.

అందుకోసం, స్టూడెంట్స్‌తో, పేరెంట్స్‌తో, మేనేజ్‌మెంట్స్‌తో అవగాహనా సదస్సులను ఏర్పాటు చేసి, యాక్సిడెంట్లను తగ్గించడానికి, భద్రత కల్పించడానికి అన్ని విధాలుగా పోలీసు శాఖ కృషి చేస్తుందని, గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, ఈ విషయాలలో కొన్ని ప్రతిపాదనలను పంపిస్తే, ఆ డిపార్టుమెంట్ల నుంచి ఉత్తర్వులు జారీ కావలసి వుంది కాబట్టి, ఇది వచ్చే సంవత్సరం మార్చి తరువాత అమలు జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## వివిధ సమాఖ్యలకు నిధుల కేటాయింపు

ప్రశ్న నెం.106(4349)

Sri Nomula Narsimhaiah, Sri M.A.Gafoor (Kurnool), Sri Sunnam Rajaiah (Bhadrachalam), Sri T. Veerabhadram (Khammam), Sri J. Ranga Reddy (Miryalagua), Sri Paturu Ramaiah (Nidumolu), Sri M. Narsimha (Ibrahimpatnam), Sri K. Lakshmana Murthy (Nagur) and Sri K. Venkatanarasaiah (Madhira) -

Will the Minister for Rural Development, Rural Water Supply, Employment Generation and Backward Classes Welfare be pleased to state:

a) whether it is a fact that the Societies and Federations in which washermen, barbers, toddy tappers are members, are meant to fulfill their financial needs and strive for their welfare;
b) if so, the amount allocated to various Federations and the amount spent thereon; and
c) the details of results achieved so far?

**Minister for Rural Development (Sri D. Srinivas):**

a) Yes Sir.
b) The following amounts were allocated and spent for implementation of the schemes by the Federations.

A.P. Washermen Federation Limited, Hyderabad:

An amount of Rs.29.04 lakhs has been spent out of an amount Rs. 75.00 lakhs provided during 2005-06.

A.P. Nayee Brahmin Federation Limited, Hyderabad:

An amount of Rs. 24.65 lakhs has been spent out of an amount of Rs.35.00 lakhs during 2005-2006.

c) A.P. Washermen Federation Limited, Hyderabad :

Since its inception, 1127 Primary Washermen Cooperative Societies have been sanctioned Medium Term loans with an amount of Rs.663.00 lakhs benefiting 59368 Washermen Professional members. 1613 Dhobighats have been constructed with an amount of Rs. 18.04 crores.

d) <u>A.P. Nayee Brahmin Federation Limited, Hyderabad :</u>

Since its inception, 583 Primary Nayee Brahmin Cooperative Societies have been sanctioned Medium Term loans with an amount of Rs.377.36 lakhs benefiting 32227 Professional Nayee Brahmins.

ఉ.10.10

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రిగారి మొదటి ప్రశ్నకు చెప్పిన సమాధానానికి అభినందిస్తున్నాను. కానీ రెండవ ప్రశ్నకు చెప్పిన సమాధానికి నా అసమ్మతిని తెలియజేస్తున్నాను. వారు ఖర్చు చేసిన సొమ్ము వివరాలు ఇచ్చారు. 'ఊరు మొత్తానికి ఒక కోడిని ఇస్తే, ఇంటికో ఈక చొప్పున వచ్చింది' అన్న చందంగా ఉంది. ముఖ్యమంత్రి గారు స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటిని పిలిచి రెవ్యూ చేశారు. ఆ సందర్భంలో ఒక బుక్ కూడా రిలీజ్ చేశారు. దాని ప్రకారం, ఆంధ్ర ప్రదేశ్‌లో బి.సి. కార్పోరేషన్ టార్గెట్, 94 బి.సి. కులాలకు సంబంధించింది 6715, అందు ఒప్పుకొన్న లక్ష్యం 2751 మించి చేస్తున్నాము. 1495లో గ్రౌండ్ చేసినవి 638. ఇది నవంబరు మాసం వరకు సంబంధించిన లెక్కలు. నాయి బ్రాహ్మణు, రజకులు, కల్లుగీత కార్మికులు ఈ మోతాదులోనే ఉంది. ముఖ్యమంత్రి గారు ప్రభుత్వానికి మంత్రికి తెలియజేసేదేమంటే, 'డ్వాక్రా' పేరుతో బ్యాంకులు అప్పులు ఇస్తున్నాయి. నాబార్డు కి సంబంధించి ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చిన తరువాత బ్యాంకర్లు ముందుకు వచ్చి అప్పులు ఇస్తున్నారు. అందువల్ల వారికి కొద్దోగొప్పో ఇచ్చినట్లు కనిపిస్తున్నది. ఈ వర్గాలకు చెందిన కేటాయింపులు అప్‌లిఫ్ట్‌మెంట్ నామమాత్రంగా ఉంది. మీరు ఈ పథకాన్ని నాబార్డు తో లింకప్ చేయండి. బి.సి. కార్పోరేషన్‌కి జిల్లా రాష్ట్ర స్థాయిలో దీనికి సంబంధించిన ఆఫీసులు ఉన్నాయి. అలాగే అప్పులు ఇప్పించడం వల్ల వారికి కొద్దోగొప్పో లాభం జరుగుతుంది. మంత్రి గారు 'సి' ప్రశ్నకు ఇచ్చిన సమాధానాన్ని చూస్తే బాధ వేస్తోంది. రజక ఫెడరేషన్, క్షురకులకు ఇచ్చిన బడ్జెటు వారి జీతాలకే సరిపోతోంది. అందుకనే నేను ప్రభుత్వం యొక్క అటెన్షన్‌ని డ్రా చేయాలనుకొంటున్నాను.ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రి గారు,బి.సి. మంత్రి గారు పేదలకు ఎంతో సహాయం చేస్తామంటున్నారు. బడ్జెటు ఇచ్చే విషయంలో నేను డినై చేయడం లేదు. కానీ మా దగ్గర 'బహు రూపాల వేషగాళ్లు వస్తారు, వాళ్లను ఎట్లా ఉంది పరిస్థితి అని అడిగితే, తుమ్మాకులతో విస్తర్లు కుట్టాము, రంధ్రాలు పడ్డ గరిటెతో పోశాము, బాగా భోజనం చేసి పోయారు' అన్న చందంగా ఉంది. ఇది మీ కేటాయింపు సారాంశమని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరుతున్నాను. నాబార్డు లింకప్‌తో ఫెడరేషన్స్ అన్నింటికి, జిల్లాలో ఉన్న బి.సి. కార్పోరేషన్ అడ్డ ంపెట్టి ఎట్లా అప్పులు ఇస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, నోముల నర్సింహయ్య గారు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. వాస్తవంగా అమౌంట్ తక్కువ కాదు. దురదృష్టవశాత్తు, కొన్ని కారణాల వల్ల కావలసినంత మంది ముందుకు రావడం లేదు. బ్యాంకు లింకప్ ప్రోగ్రామ్స్ ఉన్నాయి. 'ఇందిరా క్రాంతి పథం' క్రింద గ్రూపులకు బ్యాంకు లింకేజీ ద్వారా ఋణాలు ఇస్తే వారు బాగుపడుతున్నరు, అలానే ఇవ్వడానికి పరిశీలించండని చెప్పారు. వారి అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. 'ఇందిరా క్రాంతి పథం' లో బ్యాంకర్లు పరిగెత్తుకొంటూ ముందుకు వచ్చిమరీ ఋణాలు ఇస్తున్నారు. ఎందుకంటే అందులో వంద శాతం రీపేమెంట్ జరుగుతోంది. ఆర్థిక సహాయం ఇచ్చినప్పుడు, వారు కిస్తు కట్టాలని కోరడమే కాకుండా, అది మన బాధ్యత. నోముల నర్సింహయ్య గారు చెప్పినట్లు త్వరలోఖచ్చితంగా పరిశీలిస్తాను. అది కూడా నాకు సంబంధించిన డిపార్ట్‌మెంటే కాబట్టి అధికారులతో మాట్లాడి, వెనుకబడిన కులాలకు సంబంధించిన యువకులకు వారి వారి వృత్తి పరంగా, ఈ రకంగా గ్రూప్స్ వారిగా లోన్స్ ఇచ్చే కార్యక్రమం పరిశీలిస్తాము. దీన్ని మెటీరియలైజ్ చేసే ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రిగార్కి నా సూచన ఏమంటే, 'వెలుగు' కార్యక్రమాన్ని చూస్తున్న ఏజన్సీలకు జిల్లా స్థాయిలో ఒక పి.డి., తప్ప మిగిలిన సిబ్బంది ఎక్కువగా లేరు. మీకు సంబంధించిన బి.సి. కార్పోరేషన్‌లో, మండల అభివృద్ధి అధికారులు ఉన్నారు. మీరు ఫెడరేషన్‌కి నాబార్డుతో లింకప్ చేసి ఖచ్చితంగా ఫెడరేషన్‌లో ఉన్న వృత్తి దారులను గ్రూపులుగా చేసి, ఒకరికి ఒకరు షూరిటీ ఉండేట్లు చేస్తే లోన్ రీపేమెంట్ ఉంటుంది. మధ్య దళారీల బెడద పోతుంది. మీ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఫెడరేషన్‌ద్వారా అప్పులు వచ్చింది కూడా నామమాత్రమే. పైరవీ కారులు మేసింది ఎక్కువగా ఉంది, చేసింది తక్కువగా ఉంది. 'వెలుగు' కి ఏజన్సీ లేదు. మీకు ఏజన్సీ ఉంది. రాష్ట్ర స్థాయిలో ఏజన్సీలు ఉన్నాయి. వీటిని ఒకటి చేసి కోఆర్డినేట్ చేస్తే ఇష్యూ అవుతుంది. కోఆర్డినేట్ చేసి ఎప్పటి వరుకు చేస్తారు. మీకు సంబంధించినంత వరకు ఆఫీసర్స్ తో మీటింగ్ పెట్టుకొని టైమ్ బౌన్డ్ గా పెట్టుకొని చేయండి. 20 మాసాలు ఇప్పటికే అయిపోయాయి. చివరి సంవత్సరంలో మన కుర్చీలు సదురుకొనే పని చేస్తాము. మీరు టైమ్ బౌన్డ్‌గా కార్యక్రమాన్ని చేపట్టి చేయండి.

శ్రీ డి. శ్రీనివాస్ :- అద్యక్షా, 'ఇందిరా క్రాంతి పథం' క్రింద కావాల్సినంత ఆర్గనైజేషన్, కెపాసిటీస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్నాయి. 'వెలుగు' మా దగ్గర లేదు. బి.సి. కార్పోరేషన్ 'రాజీవ్ అభ్యదయ యువశక్తి' కార్యక్రమం పకడ్బందీగా జరగాలని వీరితో చేయిస్తున్నాము. వారి సూచనలతో మేమూ అంగీకరిస్తున్నాము. దీనిని ఎగ్జామిన్ చేసి, యువకులను మోటివేట్ చేసి, గ్రూప్ లోన్స్‌లో వారికి గ్యారెంటర్స్‌ని తీసుకొని, ఎట్లా చేయగల్గుతామో, సూపర్విజన్ పెట్టి తీసుకొన్న డబ్బు ఉపయోగపడేట్లు, దీని ద్వారా సంపాదించిన దానిలో బ్యాంకుకు కట్టేట్లు , తగు చర్యలు తీసుకోడానికి ఖచ్చితంగా వచ్చే బడ్జెటులోపు ఆలోచన చేస్తాము. దీనికి కొంచెం మోటివేట్ చేసి, కొంత అవగాహనతో చేయాల్సి ఉంటుంది. కాబట్టి, దాని చర్యలు ఇమీడియట్‌గా మొదలు పెడతామని మనవి చేస్తున్నాను.

ఉ.10.20

## నిఘా, అమలు విభాగాన్ని పటిష్టపరచుట

ప్రశ్న నెం .107(4346 )

శ్రీ ఎస్. ఉదయ భాను (జగ్గయ్యపేట), టి. గోపాల కృష్ణ - గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ. నిఘా ఈఅమలును మరింతగా ఇపటిష్ట పరచాల్సి ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, దానిని పటిష్ట పరచడానికి ప్రభుత్వం వద్ద ఏవైనా ప్రణాళికలు ఉన్నాయా?

ఇ. ప్రతి జిల్లాలో నిఘా పోలీసు స్టేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా?

**హోం శాఖా మంత్రి ( శ్రీ కె.జానారెడ్డి ) :**అధ్యక్షా,

అ. అవునండీ.

ఆ. 21-10-03 తేదీ గల ప్రధాన పరిపాలన ( జి.పి. ఎం . అండ్ ఆర్ ) శాఖ జీఓ. ఆర్.టి. నెం . 4946 ద్వారా నిఘా, అమలు శాఖను పటిష్ట పరచడానికి కార్యాచరణ ప్రణాళికను ఆమోదించడమయింది.

1. సిబ్బంది సామర్థ్యం పెంచడం :

ఎ. 2004-05 సంవత్సరంలో 15 ఎ.ఇ.ఇ. ల పోస్టుల మంజూరు.

బి. 2005-06 సంవత్సరంలో 5 అదనపు యూనిటు కార్యాలయాలు మంజూరు.

సి. 2006-07 సంవత్సరంలో మరో అదనపు యూనిటు కార్యాలయాలు మంజూరు.

2. కంప్యూటరైజేషను.

3. వాహ నాలు :

ఎ. 13 యూనిట్లలో ప్రతిదానికి అద్దెపై ఒక అదనపు వాహనం .

బి. ప్రధాన కార్యాస్థాన కార్యాలయానికి 6 కొత్త వాహనాల కొనుగోలు.

4. పరికరాలు:

2004-05 నుండి 2006-07 సంవత్సరాలలో పరికరాలు అంటే సెల్‌ఫోనులు, డిజిటల్ కెమేరాలు, ఆడియో రికార్డర్లు, జిరాక్స్ మెషిన్లు మొదలైనవి.

ఇ. పరిశీలనలో ఉంది.

శ్రీ ఎస్. ఉదయభాను : అధ్యక్షా, ఈ అవినీతి అనేది రాష్ట్ర అభివృద్ధికి ఆటంకంగా ఉంది. దానిని పూర్తిగా అంతం చేసినప్పుడే ప్రగతి మనకు సాధ్యం అవుతుంది. అందువల్ల దీనిని ఈ విజిలెన్సు ఎన్ఫోర్స్‌మెంట్‌ను శాఖ రాష్ట్ర,స్థాయిలో బాగా పటిష్ఠం చేయాలి. ముఖ్యంగా విజిలెన్సు ఎన్ఫోర్స్‌మెంట్ శాఖకు ప్రత్యేక అధికారులను ఇవ్వాలి

ముఖ్యంగా ఈ అవినీతికి వ్యతిరేకంగా సినిమాలు కొన్ని విడుదల అయ్యాయి. అవి భారతీయుడు, ఠాకూర్, అపరిచితుడు వంటి సినిమాలు . అవి ఘన విజయాన్ని సాధించాయి. రాష్ట్ర ప్రజలలో అవినీతి అనేది ఈ నాడు ఎంతో ఏహ్యాభావనను కలిగిస్తున్న విషయం . ఈ విజిలెన్సుకు సంబంధించి తెలియని సాధారణ పౌరునికి కూడా ఈ విజిలెన్సు ఎన్ఫోర్స్‌మెంట్ అన్న దానిని గూర్చి కింది స్థాయి ప్రజలలో తెలిపేందుకుగాను ప్రజలలో అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ ఆదాయాన్ని కొల్లగొట్టే నాయకులు, అదే విధంగా ప్రభుత్వ పథకాలు అమలు జరుగకుండా అడ్డుకోబడుతున్న , అవకతవకలు జరిగినప్పుడు వాటన్నిటినీ విజిలెన్సు శాఖ ప్రజలకు తెలియజేసే విధంగా సదస్సులు నిర్వహించాలి. అప్పుడే ఈ శాఖ పటిష్ఠంగా తయారవుతుంది.

ముఖ్యంగా ఈ రోజు రాష్ట్రంలో 23 జిల్లాలలో కేవలం 13 జిల్లాలలో వీటి శాఖలు ఉన్నాయి. మిగిలిన 10 జిల్లాలలో ఈ విజిలెన్సు శాఖలు లేవు. అక్కడ కూడా ఈ శాఖలను ఏర్పాటు చేయాలి. దీనికి ఎస్.పి. స్థాయి అధికారిని నియమించాలని, అదే విధంగా ఈ విజిలెన్సు ఎన్ఫోర్స్‌మెంట్ శాఖకు సంబంధించిన కార్యాలయాలలో అనేక రకాల సిబ్బంది అవసరం ఉంది. అంటే ఇంజినీరింగ్, ఎమ్.ఆర్.ఓ.లు, డిఎస్.పి, ఇద్దరు సి.ఎ లు, ఇద్దరు ఎస్.ఐ లు, ఇద్దరు పోలీసు కానిస్టేబుల్స్ ఉండాలి. వారందరికీ జిల్లా కార్యాలయంలో వర్క్ చేసేందుకు అవసరమైన విధంగా సరైన వెహికల్సు లేవు. సాంకేతిక పరికరాలు లేవు. టెలిఫోన్, డిజిటల్ కెమెరాలు, ఆడియో వీడియో సౌకర్యాలు ఇవన్నీ కావాలి. అవి ఉన్నట్లయితే జిల్లాలో విజిలెన్సు శాఖ వారు ఎక్కడైనా రైడ్ కు పోయినప్పుడు పూర్తి స్థాయిలో ఈ ఎన్‌ఫోర్స్‌మెంట్ మీద ఫలితాలు తీసుకు రావడానికి అవకాశం ఉంటుంది. ఆ శాఖ పటిష్ఠంగా ఉండి, బాగా పని చేస్తే కోట్లాది రూపాయల ఆదాయం ప్రభుత్వానికి వస్తుంది. ఈ వచ్చిన ఆదాయంలో 10 శాతం ఖర్చు చేసినట్లయితే ఈ శాఖ ఇంకా బాగా పటిష్ఠంగా తయారై, ఇంకా బాగా పని చేయగలదని మంత్రి గారికి తమ ద్వారా నా సూచన.

ఈ శాఖలో కమర్షియల్ టాక్స్ అధికారి ఒకరు, డెప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ అధికారి ఒకరు, ట్రాన్స్‌పోర్ట్ శాఖ అధికారి ఉండాలి. రెవిన్యూ లో అనేక కోట్లాది రూపాయల బకాయిలు ఉన్నాయి. విజిలెన్సు వారికి దానిని అప్పగించినట్లయితే తప్పకుండా వారు వసూలు చేయడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా ముఖ్యంగా విజిలెన్సు శాఖలో పని చేసే సబ్బంది నిజాయితీ కలవారే ఉంటారు. అటువంటి అధికారులకు తగిన విధంగా ఎలవెన్సులు ఇవ్వాలి. ఈ రోజు రాష్ట్రంలో ఎ.సి.పి, గ్రే హౌండ్స్ కానీ, అదే విధంగా పోలీసు ఎకాడమీలో పని చేసే సిబ్బందికి సాలరీలు ఇన్సెంటివ్‌లు ఏ విధంగా ఇస్తున్నారో , అదే విధంగా

విజిలెన్సు సిబ్బందికి అందరికీ కూడా శాలరీ ఇన్సెంటివ్‌లు ఇవ్వాలి. గ్రే హౌండ్స్, పోలీసు అకాడమీలో 30 శాతం ఇన్సెంటివ్ ఇస్తున్న విధంగా ఈ సిబ్బందికి కూడా ఇస్తే విజిలెన్సు శాఖ వారు నిజాయితే గల వారు , కాబట్టి ఇలా ఇవ్వడం మూలంగా వారు ఇంకా ఉత్సాహంగా పని చేస్తారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేయడానికి అవకాశం ఉంటుంది. విజిలెన్సు శాఖ పటిష్టంగా పని చేయడం ద్వారా రాష్ట్రం సర్వతోముఖ అభివృద్ధి చెందుతుందని మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, వాస్తవం . ఈ డిపార్ట్‌మెంటును చాలా పటిష్టపరచే అవసరం ఉందని ప్రభుత్వం భావించి అందుకు ఇప్పటికే కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. వచ్చిన ప్రతిపాదనలు మిగతా చర్యలు 2006-07 వ సంవత్సరంలో చేపట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నాము. దానికి సంకేతంగా గౌరవ సభ్యులు ఇక్కడ గుర్తు చేస్తున్నారు. 2003-04 , 2004-05, 2005-06 సంవత్సరాలను పోలిస్తే డిటెక్షన్ ఎవిన్షను చేసిన కేసులు 2003 సంవత్సరంలో రు.282 కోట్లు ఉంటే , 2004 లో రు.763 కోట్లు, 2005-06 సంవత్సరంలో రు.827 కోట్లకు ఈ విషయంలో డిటెక్టు చేయడం జరిగింది. ఎవిషన్‌ను రెవ్యూ కూడా 2003-04 సంవత్సరంలో 132 కోట్లుగా , 2004-05 లో 265 కోట్లు , ఇప్పటి వరకూ ఈ సంవత్సరం 265 కోట్లు అంటే 130 కోట్ల రూపాయలు ఇన్‌క్రీజ్ చేయగలిగాము. ఆ తర్వాత ఈ శాఖకు సంబంధించిన అంశాలను ప్రజలకు తమరి ద్వారా సమాచారం రాబట్టడానికి ఆ శాఖలు సక్రమంగా పని చేయడానికి ఇప్పటికప్పుడు ఈ శాఖ నుండి అనేక రకాల రిపోర్టులను వారికి తెలియ జేయడానికి పంపిస్తున్నాము. దానితోబాటు ప్రజలకు కూడా తెలియజేసే విషయాన్ని తప్పకుండా పరిశీలించి అప్పుడప్పుడు అడ్వర్టైజ్‌మెంట్ లేక సదస్సుల ద్వారా తెలియజెయడానికి ఏర్పాటు చేస్తున్నాము. ఆ తర్వాత ముఖ్యంగా ఎసిబి అప్పీలు, ఇతర చోట్ల ఈ శాఖ కూడ ఎర్దైతే ఎక్స్‌ట్రా పే మెంట్ ఇవ్వడం గురించి సభ్యులు సూచన చేశారో వాటిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని పరిశీలిస్తుందని తెలియజేస్తున్నాను. ఇప్పటికి 13 యూనిట్సు రాష్ట్రంలో ఉన్నాయి. ఇంకా ప్రతి జిల్లాలో వీటికి కార్యాలయాలు కావాలని వారంటున్నారు. ప్రభుత్వం దాని గురించి యోచిస్తుంది. 9 యూనిట్స్‌ను మంజూరు చేయడం జరిగింది. అవి 2006-07 సంవత్సరం నుంచి ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నాము.

## వరదల కారణంగా ముంపుకు గురైన పాతబస్తీ ప్రాంతాలు

ప్రశ్న నెం . 108 (4148)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ (చాంద్రాయణగుట్ట ), ముంతాజ్ అహమ్మద్ ఖాన్ (యాకత్‌పురా), ముహ్మద్ ముక్తాద్ ఖాన్ (కార్వాన్), సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ (చార్మినార్), మహ్మద్ మోజాం ఖాన్(ఆసిఫ్‌నగర్) – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ. హైదరాబాదు, సికింద్రాబాదులలోని అనేక ప్రాంతాలు ముఖ్యంగా పాత నగరంలోని ప్రాంతాలు ఇటీవలి వరదలలో మునిగిగపోయిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, వరదకు నష్టపడిన ప్రాంతాలు, అందుకు గల కారణాలు ఏమిటి?

ఇ. అవి తిరిగి ఆవృత్తం కాకుండా నివా రించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**మునిసిపలు పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు): అధ్యక్షా,**

అ. ఈ సంవత్సరం వర్షాకాలంలో మున్నెన్నడూ లేని విధంగా కురిసిన భారీ వర్షాల మూలంగా , నగరంలో కొన్ని లోతట్టు ప్రాంతాలు నష్టానికి గురి అయినట్లు, కొన్ని ప్రాంతాలలో నీరు నిల్వ చేరినట్లు తెలియవచ్చింది.

**ఆ.** నష్టపడిన ప్రాంతాల జాబితాను సభా సమక్షంలో ఉంచడమైంది. **(అనుబంధము -1)**
అందుకు గల కారణాలు : నాలాలను, జలాశయాలను ఆక్రమించడం, రోడ్లపై ప్రాదేశిక మురుగు పారుదల వ్యవస్థ సరిపడునంతగా లేకపోవడం .నగర జనాభా అధిక పెరుగుదల ఫలితంగా మౌలిక సదుపాయాలు సరిపోక పోవడం.

ఇ. హైదరాబాదు మునిసిపలు కార్పొరేషనరుకు చెందిన ఇంజనీరింగు, కేంద్ర అత్యవసర విభాగం వారు నీటిని తీసి వేయడానికి అనేక చర్యలు తీసుకున్నారు. కీలక ప్రాంతాలలో నీరు నిల్వ చేరకుండా సరిచేస్తున్నారు. 175 నీరు నిల్వ చేరే స్థావరాలను గుర్తించడం జరిగింది రూ. 2.00 కోట్ల కంటే ఎక్కువ ఖర్చుతో యుద్ధప్రాతిపదికపై దిద్దుబాటు చర్యలు చేపట్టడం జరిగింది. నీటి నిల్వను తొలగించడం కోసం ఈ అదనపు కాచ్‌పిట్లను ఏర్పాటు చేయడం అయింది. డివిజను స్థాయిలో పంపులు, కార్మికులు, వాహనాలు మొదలైనటువంటి సామాగ్రితో రేయింబవళ్లు అత్యవసరంగా హాజరయ్యేందుకు ప్రత్యేక అత్యవసర దళాలను ఏర్పాటు చేయడమైంది. వాటికి అదనంగా, మనుషులను, పంపులు మొదలైనటువంటి సామాగ్రిని అదనంగా ఇవ్వడానికి, అంతేగాకుండా, పడిపోయిన చెట్లను తొలగిం చడానికి తదితర అత్యవసర పరిస్థితుల కోసం కేంద్ర అత్యవసర దళం ఒక దానిని కూడా ఏర్పాటు చేయడమయింది.

వీటికి అదనంగా, కిర్లోస్కర్ కన్సల్టెంట్ సిఫారసుల ఆధారంగా నగరంలో వరద నీటి , డ్రైనేజి నెట్ వర్క్‌ను సమగ్రంగా అభివృద్ధి పరచేందుకు పథకం ఒక దానిని రూపొందించడమయింది. దీనిని అమలు పరచడం కోసం సిద్ధం చేయడమయింది.

ఉ.10.30

جناب سید احمد پاشاہ قادری-منسٹر صاحب جو تحریری جواب دیے ہیں اسمیں یہ بتایا گیا ہے کہ نالاؤں اور تالابوں کے پاس ناجائز قبضے، سڑکوں پر ناموزوں ڈرینج نظام کا نصب اور شہری آبادی میں بڑے پیمانہ پر اضافہ جسکے نتیجہ میں انفراس ٹیکچر کے نامناسب بے قاعدہ شہری پھیلاؤ- میں یہ کہنا چاہتا ہوں کہ ابھی بھی بہت سارے علاقے ایسے ہیں جہاں پر امدادی کام نہیں ہوئے ہیں- اس رپورٹ میں یہ بھی بتایا گیا ہے کہ جہاں پر پانی جمع ہو گیا تھا اس کی نکاسی کی گئی- پرانے شہر میں لکشمی نگر، احمد نگر پرشانت نگر (Langerhouse) ندیم کالونی، افضل ساگر سلم، سیتارام باغ سلم، حافظ بابا نگر، دبیر پورہ، تالاب کٹہ، نشیمن نگر سادت نگر وغیرہ میں پانی جمع ہو جانے کی وجہہ سے یہاں پر کافی تباہی اور نقصان ہوا ہے- یہاں پر کوئی ریلیف تقسیم عمل میں نہیں آئی- جبکہ دیگر متاثرہ علاقوں میں گیاس کا تیل اور چاول تقسیم کئے گئے-یہاں کے لوگ کافی پریشان ہیں- میرے حلقہ چارمینار میں رنگاریڈی کا کچھ علاقہ بھی شامل ہے جیسے شاہین نگر، عثمان نگر اور رائل کالونی اور مینار کالونی میں تقریباً 1500 مکانات پانی میں ڈوبے ہوئے ہیں جسکی وجہہ سے وہاں پر چار لڑکے مر چکے ہیں-وہاں پر حکومت کی جانب سے کسی قسم کی کوئی امداد نہیں دی گئی-وہاں کے لوگ دو تین مہینوں سے بے گھر ہو گئے ہیں- ان لوگوں کو امداد دینا چاہئے- ان لوگوں کی راحت کاری کیلئے کوئی متبادل انتظام کیا جانا چاہئے-کرلوسکر کمیٹی کی سفارشات کے تعلق سے کہا گیا ہے کہ اس کو روبعمل لانے کا کام کر رہے ہیں-یقیناً شہر حیدرآباد کیلئے مستقل حل کی ضرورت ہے- شہر کی بڑھتی ہوئی آبادی کیلئے کرلوسکر کمیٹی کی سفارشات کو روبعمل لایا جائے-اس پر میں یہ پوچھنا چاہتا ہوں کہ اس کی عمل آوری پر کتنا بجٹ خرچ ہونے والا ہے- الجوبلی کالونی ، چندرائن گٹہ کے ایک حصہ میں temporaryنالا بنایا گیا تھا اس کی وجہہ سے کئی مکانات زیر آب ہو گئے ہیں-میں منسٹر صاحب سے یہ پوچھنا چاہتا ہوں کہ کرلوسکر مشیران کمیٹی پر عمل آوری کیلئے کتنا بجٹ مقرر کیا گیا ہے اور اس کو پورا کرنے کیلئے کہاں سے بجٹ لایا جا رہا ہے-

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, మొదటసారి వచ్చిన వర్షాలను గుర్తించి వెంటనే యుద్ధ ప్రాతిపదికన 2 కోట్లరూపాయలు హెచ్చించి తాత్కాలికమైన ఏర్పాటు చేయడం జరిగింది. నష్టం జరిగిన మాట, నీళ్లు నిల్చిన మాట ఇందాకే చెప్పాను. 3,4 రోజులు కూడా నీరు పోనటువంటి ప్రాంతాన్ని 2 వసారి వర్షం వచ్చేటప్పటికి ఆ ప్రాంతం అంతా బాగు చేయడం తాత్కాలింకంగా వెంటనే నీరు పోవడం జరిగింది. దీనిని శాశ్వతంగా పరిష్కారం చేయాలి, అసలు ప్రధానమైన కారణం ఏమంటే ఆక్రమణలు చాలా వున్నాయి. నాలాలు అన్నీ కూడా పూర్తిగా ఆక్రమణ జరిగింది. ఈ అక్రమణ తొలగించే సందర్భంలో ఎంఎంఐ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు పూర్తిగా సహకరిస్తున్నారు. ఆ విషయంలో మా అధికారులు కూడా చాలా సంతోషంగా కార్యక్రమన్ని చేస్తున్నారు. దీనికి ప్రధానమైన కారణము ఆక్రమణలే, ఆక్రమణలు అన్నీ తొలగించాలని దీనిని 14 ప్రాజెక్టులుగా నిర్ణయం చేసి మొత్తం పాత బస్తీ, కొత్త సిటిలో మురుగు నివారణ కోసం ఇలాంటి విపత్తు వచ్చినప్పుడు ఆదుకోవడం కోసం ఏ విధమైన ప్రమాదం లేకుండా చేయడం కోసం 139 కోట్ల రూపాయలతో ఒక పథకాన్ని తయారు చేయడం జరిగింది. చాలా సమాచారం వున్నది. బొమ్మలు, మ్యాపులు, ఫొటోలు ఉన్నాయి. వీటి అన్నిటికి కూడా సమాధనం చెప్పడం కోసం ఒక గంట సేపు పడుతుంది. అందుచేత నేను తమరి ద్వారా కోరేది ఏమంటే నేను టైము తీసుకుంటాను, వారు నా దగ్గరకు వచ్చినట్లయితే, మీటింగ్‌లో మా ఆఫీసర్సును పిల్చి పూర్తిగా చర్చించి దానిని నివారించేందకు మేము తీసుకుంటున్న చర్యలు అన్ని వారికి వివరంగా చెబుతాము. అశ్రద్ధ చేయడం లేదు. The Municipality is very particular to solve this problem. దానికి కావలసిన కార్యక్రమాన్ని రూపొందించి నిధులు కూడా ఉన్నంతవరకు ఖర్చు పె డుతున్నాము. ఇంకా నిధుల రావడానికి ఏర్పాటు చేస్తున్నాము. అంతే కాకుండా జెఎన్ఎన్‌యుఆర్ఎం ప్రాజెక్టు వున్నది. మీకు తెలుసు, ఆ ప్రాజెక్టు ద్వారా ఓల్డు సిటి, న్యూ సిటిఇవాళ ఉన్నటువంటి ఆక్రమణలు తొలగించి ఆధునికమైన నగరంగా చేయడానికి ముఖ్యంగా మురుగు సంబంధంగా 500 కోట్ల రూపాయలతో ఒక రిపోర్టు తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాము. జెఎన్ఎన్‌యుఆర్ఎం ద్వారా ఆ స్కీమ్‌లో మన పట్టణం కూడా ఇన్‌క్లూడ్ అయినది

పట్టణంలో పూర్తిగా ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం చేయడానికి చాలా ఇంటరెస్టుగా ప్రభుత్వం వున్నది. అధికారులు పనిచేస్తున్నారు. అవి అన్ని వారికి తెలుసు, కొన్ని విషయల్లో వారు కోపరేట్ చేస్తున్నారు. వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. కనుక ఇంకా పూర్తిగా వివరాలు కావలసివస్తే మా ఆఫీసర్సుతో మీటింగ్ పెట్టించి సంబంధించిన విషయలు అన్నీ క్షణంగా పరిష్కారం చేస్తాము.

ఉ.10.40

جناب سید احمد پاشاہ قادری- میں منسٹر صاحب کے جواب کو سماعت کیا ہوں- میں یہ کہنا چاہتا ہوں کہ کرلوسکر مشیران کمیٹی کے رپورٹ کے تحت 139 کروڑ روپیئے کی ضرورت ہے- لیکن آپ یہ بتارہے ہیں کہ اس رپورٹ کے مطابق 700 کروڑ روپیئے کا خرچ آتا ہے- جو بھی لوگ تالابوں پر ناجائیز قبضے کئے ہیں انھیں اٹھادیاجائیگا اور جو بھی نالوں پر مکانات تعمیر ناجائز طریقہ سے کرلئے گئے ہیں انھیں فوری ہٹا دیاجائیگا- ہماری تجویز ہے کہ حکومت ایسے لوگوں کو جو برسوں سے نالوں اور تالابوں کے اطراف اپنے گھریں تعمیر کرلئے ہیں اور اپنی زندگی گذاررہے ہیں انھیں کوئی متبادل جگہ فراہم کی جائے- بلدیہ کے آفیسرس یہ کہہ رہے ہیں کہ تقریباً 15 سال کے بعد ایسی بارش ہوئی ہے- یہ شہر میں ایک تاریخی بارش ہے- آفیسرس یہ بھی کہہ رہے ہیں کہ آئیندہ 10 تا 15 سال تک اسی قسم کی بارش ہوگی- یہ لوگ اپنے گھریں تعمیر کرنے کیلئے مختلف محکمہ جات جیسے بلدیہ، میونسپل، گرام پنچایت وغیرہ سے باضابطہ اجازت نامہ حاصل کئے ہیں- انھیں ہٹانے کیلئے پہلے کوئی متبادل جگہ فراہم کی جائے اس کے بعد ان مکانات کو توڑا جائے- افضل ساگر، حبیب نگر کا نالا جو ملے پلی میں واقع ہیں اس کے صفائی کے کام کی منظوری تو ہوگئی ہے اگر یہ کام جلد سے جلد مکمل کیا جائے تو وہاں کے لوگوں کو راحت ہوگی- میں پھر ایک بار حکومت سے مطالبہ کرتا ہوں کہ ان لوگوں کو کوئی متبادل انتظام کرکے ان کے قبضوں کا ہٹایا جائے-

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, కిర్లోస్కర్ కమిటి రూ.700 కోట్లకు సంబంధించి రిపోర్ట్ ఇచ్చిన విషయం వాస్తవం. ప్రస్తుతం రూ.190 కోట్ల విలువైన పనులు పూర్తిచేస్తున్నాము. ప్రాజెక్ట్‌లో భాగంగా రూ.700 కోట్ల విలువైన పనులు పూర్తిచేయవలసినదే, తప్పకుండా చేస్తాము. ఇల్లీగల్‌గా ఉన్న ఆక్రమణదారులను లీగల్ అధిగమించినా జరుగుతున్న మార్పులకు అనుగుణంగా, అభివృద్ధికి అనుగుణంగా చేయవలసిన అవసరం ఉన్నది. ఈనాడు ఉన్నటువంటి పరిస్థితులను చూస్తున్నాను. ఇప్పుడు ఉన్న ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఎన్‌క్రోచ్‌మెంట్స్ తొలగించాలి. పేదవారు అయితే కాంపెన్‌సేషన్ ఇస్తాము. పెద్దవారు అయితే మాత్రం వారికి కాంపెన్‌సేషన్ ఇవ్వకుండానే తొలగిస్తాము. గతంలో మురుగునీరు పోవటానికి కంటోన్మెంట్ ఏరియావారు వ్యతిరేకించారు. మన నీరు రావటానికి ఒప్పుకోలేదు. ఈనాడు జరిగిన పరిణామాలను దృష్టిలో పెట్టుకుని మా అధికారులు వారితో చర్చించిన తరువాత కన్విన్స్ అయి ఈ మురుగునీరు కూడా పోవటానికి అంగీకరించారు. అది ఒక ప్రాజెక్ట్‌గా తీసుకుంటాము. గౌరవసభ్యులు ఆందోళన చెందుతున్నారు. డిపార్ట్‌మెంట్‌కు, ప్రభుత్వానికి కూడా ఆందోళన ఉన్నది. ఈ నగరాన్ని అతి ఉన్నతమైన సదుపాయాలు కలిగిన మహానగరంగా ఆందోళన చెందుతున్న మనందరం కలసి ప్రయత్నంచేద్దాము. ఇంకేమైనా విషయాలు ఉన్నప్పటికీ గౌరవసభ్యులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటాము.

## సాధారణ ఔషధాల ధరల పెరుగుదల

ప్రశ్న నెం. 109 (4009)

శ్రీ దేవినేని రాజశేఖర్(కంకిపాడు) – గౌరవనీయులైన ఆర్థిక, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) విలువ ఆధారిత పన్ను (వ్యాట్) వల్ల రక్తపోటు, టి.బి, మధుమేహంతో పాటు సాధారణ మందులకు సంబంధించిన ఔషధాల ధరలు అసాధారణంగా పెరిగిన మాట వాస్తవమేనా;

ఆ) ఔషధాల నియంత్రణ శాఖ ఈ మందుల ధరలను తనిఖీచేయని మాట కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**ఆర్థిక, ఆరోగ్య, వైద, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య):**

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. పార్ధసారధి (ఉయ్యూరు): ఈ సమాధానం చాలా అన్యాయంగా ఉన్నది. వ్యాపారవర్గాలే రేట్లు పెరిగాయని ఒప్పుకుంటున్నాయి. ఉదాహరణకు వ్యాట్ టాక్స్ రాకముందు 'స్టామినా' రూ.27 ఉంటే దానిని ఈనాడు రూ.37కు మెడికల్ షాప్స్‌లో అమ్ముతున్నారు. వ్యాట్ ఆధారంగా రూ.5 లక్షలు టర్నోవర్‌చేసే షాప్‌లకు, రూ.45 లక్షలలోపు టర్నోవర్‌చేసే షాప్‌లకు, అదేవిధంగా రూ.45 లక్షలకుపైన టర్నోవర్‌చేసే షాప్‌లకు ఒక్కొక్క రేటు విధించారు. కాని అన్ని షాప్స్‌లలో ఒకటే రేటు ఫిక్స్‌చేస్తున్న విషయం వాస్తవమా, కాదా? డ్రగ్ కంట్రోలర్స్‌కు మెడిసిన్స్ రేట్ల మీద ఎటువంటి నియంత్రణ లేకుండా ఉన్నది. ఉదాహరణకు కాల్షియం టాబ్లెట్స్ 'షెల్‌కాల్', ఎమ్.ఆర్.పి. రూ.37 ఉండగా రిటైలర్‌కు రూ.31కి వస్తుంది. అదేవిధంగా 'యుప్‌కాల్ ' ఎమ్.ఆర్.పి. రూ.37 ఉండగా రిటైలర్‌కు రూ.7లకే వస్తుంది. క్వాలిటీలో తప్పు ఉందా,రేటు ఫిక్సేషన్‌లో తప్పు ఉందా అనేది డ్రగ్ కంట్రోలర్స్ ఆలోచించాలి. ప్రభుత్వ హాస్పటల్స్‌లో మందులు ఉన్నాయి. అక్కడ తక్కువ రేటుతో వచ్చే మందులు ఇచ్చి పేషంట్స్‌కు అన్యాయం చేస్తున్నారు. డ్రగ్ కంట్రోలర్స్‌తో మందుల మీద పూర్తిగా కంట్రోల్ పెట్టి సరైన రేట్లకు ఇచ్చేట్లు చూడాలి. అంతేకాకుండా హాస్పటల్స్‌కు ఎటాచ్డ్‌గా ఉండే మెడికల్ షాప్స్‌లలో రూ.40 లక్షలకంటే ఎక్కువ టర్నోవర్ అవుతుంది కాబట్టి గవర్నమెంట్ హాస్పటల్ ఎటాచ్డ్ మెడికల్ షాప్స్‌కు కన్‌సెషన్స్ ఇవ్వాలి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, వ్యాట్ సిస్టమ్ వచ్చిన తరువాత మెడిసిన్స్ ప్రైసెస్ పెరిగాయనేది ప్రశ్న. నావద్ద ఉన్న సమాచారం ప్రకారం పెరగలేదు. పెరగకపోగా తగ్గవలసిన అవసరం ఉన్నది. గతంలో మెడిసిన్స్‌మీద 10% సేల్స్‌టాక్స్ ఉండేది. వ్యాట్ వచ్చిన తరువాత దానిని 4%కు తగ్గించటం జరిగింది. సేల్ ప్రైస్‌మీద ఉన్నది కాబట్టి ఆ డిఫరెన్స్ కన్జ్యూమర్‌కు బెనిఫిట్‌గా వెళ్లాలి. కాని మనం సేకరించిన సమాచారం ప్రకారం ఆ బెనిఫిట్ కన్జ్యూమర్‌కు వెళ్లటంలేదు. కనుక గౌరవనీయులైన శాసనసభ్యులకు మనవిచేసేదేమంటే సేల్స్‌టాక్స్‌నుండి వ్యాట్‌కు మారినందువలన రేట్లు తగ్గాలి తప్ప పెరిగే అవకాశమే లేదు. ప్రైసెస్ పెరిగాయంటే దానికి వేరే కారణమేదైనా ఉండాలి. రెండవ విషయం ఏమంటే వారు మరొక మాట చెప్పారు. 5 లక్షల లోపువారికి జీరో పర్సంట్ టాక్స్, రూ.40 లక్షలు సాలీనా టర్నోవర్ ఉన్నటువంటివారికి వ్యాట్ ప్రకారం 1% టర్నోవర్ టాక్స్ వేస్తున్నారు. అదే రూ.40 లక్షలకు మించి టర్నోవర్ ఉన్నవారికి 4% వేయటం జరుగుతోంది. ఈ నిర్ణయాలు క్రొత్తగా వచ్చినవి కావు. రాష్ట్రంలో ఎ.పి.జి.ఎస్.టి. అమలులో ఉన కాలంలోనే రూ. 2 లక్షలు లేక రూ.2 లక్షలలోపు అనే పరిమితి ఒకటి విధించి వారికి టాక్స్ ఉండదని చెప్పటం జరిగింది. రూ.2 లక్షలు పైబడినవారికి సుమారు 25% వరకు లో ఇన్‌కమ్ టాక్స్ ఉండేది. వ్యాట్ వచ్చిన తరువాత మొత్తం మీద ఆలోచనచేసి ధరలు పెరిగాయి కాబట్టి రూ.2 లక్షలు అయితే సబబుగా ఉండదని రూ.5 లక్షలు అయితే న్యాయంగా ఉంటుందనే ఆలోచన చేయటం జరిగింది. మనమే కాదు, అన్ని రాష్ట్రాలవారు అంగీకరించారు. ఈ వ్యత్యాసం క్రొత్తగా చేసింది కాదు, ఎంతో కాలంగా కొనసాగుతోంది. గౌరవసభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు ఎక్కడైనా ఏదైనా షాప్‌లో అమ్మవలసిన

ధరకంటే ఎక్కువ ధర వసూలుచేస్తున్నట్లయితే డ్రగ్ కంట్రోలర్స్ దృష్టికి తీసుకెళ్లి వారిచే తగు చర్యలు తీసుకోవటానికి ప్రయత్నిస్తాము.

## కాకినాడ వద్ద ఓ.ఎన్.జి.సి చమురు శుద్ధి కర్మాగారం ఏర్పాటు

ప్రశ్న నెం. 110 (4079)

సర్వశ్రీ/శ్రీమతి వై. రామకృష్ణుడు, కె. సుబ్బారాయుడు, సిహెచ్. బాబురమేష్ (ఎల్లవరం), పి. సుజాత (ఆచంట)– గౌరవనీయులైన పర్యాటక, చక్కెర, భారీ పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తూర్పు గోదావరి జిల్లాలో కాకినాడ చుట్టుప్రక్కల ఓ.ఎన్.జి.సి రిఫైనరీని స్థాపించాలన్న ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ) అయితే, ఓ.ఎన్.జి.సి రాష్ట్రప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నదా;

ఇ) రిఫైనరీ స్థాపించేందుకోసం ఓ.ఎన్.జి.సికి అవసరమైన భూమి విస్తీర్ణం ఎంత;

ఈ) తొలి దశలో సేకరించేందుకోసం అట్టి భూమిని గుర్తించడం జరిగిందా?

**పర్యాటక, చక్కెర, భారీ పరిశ్రమల శాఖ మంత్రి (డా.జె.గీతారెడ్డి):**

అ) అవునండీ.

ఆ) స్పెషల్ ఎకనామిక్ జోన్‌ను అభివృద్ధిపరచడం, స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఎస్.ఇ.జడ్.)లో ఎగుమతి ప్రాధాన్య ఆయిల్ రిఫైనరీని నెలకొల్పడం కోసం రాష్ట్రప్రభుత్వంతో ఓ.ఎన్.జి.సి. ఒక ఎమ్.ఓ.యు. కుదుర్చుకున్నది.

ఇ) ఎస్.ఇ.జడ్ కోసం కేటాయించిన 10,000 ఎకరాల ప్రాంతంలో రిఫైనరీని నెలకొల్పడంకోసం సుమారు 1500 ఎకరాల భూమి కావలసి ఉన్నది.

ఈ) ప్రాజెక్ట్ కోసం కావలసిన భూమిని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ గుర్తించే ప్రక్రియ జరుగుతున్నది.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, రిఫైనరీగురించి ఒప్పందం కుదుర్చుకున్నామని మంత్రిగారు చెబుతున్నారు. రిఫైనరీ కావాలని మేము కూడా కోరుతున్నాము. ఇక్కడ రిఫైనరీ స్థాపించేముందు ప్రభుత్వం తరపున వచ్చేటువంటి విపత్కర పరిస్థితులగురించి ఎటువంటి ముందు జాగ్రత్త చర్యలు అవసరమనేదానిపైన రెండు, మూడు విషయాలు ప్రస్తావించదలచాను. ఈనాడు రిఫైనరీ స్థాపించదలచిన ప్రదేశం thickly populated areaగా ఉండటంవలన ఎక్కువమంది జనాభాకు ప్రమాదం కలిగే పరిస్థితులు ఉన్నాయి. అతి సారవంతమైన ప్రాంతానికి దగ్గరగా ఈ రిఫైనరీని ఏర్పాటుచేయటంవలన ఎంతో సారవంతమైన భూములు ఈనాడు ఈ రిఫైనరీల మూలంగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. కనుక ప్రభుత్వం ఆలోచనచేసి జనసాంద్రత తక్కువగా ఉన్నచోట, అప్‌ల్యాండ్ ఏరియాస్‌లో దీనిని ఏర్పాటుచేసే అవకాశం ఉన్నదా? సారవంతమైన భూముల్లో కాకుండా వేస్ట్ ల్యాండ్స్ ఉన్న ఏరియాస్‌లో చేస్తే ఉన్నటువంటి మంచి భూములను నష్టపోకుండా ఉండటానికి అవకాశం ఉన్నది. దానిగురించి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా? సునామీవంటి ప్రకృతి విపత్తులు క్రొత్తగా వస్తున్నాయి. పూర్వం మనకు సైక్లోన్‌గురించే తెలుసు. క్రొత్తగా వచ్చే సునామీని తట్టుకునే సామర్థ్యం ఈ రిఫైనరీకి ఉండాలి. ఎంప్లాయ్‌మెంట్ విషయానికి వస్తే రిఫైనరీ ఏర్పాటుచేసిన తరువాత వచ్చేటువంటి ఎంప్లాయ్‌మెంట్ విషయంలో స్థానికంగా ఉండవారికి ప్రాధాన్యత ఇచ్చేవిధంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవి? ఓ.ఎన్.జి.సి. వచ్చినప్పుడు జనరల్‌గా కాంట్రాక్ట్ లేబర్ ఉద్యోగాలు వస్తాయి. అటువంటి కాంట్రాక్ట్ లేబర్‌ను తమిళనాడులో పర్మనెంట్‌చేయటం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కాంట్రాక్ట్ లేబర్‌కు పూర్తిగా అన్యాయం జరుగుతోంది. దానిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుంది?

ఉ.10.50

డా. జె. గీతా రెడ్డిః సర్, మేము ముందుగానే ఇలాంటి విషయాలన్నీ దృష్టిలో వుంచుకోవటం జరిగింది. ఎక్కడయితే ఓ ఎన్ జి సి వాళ్లు ఈ రిఫైనరీని పెట్టడానికి స్థలాన్ని పరిశీలించడం జరిగిందో ఆ ల్యాండ్‌లో వున్న గ్రామాలు నిజంగానే థిక్‌లీ పాపులేటెడ్ గ్రామాలున్నాయి. అలాగేఆ ల్యాండ్స్‌లో మూడు పంటలు పండించే ఫెర్టైల్ ల్యాండ్స్ కూడా వున్నాయి. అయితే వారు కోరిన చోటస్థలాన్ని ఇవ్వటానికి ప్రభుత్వం ఒప్పుకోలేదు. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి చేసిందంటే ప్రభుత్వానికి పబ్లిక్ రెప్రజెంటేటివ్స్ నుంచి వచ్చిన రెప్రజెంటేష్నను దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ గారు 23.11.2005వ తేదీన అక్కడ ఒక అవగాహనా సదస్సు పెట్టి అన్ని పొలిటికల్ పార్టీలను పిలవటం జరిగింది. గౌరవ ఆర్ అండ్ బి శాఖ మంత్రి గారు అక్కడ ఒక పవర్ పాయింట్ ప్రజంటేషన్ కూడా ఇవ్వటం జరిగింది. ఆ సందర్భంగా డిసైడ్ చేసిందేమిటంటే ఫెర్టైల్ ల్యాండ్స్ కాకుండా డ్రై ల్యాండ్స్ తీసుకుంటే బాగుంటుందని వాళ్లకు సజెస్ట్ చేయడం జరిగింది. ఆ మేరకు కాకినాడ రూరల్ మండలం నుండి తొండంగి మండలం వరకు మధ్య డ్రై ల్యాండ్స్ తీసుకుంటే బాగుంటుందని ఒక సూచన చేయడం జరిగింది. ఆ ప్రకారంగా ఐడెంటిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ ప్రక్రియ జరుగుతున్నది. అక్వైరింగ్ ఆఫ్ ల్యాండ్స్ అనేది ఇంకా ఫైనలైజ్ కాలేదు. అది ఇంకా జరుగుతూ వుంది. ఈ సందర్భంగా నేను చెప్పేదేమంటే ఓ ఎన్ జి సి అంటే మనకున్న పబ్లిక్ సెక్టార్లలోని నవరత్నాలలో ఫస్ట్. మన ముఖ్యమంత్రి డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి గారి కృషి వల్ల, ఎన్నోసార్లు వారు ఢిల్లీలో అనేక ప్రయత్నాలు చేసి ఈ కంపెనీని ఇక్కడకు తీసుకువస్తున్నారు. అది మనందరం గర్వించదగ్గ విషయం. ఎంతో హర్షించదగ్గ విషయమని, ఈ విషయాన్ని నోట్ చేసుకోవాలని నేను కోరుతున్నాను. వారి ప్రభుత్వంలో కూడా వారు ఎంతో కష్టపడ్డారు. ఆ విధంగా కృషి చేసి సుమారు రు. 5,500 కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారు. ఇక్కడ గర్వించదగ్గ విషయమేమిటంటే ఈ ఒక్క ప్రాజెక్టుతోనే మనకు రాష్ట్రంలో రు. 8,500 కోట్లు ఇప్పుడు మనకు వస్తున్నాయి. 18 మాసాల్లోనే ఇంత పెద్ద ప్రాజెక్టు తెచ్చుకున్నామంటే దానిని నెలకొల్పడంలో కూడా అందరి సహకారం కావాలి. వారు చెప్పినట్లు వేస్ట్‌ల్యాండ్స్ పెట్టాలనే సూచన చాలా మంచి సజెషన్. మేమూ ఫర్టైల్ ల్యాండ్స్‌ను టచ్ చేయదలచుకోలేదు. ఇక సునామీ లాంటి విపత్తులకు సంబంధించి సి ఆర్ జడ్ రెగ్యులేషన్స్ ఏవైతే వున్నాయో వాటిని కూడా మేము పాటిస్తున్నాము.లోకల్ పీపుల్‌కు ఎంప్లాయ్‌మెంట్ కల్పించే విషయమే ధ్యేయంగా పెట్టుకొనిమేము తప్పకుండా employment should be given to the local people అన్న విషయాన్ని ఓ ఎన్ జి సి కి కన్వే చేస్తాము. కాంట్రాక్ట్ లేబర్‌కు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని పరిశీలించి వారికి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకునేందుకు ప్రయత్నం చేస్తాము. మీ ద్వారా సభ్యులను కోరేదేమంటే ఈ కంపెనీ రావడం వల్ల మనకు ఎంప్లాయ్‌మెంట్ వస్తుంది. మనకు ఆదాయం వస్తుంది. ఎకనమిక్ గ్రోత్ వస్తుంది. మరియు ఆ ప్రాంతం అభివృద్ధి జరుగుతుంది. కాబట్టి అభివృద్ధిని అడ్డుకోకుండా అందరూ సహకరించాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడుః అధ్యక్షా, నా రిక్వెస్ట్ ఏమిటంటే ముఖ్యంగా లోడింగ్, అన్‌లోడింగ్ చేసేటప్పుడు చమురు తదితర ఆయిల్స్ సముద్రంలో పడిపోవటం వల్ల మత్స్య సంపదకు ప్రమాదం జరిగే అవకాశముంది. దానివల్ల ఈ ఫిషర్‌మెన్ కమ్యూనిటీ వాళ్లు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి మత్స్య సంపదకు ఎలాంటి ప్రమాదం కాని, నష్టం కాని జరగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని నేను కోరుతున్నాను. అలాగే ఆ కంపెనీకి స్థల సేకరణ విషయంలో కూడా లోకల్‌గా వున్న పొలిటికల్ పార్టీల వారిని, ప్రజాప్రతినిధులను కూడా ఇన్‌వాల్వ్ చేయాల్సిన అవసరముందని మనవి చేస్తున్నాను.

శ్రీ ముత్తా గోపాలకృష్ణ (కాకినాడ)ః అధ్యక్షా, ఈ పరిశ్రమ రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి....... దాని వల్ల కొన్ని వేల కోట్ల రూపాయల నష్టం జరుగుతుంది సార్..........

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడు 11 గంటలవుతున్నదండీ......... అందువలన సింగిల్ సప్లిమెంటరీస్‌మాత్రమే...... .మీదగ్గరేమైనా సమాచారం వుంటే మినిస్టర్ గారికి పాసాన్ చేయండి......... ఐయాం సారీ అండీ....రూల్స్ ఎవరికైనా ఒకటే. ప్లీజ్

కూర్చోండి. మీ దగ్గరున్న సమాచారాన్ని మినిస్టర్ గారికి పాసాన్ చేయండి. మినిస్టర్ గారూ ...... ఆ జిల్లాకు సంబంధించిన ఎమ్ ఎల్ ఎ లతో ఒక మీటింగ్ పెట్టండి.........

శ్రీ ముత్తా గోపాల కృష్ణ: సర్, ప్రజలకు వాస్తవాలు తెలియాలి సర్...........

డా. జె.గీతా రెడ్డి: సర్, వారు మత్స్య సంపదకు జరిగే నష్టం గురించి చెప్పారు. ఇలాంటి ప్రాజెక్టు పెట్టేముందు అలాంటి విషయాలన్నీ కూడా ఆలోచనలోవుంటాయి. అందుకోసం మెరైన్ ఔట్‌ఫాల్ పైప్‌లైన్ ఏర్పాటు చేసే విషయాన్ని మేము ముందే ఆలోచించాము. అందువల్ల అక్కడ marine out fall pipeline will be provided. So, there is no question of any marine life being damaged at all. ఇక గౌరవ సభ్యులు ముత్తా గోపాలకృష్ణ గారి విషయం I will leave it to you sir.

MR. SPEAKER: You hold a meeting and get information from him.

డా. జె.గీతారెడ్డి: సర్, తమరు చెప్పినట్లు మీటింగ్ పెట్టి వారితో మాట్లాడతాను.

శ్రీ ముత్తా గోపాలకృష్ణ: అధ్యక్షా,........

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారిని జిల్లా ఎమ్ ఎల్ ఎ లతో ఒక మీటింగ్ పెట్టమని చెప్పాను. మీరు అక్కడ మాట్లాడండి. ఫర్దర్‌గా ఇంకా ఏమైనా చెప్పాలనుకుంటే మీకు జీరో అవర్‌లో అవకాశమొచ్చినప్పుడు అడగండి.

డాక్టర్ జె. గీతారెడ్డి: సర్ గౌరవ సభ్యులు ముత్తా గోపాలకృష్ణ గారి కన్‌సర్న్, ఆవేదన నాకు అర్థమైంది. ఈ ప్రాజెక్టు పోకుండా తప్పకుండా చూస్తాము.

శ్రీ ముత్తా గోపాలకృష్ణ: అధ్యక్షా,........

మిస్టర్ స్పీకర్: గోపాల కృష్ణ గారూ, మీకు అవకాశాలు ఏ విధంగా టేకప్ చేయాలన్న దాని గురించి ఇంతకుముందే చెప్పాను. ఒకటి....... మినిస్టర్ గారిని జిల్లా శాసనసభ్యులతో ఒక మీటింగ్ కాండక్ట్ చేయమన్నాను. రెండవది.... మీరు ఫర్దర్‌గా ఏమైనా చెప్పదలచుకుంటే జీరో అవర్‌లో మీకు అవకాశమొచ్చినప్పుడు రెయిజ్ చేయవచ్చునన్నాను. ఇప్పటికే 11 గంటలు దాటుతున్నది. సింగిల్ సప్లిమెంటరీ అని తెలుసు కదా? దయచేసి కూర్చోండి.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు
## ఆంధ్రప్రదేశ్ రైట్ టు సైట్ సొసైటీకి నిధుల మంజూరు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.110-ఎ(4355-ఆర్)

శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్)- గౌరవనీయులైన ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలో ఆంధ్ర ప్రదేశ్ రైట్ టు సైట్ సొసైటీ పని చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, దానికి సంబంధించిన విధి విధానాలు ఏమిటి?

ఇ. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఏమైనా నిధులను సమకూరుస్తున్నాయా?

ఈ. భారీ మొత్తంలో నిధులను దుర్వినియోగం చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఉ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**ఆర్థిక, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య):**

అ. అవునండీ.

ఆ. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంలో అంధత్వాన్ని నివారించడానికి, నియంత్రించడానికి ఈ సొసైటి ఉద్దేశించబడింది.

ఇ. రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తున్నది.

ఈ. లేదండీ.

ఉ. ఈ ప్రశ్న వుత్పన్నం కాదు.

ఉ.11.00

శ్రీ పి. జనార్థన్ రెడ్డి: అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్ . అంధత్వాన్ని నివారించడానికి ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా National Programme for Control of Blindness ను 1974లో శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రధానమంత్రిగా ఉన్నపుడు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అధ్యక్షా, నేను మనవి చేసేదేమంటే, జీ.ఓ.ఎంఎస్. నెంబర్ 27, తేదీ 05.01.2001 ను జారీ చేస్తూ గవర్నమెంటు ఒక A.P. Blind Control Society ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ జీ.ఓ. ప్రకారం అందులో మెంబర్స్‌గా గవర్నమెంట్ అఫీషియల్స్ ఉండాలి. తర్వాత Andhra Pradesh Vision-2020 Right to Sight అనే ఒక సొసైటీను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సొసైటీకి డాక్టర్ గొల్లపలి నాగేశ్వరరావుగారు డైరెక్టర్‌గా ఉండి ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారి ఎదుట 06.01.2001 నాడు ఒక డెమోన్‌స్ట్రేషన్ ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత A. P . Blind Control Society ను ప్రక్కకు పెట్టేయడం జరిగింది. రైట్ టు సైట్ సొసైటీ ద్వారా 2020 సంవత్సరం నాటికి అంధత్వ నివారణ చేస్తామని చెప్పి ఈ ప్రాజెక్టుకు రూ. 375కోట్ల ఎస్టిమేషన్ వేయడం జరిగింది. సుమారు రూ. 207 కోట్లను పేషంట్ల దగ్గర నుంచి వసూలు చేయడం జరుగుతుందని ఈ సొసైటీ వాళ్లు చెప్పడం జరిగింది. మిగతా రూ. 68 కోట్లను గవర్నమెంటు యాభై శాతం, ఈ సొసైటీ యాభై శాతం ఇవ్వాలని చెప్పడం జరిగింది. 2002 లో గవర్నమెంటు రూ. 16కోట్లు, 2002-03లో మరో రూ. 16 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. అయితే సొసైటీ ఏదైనా ఎమౌంటును రిలీజ్ చేసిందా? లేదా? సరిసమానంగా రిలీజ్ చేయాలని జీఓలో ఉన్నపుడు ఆ మేరకు రిలీజ్ చేశారా లేదా? దీనికి ఒక సొసైటీను ఫార్మ్ చేశారు. దానికి పేరుతో సహా ఛైర్మన్ ఉన్నారు. మెమో నెంబర్ 297/N2/2002 dated 05.01.2002 ప్రకారం ఎక్స్‌అఫీషియో మెంబర్ ఛైర్మన్‌గా ఉండాలి. ఛైర్మన్‌గా ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఉన్నారు. వైస్ ఛైర్మన్‌గా ఆనాటి హెల్త్ మినిస్టర్ కోడెల శివప్రసాదరావుగారు, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా గొల్లపల్లి నాగేశ్వరరావుగారున్నారు, గవర్నమెంట్ అఫీషియల్స్ ఎవ్వరూ కూడా ఈ సొసైటీలో లేరు. అధ్యక్షా, నేను మనవి చేసేదేమంటే, ఇందులో కొత్తపల్లి రామారావు, జాన్ డేవిడ్, వెంగళరావు-విజయవాడ, సయ్యద్ హుస్సేన్-డైరెక్టర్, డిఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్, అంజిరెడ్డి, నారాయణరావు పాటిల్ ఉన్నారు. అంధత్వ నివారణకు సంబంధించి గవర్నమెంటు పెద్ద ఎత్తున నిధులు రిలీజ్ చేస్తున్నపుడు ఈ సొసైటీలో గవర్నమెంట్ అఫీషియల్స్ తప్పకుండా ఉండాలి కదా! ఈ సొసైటీ ఎలా పని చేయాలనే విషయానికి సంబంధించి ప్రభుత్వానికి -సొసైటీకి ఏదైనా ఎంఓయు జరిగిందా? ఈ సొసైటీకి సంబంధించి గవర్నమెంటు తరపున ఏవైతే డబ్బులు రిలీజ్ చేశారో దాంట్లో పెద్ద ఎత్తున కుంభకోణం జరిగిందని, అవ

కతవకలు జరిగాయని కాగ్ రిపోర్టు ఇచ్చిన విషయం వాస్తవమేనా? గవర్నమెంటు తరపున అసలు ఈ సొసైటీకి ఎన్ని కోట్లు రిలీజ్ చేశారు, అదే విధంగా సొసైటీ ఎన్ని కోట్లు రిలీజ్ చేసిందో తెలియజేయాలని కోరుతున్నాను. ఈ సొసైటీ 2002-03 లో 2లక్షల కళ్ల జోళ్లను పంపిణీ చేస్తామని చెప్పి 3587 మాత్రమే పంపిణీ చేసిన మాట వాస్తవమేనా? 2003-04 లో 2.25 లక్షల కళ్ల జోళ్లను 22987 జోళ్లను మాత్రమే ఇవ్వడం జరిగింది. తర్వాత 45 విజను సెంటర్లలో డార్క్ రూములను అభివృద్ధి చేస్తామని చెప్పి 135 మాత్రమే అభివృద్ధి చేసిన మాట వాస్తవమేనా? శిక్షణా కార్యక్రమాలకు రూ. 1.25కోట్లు ఖర్చు చేస్తామని చెప్పి రూ. 10.55 లక్షలు మాత్రమే ఖర్చు చేసిన మాట వాస్తవమేనా? అధ్యక్షా, ఎల్.వి. ప్రసాద్ హాస్పిటల్స్‌లోనే ఈ ఎ.పి. రైట్ టు సైట్ సొసైటీ ఉంది. ఎల్‌వి ప్రసాద్ హాస్పిటల్‌గాని, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ గాని ప్రభుత్వ భూములు తీసుకున్న ఏవైనా సరే పేదలకు ఉచితంగా సేవ చేయాలి. ఎల్‌వి ప్రసాద్ హాస్పిటల్ నా నియోజకవర్గంలోనే ఉంది. రోజూ నేను అటు నుంచే వస్తుంటాను, పోతుంటాను. అక్కడ కళ్లకు ఆపరేషన్ చేసిన తర్వాత పేషంట్లను బయటకు పంపిస్తారు. వాళ్లు రోడ్ల మీద ఉంటున్నారు, కళ్లకు ఇన్‌ఫెక్షన్ సోకి నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం ఆ హాస్పిటల్ వారికి పది, పదిహేను ఎకరాల భూమి ఇచ్చినపుడు కనీసం గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద వాళ్లకు హాస్పిటల్ లోనే చినచిన్న రూములు కట్టించి ఇస్తే ఏమవుతుంది సార్? అటు వంటి వాటి మీద చర్యలు తీసుకోరు. దీని మీద కాగ్ రిపోర్టు ఏమైనా వుందా? దీని మీద సెంట్రల్ గవర్నమెంటు ఏదైనా అభ్యంతరం చెప్పిందా? ఎ.పి. రైట్ టు సైట్ కు మేము ఎటువంటి సహాయం చేయం, ఇది సరైనది కాదని చెప్పి సెంట్రల్ గవర్నమెంటు ఏదైనా అభ్యంతరం చెప్పిందా? అప్పుడున్న హెల్త్ మినిస్టర్‌గారు డైరెక్ట్‌గా సెంట్రల్ గవర్నమెంటుకు ఒక లెటర్ వ్రాశారు. ఏదైనా కరస్పాండెన్స్ ఉంటే హెల్త్ సెక్రటరీగాని, గవర్నమెంటు గాని చేయదు, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా వున్న గొల్లపల్లి నాగేశ్వర రావుగారే చేస్తారని ఆ లెటర్‌లో చెబితే, దానికి కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం చెప్పిందా లేదా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినటువంటి రీతిలోనే డిఫరెంటు టైమ్స్‌లో ఈ సొసైటీకి ప్రభుత్వం నుంచి డబ్బులు విడుదల చేయడం జరిగింది. ఇప్పటి వరకు వివిధ దఫాలలో విడుదల చేసిన మొత్తం కలిపి రూ. 46 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. అయితే ప్రభుత్వం – ఈ సొసైటీ చేసుకున్న ఎంఓయు లో ఈక్వల్ ఎమౌంటును సొసైటీ కూడా రెయిజ్ చేయాలని వ్రాసుకున్న మాట వాస్తవం . సొసైటీలో ప్రభుత్వం తరపున ఆనాటి ముఖ్యమంత్రి, ఆనాటి ఆరోగ్య శాఖా మంత్రి ఉన్నారు. వారు చదివిన నాన్ అఫీషియల్స్ పేర్లు కూడా వున్నాయి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి ః హెల్త్ సెక్రటరీ గాని, ఇతర అఫీషియల్స్ గాని ఎవరైనా ఉన్నారా?

శ్రీ కె. రోశయ్య ః అఫీషియల్స్ ఐదుగురున్నారు,ఒక నాన్ అఫీషియల్ ఉన్నారు. సొసైటీ యాభై శాతం ఫండ్స్ రెయిజ్ చేయాలన్నది వాస్తవం , that is the responsibility undertaken by the Society. క్యాష్ గాని, కైండ్ గాని వారు చేసింది మొత్తం కలిపి రూ. 2.75కోట్లు మాత్రమే . జనార్ధన్‌రెడ్డిగారు చెప్పినట్లుగా Comptroller & Auditor General of India వారిచ్చిన నివేదికలో ప్రధానంగా మనం పరిగణలోకి తీసుకోవలసిన కామెంట్స్ ఒకటి – Slow progress, రెండు–misutilization అనే మాట లేదు గాని సొసైటీ రెయిజ్ చేయవలసిన డబ్బును రెయిజ్ చేయలేదనే అర్థం వచ్చే విధంగా చెప్పడం జరిగింది. 2002-03లో 4.04 లక్షలు, 2004-05లో 5.09 లక్షల ఆపరేషన్లు చేశారు. ఐ క్యాంపులు నడిపి పబ్లిక్‌ను ఎడ్యుకేట్ చేయడానికి 13 నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్‌కు ఈ సొసైటీ నుంచి రూ. 85 లక్షలు ఇవ్వడం జరిగింది. వారు అడిగిన సొసైటీకి సంధించి 2003 సంవత్సరంలో ఉన్న బాడీ – ఛైర్మన్‌గా ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, వైస్ ఛైర్మన్‌గా మినిస్టర్ ఫర్ మెడికల్ అండ్ హెల్త్, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా జి.ఎన్.రావుగారు, శ్రీ కొత్తపల్లి రామారావు–నిడదవోలు, వెస్ట్ గోదావరి , శ్రీ జాన్ డేవిడ్ –ఆపరేషన్ ఐ సైట్ యూనివర్సల్, చెన్నై, డాక్టర్ కె. వెంగళరావు,విజయవాడ–ప్రైవేట్ ఆప్థాల్మాలజిస్ట్ , డాక్టర్ సయ్యద్ హుస్సేన్, డైరెక్టర్– సెంటర్ ఫర్ డిఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయోగ్నోస్టిక్స్, హైదరాబాదు,

డాక్టర్ కె. అంజిరెడ్డి, ఛైర్మన్– డాక్టర్ రెడ్డీ ల్యాబ్స్, హైదరాబాదు, శ్రీ నారాయణరావు పాటిల్, ఎక్స్–ఎంఎల్ఏ, ఆదిలాబాదు – వీరందరూ 2003 లో ఉన్న మెమో నెం . 7342 తేదీ 24.04.03 ప్రకారం ఉన్న సొసైటీ మెంబర్స్ .

ఇంతకు ముందు Blindness Control Society అనేది రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సంస్థ . అయితే విజన్–2020 క్రింద ఇలాంటి సొసైటీని ఏర్పాటు చేసిన తర్వాత , ఈ సొసైటీ ఆదర్శవంతంగా ఉందని అనేక మంది విదేశీ ప్రముఖులు ఈ సొసైటీకి మేము సపోర్టు చేసామని, ఇది ఐడియల్‌గా ఉందని వ్రాయడం జరిగింది.
ఉ.11.10

తమ ద్వారా పి.జనార్ధన్ రెడ్డిగారికి మనవి చేస్తున్నాను. యాజ్ ఆన్ టుడే ఒక పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ ఈ సొసైటీ కార్యక్రమాల మీద హైకోర్టులో వేశారు. అక్కడ రెస్పాండెంట్సుగా ఆనాటి ముఖ్యమంత్రి, ఆరోగ్య శాఖామంత్రి , ప్రభుత్వ అధికారులు కూడా ఉన్నారు. హైకోర్టు నుండి ఇంకా నోటీసులు అందలేదు. కాబట్టి ఇంకా పూర్తి వివరాలు తెలియవు. ఈ సమయంలో ఇంతకంటే ఎక్కువ చర్చించడం సబబుగా ఉండదని తెలియచేస్తున్నాను.

MR.SPEAKER: The matter is seized by the Court.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, ఇందులో పెద్ద కుంభకోణం ఉంది. కావాలని ఒకరికి సపోర్టు చేయాలని ఈ విధంగా చేయడం జరిగింది. రోశయ్యగారు చెప్పారు. ఇది సెపరేట్‌గా ఇన్‌స్టిట్యూట్ లేదు. ఎల్‌వి.ప్రసాదు ఆసుపత్రిలో రైట్ టు సైట్ సొసైటీ కింద అయ్యాయని చెప్పడం జరిగింది. 2002–3లో రు.16 కోట్లు రిలీజ్ చేసిన తరువాత అది ఈక్వల్ అమౌంట్ రెయిజ్ చేయనప్పుడు నెక్స్ట్ ఇయర్ ఎందుకు రిలీజ్ చేయాలి? ఇది ప్రజల డబ్బు. గుడ్డి వారి పేరు పెట్టి అన్యాయం చేస్తే ఎలా? ఇది హైకోర్టులో ఉంది. ఈ కుంభకోణం బయటకు రావాలంటే దీని మీద హౌస్ కమిటీ వేయండి. సిబిఐ ద్వారా ఎంక్వైరీ చేయించండి........

/అంతరాయం/

MR.SPEAKER: The matter is seized by the Court

శ్రీ పి. నారాయణరావు పాటిల్ (ముథోల్): అధ్యక్షా, అప్పటి ప్రభుత్వం ఒక మంచి ఉద్దేశ్యముతో రైట్ టు సైట్ సొసైటీ ద్వారా అంధత్వ నివారణకోసం ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి ముఖ్యమంత్రిగారు, హెల్త్ మినిస్టరు గారు, జి.ఎన్.రావుగారితో మీటింగ్ పెట్టడం జరిగింది. ఇప్పుడున్న ముఖ్యమంత్రిగారు, హెల్త్ మినిస్టరుగారు కూడా గతంలో ఒక మీటింగ్ పెట్టడం జరిగింది. ఎల్‌వి. ప్రసాదు జిఎన్.రావు ట్రస్టు లాంటిది లాభాలు లేకుండా చేస్తుంది. ఈ సంస్థ ద్వారా ఒక మంచి ఆసుపత్రిని రు.25 లక్షలు డొనేషన్ మా ఫాదర్ పేరున ఇచ్చాము. దానికి నాలుగు ఎకరాలు ల్యాండ్ కూడా ఇప్పించాము. ఆ విషయం మీకు కూడా తెలుసు. అక్కడ పది వేలు ఆపరేషన్సు మా చుట్టుపక్కల నియోజక వర్గాల ప్రజలకు చేయడం జరిగింది. అక్కడ ఏమి అవకతవకలు జరగలేదు. దీని గురించి ప్రభుత్వం కూడా ఇప్పుడున్న ముఖ్యమంత్రిగారు, ఛైర్మన్‌గారు, హెల్త్ మినిస్టరుగారు అందులో సభ్యులుగా ఉన్నారు. దీనిపైన ఎంక్వైరీ చేయండి. జిఎన్.రావుగారు ఎటువంటి వ్యక్తో మీ అందరికీ తెలుసు. ఆ సొసైటీలో నిపుణులైన డాక్టర్లు, రెడ్డీల్యాబ్స్ ఎమ్.డి. అంజిరెడ్డిగారు సభ్యులుగా ఉన్నారు. దానిలో ఏమి అవకతవకలు జరగలేదని సభ దృష్టికి తెస్తున్నాను.

డా. ఎన్.జనార్ధన్ రెడ్డి (నాగర్‌కర్నూలు): అధ్యక్షా, మన రాష్ట్రంలో సుమారు 1.5 మిలియన్ మంది క్యాటరాక్ట్ వ్యాధితో బాధపడుతున్నారు. ఇది ప్రతి సంవత్సరం ఇమ్మెచ్యూర్ అయినవన్నీ మెచ్యూర్ అయి ఇప్పుడు నాలుగు లక్షలకు వచ్చింది. ప్రతి

సంవత్సరం 2, 3 లక్షలు యాడ్ అవుతున్నప్పుడు దీనిని అచీవ్ చేయాలంటే కొద్దిగా ఇబ్బంది ఉంది. ఒక విజన్‌తో టోటల్‌గా ఈ క్యూరబుల్ బ్లైండ్‌నెస్‌ను ఎపి బ్లైండ్‌నెస్ ఫ్రీ సొసైటీ కింద మార్చాలనే ఉద్దేశ్యముతో ఆనాటి ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం రు.4 కోట్లు రాష్ట్రంలో డిస్ట్రిక్ట్ బ్లైండ్‌నెస్ కంట్రోల్ సొసైటీ ద్వారా ఇస్తున్నాము. ఆ నిదులు సరిపోవు. అంధత్వం అనేది చాలా బాధాకరమైంది. అంధత్వం ఉంటే డిజేబుల్డు మెంబర్‌గా, బయటకు కూడా వెళ్లలేని పరిస్థితి ఉంటుంది. దానిని ఎలా నివారించాలనే సదుద్దేశ్యంతో మనం రు.16 వేల కోట్లు ఇవ్వాలని చూశాము. ఎల్‌వి ప్రసాదు రెప్యుటెడ్ ట్రస్టు. ఇంటర్నేషనల్‌గా గుర్తింపు ఉంది. మంత్రిగారు కూడా చెప్పారు. ఎన్‌జిఓలు కూడా ముందుకు వచ్చి ఎల్‌విప్రసాదు ఆసుపత్రికి సహకరిస్తామని చెప్పడం జరిగింది. ఆ విధంగా ప్రభుత్వం కొంత డబ్బులు ఇవ్వడం జరిగింది. మనం సంవత్సరానికి 4 లక్షలు కాకుండా టోటల్‌గా ఇంకా అచీవ్ చేస్తే 2020 నాటికి మనం పూర్తిగా అంధత్వాన్ని నివారించవచ్చనే ఉద్దేశ్యంతో చేయడం జరిగింది. డబ్బులు ఎక్కడ రిలీజ్ అవుతున్నాయి? డిస్ట్రిక్ట్ బ్లైండ్‌నెస్ కంట్రోల్ సొసైటీ కింద జిల్లా కలెక్టర్లకు ఇస్తున్నాము. ఎన్‌జిఒలకు ఇస్తున్నారు. కొనిన ప్రయివేటు హాస్పిటల్సు, లైన్సు క్లబ్సుకు కూడా ఇస్తున్నారు. ఇందులో ఎలాంటి రాజకీయం లేదు. వై.ఎస్.రాజారెడ్డి హాస్పిటల్‌కు కూడా ఇచ్చారు. క్యాంబెల్ హాస్పిటల్‌కు కూడా ఇచ్చారు. ముఖ్యమంత్రిగారికి కూడా తెలుసు. ఉద్దేశ్యం మంచిదైనప్పుడు, నిధులు దుర్వినియోగం కానప్పుడు రాజకీయ దురుద్దేశ్యంతో కోర్టులో వేసి, ఈ రోజు చెడు జరుగుతుందని చెప్పడం మంచిది కాదు. ఇటువంటి చర్చలు మనకు ఏ విధంగా ఉపయోగకరంగా ఉండవని జనార్ధన్‌రెడ్డిగారికి తెలియ చేస్తున్నాను.

శ్రీమతి వి. సునీత లక్ష్మా రెడ్డి (నర్సాపూర్): ఈ ప్రభుత్వం అంధత్వ నివారణకు కృషి చేస్తున్న దానికి తమ సంపూర్ణ సహకారం అందించాలని ఎన్‌జిఓలు ముందుకు రావడం జరిగింది. లైన్స్‌క్లబ్, రోటరీ క్లబ్ ద్వారా గ్రామాలలో అంధత్వ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. ఆ విధంగా చేస్తున్నప్పటికీ స్పెక్ట్స్ కాని ఆపరేషన్ ఖర్చులు కాని రైటు టు సైట్ సొసైటీస్‌కి ఇవ్వవలసిన అవసరం ఉంది. కాని గ్రామాలలో ఈ క్యాంపు నిర్వహిస్తున్నప్పటికీ, రైటు టు సైట్ సొసైటీ నుండి డబ్బులు రిలీజ్ కాకపోవడం వల్ల క్యాంపు కూడా సరైన స్పందన లేకపోవడం జరుగుతుంది. స్పెక్ట్స్, దానికి సంబంధించి అమౌంట్ కాని రిలీజ్ చేసినట్లయితే ఈ అంధత్వ నివారణకు చేసే కృషి సార్ధకమువుతుందని తెలియ చేస్తున్నాను.

శ్రీ కె..రోశయ్య: అధ్యక్షా, జి.ఎన్.రావుగారు is one of the Ophthalmologist. ఎల్‌వి ప్రసాదు ఇన్‌స్టిట్యూట్‌కు సంబంధించి మీరు చెప్పిన డేటా ఎల్‌వి ప్రసాదు హాస్పిటల్‌లో అయిన ఆపరేషన్సు దీనిలోకి వచ్చాయని నేను అనుకోవడం లేదు. పత్రికలలో కొన్ని వార్తలు వచ్చాయి. రు.46 కోట్లు విడుదల చేశారు. అవి సరిగా ఖర్చు కాలేదని అన్నారు. కాగ్ రిపోర్టులో కూడా ఈక్వల్ అమౌంట్ రిలీజ్ చేయలేదని అన్నారు. ఏమైనప్పటికీ దాని మీద ఒక ఐఎఎస్ ఆఫీసర్‌ను ఆ డీటెయిల్సులోకి వెళ్లి చూడమని అన్నాము. పి.జనార్ధన్ రెడ్డిగారు చెప్పినట్లుగా మొట్టమొదట్లో ఉన్న సొసైటీని దీనిలో మిక్స్ చేయడం జరిగింది. తరువాత అంతర్జాతీయంగా చాలా రాష్ట్రాలు రైట్ టు సైట్ సొసైటీని పెట్టాలని ఆలోచన చేశారు. జూన్ 20, 2005 నాడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెక్రటరి ప్రసన్న హోత ,ప్రభుత్వ ప్రధాన కార్యదరిగా మోహన్ కందాగారు ఉన్నప్పుడు వారికి ఒక ఉత్తరం వ్రాశారు. దానిలో రెండు ముక్కలు చదివి వినిపిస్తాను.

ఉ.11.20

'The realisation that multiple verticle societies rather than aiding in reduction in management complexities are actually actuating it and making it pertinent that an integrated and co-ordinated approach is adopted in carrying out the activities under all the National Public Health Programmes including RHRC-II. లాస్ట్ లైన్‌లో It is therefore recommended that a State Health Mission be constituted on the lines of National Rural Mission and the Chief Minister as the Chairperson and an integrated state health society be set-up with the Chief Secretary/ Development Commissioner heading its Government bodies, Secretary of the State Health Society" కనుక గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఫైనల్‌గా యిటువంటి

సొసైటీస్ వద్దు, స్టేట్ హెల్త్ మిషన్ పెట్టండి అన్నారు కాబట్టి , హెల్త్ మిషన్‌లో యివన్నీ మెర్జ్ కావలసిన అవసరం వుంటుంది. కేంద్ర ప్రభుత్వం మనకు వ్రాసిన ఉత్తరంలోని సారాంశాన్ని దృష్టిలో పెట్టుకొని త్వరలోనే వీటన్నింటిని స్టేట్ హెల్త్ మిషన్‌లో ఎమాల్గమేట్ చేయడానికి, మెర్జ్ చేయడానికి తగు చర్యలు ప్రారంభిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, నేను మనవి చేసేది ఏమంటే ఇందులో చాలా పెద్ద పెద్ద వారు వున్నారని చెబుతున్నారు. పెద్ద వారు వున్నప్పుడు ఈక్వల్ ఎమవుంట్ ఎందుకు రెయిజ్ చేయలేదు? రు. 16 కోట్లు గవర్నమెంట్ రిలీజ్ చేసింది. జీవో ప్రకారం సొసైటీ కూడా అంతే మొత్తం రిలీజ్ చేయాలి. ఎందుకు ఆవిధంగా రిలీజ్ చేయలేదు? పెద్దవారు వుంటే కుంభకోణాలు జరగడం లేదా? 2001లో కమిటీ వేశారు.

మిస్టర్ స్పీకర్: మీ డిమాండ్ ఏమిటి?

శ్రీ పి. జనార్ధనరెడ్డి: స్టేట్ గవర్నమెంట్ తరఫున హెల్త్ డిపార్ట్‌మెంట్ నుండి ఎవరూ లేరు. అంతే కాకుండా 2003లోనే , 22.01.2003 నాడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి లెటర్ వచ్చింది. జనరల్ సెక్రటరీ వ్రాశారు. మిసెస్ జోషీ, డెప్యూటీ డైరెక్టర్, జనరల్ హెల్త్ సర్వీసెస్ ఇంతకుముందు వ్రాసిన లెటర్ గురించి చెప్పాను. డైరెక్టర్ సొసైటీతో సంబంధం పెట్టుకోవాలి. సెంట్రల్ గవర్నమెంట్ నుండి కరస్పాండెన్స్ చేస్తూ వారు లెటర్ వ్రాశారు. వారు చెప్పినట్లు మంచి డాక్టర్ కావచ్చు. కానీ అందరికీ మంచిగా వుండాలి కదా. పేదలకు సరిగా చేయకపోతే ఆయనేమి డాక్టర్? I am to refer to your letter no. SPL/SPC/6/2002 dtd. 29-02-2002 and dtd. 11-02-2002 on the above mentioned subject, this proposal has been examined in detail at an appropriate level in the Ministry and it is regretted that the Sight Society cannot be agreed. సెంట్రల్ గవర్నమెంట్ నుండి 2003 లో ఈ లెటర్ వచ్చిన తరువాత కూడా గవర్నమెంట్ డబ్బు రిలీజ్ చేసిందంటే అది తప్పు అవునా, కాదా? వారిపై ఏమి చర్య తీసుకుంటారు? హైకోర్టులో ఏమైనా జరగనీయండి. చట్టసభలో చట్టాలకు వ్యతిరేకంగా పోతున్నప్పుడు, శాసనసభలో అడగకపోతే ఎలా? లేకపోతే హైకోర్టులో ఆర్గ్యూ చేయాలా? దీనిపై హౌస్ కమిటీ వేయమనండి. లేదా సిబిఐ ఎంక్వయిరీ వేయమనండి.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ, ఎనీ థింగ్ మోర్ టు యాడ్?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఈ సొసైటీలో ప్రభుత్వ అధికారి ఎవరూ లేరని గౌరవనీయులు జనార్ధనరెడ్డి గారు అన్నారు. లాస్ట్ పేరాగ్రాఫ్‌లో the Government hereby direct that till a regular Project Director is appointed , the present Project Director, Smt. Damayanthi, APSAAP, shall be kept in additional charge of the post of the Project Director, AP Society for Right Sight to attend to registrations of the Society immediately and organising the office and the positions of staff" అధ్యక్షా, అంతే కాకుండా ఈక్వల్ ఎమౌంట్ సొసైటీ రెయిజ్ చేయాలనే మాట వారు చెప్పారు. ఈక్వల్ ఎమవుంట్ సొసైటీ రెయిజ్ చేయాలన్న మాట వాస్తవం . అయితే సొసైటీలో ఛీఫ్ మినిస్టర్ మొదలుకొని అందరూ కలిస్తేనే అది సొసైటీ అవుతుంది. అంతే కాని ఒక్క ఆఫీసర్ పైననో, నాన్‌అఫిషియల్ పైననో టోటల్ రెస్పాన్సిబిలిటీ వుండదు. సొసైటీ మొత్తం ఎఫర్ట్ పెట్టి రెయిజ్ చేయవలసి వున్నది. ఫండ్స్ రెయిజ్ చేసుకోవడం కోసమే యంవోయు చేసుకున్నప్పటికీ, సంహౌ సరిగా జరగలేదు. చివరగా వారు ఒకమాట చెప్పారు. కేంద్రప్రభుత్వం నుండి 2003లోనే ఉత్తరం వచ్చిందని, ఉత్తరం వచ్చిన తరువాతనే డబ్బు రిలీజ్ చేశారని చెప్పారు. రిలీజ్ చేసిన డబ్బు యాజ్ యిట్ ఈజ్ వున్నది. రు. 12 కోట్ల పై చిలుకు డబ్బు ఈనాడు సొసైటీ ఎకౌంట్‌లో ఫిక్స్డ్ డిపాజిట్ రూపంగా వుంది. హైకోర్టు వ్యాజ్యం తేలేంతవరకు డబ్బు ఖర్చు చేయడం జరగదు. జరగవలసిన విచారణ కూడా జరిపిస్తూ వున్నాము.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు (కుప్పం ): అధ్యక్షా, మంత్రిగారు సమాచారం అంతా యిచ్చారు. ఒకటి, రెండు అబ్జర్వేషన్స్ వారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ హౌస్ ద్వారా ప్రజలకు తెలియాలి. ప్రతిది కాంట్రవర్సీ చేయడం మంచిది కాదని నా అభిప్రాయం . మంత్రిగారు చెప్పినట్లుగా ' రైట్ టు సైట్ ' సొసైటీ ఒకటి పెట్టి, తద్వారా యింటర్‌నేషనల్‌గా చాలామంది ముందుకు వచ్చే పరిస్థితి వుంది కాబట్టి, యివన్నీ ఆర్గనైజ్ చేయాలనుకోవడం జరిగింది. నాగేశ్వరరావుగారు ఐఎపిబి ప్రెసిడెంట్. ఆవిధంగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ యిలాంటి ఆర్గనైజేషన్స్ ప్రపంచం అంతటా వుండాలని భావించడం వల్ల, ట్రస్ట్‌గా అందరూ కలిసి ఈ ఆర్గనైజేషన్ పెట్టడం జరిగింది. అందులో ఒక్క పైస కూడా వేరే విధంగా ఖర్చు చేశారని అనుకోవడం లేదు. డిస్ట్రిక్ట్ సొసైటీకి జిల్లా కలెక్టర్ ఛైర్మన్. డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ మేనేజర్ వుండి కోఆర్డినేట్ చేస్తున్నారు. లయన్స్ క్లబ్ వారు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం తీసుకున్నారు. రోటరీ క్లబ్ వారు కూడా చేపట్టారు. ట్రస్ట్ యిటువంటివారికి యివ్వడం జరిగింది. డిటెయిల్స్ చూసినట్లయితే డిస్ట్రిక్ట్స్‌లో రెగ్యులర్‌గా మానిటర్ చేస్తున్నారు. డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ ద్వారా ఖర్చు పెట్టారు. పాలసీ మేకింగ్ తప్ప మరొకటి జరగలేదు. రు. 12 కోట్లు డబ్బు వుంది. దీనిని రాజకీయం చేసి ఏదో జరిగిందని అసత్యాలు చెప్పడం కరెక్ట్ కాదు. ఈ ప్రోగ్రామ్‌కి సంబంధించి వ్యక్తిగతంగా పోవడం మంచిది కాదని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి: అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్: ఆల్‌రెడీ యాంపుల్ టైమ్ యిచ్చాను. ఇప్పుడు ప్రశ్న నంబర్ ........

శ్రీ పి. జనార్దనరెడ్డి: అధ్యక్షా, యిది పద్ధతి కాదు.

మిస్టర్ స్పీకర్: జనార్దనరెడ్డి గారూ, మీరు రెండుసార్లు అడిగారు. గవర్నమెంట్ రెండు సార్లు రిప్లయ్ యిచ్చింది. మ్యాటర్ కోర్ట్‌లో వున్నప్పటికి , దానికి రిలెవెంట్ యిస్యూ క్రింద టేకప్ చేశాము.

శ్రీ పి. జనార్దనరెడ్డి: అధ్యక్షా, ఒక్క నిముషం అవకాశం యివ్వండి. ఇప్పుడు కలెక్టర్స్ దగ్గరకు పంపించారని అంటున్నారు. వాస్తవాలు బయటకు రావడం కోసం హౌస్ కమిటీ అయినా వేయండి, లేదా సిబిఐ ఎంక్వయిరీ అయినా వేయండి. చంద్రబాబునాయుడు గారు తాము పెట్టిన దానికి మంచి సర్టిఫికేట్ యివ్వకుండా ఎలా వుంటారు? మేము రాజకీయం చేస్తున్నామని అంటున్నారు. ప్రసాద్ ల్యాబ్స్‌కు గవర్నమెంట్ 15 ఎకరాల కాస్ట్లీ ల్యాండ్ యిచ్చింది. పేద వారికి 10 శాతం వుచితంగా ఆపరేషన్స్ చేసి చూసుకోవలసి వుండగా ఆపరేషన్ కాగానే బయటకు పంపుతున్నారు. అక్కడ పేద వారికి అకామొడేషన్ లేదు. వారు ఊర్ల నుండి వచ్చి నానా అవస్థలు పడుతున్నారు. పేదలకు అన్యాయం జరుగుతోంది. ఇందులో పెద్ద ఎత్తున అవకతవకలు వున్నాయి. రోశయ్య గారు సర్టిఫికేట్ యిస్తున్నారు. దమయంతి పెద్ద ఆఫీసర్ అట. ఛీఫ్ మినిస్టర్ చంద్రబాబునాయుడు వున్నప్పుడు ఆమె ఏమి చేస్తుంది? వారు న్యాయంగా చేశామని, కలెక్టర్స్‌కు యిచ్చామని అంటున్నారు. న్యాయాన్యాయాలను తేల్చడం కోసం హౌస్ కమిటీ వేయమనండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇందాకే మనవి చేశాను. ఒక ఐఎయస్ అధికారిని పత్రికల్లో వచ్చిన వార్తల మీద విచారణ చేయండని చెప్పాము. ఆ విచారణ సాగుతోంది.

శ్రీ పి. జనార్దనరెడ్డి: అధ్యక్షా, నా దగ్గర జీవో కాపీ వుంది. నేను వాస్తవాలు చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ, ఏమయినా చెబుతారా?

శ్రీ కె. రోశయ్య: నేను జనార్దనరెడ్డిగారు యిచ్చిన సమాచారాన్ని డిస్ప్యూట్ చేయడం లేదు. ఉన్న పరిస్థితులను వివరించాను. ఒకవైపు హైకోర్టులో పబ్లిక్ యింటరెస్ట్ లిటిగేషన్ వుంది. దానివైపు చూడవలసిన అవసరం వుంది.
ఉ 11.30

ప్రభుత్వం అక్కడ ఏ రకమైన ప్రశ్నలు లేవనెత్తినా జవాబు చెప్పాలి కదా? రెండవిది – గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు లేటెస్ట్‌గా జూన్‌లో నేషనల్ హెల్త్ మెషిన్ లో కేంద్ర ప్రభుత్వం ఎలా ఆర్గనైజ్ చేస్తున్నదో స్టేట్‌లో కూడా హెల్త్ మెషిన్‌ను పెట్టి దానిలో ఇవన్నీ కూడా ఇంటిగ్రేట్ చేయమన్నారు. కనుక ఇకపైన సొసైటీ కార్యక్రమాలు కానీ ఇవన్నీ కూడా ఇంటిగ్రేట్ అవుతాయి తప్ప ఈ రకంగా జరగవని కూడా నేను మనవి చేస్తున్నాను.

## పోలీసు శాఖలో క్రింది స్థాయి ఉద్యోగులకు వేతన సవరణ

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెంబరు 110–బి (4357–ఇ)**

సర్వశ్రీ పి. కేశవ్, కె.అచ్చన్నాయుడు, దేవినేని ఉమామహేశ్వర రావు (నందిగామ), డి. నరేంద్ర కుమార్, ఎ.ఎస్. మనోహర్ (చిత్తూరు), వి. నరేందర్ రెడ్డి – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) వేతన సవరణ విషయంలో పోలీసు శాఖలోని దిగువ కేటగిరి ఉద్యోగులలో తీవ్ర అసంతృప్తి ఉన్న విషయం వాస్తవమేనా?
ఆ) దీని వల్ల, వారి పని తీరుపై ప్రతికూల ప్రభావం పడుతున్న విషయం కూడా వాస్తవమేనా,
ఇ) వేతన సవరణకు సంబంధించిన వ్యత్యాసాలను సరిచేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**హోం శాఖ మంత్రి (శ్రీ కె. జానా రెడ్డి):**

**అ)**అవునండి. గడచిన చాలా సంవత్సరాలన నుండి వేతన సవరణలోని గల అసమానతలపై పోలీసు వారిలో అసంతృప్తి వున్న మాటవాస్తవమే.
ఆ) లేదండి. పోలీసు వారి విధినిర్వహణపై ఎటువంటి ప్రభావం లేదు. కాని అసమానతలను సరిచేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందుతున్నాయి.
ఇ) వేతనాలలో అసమానతలకు సంబంధించిన వినతులను తగుచర్య నిమిత్తం ఎనామలీస్ కమిటీ పరిశీలనకు పంపడము జరుగుతుంది.

శ్రీ పి. కేశవ్:– అధ్యక్షా, మంత్రి గారు పాక్షికంగానే అయినా సరైన సమాధానం ఇచ్చారు. పోలీసు శాఖలో అసంతృప్తి ఉందా అంటే ఉంది అన్నారు. కానీ దాని తరువాత ప్రశ్న వారి పని తీరుపై ప్రతికూల ప్రభావం పడుతుందా అంటే లేదు అంటున్నారు. అర్థాకలితో ఉన్న వ్యక్తి ఏ రకంగా పని చేస్తారు? రాష్ట్రంలో పరిస్థితి ఒకసారి చూస్తే ప్రతి 12 గంటలకు ఒక రేప్, ప్రతి 6 గంటలకు ఒక కిడ్‌నాప్, మూడు గంటలకు ఒక హత్య, ప్రతి గంటన్నరకు దోపిడీ, ప్రతి గంటకు మూడు దొంగతనాలు. ఇది కాదు రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి అని చెప్పి పత్రికలు, టివిలు ఒకవైపు చెబుతుంటే––

(అంతరాయం)

ఎందుకు భుజాలు తడుముకుంటున్నారు? మిమ్ములను అంటున్నారు అన్న ఆలోచనలోకి పోవద్దు. గుమ్మడి కాయల దొంగలాగా ఎందుకు బాధ పడుతున్నారు? వాస్తవంగా రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి చెబుతున్నాము. కాంగ్రెస్ వారు చేశారు అని అన్న మాట మేమేమైనా అన్నామా? ఎందుకు అన్నిటికి బాధ పడున్నారు? It is very serious issue Sir. ఇది రాష్ట్రంలో ఉన్న శాంతి భద్రతల పరిస్థితి. ఒకవైపు వారు అసంతృప్తితో ఉన్నారు అంటూనే వారి పని తీరు పైన ప్రభావం చూపడం లేదు అని మంత్రి గారు చెప్పారు. దానికి సమాధానంగా నేను ఉన్న పరిస్థితి చెప్పాను. ప్రత్యేకంగా రెండు విషయాలు చెబుతాను.

ఈ రోజు కొద్దిమంది ఉన్నతాధికారుల సంక్షేమమే పోలీసు సంక్షేమం అనుకోవడం సరైనది కాదు. ఫీల్డ్ లెవల్లో పని చేస్తున్న కానిస్టేబుల్స్ పట్ల మనం ఆలోచించాలి. వారు ఏ పండగ వచ్చినా ముందు ఉండాలి. చావు వచ్చినా, వర్షం వచ్చినా, రాకపోయినా, ఎండైనా, వానైనా వారే ముందు ఉండాలి. ఆఖరికి మన ప్రొటెక్షన్‌కు ఉండేది పోలీసే. వారి సంక్షేమం పట్ల ప్రభుత్వం ఆలోచించాలి. ప్రభుత్వ ఉన్నతాధికారులకు ఏమవుతుందో ఇదే డిసిప్లిన్డ్ ఫోర్స్ అనేప్పటికి గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టమ్ లేకుండా పోయింది. గవర్నమెంట్ ఈ రోజు క్రింది స్థాయిలో రెస్క్యూకి రావలసిన అవసరం ఉంది. మంత్రి గారు లేదు అంటే దాట వేసినట్లు అవుతుంది. రెవిన్యూ శాఖ వారో ఇంకొకరో అసంతృప్తితో ఉంటే సమాజానికి జరిగే నష్టం ఉండదు. కానీ పోలీసు శాఖ అసంతృప్తితో ఉంటే జరిగే నష్టం చాలా ఎక్కువ. ఒక వైపు క్రైమ్ పెరుగుతోంది. ఇంటర్నేషనల్‌లో కూడా క్రైమ్ పెరుగుతోంది. క్రైమ్‌లో టెక్నాలజీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఫీల్డ్‌లో ఉన్న పోలీసు శాఖ వారిని మనం సంతృప్తికరంగా ఉంచుకుండా హైలీ మోటివేటెడ్, హైలీ ఛార్జ్‌డ్ ఫోర్స్ ఉంటే తప్ప ఈ క్రైమ్ కంట్రోల్ కాదు. భారత రాష్ట్రపతి కూడా నిన్నా మొన్నా IPS Officers passingout parade లో ఒక రిమార్క్ పాస్ చేశారు. ఎస్పెషల్లీ పోలీస్ కానిస్టేబుల్స్ గురించి. దానిని కూడా ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకోవాలి. క్రింది స్థాయి పోలీసులకు సరైన వేతనం ఉండాలి. వారి పిల్లలకు సరైన విద్య, వారి కుటుంబానికి సరైన వైద్యం అందించినప్పుడే ఇది కరక్టుగా ఉంటుందని చెప్పారు. కానీ ప్రభుత్వం చేస్తున్న చర్య ఆ దిశగా లేదు. ఈ రోజు సభ ద్వారా మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. Kindly try to rectify it అన్నది నేను కోరుతున్నాన. ఉన్న వాస్తవం సభ దృష్టికి తెస్తున్నాను. ఉన్న ఎనామలీస్‌ను తమ దృష్టికి తెస్తున్నాను. 1974 లో ఒక పోలీసు కానిస్టేబుల్ కన్నా టీచర్‌కి, ఎల్.డి.సి కి ఎక్కువ వేతనం వచ్చేది. ఈ రోజు దానికి రెండింతలు టీచర్‌కు, ఎల్.డి.సి కి వస్తున్నది. ఈ రోజు పోలీసు శాఖలో విధులు పెరిగాయి. డ్యూటీ టైమింగ్స్, శ్రమ పెరిగినా కానీ వారి వేతనం పెరగలేదు. 24 గంటలూ డ్యూటీలో ఉండే వ్యక్తులు వీరు. ఎల్.డి.సి వేతనానికి ఈక్వల్‌గా చేయమని డిమాండ్ చేస్తే చేశామని అన్నారు. గవర్నమెంట్ ఆర్డర్ ఇచ్చింది. కానీ 62 వేల మంది కానిస్టేబుల్స్ ఉంటే 12 వేల మందికి మాత్రమే ఎక్కువ కావడం తో ఉపయోగపడడం లేదు. వారిలో గ్యాప్ కూడా మరింత పెరిగింది. అసంతృప్తి కూడా మరింత పెరిగింది. వారు మిగిలిన డిమాండ్స్ పెట్టారు. ఎస్.ఐ., ఎ.ఎస్.ఐ, హెడ్ కానిస్టేబుల్ వీరికి రెవిన్యూ యంత్రాంగంతో సమానంగా పెట్టమని అంటున్నారు. మండలానికి ఎమ్.ఆర్.ఓ ఉంటారు. ఎస్.ఐ ఒక మండలాన్ని చూస్తాడు. మాకు కనీసం ఎమ్.ఆర్.ఓ తోఈక్వల్ క్యాడర్ క్రియేట్ చేయమని అడుగుతున్నారు. సోషల్ స్టేటస్ వీటిని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదు. అలవెన్సెస్ – ఇప్పటి దాకా వెయ్యి మంది కానిస్టేబుల్స్ వివిధ సంఘటనలలో చనిపోయారు. వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఏ ప్రభుత్వ శాఖకు ఇంత రిస్క్ లేదు. వీరికి ఇస్తున్న రిస్క్ అలవెన్స్ మాత్రం కేవలం నెలకు రు.125 లు. ప్రైవేట్‌గా ఒక ఇన్‌స్యూరెన్స్ కట్టాలన్నా లేక ఒక ప్రీమియం కట్టుకోవాలన్నా ఈ రు.125 లు సరిపోదు. ఏ లెక్కన చూసినా కూడా వారు చేస్తున్న శ్రమకు వారి ఎక్స్‌పోజ్‌కు, వారి రిస్క్‌కు ఇది సరైనది కాదు. ఈ రిస్క్ అలవెన్స్ పెంచాలని కోరుతున్నాను. వారు రోడ్డున పడితే వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుంది. వారికి కన్వేయన్స్ అలవెన్స్ ఇస్తున్నారు. నెలకు కేవలం రు.125 లు. ఒక రోజు పోలీసు స్టేషన్ నుంచి ఇంటికి వచ్చి పోతే ఆటోకు అవుతుంది. మనం ఒకవైపు పోలీసు శాఖలో అవినీతిని అరికట్టాలి, అవినీతి పెరిగిపోతోంది అంటున్నారు. ఇటువైపు వారికి కంఫర్టబుల్‌గా ఉండే పొజిషన్ ఇవ్వకుండా 24 గంటలూ పని చేయమనడం సరైనది కాదు. వారికి కన్వేయన్స్ అలవెన్స్ పెంచవలసిన అవసరం ఉంది. అలాగే రేషన్ అలవెన్స్ అన్ని ఫోర్స్‌లకు ఉంది. పేరా మిలటరీ ఫోర్స్ కానీ ఇతర బలగాలకు కానీ ఉంది. వీరికి మాత్రం రేషన్ అలవెన్స్ లేదు. వీరికి యూనిఫామ్ అలవెన్స్ పెంచాలి. నిజం చెప్పాలంటే ఎప్పుడో బ్రిటిష్ కాలంలో ఉన్న రు.47 లే ఇస్తన్నారు ఒక నెల మెయిన్‌టెనెన్స్‌కు ఇస్తున్నారు. ఇది సరిపోదు.

దయచేసి ఈ ప్రభుత్వాన్ని కోరేది మొబైల్ రక్షక వాహనాలు అని పెట్టారు. వంద లీటర్ల డీజిల్ ఇచ్చి నెల మొత్తం తిరగమంటే ఎలా తిరుగుతారు? మళ్లీ వారు ఎవరికో టాక్స్ వేయాలి. ఈ పరిస్థితి అంతటా ఉంది. ఒక పోలీసు కానిస్టేబుల్ రిక్రూట్ అయితే పోలీసు కానిస్టేబుల్‌గానే రిటైర్ అయ్యేపరిస్థితి ఉంది. టైమ్‌బౌండ్ ప్రమోషన్స్ రావలసిన అవసరం ఉంది. వాటిని అన్నిటిని సవరణ తీసుకు రావాలి. ఒకవైపు సమాజంలో శాంతిభద్రతలు లేవని అంటున్నాము. ఒకరు, ఇద్దరు ఉన్నతాధికారులు మీకు అనుకూలంగా ఉన్న అధికారులు వారికి వచ్చిన పోస్టులకు వారు సంతృప్తి చెందవచ్చు కానీ ఫీల్డ్‌లో చాలా తీవ్రమైన అసంతృప్తి ఉంది. దయచేసి సామాన్యుడు కోరుకునేది ఈ సమాజంలో శాంతి భద్రతలు ఉన్న సమాజం కావాలని. ప్రభుత్వం వాటిని అందించాలి. మీరు చెప్పే ఆదర్శ రాష్ట్రం వస్తుందో లేదో కానీ అసంతృప్తి ఉన్నటువంటి సమాజానికి శాంతి భద్రతల వైపు పయనించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానా రెడ్డి:- అధ్యక్షా, సభ్యులు సమాధానానికి కొంత సంతృప్తి చెంది కొంత అసంతృప్తిని వెలిబుచ్చారు. నేను చెప్పిన సమాధానం గడచిన చాలా సంవత్సరాల నుంచీ చాలా అసంతృప్తి ఉంది. ఈ రెండు సంవత్సరాల నుంచీ అని కాదు. అయినప్పటికీ ఒక డిసిప్లిన్డ్ ఫోర్స్‌గా ఆ అసంతృప్తిని, వాళ్ల డిమాండ్స్‌ను వ్యక్తపరచవచ్చు కానీ ఆ అసంతృప్తి ఆధారంగా విధి నిర్వహణ చేయడంలో ఎటువంటి లోపం లేకుండా ఉంది. అందుకని శాంతిభద్రతలు పరిరక్షించే విషయంలో ఇప్పటికీ కృ తకృత్యులు అవుతున్నారు. ఇప్పటికీ రోజు రోజుకూ కొంత నేరాలు వారి ప్రవర్తన నెగటివ్ ట్రెండ్ కూడా ఉన్నాయి అని నేను సభ్యులకు తెలియజేస్తున్నాను. వాస్తవ విషయాలను దృష్టిలో పెట్టుకుని ఈ శాఖ తరఫున నిన్న జరిగిన పే రివిజన్ కమిటీకి నేను కూడా లెటర్ రాశాను. ఈ కానిస్టేబుల్స్ యొక్క జీతభత్యాలు పెంచేవిషయం ఆలోచించవలసిందిగా మేము చెప్పడం మూలంగానే గతంలో లేని విధంగా ఈరోజు కానిస్టేబుల్స్‌కు జూనియర్ అసిస్టెంట్ లెవల్లో వారి పే రివైజ్ చేయడం జరిగింది.
ఉ.11.40

దానిమూలాన ఈనాడు రు. 345 ఎక్స్‌ట్రా పే వస్తుంది. 2000- 05 మధ్య రిక్రూట్ అయిన 12000 మందికి లాభం జరిగే అవకాశం వుంటుంది. పే రివిజన్ వల్ల జరిగిన న్యాయం 12 వేల మందికి లబ్ది చేకూర్చింది. ఇంకా వున్న 48 వేల మంది కాన్‌స్టేబుల్స్‌కు న్యాయం జరుగుతే బాగుంటుందని వారి వుద్దేశం . మరలా పరిశీలన కోసం దీన్ని అనామలీస్ కమిటీకి మేము పంపడం జరిగింది. ఆ తరువాత ప్రభుత్వం ఆలోచిస్తుంది. అదే విధంగా రిస్క్ ఎలవెన్స్ , కన్వేయన్స్ ఎలవెన్స్, కిట్ మెయిన్‌టెనెన్స్ ఎలవెన్స్ , యితర ఎలవెన్సులు మొదలైన వారి డిమాండ్స్ ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. పోలీసు సిబ్బంది రాత్రింబవళ్లు పని చేస్తున్నా వారి వేతనాలు తక్కువగా వున్నందున సవరణ జరగవలసిందే. వారికి తృప్తి కలుగజేయవలసిన అవసరం వుందని ప్రభుత్వం భావిస్తోంది. దశలవారీగా వారి డిమాండ్స్‌ను పూర్తి చేసి వారిలోని అసంతృప్తిని తొలిగించాలనే ఆలోచనతో ప్రభుత్వం వుంది. తప్పకుండా ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, మంత్రిగారు వారి సమాధానంలోనే మొత్తం 60 వేలమంది కాన్‌స్టేబుల్స్ వుంటే కేవలం 2000 సంవత్సరం తరువాత రిక్రూట్ అయిన వారికే పే రివిజన్ వల్ల ఉపయోగం జరుగుతోందని అన్నారు. ఉన్న వారిలో 48 వేలమందికి ఈ పే రివిజన్ వల్ల ఉపయోగం జరగడం లేదు. మంత్రిగారు తాము అనామలీస్ కమిటీకి పంపించామని, పరిశీలన చేస్తామని చెబుతున్నారు. దీనికి సంబంధించి అత్యంత త్వరలో మనం నిర్ణయం తీసుకోవలసి వున్నది. కొద్ది మందికే లాభం కలుగుతూ మిగతా వారికి లాభంలేకుండా చేయడం మంచిది కాదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించాలని కోరుతున్నాను. అదే విధంగా క్వార్టర్స్ . ఈమధ్య కాలంలో కట్టిన పోలీస్ క్వార్టర్స్ నివాసయోగ్యంగా లేవు. పాత క్వార్టర్స్‌కు రెగ్యులర్ మెయిన్‌టెనెన్స్ లేకపోవడం వల్ల ఆ క్వార్టర్స్ చాలా అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి. ఆ క్వార్టర్స్‌ను మెరుగుపర్చవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా వారికి కావలసిన మౌలిక వసతులు , ఎలవెన్సులు వెంటనే యివ్వాలని, ఆ విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి: అధ్యక్షా, పోలీస్ క్వార్టర్స్ చాలా అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి. మా మిర్యాలగూడాలో పూర్వం ఎప్పుడో పోలీస్ క్వార్టర్స్ కట్టారు. డ్రైనేజ్ వసతులు, రోడ్స్ లేవు. అక్కడి వారు మురికి కూపాల్లో వుంటున్నారు. హోంమినిస్టర్ కూడా స్వయంగా చూశారు. క్వార్టర్స్ రిపెయిర్స్ వెంటనే చేపట్టాలి. వారి క్వార్టర్స్‌కు చుట్టూ కాంపౌండ్ వాల్ లేక రక్షణ కరువైంది.. వారికి కనీస సౌకర్యాలు కల్పించవలసిందిగా కోరుతున్నాను. వారు హోం మంత్రిగారు వచ్చిన సందర్భంగా రిప్రజెంటేషన్ కూడా యిచ్చారు.

మిస్టర్ స్పీకర్: ఇది ప్రధానంగా పే రివిజన్‌కు సంబంధించిన ప్రశ్న.

శ్రీ షేక్ నాజర్ వలీ (విజయవాడ పశ్చిమ): అధ్యక్షా, రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించవలసిన పోలీస్ యంత్రాంగం ఎంతో ఆత్మవిశ్వాసంతో పని చేయవలసిన అవసరం వున్నది. మంత్రిగారు చెప్పినట్లుగా 60 వేలమందికి గాను 12 వేల మంది మాత్రమే పిఆర్‌సి రాయితీలు పొందుతున్నారు. అందువల్ల పోలీస్ డిపార్ట్‌మెంట్ అసంతృప్తితో వున్న మాట వాస్తవమని చెప్పారు. దానికి సంబంధించి పైకి వ్రాశామన్నారు. దాన్ని యిమీడియేట్‌గా సర్దుబాటు చేయాలి. ఈ రాష్ట్రంలో వానలు వచ్చినా, వరదలు వచ్చినా, పండుగలు వచ్చినా డ్యూటీలు చేసి శాంతిభద్రతలను కాపాడవలసిన పరిస్థితి పోలీసు వారిది. వారి విషయంలో ఏమాత్రం అలసత్వం లేకుండా వారికి కావలసిన రాయితీలు కలుగజేయవలసిందిగా కోరుతున్నాను. ఈ క్వార్టర్స్‌కు డ్రైనేజ్, రోడ్స్ , వాటర్ సప్లయ్ మొదలైన సదుపాయాలు సమకూర్చడానికి నిధుల కొరత వున్నదని చెబుతున్నారు. క్వార్టర్స్ నిర్మించారే తప్ప అనేక సంవత్సరాలుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లేదు.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, హోం మంత్రిగారు మాతో ఏకీభవించారు. 60 వేలమందికి గాను 12 వేలమందికి మాత్రమే లబ్ధి చేకూరుతోంది. ఆర్థిక శాఖ మంత్రిగారికి నేను కూడా రికమండ్ చేశాను అని వారు అన్నారు. ఆర్థికమంత్రిగారు కూడా సభలో వున్నందున వారు స్పందిస్తే బాగుంటుంది. వారిని ఉదార హృదయంతో వ్యవహరించవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వ ఆదేశాలు 60 వేలమందికి గాను 12 వేల మందికి ఉపయోగపడుతున్నాయి. మిగతా 48 వేలమంది కాన్‌స్టేబుల్స్‌కు బెనిఫిట్ వచ్చే విధంగా హోం మంత్రిగారు ఆర్థిక మంత్రిగారికి లేఖ వ్రాశారట. ఆర్థికమంత్రిగారూ, దయచేసి తమరు అనుకూల దృక్పథంతో వ్యవహరించండి. దయచేసి తమరు మానవతా దృక్పథంతో చూడండి. మనకు 1970 ఆ ప్రాంతంలో వచ్చిన పోలీస్ స్టేషన్స్ వున్నాయి. అప్పటి నుండి పని చేస్తున్న కాన్‌స్టేబుల్స్ వృద్ధాప్యంతో, రిటైర్‌మెంట్‌కు దగ్గరగా వున్నారు. ఫైనాన్స్ మినిస్టర్ గారిని క్లియర్ చేయవలసిందిగా అడుగుతున్నాము.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ప్రశ్న నాకు సంబంధించింది కాదు. గౌరవసభ్యులు నన్ను సమాధానం చెప్పమని కోరారు. వారి కోర్కె తిరస్కరించడం భావ్యం కాదు. వారిపట్ల వున్న గౌరవంతో మనవి చేస్తున్నాను అధ్యక్షా. We started a humble beginning. కాన్‌స్టేబ్లరీ ఉద్యోగాలు చేసుకునే వారు చాలా కాలంగా నిర్లక్ష్యానికి గురియగుచున్నారు. వారిని పట్టించుకోలేదు. మనమంతా సుఖసంతోషాలతో వుంటే వారు కాపలాదార్లుగా వుండవలసి వచ్చింది. మనం పండుగలు చేసుకుంటూ వుంటే వారు ఎండలో నిలబడి డ్యూటీ చేయవలసి వస్తున్నది. ఈ భావన కలిగిన ముఖ్యమంత్రి గారు ప్రత్యేక సూచన చేయడం వల్ల సహాయం చేయడం ప్రారంభించాము. నేను గౌరవ మిత్రులను అడుగుతున్నాను. మరలా చంద్రబాబు నాయుడు గారు ' మా మీద దాడి ' అంటారు. ఇది సలహాగా తీసుకోండి. తొమ్మిదేళ్లు మీరు పరిపాలన చేశారు. ఏమయినా మీరు పట్టించుకున్నారా?

( సభలో నవ్వులు )

ఎవరైనా వద్దన్నారా? ఒక్క రూపాయి పెంచడానికి ప్రయత్నించారా? వారు వున్న కాలంలో సమస్యలను గురించి పట్టించుకున్నారా? మేము సహాయం మొదలు పెట్టాము. చాలు అని అనుకోవడం లేదు. మీ సలహాలను విన్నాను. ఆర్థిక వనరులను అభివృద్ధి చేసుకుంటూ వారి సంక్షేమం కోసం ఇతోధిక సహాయం చేయడానికి ఎప్పుడూ నిండు మనసుతో ఈ ప్రభుత్వం ఆలోచిస్తుంది.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

శ్రీమతి కొండా సురేఖ (శాయంపేట): అధ్యక్షా, శాంతి భద్రతలను కాపాడుతూ దేశ పరిరక్షణ కోసం వీరు అహర్నిశం శ్రమిస్తున్నారు. వివిధ శాఖల వారు రోజుకు ఆరు గంటలు లేదా ఎనిమిది గంటలు పని చేస్తూ వుంటే పోలీస్ డిపార్ట్‌మెంట్ వారు రోజుకు 24 గంటలు పని చేస్తూ వారి కుటుంబాలతో కూడా కాలం గడపలేకుండా వున్నారు. పిఆర్‌సి అమలులో కూడా వారికి న్యాయం చేకూరలేదు. ప్రతిపక్షం నుండి వీరికి సంబంధించి క్వశ్చన్ రెయిజ్ చేయడం హాశ్యాస్పదం . మానవతా దృక్పథంతో వీరి సంక్షేమం పట్ల చర్యలు తీసుకోవలసి వున్నదని వారు చెబుతున్నారు. అప్ప ట్లో వారికి మానవత్వం వున్నదా లేదా అనేది పరిశీలిస్తే తెలుస్తుంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యోగస్థుల అవస్థలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కటి టేకప్ చేయడం జరుగుతోంది. దానిలో భాగంగానే కాన్‌స్టేబుల్స్ అందరికీ పిఆర్‌సి వల్ల లబ్ది కలిగే విధంగా ప్రభుత్వం దృష్టి సారిస్తుందనే నమ్మకాన్ని వెలిబుచ్చుతున్నాను. గతంలో చూసినట్లయితే పోలీస్ డిపార్ట్‌మెంట్ వారికి, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ వారికి మధ్య రు.1000 తేడా వుండేది. పోలీసు, రెవిన్యూ డిపార్ట్‌మెంట్స్ మధ్య రు. 1000 డిఫరెన్స్ వుండేది. మిగతా డిపార్ట్‌మెంట్స్‌తో పోలీస్ డిపార్ట్‌మెంట్‌ను పోల్చినప్పుడు రు. 1000 నుండి రు. 1500 వరకు జీతాల్లో తేడా వుంటోంది. రోశయ్య గారు చెప్పినట్లుగా ప్రభుత్వం ఈ డిపార్ట్‌మెంట్‌పై కూడా దృష్టి సారించి సహకరించాలని మా తరఫున విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి . కేశవ్: అధ్యక్షా, రోశయ్య గారు ఉదార హృదయంతో ముందుకు వచ్చి సహాయం చేస్తామని అన్నారు. కానీ మాట సహాయం కూడా చేయకుండా కూర్చున్నారు. వారు ఎప్పుడూ గతంలో వుంటున్నారు. మేము విజన్ 2020 అంటూ వుంటే వారు గతం గురించి మాట్లాడుతున్నారు. ఆనాడు చంద్రబాబు నాయుడు గారు కుటుంబానికి వున్న అండపోతే ఆ కుటుంబాలు రోడ్డున పడుతున్న పరిస్థితుల్లో రు. 9 లక్షల 50 వేలు ఆ కుటుం బానికె వచ్చే విధంగా జీవో యిచ్చారు. స్టేషన్స్‌లో మౌలిక సదుపాయాలు పెంచారు. పోలీసు అధికారులు ఆత్మగౌరవంతో పనిచేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. మేము పోలీస్ అధికారులం అని చెప్పుకోవాలంటే పొలిటీషియన్స్ మాటల ప్రకారం నడుచుకునే బానిసలం అని చెప్పడానికి వారు బాధపడుతున్నారు, సిగ్గుపడుతున్నారు.

ఉ.11.50

అది మీరు గుర్తించుకోవాలి. దయచేసి ఇష్యూని పక్కదోవ పట్టించవద్దు. ఈరోజున సభ అంతా ఒకే view ఎక్స్‌ప్రెస్ చేసింది. అటు కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులయితేనేమి, ఎంఐఎం మిత్రులయితేనేమి, సిపిఐ మిత్రులయితేనేమి చెప్పారు. కాబట్టి మానవతా దృక్పథంతో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కానిస్టేబుళ్లకు కొన్ని సౌకర్యాలైనా కల్పిద్దాము. ఈ విషయమై హోమ్‌శాఖ మంత్రిగారు రోశయ్యగారిని అడిగారు. కాబట్టి రోశయ్యగారు ఉదారంగా స్పందిస్తే వారికే గౌరవం పెరుగుతుంది.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైన కేశవ్‌గారి ప్రతి మాటతో ఏకీభవిస్తున్నాను. కాని ఒక్క మాట. ఏమిటంటే, గతాన్ని విస్మరించి భవిష్యత్తులకు ఊరికే నిచ్చెనలు వేస్తే సరిపోదండీ. గతాన్ని గుర్తు పెట్టుకుని, మెరుగైనటువంటి రేపటి కోసం ప్రయత్నం చేద్దాము. ఆ రకంగానే మొదలుపెట్టాము. సహాయం చేయాలని పెద్ద మనస్సే ఉంది. కాని అన్నీ కలిసి రావాలి. అన్నీ సర్దుబాటు చేసుకోవాలి. సర్దుబాటు చేసుకునే సందర్భంలో కూడా వారి పట్ల ప్రత్యేకమైన ఒక సుహృద్భావ దృష్టితో ముఖ్యమంత్రిగారే సలహా ఇవ్వడం జరిగింది. వారి initiative లేకపోతే నార్మల్‌గా ఎప్పటి పి.ఆర్.సి.లాగానే ఉండేది. అయితే

ఈసారి మేజర్ ఛేంజ్ ఏమిటంటే, ఒక బిగినింగ్ చేశాము. రాబోయే రోజుల్లో మీ అందరి సహకారంతో వనరులు బాగా పెంచుకుని, ఇంకా ఇతోధిక సహాయం చేద్దాము. అభ్యంతరం లేదు.

## 610 జీ.ఓ. అమలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.110-సి(4357)

Sri Dr.G. Vijaya Rama Rao, T. Harish Rao (Siddipet), K. Nagesh (Aleir), E. Rajender(Kamalapur), A. Chandrasekhar (Vikarabad), Smt. M. Padma Devender Reddy (Ramayampet),E. Ravinder Reddy (Yellareddy), Dr. G. Chinna Reddy (Wanaparthy), M. Mukesh (Maharajgund), P. Sashidhar Reddy, Smt. D.K. Aruna, Chada Venkat Reddy, G. Demudu (Chintapalli) -

Will the Chief Minister be pleased to state:

a) Whether it is a fact that indiscriminate violation of Presidential Order and negligent attitude of the Government in the implementation of Six Point Formula have taken place;
b) Whether it is also a fact that due to such negligent attitude of the Government G.O. 610 could not be implemented properly; and
c) If so, the action taken by the Government in this regard?

**MINISTER FOR SPORTS (ON BEHALF OF CHIEF MINISTER)(SRI M. SATYANARAYANA RAO):**

a) No, Sir.
b) No, Sir.
c) Does not arise. కాని అధ్యక్షా, ఇక్కడ No Sir, No Sir, Does not arise అంటే ప్రశ్నకు న్యాయం జరగదు. నాకు ఇది రాత్రే వచ్చింది. డిటేల్డ్‌గా ఆన్సర్ ఇవ్వకపోతే అన్యాయం చేసిన వాళ్లమవుతాం అని భావించి దీని బ్యాక్ గ్రౌండ్ సభకు చెప్పాలనుకుంటున్నాను. బ్యాక్ గ్రౌండ్‌కు వస్తే, 1985వ సం.లో ఎన్జీఓలు, ఇతర పార్టీల వాళ్లు అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుకు రిప్రజెంట్ చేసుకున్నారు, సిక్స్ పాయింట్ ఫార్ములా ఇంప్లిమెంట్ కావడం లేదు, చాలా అన్యాయం జరుగుతోందని చెప్పుకున్నారు. అప్పుడు జి.ఓ.నంబరు 610 ని ఇష్యూ చేశారు. అయితే అది కూడా ఇంప్లిమెంట్ కాలేదు. దాని తరువాత ఇప్పటి ప్రతిపక్షనాయకులు చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారి మీద కూడా చాలా గట్టిగా అందరూ ఒత్తిడి తీసుకుని వస్తే, గిర్‌గ్లానీ కమీషన్ అనే One Man Commission ను అపాయింట్ చేయడం జరిగింది. మొత్తం స్టడీ చేసి, అన్యాయం జరిగిందో లేదో చూసి, అన్యాయం జరిగితే, వాటిని ఏ విధంగా దూరం చేయాలో చెప్పవలసిందిగా ఆ కమీషన్‌ను కోరడం జరిగింది. ఆ కమీషన్ 30-9-2004వ తేదీన అంటే మేము అధికారంలోకి వచ్చిన తరువాత, రిపోర్టు ఇవ్వడం జరిగింది. అప్పుడు టి.ఆర్.ఎస్. మిత్రులు కూడా మాతో ఉన్నారు. మా ముఖ్యమంత్రిగారు వెంటనే initiative తీసుకుని ఒక సబ్ కమిటీని వేశారు. దానికి నన్ను ఛైర్మన్ చేశారు. అందులో అప్పటి మంత్రి హరీష్‌రావుగారు కూడా మెంబర్. మేము అప్పుడప్పుడు కొంత అశ్రద్ధ చేసినా మా మిత్రులు మమ్మల్ని ఎప్పుడూ కూడా ఏమన్నా, ఆలస్యం చేస్తున్నారు అని పదే పదే అడిగేవారు. ఆ తరువాత ఆల్ పార్టీ మీటింగ్ పిలవడం జరిగింది. దానికి సిపిఐ, సిపిఎం పార్టీ ప్రతినిధులు కూడా హాజరయ్యారు. వారితో కూడా చర్చించాము. వాళ్లు ఏమన్నారంటే, గిర్‌గ్లానీ కమీషన్ రిపోర్టును తు.చ.తప్పకుండా ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కమీషన్ 126 findings ఇచ్చింది. వాటిని స్టడీ చేయడానికి మేము ఒక నల్గురు ఆఫీసర్ల(Experts)తో కూడిన ఒక కమిటీకి అప్పగించడమయింది. వారు రిపోర్టును స్టడీ చేసి అందులో 95 శాతం findings ని వారు ఆమోదించి, మిగిలిన అయిదు శాతం findings విషయాన్ని తిరిగి మాకే వదిలిపెట్టారు. అలా కాదు, ఆ 5 శాతం findings ను కూడా మీరు పరిశీలించండి అని చెప్పాము. వారు 23వ తేదీన రిపోర్టు ఇవ్వబోతున్నారు. 28వ తేదీన మా సబ్

కమిటీ కూర్చోబోతున్నది. ఆ రోజున ఫైనలైజ్ చేస్తాము. తప్పకుండా ఈ విషయమై శ్రద్ధ వహిస్తాము. ఆ విషయంలో ఎటువంటి సందేహం పెట్టుకోవలసిన అవసరం లేదని విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.జి. విజయరామారావు : స్పీకర్ సార్, గౌ.మంత్రిగారు వారి సభకు సమర్పించిన వ్రాతపూర్వక సమాధానము చెప్పిన తరువాత, కొంత ఎక్స్‌ప్లనేషన్ కూడా ఇచ్చారు. తరువాత అందించిన సమాచారంలో మేము సంధించిన ప్రశ్నలకు పూర్తి స్థాయి సమాచారం ఇవ్వలేదు. మేము ప్రధానంగా మూడు అంశాల గురించి అడిగాము. రాష్ట్రపతి ఉత్తర్వులను విచక్షణారహితంగా ఈ రెండు సంవత్సరాల్లోనే కాదు, గత 50 సంవత్సరాల నుండి విచక్షణారహితంగా ఉల్లంఘించిన మాట వాస్తవమా అని అడిగాము. దానికితోడు, సిక్స్ పాయింట్ ఫార్ములా పట్ల నిర్లక్ష్య వైఖరి, తరువాత, గిర్‌గ్లానీ కమీషన్ రిపోర్టును ఇంప్లిమెంట్ చేయకపోవడానికి గల కారణాల గురించి అడిగాము. అయితే ఈ రెండు సంవత్సరాలలో గిర్‌గ్లానీ కమీషన్ రిపోర్టును ప్రభుత్వం ఆమోదించిన తరువాత, గతంలో విధాన నిర్ణయాల్లో జరిగిన తీరుతెన్నులను చూసినా, ప్రభుత్వం ఈ శాసనసభలో 610 జి.ఓ. ను ఇంప్లిమెంటు చేస్తాము, గిర్‌గ్లానీ కమీషన్ రిపోర్టును మేము ఆమోదిస్తామని చెప్పిన తరువాత కూడా, ఈ మధ్య జరుగుతున్న ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో తెలంగాణ వాసులకు నమ్మకం కల్గడం లేదు. నమ్మశక్యంగా కనిపించడం లేదు. ఎందుకంటే గత ఒకటిన్నర సంవత్సర కాలంలో గత ప్రభుత్వ విధాన నిర్ణయాలు ఎట్లా జరిగాయో తెలంగాణ వాసులకు వ్యతిరేకంగా ఎట్లా నిర్ణయాలు జరిగాయో ఇప్పుడు కూడా ఈ నెలలో, ఈ సంవత్సరంలో కూడా అనేక నిర్ణయాలు జరిగిన సందర్భంగా మాకు అనేక అనుమానాలు కల్గుతున్నాయి. 610 జి.ఓ. అమలు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపించింది. చూపిస్తోంది. ఇప్పుడు కూడా వీళ్లు చిత్తశుద్ధితో 610 జి.ఓ. అమలు, గిర్‌గ్లానీ కమీషన్ రిపోర్టును కాని వారు ఇంప్లిమెంట్ చేసే పరిస్థితిలో లేరు అనేది ఈ మధ్య జరిగిన నిర్ణయాల వల్ల ఒక నిర్ణయానికి రాగల్గుతున్నాము......

మిస్టర్ స్పీకర్ : ఎస్....విజయరామారావుగారు ప్రశ్నలు అడగండి.

డా.జి. విజయరామారావు : సార్, ఈనాటికి చర్చకు వచ్చింది. సమావేశాలు మొదలైన మొదటి రోజు నుండే మేము మొదటి గంటలోనే నిరంతరాయంగా పోరాడుతున్నాము. మరి శాసనసభ సమావేశాలు రేపటితో పూర్తికాబోతున్నాయి. మరి సమావేశపు ముగింపు ముందు రోజు చర్చకు వచ్చిన సందర్భంగా మీరు కొంత సమయం ఇవ్వాలి. ఇది చాలా ముఖ్యమైన అంశం. తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన అంశం. మీరు మాకు అవకాశం ఇవ్వాలి.

అధ్యక్షా, రాష్ట్రపతి ఉత్తర్వుల ఉల్లంఘన జరిగిందని గిర్‌గ్లానీ కమీషన్ స్పష్టంగా చెప్పింది. 126 పద్ధతుల్లో ఈ ఉల్లంఘన జరిగిందని రిపోర్టులో చెప్పడమయింది. 18 రకాల అంశాలు, 35 పరిష్కార మార్గాలు కూడా సూచించడం జరిగింది. రిపోర్టులోని మొదటి వాల్యూమ్‌లో చాప్టర్ 1, పేజీ నంబరు 15లో రాష్ట్రపతి ఉత్తర్వుల ఉల్లంఘన ఏ విధంగా జరిగిందో చాలా స్పష్టంగా చెపుతూ, అనేక రికమెండేషన్స్ కూడా చెప్పడం జరిగింది. ఆ విధంగా ఉల్లంఘన జరిగినా కాని, జరిగినట్లుగా నిర్ధారణ జరిగినా కాని మాకు న్యాయం జరగడం లేదు. 30 సంవత్సరాల నుండి ప్రభుత్వ అధికార యంత్రాంగం ఏ మాత్రం పట్టించుకోలేదు. రాష్ట్రపతి ఉత్తర్వులంటూ ఉన్నాయి. దానికి అనుకూలంగా ప్రభుత్వం నిర్ణయాలు చేయాలనే ఆలోచన ఎప్పుడూ కూడా ప్రభుత్వ యంత్రాంగానికి కలుగలేదు. ఈ రెండు సంవత్సరాల్లో కూడా ప్రభుత్వానికి రాష్ట్రపతి ఉత్తర్వుల స్పృహ ఉంది. ఉంటే దానికి అనుకూలంగా నిర్ణయాలు జరిగాయా లేదా అనే విషయం కూడా నిర్ధారణ జరగవలసిన అవసరం ఉంది.
మ.12.00

రాష్ట్రపతి ఉత్తర్వులను ఇంప్లిమెంటు చేసేందుకు, అవి ఉల్లంఘన జరగకుండా ఉండటానికి ప్రభుత్వ విధాన నిర్ణయాలు జరుగుతున్నపుడు 728,729 జీవో నిరంతరంగా, నిర్విరామంగా పర్యవేక్షించాలి. ఈ జీవోకు అనుకూలంగా నిర్ణయాలు జరగాలి.

మొదటి నుంచి 728,729 జీవోను పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల అనేకమార్లు ఈ నిబంధనల ఉల్లంఘున జరిగింది. రాష్ట్రంలో ఉన్న జిల్లాలను బట్టి 6 జోన్లకు 7 జోన్సుగా విభజన జరిగింది. తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన జిల్లాలన్నీ 6-7 జోన్సులోకి వస్తాయి. ఆ రోజు రంగారెడ్డి జిల్లా లేదు. ఈ హైదరాబాదు నగరం, రూరల్ అంతా 6వ జోన్ కింద ఉంది. కొత్తగా 7వ జోన్ అని సృష్టిస్తూ నిబంధనలకు వ్యతిరేకంగా హైదరాబాదు నగరాన్ని ఒక స్పెషల్ కేటగిరీగా నిర్ధారించుకుని, హైదరాబాదులో లభ్యమైన, అందుబాటులోకి వచ్చిన ఉద్యోగాలన్నింటినీ తెలంగాణేతరులతో నింపడం జరిగింది. అట్లాగే 5-6 జోన్సులో ఇతర జిల్లాలలో జోన్సువారీగా, రీజియన్సు వారీగా లభ్యమయ్యే అనేక గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగాలను స్టేట్‌వైడ్‌గా మార్చి 5-6 జోన్సులో అన్ని జిల్లాలలో తెలంగాణా ప్రాంతవాసులకు ఉద్యోగాలు దొరకకుండా చేసింది యదార్థమని కమిషను రిపోర్టులో నివేదించింది. వీటిని బయటకు తీసుకురావలసిన అవసరం ఉంది.

ప్రెసిడెన్షియల్ ఆర్డరులో ఎక్కడా కూడా హైదరాబాదు నగరాన్ని 6వ జోన్‌లోనే తప్ప, 7వ జోన్‌గా చూపించలేదు. అట్లాగే సెక్రటేరియట్‌కు సంబంధించి, కమిషనరేట్, డైరెక్టరేట్లకు సంబంధించి, కొన్ని డిపార్టుమెంట్సుకు, కొన్ని శాఖలకు ఈ ఉత్తర్వులో మినహాయింపు ఇవ్వడం జరిగింది. అంటే పూర్తిగా తెలంగాణేతరులతో నింపడానికి కాదు. అంటే సచివాలయంలో గాని, కమిషనరేట్సులో గాని, డైరెక్టరేట్సులో గాని ఉపాధి అవకాశాలన్నీ ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా ప్రాంత జనాభాకు అనుకూలంగా సముచితంగా అందరికీ న్యాయం జరిగే విధంగా ఈ ఉద్యోగాలను నింపాలని నిర్దేశించగా, సచివాలయం గాని, డైరెక్టరేట్సు గాని వాటిల్లో లభ్యమయ్యే ఉద్యోగాలన్నీ మెజారిటీ 90 శాతం తెలంగాణేతరుల వశం అయ్యాయి. ప్రతి క్షణం అధికార యంత్రాంగం రాష్ట్రపతి ఉత్తర్వులను ఉల్లంఘున చేసినట్లు కమిషను తన రిపోర్టులో నిర్ధారించింది.

6 సూత్రాల పథకం ఉల్లంఘున జరిగింది. 6 సూత్రాల పథకం గురించి మంత్రి గారు జవాబులో వివరంగా చెప్పలేదు. 6 సూత్రాల పథకానికి గతంలో తూట్లు పొడిచారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం తు.చ. తప్పకుండా పాటిస్తుందా లేదా అనేది ప్రభుత్వం నుంచి రావలసిన అవసరం ఉంది. 6 సూత్రాల పథకం నూటికి నూరు పాళ్లూ ఉల్లంఘున జరిగింది, నిర్వీర్యం చేయబడింది. ప్రాంతీయ కమిటీలను ఏర్పాటు చేయాలి. అవి ఎన్నడో రద్దయ్యాయి. అలాగే బడ్జెటులో ఆదాయ వ్యయాలను విడిగా చూపించాలని 6 సూత్రాల పథకంలో నిర్దేశించబడింది..

మిస్టర్ స్పీకర్ : మీ ప్రశ్న ఏమిటో అడగండి. What is your demand?

శ్రీ జి. విజయ రామారావు : 6 సూత్రాల పథకం ఉల్లంఘున సందర్భంగా ప్రభుత్వ వైఖరి ఏమిటి? దీనిని పరిగణనలోకి తీసుకుంటారా లేదా? దీనిని పాటించి, ఇంప్లిమెంట్ చేస్తారా లేదా? అట్లాగే ఈ 6 సూత్రాల పథకం కింద రాష్ట్రపతి ఉత్తర్వుల రక్షణకై ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేశారు. అయితే ఆ ట్రిబ్యునల్‌లో మొత్తం దానికి సంబంధించిన జడ్జెస్, అధికారులందరిని కూడా తెలంగాణేతరులతో నింపివెయ్యడం వల్ల ట్రిబ్యునల్ ఎన్నడూ 6 సూత్రాల పథకం ఇంప్లిమెంటు అవుతుందా లేదా అని చూసిన పాపాన పోలేదు. వీటిని అన్నింటినీ సమీక్షించవలసిన అవసరం ఉంది. స్పష్టంగా ఇంకొకటి చెప్పారు. ప్రెసిడెన్షియల్ ఆర్డరు గాని, ఎస్‌పిఎఫ్ గాని నిబంధనలకు అనుకూలంగా ఇంప్లిమెంటు అవుతున్నాయా లేదా అని పర్యవేక్షించడానికి స్వయం ప్రతిపత్తి కలిగిన యంత్రాంగం ఏర్పాటు చేయాలని 6 సూత్రాల పథకంలో ఉంది. ఈ ప్రభుత్వం గాని, గత ప్రభుత్వం గాని దానిని పట్టించుకున్న పాపాన పోలేదు.

మంత్రి ఎం. సత్యనారాయణ రావు గారు తెలంగాణా ప్రాంతంలో రాజకీయంగా కురువృద్ధులు. సీనియర్ మోస్టు. తెలంగాణా ఉద్యమానికి, వారికి అవినాభావ సంబంధం ఉంది. తెలంగాణా ఉద్యమం ద్వారానే రాజకీయ జీవితం ప్రారంభించిన వ్యక్తి వారు. రాష్ట్ర క్యాబినెట్‌లో 6 సూత్రాల పథకం, ప్రెసిడెన్షియల్ ఆర్డరు, గిర్‌గ్లాని కమిషన్ రిపోర్టు ఇంప్లిమెంట్ చేసే అంశం

పరిశీలించాలి.  గిర్‌గ్లాని కమిషను స్పష్టంగా చెప్పింది.  610 జీవో  అనేక సందర్భాలలో తెలంగాణాకు రావలసిన ఉద్యోగ ఉపాధి అవకాశాలు తెలంగాతేరుల వశం అయిందని చెప్పడం జరిగింది.

ఒక్క విషయం.  రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వం ఉద్యోగ వర్గాల సెన్సెస్ నిర్వహించింది.  అంటే రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో మొత్తం ఉద్యోగస్థుల సంఖ్య నిర్ధారించేందుకు ఒక సెన్సెస్, లెక్కలు గత ప్రభుత్వం చేపట్టిన సందర్భంగా మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో ఉద్యోగుల సంఖ్య ఎంత?  అంటే 12 లక్షల 50 వేల ఉద్యోగాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ అధీనంలో ఉంటే, తెలంగాణా ప్రాంత పాపులేషను ప్రకారం, దామాషా ప్రకారం రావలసిన ఉద్యోగాల సంఖ్య 40 శాతం ఉండాలి.  5 లక్షలకు తగ్గ కూడదు.  కాని తెలంగాణా ప్రాంతానికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చినవి ప్రభుత్వం నిర్ధారించిన ప్రకారం 1 లక్షా 80 వేల మంది.

మిస్టర్ స్పీకర్ : ఒక్క నిముషం ఉండండి.  ఇది షార్ట్‌నోటీస్ క్వశ్చన్.  ప్రభుత్వం రిప్లయి ఇచ్చింది.  దాని పైన మీరు బ్యాక్‌గ్రౌండ్ ఇచ్చారు.  దాని పైన ప్రశ్నలు ఉంటే అడగండి.  ఇది డిస్‌కషను కాదు.  ఈ అవకాశం ఎందుకు ఇవ్వడం జరిగింది అంటే  you have given an Adjournment motion.  ఈ ఇష్యూకు ప్రాధాన్యత ఉంది కాబట్టి దీనిలో ఉన్న అనుమానాలు దూరం కావాలని మీకు అవకాశం ఇవ్వడం జరిగింది.  మిగతా సభ్యులు కూడా ఉన్నారు.  దీనిలో ప్రశ్నలు అడగండి.  ప్రభుత్వం నుంచి సమాధానం తీసుకోండి.

శ్రీ జి. విజయ రామారావు : రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఉద్యోగుల సంఖ్య 12 లక్షల 50 వేలు.  తెలంగాణా పాపులేషనుకు రావలసిన 40 శాతం అంటే, 5 లక్షలు.  5 లక్షల ఉద్యోగులలో కేవలం 1 లక్షా 80 వేల మంది మాత్రమే ఉన్నారని గిర్‌గ్లాని కమిషను తన రిపోర్టులో అనేక శాఖలను అధ్యయనం చేసి, నివేదించాక ఈ ఉద్యోగాలు తెలంగాణా ప్రాంతానికి తగ్గకుండా ఒక ప్రాంతానికి తరలించిన సందర్భంలో  ఈ ప్రభుత్వం వచ్చి సంవత్సరన్నర అయింది.  ముఖ్యమంత్రి గారు గత శాసనసభలో నిండు సభలో గిర్‌గ్లాని రిపోర్టును ఇంప్లిమెంటు చేస్తూ, 610 జీవోను ఇంప్లిమెంటు చేస్తామని చెప్పడం జరిగింది.  ఆ సందర్భంగా ఈ తెలంగాణా ప్రాంతానికి రావలసిన లక్షల ఉద్యోగాలను ఎన్ని నెలల్లో ఎంత సమయంలో  నింపగలుగుతారు?
మ . 12 . 10

ఈ ఉద్యోగాల ఎంపిక డిపార్ట్‌మెంట్ వైజ్  ఏ విధంగా  ఎక్కడెక్కడ  నింపడం జరుగుతున్నది ?    అంతే కాకుండా తెలంగాణా ఉద్యోగ ఖాళీలు నింపడానికి  స్పెషల్ రిక్రూట్‌మెంట్  తీసుకుని  ఎ . పి . స్టేట్  పబ్లిక్  సర్వీస్ కమీషన్ ద్వారా నింపడానికి  ఎంత సమయం  తీసుకుంటారు ?  గిర్ గిలాని గారి కమీషన్ తు . చ  తప్పకుండా  అమలు చేయడానికి  ఎంత సమయం  పడుతుంది  ?  రాబోయ రోజులలో  610 జివో, రాష్ట్రపతి  ఉత్తరువుల ఉల్లంఘన  జరుగకుండా  తీసుకోగలిగిన, చేపట్టగలిగిన  నిర్దిష్ట   కార్యక్రమాలు  ఏమిటి,   ఆరు సూత్రాల పథకాన్ని నిర్దిష్టంగా అమలుపరచడానికి  ప్రభుత్వపక్షాన చేయగలిగిన  విధాన నిర్ణయాలు  ఏమిటి మొదలైనవి స్పష్టంగా చెప్పాల్సిన  అవసరం  ఉంది .

శ్రీ ఎం . సత్యనారాయణ రావు ః  అధ్యక్షా, ...........

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః  మీరు ప్రశ్నలు అడిగారు . మినిస్టరుగారు, సమాధానం చెబుతారు .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ముందు మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి . మీకు సమాధానం కావాలి . ప్రభుత్వం చెబుతుంది . మినిస్టరుగారు చెబుతారు . చెప్పనివ్వండి .

శ్రీ నాయని నరసింహా రెడ్డి (ముషీరాబాద్) : ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి .

శ్రీ ఎం . సత్యనారాయణ రావు : సర్, నేను అదే చెబుతున్నాను . ముఖ్యమంత్రిగారి తరఫున చెబుతున్నాను . ముఖ్యమంత్రిగారే చెప్పాలి అంటే ఎట్లా ? సబ్ కమిటీ మాకంటే ముందే వేశారు .

శ్రీ నాయని నరసింహా రెడ్డి : సబ్ కమిటీ అసలు మీట్ కాలేదు .

శ్రీ ఎం . సత్యనారాయణ రావు : ఎన్నిసార్లు మీట్ అయ్యామో చెబుతాను . సబ్ కమిటీ .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : వారు చెబుతున్నారు . చెప్పనివ్వండి .

శ్రీ ఎం . సత్యనారాయణ రావు : సబ్ కమిటీ మీట్ కాలేదని అంటున్నారు . చెబుతాను వినండి . 11 . 1. 2005, 21 . 2 . 2005, 15 . 3 .2005 లో మీట్ అయ్యాము . తరువాత ప్రిన్సిపల్ సెక్రటరీస్‌తో సమావేశం అయ్యాము . మొన్న ఈ మధ్య 6 వ తేదీ సబ్ కమిటీ మీట్ అయ్యాము . కాలేదు అంటే ఎట్లా ? గిర్‌గ్లా నీ కమిటీ విషయం, ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశామని చెప్పాము . వాళ్లు ఎగ్జామిన్ చేశారు . 95 శాతం ఒప్పుకున్నారు . ఇంప్లిమెంట్ చేయాలని చెప్పారు . నేను ఈ నెలలో 25వ తేదీన సబ్ కమిటీ మీటింగ్ పెడుతున్నాను . దాని తరువాత ఫైనల్ డెసిషన్ తీసుకుంటాము . ఇంకొక విషయం .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారు చెబుతున్నారు . చెప్పనివ్వండి . వారు చెప్పిన తరువాత అడిగితే సమాధానం వస్తుంది . మీరు ముందే లేస్తే ఎట్లా ?

శ్రీ ఎం . సత్యనారాయణ రావు : స్పీకర్ సర్, వాళ్లు ఏదైతే బాధపడుతున్నారో ఆ మువ్ మెంట్ మేమే చేశాము . 69వ సంవత్సరంలో చెన్నారెడ్డిగారితో కలిసి మూవ్‌మెంట్ ప్రారంభించిందే మేము . నరసింహా రెడ్డిగారు అప్పుడు మాతో వున్నారు . మూడుసార్లు జైలుకు వెళ్లాను . మీరంతా జైలుకు వెళ్లకుండానే ఎట్లా పడితే అట్లా హాయిగా ఉన్నారు గానీ, మీకంటే చిత్తశుద్ధి ఉన్న మనిషిని . అంతకంటే సంతోషకరమైన విషయం ఏమిటంటే నాకంటే ముఖ్యమంత్రిగారు కూడా చాలా చిత్తశుద్ధితో వున్నారు . ఆ రోజు క్యాబినెట్‌లో మీటింగ్‌లో కూడా వారు చెప్పారు . 610 జీవో విషయంగా ఎంతో పట్టుదలతో ఉన్నారు అంటే నాకే ఆశ్చర్యంగా ఉంది .

( అంతరాయం )

ఆయన ఎంత పట్టుదలతో వున్నారంటే సబ్ కమిటి ఉండి పదే పదే ఎందుకు కూర్చోవడంలేదని ఇప్పటికి 10 సార్లయినా మందలించారు . నేను మీకంటే ఎక్కువ మూవ్‌మెంట్ నడిపాను . ఆయన చిత్తశుద్ధిని శంకించవలసిన అవసరం లేదు . వారు చాలా క్లియర్‌గా వున్నారు . అధ్యక్షా, ఈ నెల 28వ తేదీన సబ్ కమిటీ కూర్చుంటున్నాము . దాదాపు ఫైనల్ అవుతుంది . ఇది కాక హైకోర్టు జడ్జిమెంట్ వచ్చింది . హైకోర్టు డైరెక్షన్ ఇచ్చింది . మూడు మాసాలలోగా అమలుచేయాలని చెప్పింది .

దాదాపు రెండు మాసాలలో ఎక్స్‌పర్ట్స్ కమిటీ, సబ్ కమిటీ కూర్చుని రిపోర్టు ఇవ్వాలని హైకోర్టు డైరెక్షన్ ఇచ్చింది . ఇంకా బాధ పడవలసిన అవసరం ఏమిటి ?

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : హరీష్ రావుగారూ, మీ పేరు ఉంది . మీకు అవకాశం వస్తుంది కూర్చోండి . ప్లీజ్ ........

శ్రీ సిహెచ్ . వెంకట రావు : ఈ 610 జీవో అమలుకు సంబంధించి గత ప్రభుత్వకాలంలో హౌస్‌కమిటీ వేశారు . తరువాత గిర్ గ్లానీ కమీషన్ వేశారు . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రిపోర్టు వచ్చింది . బడ్జెట్ సెషన్ సందర్భంగా ఈ సభలో మూడున్నర రోజుల పాటు సుదీర్ఘ చర్చ జరిగింది . ఆ రోజు చెప్పాము . ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అమలుకాదా ? మనసుంటే మార్గం ఉంటుంది . మంత్రిగారు సమాధానం ఇచ్చింది మార్చి వరకు ఎన్ని సమావేశాలు జరిగాయనేది చెప్పారు ఆ తరువాత ఎందుకు జరగలేదు అంటే, ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా సాగింది అనేది తమరిద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . కొన్ని సూటి ప్రశ్నలు స్పెసిఫిక్‌గా అడుగదలచుకున్నాను . మంత్రివర్గ ఉపసంఘం మార్చి తరువాత ఎన్నిసార్లు సమావేశం అయింది . ఆ తరువాత ఎందుకు కాలేదు . 610 జీవోకు భిన్నంగా ఎంతమంది ఏ ఏ డిపార్ట్‌మెంట్స్‌లో ఉద్యోగాలు పొందివున్నారు . దానిపై కన్‌సైన్ చేశారా ? ఇప్పటివరకు ఎంతమందిని బదిలీ చేశారు ? దీనికి టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టుకున్నారా ? ఎప్పటిలోగా ఉద్యోగాలు ఇప్పించగలుగుతారు ? 610 జీవో అమలుచేయడానికి పూనుకుంటారా అని అడుగుతున్నాను . దీనిపై మేము సిపి ఐ పార్టీ తరఫున ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము . వీటిని సక్రమంగా అమలుచేసినపుడే తెలంగాణా ప్రజలలో ఉండే నిరుద్యోగ యువతకు ఉపశమనం కలిగేవిధంగా ఉంటుంది . 610 జీవో పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మూడు మాసాలలోగా అమలుపరచడానికి సిద్ధంగా ఉన్నారా అని అడుగుతున్నాను . ఉపసంఘం ఈ పనిచేయడంలేదు . నత్తనడక నడుస్తున్నది అని నాకున్న అభిప్రాయం . దీనిపై ముఖ్యమంత్రిగారు స్పందించి మనసుంటే మార్గం ఉంటుందని కార్యక్రమం అమలుచేస్తున్న ప్రభుత్వం ఎంతకాలంలోగా దీనిని అమలుచేయడానికి పూనుకుంటారు అని అడుగుతున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, పాపం పెద్దలు సత్యానారాయణ రావు గారితో సమాధానం చెప్పించడం అత్యంత బాధాకరం . రాష్ట్రపతి ఉత్తర్వులను విచక్షణారహితంగా ఉల్లంఘించిన విషయం 6 పాయింట్ ఫార్ములా విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన విషయం వాస్తవం కాదా ఆలోచించండి . వన్ మ్యాన్ కమీషన్‌కు సంబంధించి నిర్దిష్టంగా తెలియజేయాల్సిన అంశాలు ఖచ్చితంగా రాష్ట్రపతి ఉత్తర్వులు గానీ, తరువాత వచ్చిన 610 జీవో నిర్లక్ష్యం చేయబడింది . తరువాత హౌస్‌కమిటీ వేశారు .

మ.12.20

ఏక సభ్య కమీషన్ వుంది. వారు కూడా ఉప సంఘంలో వున్నారు. అంటే, వారిని వారే అవమానించుకుంటున్నారు, హౌజ్ కమిటీని అవమాన పరుస్తున్నారు. ఏక సభ్య సంఘం వారి దృష్టిలో లేదు. అక్కడ పెద్దలు సత్యనారాయణ రావు గారు కాదు, ఆ బాక్సులో వుండి సమాధానం ఇచ్చేవారు ఎంత నిర్లక్ష్యంగా, ఎంత అనాలోచితంగా, ఎంత చట్టబద్ధంగా తప్పించుకునే పద్ధతిలో సమాధానం ఇస్తున్నారో చూడండి. ఇదెక్కడి న్యాయం ? మీరంటున్నారు, 610 జి.ఒ. తప్పుగా అమలు జరపబడలేదని. అది హౌజ్ కమిటీ రిపోర్టులో వచ్చిందా ? హౌజ్ కమిటీలో నేను మెంబర్‌గా వున్నాను. హౌజ్ క మిటీ క్యాటగారికల్‌గా రిపోర్టులో ఇచ్చింది.

పాపం ఇక్కడ లేరు, చంద్రశేఖర రావు గారు మినిస్టర్‌గా పార్లమెంటులో వున్నారు. జడిషియరీ అయితే అంత అద్వాన్నంగా మరే డిపార్ట్‌మెంటూ లేదు. మేము పైన వున్నాము అని వారంటే, నో, యు ఆర్ నాట్ అబవ్ ది హౌజ్ అని మేము చెప్పాము. పంచాయతీరాజ్, మునిసిపాలిటీ, ఇవన్నీ అట్లానే వున్నాయి. పోలీసు శాఖయితే, పాపం మా జానారెడ్డిగారు ఏదో కొంత ప్రయత్నం చేసారు, కొంతమందికి ప్రమోషన్లు వచ్చాయి, మిగిలిన వారు ముట్టను కూడా ముట్టలేదు.

మీరు ఇంత నిర్లక్ష్యంగా వుంటే ఎట్లా ? మంత్రిగారు ఖచ్చితంగా ఆ వివరాలు తీసి వుంటే, ప్రభుత్వానికి కొంత ఎన్‌లైటెన్‌మెంట్ వుండి వుండేది. అది లేకుండా, మిమ్మల్ని మీరే అవమానపరుచుకుంటున్నారు. 610 జి.ఒ. అంటే, అది హనుమంతుని పెళ్లి లాంటిది. హనుమంతుడు తన పెళ్లి గురించి అడిగితే గోడ మీద రేపు అని వ్రాసుకోమన్నారట. అది ఎప్పుడు చూసినా రేపే అని వుంటుంది. ఈలోగా వాడు ముసలాడైపోయాడు, పోయాడు. అదే విధంగా, ఇక్కడ 610 జి.ఒ. హనుమంతుని పెళ్లా ?

ఈ రోజున రకరకాలైన ప్రాంతీయ ఉద్యమాలు రావడానికి గల కారణం – ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం తప్ప మరొకటి కాదని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. దయచేసి 610 జ.ఒ.ను కాని, సిక్స్ పాయింట్ ఫార్ములా కాని, ప్రాంతీయ అసమానతలను తొలగించడానికి బోర్డులు కాని, ఇవేమీ పట్టించుకోకుండా వారు 5 సంవత్సరాలూ కుర్చీని మాత్రం కాపాడుకున్నారు. మరి అటువంటి పరిస్థితులలో ఈ ప్రభుత్వం ఎటువైపు పయనిస్తోంది ? ఈ ప్రభుత్వం దీనిని గమనించాలి. హౌజ్ కమిటీ రికమండేషన్స్, గిర్‌గ్లానీ కమిషన్ రిపోర్టు, 610 జి.ఒ. వయొలేషన్స్ – ఇవన్ని మీరు గమనించాలి. మీకు వుండే మెజారిటీ మీకుంది. మేము చెయ్యము, మేము ఇట్లానే వన్ సైడెడ్‌గా నడుపుతామంటే మీరు చెప్పండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు : అధ్యక్షా, చాలా ప్రధానమైన ప్రశ్న చర్చలోకి వచ్చింది. సిక్స్ పాయింట్ ఫార్ములా ఉల్లంఘన, 610 జి.ఒ. వచ్చిన తరువాత కూడా దానిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నది అనే దాంట్లో ఎటువంటి సందేహమూ లేదు. అంతే కాదు, ఈ తీవ్రమైన ఉల్లంఘన జరిగినపుడు, దీని గురించి అన్ని రాజకీయ పార్టీల వారమూ ఏకాభిప్రాయానికి వచ్చి, దానిని అమలు పరచడానికి, దాని వల్ల వచ్చిన పొరపాట్లను సరి చేయడానికి తీసుకున్న చర్యలు చాలా స్వల్పము. లేకపోతే దానిని అమలు పరిచే పద్ధతి, పట్టుదలా చాలా లోపభూయిష్టంగా వుందని చెప్పక తప్పదు.

గౌరవ మంత్రి గారు ' ముఖ్యమంత్రిగారు చాలా శ్రద్ధ తీసుకుంటున్నారు, సబ్ కమిటిని జ్ఞాపకం చేస్తున్నారు, మందలిస్తున్నారు అని చెప్పారు. ' చాలా సంతోషం, ఆ ప్రోగ్రెస్ ఇంకా జరగాలి. కాని మంత్రిగారు సమాధానంలో చెప్పినట్లుగానే ఈ తీవ్రమైన ఉల్లంఘనలకు కారణమేమిటంటే బ్యూరోక్రటిక్ ప్రభుత్వం. పొలిటికల్ ప్రభుత్వం వేరు, బ్యూరోక్రటిక్ ప్రభుత్వం వేరు. సిక్స్ పాయింట్ ఫార్ములాను ఉల్లంఘించడంలో నేను టి.ఆర్.సి. ఏర్పడినప్పటి నుంచి చూస్తున్నాను. ఈ ఉల్లంఘనకు మూల కారణం బ్యూరోక్రటిక్ ప్రభుత్వం . పొలిటికల్ గవర్నమెంట్ లేదా ? పొలిటికల్‌గా ముఖ్యమంత్రులు లేరా ? తెలంగాణా వారు మంత్రులుగా లేరా అంటే వున్నారు. ఉల్లంఘన జరిగిన 6 మాసాల తరవాత రిపోర్టులు వస్తే, ప్రశ్నలు వేస్తే, అపుడు కాదనలేక తలవంచుకుని కూర్చోవడం తప్ప ఈ రాజకీయ నాయకులు చేయగలిగింది ఏమీ లేదు.

ఈ ద్వంద్వ పరిపాలనకు అవకాశం లేకుండా చేయడానికి, ఇటువంటి సునిశితమైన సమస్యలు వచ్చినపుడు వాటిని పరిష్కరించాలంటే, నేను గౌరవ ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను, వీటిని ఎప్పటికప్పుడు పరిశీలించడానికి, సరిచేయడానికి, ఒక స్టాండింగ్ కమిటీ లాంటిది ఏర్పాటు చేస్తే, ఎప్పుడు ఈ ప్రశ్న వచ్చినా, వెంటనే దానిని పరిష్కరించే పద్ధతిలో పూనుకునే

ఏర్పాట్లు ఈ ప్రభుత్వం చేస్తుందా ? లేకపోతే స్పీకర్‌గారు చేస్తారా లేకపోతే ఎవరు చేస్తారు ? హైకోర్టు డైరక్షన్ ఇచ్చింది, 3 మాసాల లోపల 610 జి.ఒ.ను అమలు చేయాలని, ఆ రకంగా ప్రయత్నాలు చేస్తామని మంత్రి గారు చెప్పారు. చాలా సంతోషం.

అదే విధంగా, 610 జి.ఒ.ను అమలు చేయడంతోనే ఈ సమస్య పరిష్కారం కాదు, సిక్స్ పాయింట్ ఫార్ములా పరిధిలో తెలంగాణా వెనుకబాటు తనాన్ని తొలగిస్తూ, సమస్యలను ఎప్పటికప్పుడు అర్థం చేసుకుని, పరిష్కరించే విధంగా అధ్యక్షుని ఆజ్ఞ ద్వారా వచ్చిన ఆయుధం కాబట్టి, దానిని పగడ్బందీగా అమలు చేయడానికి ఏ మాత్రం ఆలస్యం చేయకుండా, రాజకీయ పార్టీల యొక్క ఐక్యతతో పని చేసే ఒక కమిటిని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, తమరి ద్వారా సమాధానం చెప్పిన గౌరవ మంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే వ్రాతపూర్వకంగా సర్క్యులేట్ చేసిన సమాధానంలో ' నో సర్, నో సర్, డజ్ నాట్ అరైజ్ ' అని వున్నా కూడా వారు ఒక అడుగు ముందుకు వేసి వివరాలు ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, తమ ద్వారా సభ దృష్టికి తీసుకు రాదలచుకున్నాను. ఈ 610 జి.ఒ., డిసెంబర్ 30, 1985 నాడు ఇవ్వడం జరిగింది. ఆ నాడు ముఖ్యమంత్రిగా స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు వున్నారు. ఆ జి.ఒ.లో 31-3-1986 లోగా అమలు చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ రోజు తారీఖు 19-12-2005. సుమారు ఇప్పటికి 20 సంవత్సరాలైంది. కనీసం ఈ జి.ఒ.ను 31-3-2006 లోగానైనా అమలు చేయాలని కోరుతున్నాను. ఇది చాలా న్యాయమైనది. దీని మీద ఏర్పాటైన సభా సంఘం అందజేసిన రిపోర్టులో కూడా 610 జి.ఒ. ను ఖచ్చితంగా అమలు చేయాలని చెప్పడం జరిగింది.

ఆ తరువాత 2001వ సంవత్సరంలో ఆనాడు ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబు నాయడు గారు అపాయింట్ చేసిన గిర్‌గ్లానీ కమిషన్, తన నివేదికలో 126 పర్యాయాలు ఉల్లంఘన జరిగిందని చెప్పడం జరిగింది. ఉల్లంఘన జరిగిందని చెప్పడంతోపాటు 35 సూచనలు కూడా చేయడం జరిగింది. ఈ ప్రకారంగా చేస్తే, దీనిని సవరించగలుగుతామని చెప్పిన తరువాత కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ప్రజలలో నమ్మకం పోతుంది. పెద్దలు, మంతి వర్యులు, సత్యనారాయణ రావు గారు ఈ సబ్ కమిటీకి అధ్యక్షులుగా వున్నారు. ఒకనాడు తెలంగాణా ఉద్యమాన్ని నడిపిన వ్యక్తి కాబట్టి ఆ అనుభవంతోనూ, అభిమానంతోనూ, 610 జి.ఒ.ను అమలు చేయాలని కోరుతున్నాను.

అట్లాగే, పెద్దలు రాజేశ్వర రావు గారు మనవి చేసినట్లుగా ఎస్..సి./ ఎస్.టి./ బి.సి. రిజర్వేషన్లను సమీక్షించడానికి కమిటీలు ఎట్లా వున్నాయో, 610 జి.ఒ.ను అవలు చేయడానికరి అవసరమైతే ఒక కమిటీని తెలంగాణాలో మొత్తం 10 జిల్లాలు వుంటే, జిల్లాకు ఒక శాసన సభ్యుడు చొప్పున మొత్తం 10 మంది శాసన సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేయమని కోరుతున్నాను. ఆ కమిటీని కన్వీన్ చేసే అధికారం చీఫ్ సెక్రటరీకి ఇవ్వాలని కోరుతున్నాను. ఎందుకంటే, చీఫ్ సెక్రటరీ గారు కన్వీనర్‌గా వుండి, ఆయన మానిటర్ చేసే కమిటీలో, వారు చేసే సూచనలు కాని, ఇన్‌స్ట్రక్షన్స్ కాని, వారి క్రింద పని చేసే సెక్రటరీలందరికీ ఆదేశాలుగా వుంటాయి కాబట్టి, తప్పనిసరిగా చీఫ్ సెక్రటరీగారి అధ్యక్షతన ఒక కమిటీని వేయాల్సిందిగా కోరుతున్నాను.

( టి.ఆర్.ఎస్. సభ్యులచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఇంత సేపూ మాట్లాడారు కదా, లెట్ ది మినిస్టర్ రిప్లయ్.

**మ.12.30**

శ్రీ టి. హరీష్‌రావు :- అధ్యక్షా, సమస్య చాలా తీవ్రమైనది. పదే పదే శాసనసభలో ప్రస్తావనకు వస్తోంది. ఈ సమస్యపై అనేక పర్యాయాలు పట్టుపట్టడం జరిగింది. ఆనాడు క్యాబినెట్ సబ్ కమిటిలో నేను కూడా సభ్యునిగా ఉన్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సిక్స్‌పాయింట్ ఫార్ములాను అమలు చేయడం మాట దేవుడెరుగు, కానీ దీనికి విరుద్ధంగా కొత్తగా జీ.ఓ.లు తెచ్చింది. నేను స్పెసిఫిక్‌గా జి.ఓ.లతో సహా మాట్లాడతాను. నేను ఈ శాసనసభలో తొలిసారిగా ఎన్నికైన వాణ్ణి. కాబట్టి, నాకు కొంత సమయం కేటాయించాలి.

అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వం ఇచ్చిన సమాధానం, పూర్తిగా సభలో ఉన్న సభ్యుల హక్కులను ఉల్లంఘించే విధంగా, సభ్యుల హక్కులను ప్రశ్నించే విధంగా, సభను ప్రక్కదారి పట్టించే విధంగా ఉంది. పెద్దలు, గౌరవనీయులైన సత్యనారాయణరావు గారు సమాధానం చెప్పారు. ఆయన అంటే మాకు గౌరవం ఉంది. ఈ సిక్స్ పాయింట్ ఫార్ముల్యా ప్రధానమైన సమస్య. ఈ సమస్యతో ముఖ్యమంత్రులు, మంత్రులు దిగిపోయారు, ప్రభుత్వాలు పడిపోయిన సందర్భాలు ఉన్నాయి. జీ.ఓ. 610పై గతంలో ఇదే సభలో చర్చ జరిగినప్పుడు, చాడా వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ, 'క్యాబినెట్ సబ్ కమిటిలో ఉన్న సీనియర్ మంత్రులు నాతో ఏమన్నారంటే, ఇది అయ్యేదా, పొయ్యేదా, ఇది కాదు' అని వారు అన్నట్లు ఆయన సభలో చెప్పారు. మంత్రి సత్యనారాయణ గారు కరీంనగర్ వెళుతూ, నా నియోజకవర్గం సిద్ధిపేటలో ఆగి, విలేఖరులతో మాట్లాడడం జరిగింది. విలేఖరులు ఈ 610 జి.ఓ.పై అడిగినప్పుడు, 'ఇది అయ్యేదా పోయేదా ఈ 610 జీ.ఓ. ఎప్పుడు అమలు కావాలి' అన్నట్లుగా మరసటి రోజు పత్రికల్లో వచ్చింది. కమిటిలో ఉన్న సభ్యులు ఈ విధంగా అన్నారని' ఎమ్. సత్యనారాయణ రావు గారు ఆ విధంగా అన్నారు. మరి ఈ ప్రశ్నకు వారు సమాధానం చెపితే, దీనికి నైతికత ఎక్కడ ఉంటుంది. ఈ సమస్యపై ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పినప్పుడే సరైన న్యాయం లభిస్తుంది. అనేక పర్యాయాలు ముఖ్యమంత్రి గారు అపోజిషన్‌లో ఉన్నప్పుడు, గాంధీ భవన్‌లో టి.ఎన్.జి.ఓ.ల సమావేశంలో మాట్లాడుతూ, జిఓ. 610ని ఖచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. అమలు కాదు కదా, నేటికి డీవియేషన్స్ జరుగుతున్నాయి. వీటికి సంబంధించిన జీ.ఓ.లతో సహా మీ ముందు పెట్టబోతున్నాము. రోశయ్య గారు పోయిన సారి ఈ అంశంపై ప్రస్తావిస్తూ, ఈ అంశంపై అనేక సార్లు ఆఫీసర్స్‌తో కమిటి వేయడం, గిర్‌గ్లాని కాదు, అంతకు ముందు సుందరేశన్ కమిటి వేశారు, అని అన్నారు. ఈ పరంపర కొనసాగుతూనే ఉంది, Inspite of all efforts ఇంకా తప్పులు అలాగే ఉన్నాయి, సరిదిద్దలేకపోయాము, తప్పకుండా అది అంగీకరించాల్సిన అవసరం ఉందని రోశయ్య గారు చెప్పారు. ఈ రోజు మంత్రి గారు సమాధానం చెపుతూ, డీవియేషన్స్ జరగలేదని అన్నారు. ఇదే నిండు సభలో రోశయ్య గారు మాట్లాడుతూ, తప్పులు జరిగాయి, అన్యాయాలు జరిగాయి దీన్ని అందరూ అంగీకరించాల్సిందే అని ఆయన చెప్పారు. మరి మంత్రి గారు ఇప్పుడు లేదని సమాధానం చెపుతున్నారు. ఈ సిక్స్‌పాయింట్ ఫార్ముల్యా అమలును పర్యవేక్షించేది జి.ఎ.డి. అది ముఖ్యమంత్రి గారి ఆధీనంలో ఉన్న శాఖ. కాబట్టి, ముఖ్యమంత్రి గారు నా ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

(అంతరాయం)

దివాకరరెడ్డి గారు మీకు వినే ఓపిక లేకపోతే ఎట్లా. క్రిందటి పర్యాయం సభలో రోశయ్య గారు మాట్లాడుతూ, నివేదిక అక్టోబరు మాసంలో వచ్చింది, నెల నుం డి శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి, మీరింకా అమలు చేయకపోతే ఎట్లా, చేయవచ్చు కదా అని మీరు అనడం భావ్యం కాదని, మా సిన్సియారిటీని అర్థం చేసుకోండి, మా ఈగర్‌నెస్‌ని అర్థం చేసుకోండి అన్నారు.

మిస్టర్ స్పీకర్ :- మీ దగ్గర వివరాలు ఉన్నాయి. కాబట్టి, ఆ వివరాలను ఆధారంగా చేసుకొని ప్రశ్న వేయండి.

శ్రీ టి. హరీష్‌రావు :-మా ఈగర్‌నెస్‌ని అర్థం చేసుకోండి. వచ్చి రెండు నెలలు అయిందని అన్నారు. గిర్‌గ్లాని నివేదిక వచ్చి నేటికి 14 నెలలు అయింది. ఇప్పటికి ఏ డిపార్టుమెంట్ లోనైనా అమలు చేశారా అంటే, అమలు చేయలేదు. కొత్తగా ఇంకా తప్పులు జరుగుతున్నాయి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, 29.08.2005న ఎక్సైజ్ శాఖలో 7గురు అసిస్టెంట్ ఎక్సైజ్

సూపరింటెండెంట్‌లను ఆంధ్రా ప్రాంతం నుండి తెలంగాణాకు డెప్యుటేషన్‌పై తీసుకు వస్తూ జి.ఓ. జారీ చేశారు. ఆ ఏడుగురి పేర్లు ఉన్నాయి. మంత్రిగార్కి తెలియక పోతే వివరాలు పంపిస్తాను. రెండవది, జి.ఓ.నెం.137, ది.26.11.2005న ప్రభుత్వం 27 మంది టీచర్లను ఆంధ్రా ప్రాంతం నుండి హైదరాబాద్ నగరానికి బదిలీ చేస్తూ, రాజ్యాంగ విరుద్ధంగా జి.ఓ. జారీ చేశారు. ఇది ఏ విధంగా ఇష్యూ చేశారని అడుగుతున్నాను. ఇది జి.ఎ.డి. సిక్స్‌పాయింట్ ఫార్ములా సెక్షన్‌కి వెళ్లిందా. జి.ఎ.డి. వారు పర్మిషన్ ఇచ్చారా? వారెవరికి చెప్పకుండా చేశారు. జి.ఎ.డి. వారు ఇది రాజ్యాంగ విరుద్ధమని, సిక్స్‌పాయింట్ ఫార్ములాకు విరుద్ధమని చాలా స్పష్టంగా చెప్పారు. ఈ 27 మందిని ట్రాన్స్‌ఫర్ చేయడం సబబుకాదని జి.ఏ.డి. వారు వ్రాసిన తరువాత కూడా, ముఖ్యమంత్రి గారే స్వయంగా సంతకం చేసి, ముఖ్యమంత్రి గారి ఆఫీస్ నుండి జి.ఓ. జారీ చేశారు. ఆనాడు మేము ఎటువంటి డీవియేషన్స్‌కి పాల్పడమని ముఖ్యమంత్రి గారు స్వయంగా శాసనసభలో చెప్పారు. ఈ రోజు కూడా మాకు సర్క్యులేట్ చేసిన సమాధానం కూడా ముఖ్యమంత్రి గారి సంతకంతోనే వచ్చింది. మరి ఈ జి.ఓ.లు ఏ విధంగా వస్తున్నాయని అడుగుతున్నాను. ఈ జి.ఓ. కాపీలను మీకు పంపిస్తాను. ఈ జి.ఓ. జారీ అయిన తరువాత, మేము ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి చెపితే, ఆ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ గారు ఒక ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. అదేమంటే ' "All the posts will be adjusted as per the Presidential Order in the next recruitment to observe local and non-local ratio." అసలు చెప్పడానికి సెక్రెటరీ ఎవరు. నాన్ లోకల్ కోటా అనేది ఏమైనా ఉందా, ఈ27 మందిని మేము తీసుకు వచ్చాము, మీ, మీ, పోయిన ఉద్యోగాలను భవిష్యత్తులో జరిగే రిక్రూట్‌మెంట్‌లో అడ్జస్ట్ చేస్తామని అంటున్నారు. భవిష్యత్తులో జరిగే రిక్రూట్‌మెంట్‌లో నాన్ లోకల్ కోటా అనేది లేనే లేదు. నాన్ లోకల్ కోటా ఎప్పుడు వస్తుంది. 20% Open to all. Open లో వచ్చినప్పుడు ముగ్గురు, నలుగురు సెలక్ట్ అయినప్పుడు తెలుస్తుందే తప్ప అసలు నాన్‌లోకల్ కోటా లేదు. ఈరోజు ఈ సెక్రెటరి గారు ఇంత అఫీషియల్‌గా, దారుణంగా తప్పు చేసి ప్రెస్ నోట్ రిలీజ్ చేసినప్పుడు, ఈ అధికారిని మీరు ఏ విధంగా సహిస్తారు. ఈ అధికారిపై చర్య తీసుకొంటారా, ఈ అధికారి తాను చేసిన తప్పును ఒప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నారు. దానితో సభ్యులను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. నాన్ లోకల్ లేదు. భవిష్యత్తులో జరిగే రిక్రూట్‌మెంట్‌లో ఈ తప్పులు సరిదిద్దేట్లు చేస్తామని, తెలంగాణా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ఎక్కడా అన్యాయం జరగలేదని వీరు చెపుతుంటే ఏమనుకోవాలి. ఇటువంటివి చాలా ఉన్నాయి. నేను పూర్తి వివరాలతో చెపుతాను. జి.ఓ. కాపీలను కూడా ఇస్తాను.

( అంతరాయం)

**మ. 12.40**

మిస్టర్ స్పీకర్ : మీరు ఇప్పుడు స్పెసిఫిక్‌గా చెప్పారు. వయలేషన్సు గురించి ఇక్కడ మెన్షన్ చేశారు. ప్రభుత్వం దానికి రిప్లై ఇవ్వాలి

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, నిండు సభ సాక్షిగా ముఖ్య మంత్రి గారు సభలో సమాధానం ఇచ్చిన తర్వాత కూడా ఈ విధంగా అన్యాయం జరుగుతూ ఉంటే మేము ఇక ఎవరికి చెప్పుకోవాలి? మేము ఇక ఇందులో ఎందుకు ఉండటం ?

లేబర్ డిపార్ట్‌మెంట్‌లో లేబర్ ఆఫీసరు పోస్టులను అసిస్టెంట్ లేబర్ కమీషనరుగా ఎలివేట్ చేస్తున్న క్రమంలో నేను తెలియజేస్తున్నాను. ఇప్పుడు మంత్రి గారు ఇక్కడ ఉన్నారు. వారు నేను చెప్పే దానిని వినాలి. నేను ఆ రోజు మంత్రిగారికి లెటర్ రాశాను. నేను రాసిన లెటర్ ఇది. ఆరోజు నేను సిక్స్ పాయింట్ ఫార్ములాకు ఇది విరుద్ధమైన జి.ఓ ఇది. దీనిని మీరు అమలు చేయడం ద్వారా తెలంగాణా ప్రాంత ఉద్యోగులకు ప్రమోషన్సు రావు. ఆ ప్రాంత వాసులకు ఉద్యోగాలు దొరకవు. తెలంగాణా ప్రజలకు అన్యాయం జరుగుతుందని నేను మంత్రి గారికి , వినోద్ గారికి లెటర్ రాశాను. ఆరోజు ఛైర్మన్ ఎమ్. సత్యనారాయణ రావు గారికి కూడా నేను ఒక లెటర్ రాశాను. అప్పుడు సతీష్ చంద్ర జి.ఎ.డి సెక్రటరీగా ఉన్నారు. వారు

లేబర్ సెక్రటరీ ఆశా మూర్తి గారికి లెటర్ రాశారు. ఆ విధంగా మంత్రి గారు లెటర్ రాసినా, నేను కాబినెట్‌లో మంత్రిగా, కాబినెట్‌లో ఉండి చెప్పినప్పటికీ కూడా మాకు తెలియకుండా జి.ఓ.64 ను వారు విడుదల చేయడం జరిగింది. తేది. 1-6-2005 న. ఈ జీ.ఓ మీద ఎవరూ స్పందించక పోవడంతో, చివరికి మాకు దిక్కు లేక మేము కోర్టుకు వెళ్లడం, అక్కడ నుంచి స్టే తెచ్చుకోవడం జరిగింది. మంత్రి గారు లెటర్ రాసినా దిక్కులేకుండా పోయింది. అందువల్ల మేము కోర్టుకు పోయి స్టే తెచ్చుకోవడం జరిగింది. కాబట్టి మేము ప్రభుత్వంలో కొనసాగకుండా , మంత్రి వర్గంలోని అవకతవకలను దృష్టిలో పెట్టుకుని బయటకు పోవడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : హరీష్ రావు గారూ మీరు ఇన్సిడెంట్సును కోట్ చేశారు. ఇంకా చాలా ఉన్నాయి అంటున్నారు. ఆ సమాచారాన్ని మీరు మాకు పాస్ ఆన్ చేయండి. ఇది క్వశ్చన్ అవర్ షార్ట్ డిస్కషన్ కాదు. మినిష్టరు గారు రిప్లై ఇస్తారు. మీరు కోట్ చేసిన దానికి మంత్రి గారు రియాక్టు అయి, వారు సమాధానం చెబుతారు.

( తె.రా.స సభ్యులందరూ తమ సీట్లలో నిలబడ్డారు. అంతరాయం )

హరీష్ రావు గారూ మీరు కొన్ని వయలేషన్సు జరిగాయని సభలో చెప్పారు. అవి అవునా కాదా అన్నది ప్రభుత్వం చెబుతుంది. ఇది డిబేట్ కాదు. క్వశ్చన్ అవర్. మీరు సమాచారాన్ని మాకు పంపించండి.

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, నేను 10 సంవత్సరాల నుంచి దీని మీద పని చేస్తున్నాను. ఒక్క కల్వకుర్తి మీద ఇక్కడ రెండు గంటలు చర్చించడం జరిగింది. కరెంటు మీద రెండు గంటలు చర్చించడం జరిగింది ఇది తెలంగాణా ప్రజల బ్రతుకులకు సంబంధించింది. 50 ఏళ్లుగా ఈ పోరాటం జరుగుతున్నది. మీరు ఈ విధంగా మా గొంతు నొక్కకండి. నేను స్పెసిఫిక్‌గా మాకు జరిగిన అన్యాయం గురించి చెబుతున్నాను. జి.ఓ.లు కోట్ చేస్తున్నాను. ఈ విధంగా మా గొంతు నొక్క వద్దు. హోం డిపార్టుమెంట్‌లో మా హోం మినిష్టరు జానారెడ్డి గారు పదేపదే చెబుతూ ఉంటారు. వారు మంత్రి అయినప్పటి నుంచి చాలా సార్లు చెప్పారు. 610 జి.ఓను మొట్టమొదటగా నా శాఖలో , హోం శాఖలోనే అమలు జరుపుతామని ఒక పది సార్లు వారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. చెప్పుకుంటే సిగ్గుపోతుంది. హోం మంత్రి గారు రెండు సార్లు లెటర్ రాశారు. జనరల్‌గా ఎక్కడైనా మంత్రి పి.ఎ. నోట్ పెడతారు. కానీ ఇక్కడ మంత్రి గారు తానే నోట్ పెట్టారు. వారు తమ సంతకంతో నోట్ పెట్టారు. దానిని నేను చదివి వినిపిస్తాను. నోట్ పెట్టింది మంత్రి గారి పి.ఎ. కాదు. మంత్రి గారే ఇక్కడ, ఈ రెండు నోట్స్ పెట్టారు. హోం శాఖకు సంబంధించిన మంత్రి జానా రెడ్డి గారు తేది. 24-9-04 న ఒక నోట్ పెట్టారు.

మిష్టర్ స్పీకర్ : మీరు దానిని పాస్ ఆన్ చేయండి.

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, దీనిని గురించి ప్రజలందరూ తెలుసుకోవాలి. ఇది అమలు కాదు. కొత్తగా హైదరాబాదు నుంచి ఎస్.ఐ.లను, సి.ఐ. లను పంపించడం కాదు. 9 మంది సి.ఐ లు హైదరాబాదుకు వచ్చారు. వారి పేర్లు చెబుతాను. పేర్లు చదివి వినిపిస్తాను. ఇక్కడ ఉన్న వాళ్లు కాదు. ఈ మధ్య కాలంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ నుంచి 9 మంది ఎస్.ఐ లు వచ్చారు. అంతకంటే దారుణం ఏమి ఉంటుంది?

జానా రెడ్డి గారు తేది. 24-9- 05, Sir, it says " No further promotions proposed to be conferred to the sub-Inspectors of Police in Hyderabad Range may be stopped forthwith till a combined seniority list is prepared in accordance with the recommendations of the House Committee." ఇది ప్రిన్సిపల్ సెక్రటరీ హోం లెటర్ రాశారు. మళ్లీ తేది. 27-9-05 న ఇంకొక లెటర్ రాశారు. మంత్రి గారు వారి సంతకంతో ఈ నోట్ రాశారు.

ఏమంటున్నారు.. " in spite of specific instructions, I understand that there is a violation in implementation of the Presidential Order." అంటే నేను లెటర్ రాసిన తర్వాత కూడా ఇంకా వయలేషన్సు జరిగాయని మళ్లీ మంత్రి గారు ఒక లెటర్ రాశారు. మరి వారెందుకు మంత్రిగా ఇంకా కొనసాగుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ప్రిన్సిపల్ సెక్రటరీ మంత్రి గారి మాటే బే ఖాతరు చేసిన తర్వాత ..... మంత్రి గారు చెబితే అధికారి వింటాడా? అధికారి చెబితే మంత్రి గారు వింటారా?

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మంత్రి గారు సమాధానం చెబుతారు. మీకు కావలసినంత సమయం ఇవ్వడం జరిగింది. మీరు కొన్ని ఇష్యూలు చెప్పారు. ఇది ప్రశ్నోత్తరాల సమయం . మీరు వయలేషన్సు జరిగాయని చెప్పారు. ఆ విధంగా చెప్పిన తర్వాత మంత్రి గారు కూడా సమాధానం చెప్పవలసి ఉంది. వారు సమాధానం చెప్పిన తర్వాత మీరు మాట్లాడండి.

( అంతరాయం )

( తె.రా.స . పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సర్వశ్రీ నాయని నర్సింహా రెడ్డి, ఎ.గోవింద నాయక్, మందాడి సత్యనారాయణ, చంద్ర శేఖర్ స్పీకర్ పోడియంలోకి ప్రవేశించి తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరారు. )

మిస్టర్ స్పీకర్ : ఇది క్వశ్చనవర్. షార్ట్ డిస్కషన్ కాదు. 304 కాదు. ప్రశ్నోత్తరాల సమయం . మీ ఆవేదనను దృష్టిలో పెట్టుకుని మీకు అవకాశం ఇస్తున్నాను. లాస్ట్ సప్లిమెంటరీ .

( స్పీకర్ పోడియం నుంచి తె.రా.స సభ్యులు వెనుతిరిగి తమ సీట్లలోకి వెళ్లి కూర్చున్నారు. )

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, ఇప్పుడు హోం శాఖా మంత్రి గారు ఒక జి.ఓ ఇష్యూ చేశారు. నేను డిమాండు చేయడం లేదు. ఇక్కడ జరిగిన అవకతవకల గురించి చెబుతున్నాను. నాకు తమరు కొద్దిగా టైం ఇవ్వాలి.

మ.12.50

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీ డిమాండ్స్ చెప్పండి, మీ డిమాండ్స్ ముందు పెడితే .............

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, 10 డిమాండ్స్ చెబుతున్నాను. హైద్రాబాదు నగరంలో ఉన్న ఎస్.ఐ.లను పంపించాలని ఎన్నో రిపోర్ట్సు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటీవ్ ట్రిబునల్ తీర్పు ఇచ్చింది. శాసన సభా సంఘం రిపోర్టు ఇచ్చింది. ఢిల్లీలో దిగ్విజయసింగ్‌గారు, ముఖ్యమంత్రిగారు, మా నాయకులు చంద్రశేఖరరావుగారి ఆధ్వర్యంలో 610 జిఒ అమలు చేస్తామని, హైద్రాబాదు నగరంలో ఉన్న వాళ్లను పంపిస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. ఇన్నీ హామీలు ఇచ్చినా కూడా ఉన్న వాళ్లను పంపించడం దేవుడు ఎరుగు , కర్నూలు జోన్ నుంచి నాగరాజారెడ్డి అనే ఒక ఇన్‌స్పెక్టర్ ఇక్కడకు డిప్యూటేషన్ మీద వచ్చారు. రియాజ్‌అల్ , అనే ఇన్‌స్పెక్టర్ కర్నూలు జోన్ నుంచి డిప్యూటేషన్ మీద ఇక్కడకు వచ్చారు. ఏలూరు జోన్ నుంచి మూర్తి డిప్యూటేషన్ మీద ఇక్కడకు వచ్చారు. నాగదుర్గారావు , ఏలూరు జోన్ నుంచి డిప్యూటేషన్ మీద ఇక్కడకు వచ్చారు. ఈ శాసన సభలో మీ క్రింద పనిచేసే రైటర్సు, మా ముందు ఉన్న ఈ రైటర్సు లో తెలంగాణా వాళ్లు ఎంతమంది ఉన్నారు? శాసన సభలో డిప్యూటేషన్ మీద మూర్తి అనే ఇన్‌స్పెక్టర్ ఇక్కడ డిప్యూటేషన్ మీద పనిచేస్తున్నారు. ఆయన నాన్ లోకల్ ఆయన్ను పంపిస్తే తెలంగాణా వాళ్లకి ఉద్యోగం వస్తుంది. ఈ సెక్యూరిటి ఆఫీసర్‌గా ఈ శాసన సభలో మూర్తి రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాడు. శాసన సభలో అన్యాయం జరుగుతోంది. ఈ శాసన సభలో పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్య 553 మందిలో తెలంగాణా వాళ్లు 15 శాతం మంది ఉన్నారు. మేము మొత్తం కావాలనడం లేదు. మాకు జనాభా ప్రాతిపదికన 40 శాతం వాట మా తెలంగాణాకు ఇవ్వమన్నాము. ఈ శాసన సభలోనే అన్యాయం జరుగుతున్నది. దీని ప్రక్కనే ఉన్న

సెక్రటేరియట్‌లో 6 వేల మంది పనిచేస్తున్నారు. తెలంగాణా వాళ్లు 600 మంది కూడా లేరు. సెక్రటేరియట్‌లో 10 శాతం మంది లేరు. ఇంత దారుణమైన అన్యాయం జరుగుతున్నది, మమ్ములను చెప్పనీయండి. హోం మంత్రిగారు మూడు జిఓలు ఇష్యూ చేశారు. ఏమి ఇష్యూచేశారు. 22.12.04 నాడు 6గురు ఎస్.ఐ.లు 209 జిఓలో ఒక 7 ఎస్.ఐ.లను మొత్తం 13 మంది ఎస్.ఐ.లను హైద్రాబాదు నుంచి పంపిస్తామని చెప్పిన మాట. మా బాధ చెప్పనీయండి, ఇంకా చాలా వున్నది.

మిస్టర్ స్పీకర్: మీ డిమాండ్సు చెప్పండి, చెప్పింది చెబుతున్నారు. కొత్తది ఒకటి చెప్పడం లేదు.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, ఇక్కడ అన్యాయం జరుగుతున్నది. మంత్రిగారి దృష్టికి తీసుకొని పోతున్నాను. 13 మందిని ఇక్కడ నుంచి పంపించడానికి జి.ఒ.లు ఇష్యూ చేశారు. ఆ జి.ఓ. ఎట్లా ఇష్యూ చేశారు, వాళ్లు మేము పోతామని చెప్పి ధరఖాస్తు చేసుకుంటే వాళ్లు జి.ఒ. ఇష్యూచేశారు. వాస్తవానికి ఆ జిఓలు ఆ విధంగా ఇవ్వవద్దు. కం బైన్డు సీనియారిటి లిస్టు, మెరిట్ లిస్టు , తయారు చేసి మెరిట్ లిస్టులో ఓపెన్ కోటాలో ఎందరు వస్తారో వాళ్లను ప్రక్కన పెట్టి మిగతా వాళ్లు ను పంపించాలి. దీనిమీద ఎవరైన కోర్టుకు పోతే స్టే వస్తుంది. ఈ రోజు ఇక్కడ నుంచి 2 వేల మంది కానిస్టేబుల్సును పంపిస్తూ ఒక బ్లాంకెట్ జిఓ ఇచ్చింది. ఆ జిఓ పూర్తిగా అవకతవకలుతో జరిగాయి. అక్కడ కూడా మెరిట్ లిస్టు తయారు చేసి 20 శాతం ఓపెన్‌లో ఎంతమంది వస్తారో చూచి పంపాలి. అలా కాకుండా 20 శాతం నాన్ లోకల్ కోటా చెప్పి 20 శాతం ఇక్కడ ఉంచి మిగతా వాళ్లను పంపించారు. అక్కడా అన్యాయం జరుగుతావున్నది.

మిస్టర్ స్పీకర్: ప్రభుత్వాన్ని ఏమి డిమాండ్ చేయాలని అనుకుంటారో అది అడగండి.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, ఒక విషయం చెప్పాలి, ఎందుకంటే ఎం . సత్యనారాయణరావు, పెద్దలు మాట్లాడుతూ ఏమి అన్నారు అంటే ముఖ్యమంత్రిగారు బాగా చిత్తశుద్ధితో ఉన్నారు. మాకంటే ఎక్కువ చిత్తశుద్ధితో ఉన్నారు అని అన్నారు. ఇంకా ఏమి కావాలి హైకోర్టు డైరక్షన్ ఇచ్చింది అన్నారు. హైకోర్టు డైరక్షన్‌కాదు సుప్రీం కోర్టు కూడా ముల్కీ నిబంధనలు రాజ్యాంగ బద్దం అని చెబితే సుప్రీం కోర్టు ఫుల్‌బెంచి రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుకే తెలంగాణాకి న్యాయం జరగలేదు. ఈ హైకోర్టు తీర్పును ఈ ప్రభుత్వాలలో సమైఖ్య ఆంధ్రప్రదేశ్‌లో అమలు అవుతుందా? సుప్రీం కోర్టుకే దిక్కులేదు, హైకోర్టు తీర్పు ఎవరు అడగరు. ఈ రోజు ముఖ్యమంత్రిగారికి బాగా పట్టుదల వుంది, ముఖ్యమంత్రిగారికి మా కంటే ఎక్కువ చిత్తశుద్ధి వున్నది అన్నారు. ముఖ్యమంత్రిగారి ఆర్డర్లతోనే జిఓలు వస్తున్నాయి. ఎన్నికల ముందు తెలంగాణా హక్కుల గురించి పెద్దలు డి.శ్రీనివాసుగారు మాట్లాడారు ఇదే సభలో ఏమి అన్నారు, వెనుకబడిన ప్రాంతాల మీద చర్చ జరిగింది ఒకసారి, జరిగినప్పుడు పెద్దలు డి.శ్రీనివాసుగారు మాట్లాడుతూ తెలంగాణాలో. ................

మిస్టర్ స్పీకర్: ఈ హౌస్‌కి చాలా ఇన్‌ఫర్మేషన్ ఇచ్చారు. మీరు చెప్పండి. How can I continue the House like this? This is question hour. You have got reasonable time. Now, you put forward your demands. ఈ ఇష్యూ క్లోజ్ అయిపోతుంది.

శ్రీ టి. హరీష్‌రావు:అధ్యక్షా, మావి 9 డిమాండ్స్ ఉన్నాయి. స్పష్టంగా పోయినసారి చర్చ జరిగినప్పుడు ముఖ్యమంత్రిగారు రిటిన్ సమాధానం ఇచ్చారు. రోశయ్యగారు సభకు సమాధానం ఇచ్చి మేము చిత్తశుద్ధితో ఈగర్‌నెస్‌తో సిన్సియాటితో అమలుచేస్తామని చెప్పారు. అమలు మాట ఏమో కాని కొత్తగా అన్యాయాలు జరిగాయి. కనుక బేషజాలకు పోకుండా ఈ ప్రభుత్వంవచ్చిన తరువాత అవకతవకలు తప్పిదాలను వారు అంగీకరించాలి. తప్పు జరిగిందని అంగీకరించి వాటిని సరిదిద్దాలి అనేటటువంటి మొదట డిమాండ్. (2) గిర్‌గ్లానీ నివేదికకు కూడా వక్రభాష్యాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. దానిని

యథావిధంగా తక్షణమే ఉత్తర్వులు జారీ చేసి దానిని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. (3) ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పుడు నేను చెప్పిన డివియేషన్సు ఇంకా చాలా ఉన్నాయి. ఇలాంటి డివియోషన్సుకు బాధ్యులైన అధికారుల మీద మీరు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి ఆ జరిగిన అవకతవకలు సరిదిద్దాలని చెప్పి డిమాండ్ చేస్తున్నాము. (4) హోం మంత్రి జానారెడ్డిగారు నోట్ పెట్టిన తరువాత కూడా వారి నోట్‌కి బేఖాతరు చేసి వారి నోట్‌కి విరుద్ధంగా నాన్ లోకల్‌కి ప్రమోషన్ ఇచ్చారు. ఆ విధంగా వారి నోట్‌కి విలువ లేకుండా, హౌస్ కమిటీకి విలువ లేకుండా, హైకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా ఎవరైతే ఉత్తర్వులు జారీ చేసినారో అ అధికారులను వెంటనే సస్పెండ్ చేసి జరిగిన అవకతవకలు సరిదిద్దాలని నేను డిమాండ్ చేస్తున్నాను. (5) రాష్ట్రంలో ఈ రోజు 204 హెచ్.ఒ.డి.లు ఉన్నాయి. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వచ్చినప్పుడు 52 హెచ్ఒడిలు ఉన్నాయి. 6 పాయింట్ ఫార్మాలా తప్పించడానికి 204 హెచ్ఒడి వుంటే గిర్‌గిలానిగారు దానిని 102 హెచ్ఒడిలకు తగ్గించారు. మిగతా అన్నీ కూడా ప్రెసిడెన్షియల్ ఆర్డర్ తేవాలన్నారు. ఇవాళ 4 ఆఫీసర్సు సబ్ కమిటి ఇది వాస్తవమే. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ తేవాలన్నారు. వెంటనే వచ్చిన ప్రెసిడెన్షియల్ ఆర్డర్ క్రింద తేవడానికి ఇబ్బంది ఏమి ఉన్నది కేవలం ఒక జిఒ. ముఖ్యమంత్రిగారు 10 నిముషాలలో ఇస్యూ చేస్తారు. అది వచ్చినా ప్రెసిడెన్షియల్ ఆర్డర్ క్రింద తీసుకొచ్చి 6 పాయింట్ ఫార్ములాకు లోబడి అక్కడ ఉన్న నాన్ లోకల్‌ను పంపించాలి. ఈ రోజు కొంతమంది మాట్లాడుతున్నారు, ఏమి అంటున్నారు హైద్రాబాదు ఫ్రీ జోన్ కాకపోతే మీ తెలంగాణా అక్కరలేదు. మా ఆంధ్ర మాకు కావాలని ఈ సభ జరుగుతున్నపుడు ఒక సభ్యుడు వాఖ్యానించడం ఇంకో సభ్యుడు దానిని బలపర్చడం జరిగింది. 102 హెచ్ఒడిలలో కూడా న్యాయమైన జనాభా ప్రాతిపదికన 40 శాతం వాట మాకు కావాలి. కొన్ని డైరక్టరేట్సు వివరాలు నా దగ్గర నెంబర్సుతో సహా ఉన్నాయి, అక్కడ కొన్ని డైరక్టరేట్సులో ఒక్కడు అంటే ఒక్కడు కూడా తెలంగణా వాళ్లు లేని కొన్ని శాఖలు ఈ రోజు ఉన్నాయి. ఆ శాఖల పేర్లు ఉద్యోగాలు సంఖ్య కూడా మీకు పంపిస్తాము. నాకు సమయం లేక మీకు చెబుతున్నాను. (6) రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నడుస్తున్న ఆర్‌టిసి, ఎపిఎస్ఇబి, సింగరేణి కాలరీస్, హుడా, ఎంసిహెచ్, తదితర సంస్థల అన్నిటిని మీరు 6 పాయింట్ ఫార్ములా పరిధిలోకి తేవాలి. ఏమైనా అడగంగానే అవునండీ 6 పాయింట్ ఫార్ములా పరిధిలో లేదు అంటున్నారు. ఇప్పుడు మేము ఆర్‌టిసిలో, విజయవాడ, గుంటూరులలోని ఉద్యోగాలు మాకు ఇవ్వమని అడగడం లేదు. రంగారెడ్డి, హైద్రాబాదు జిల్లాలలోని ఉద్యోగాలు ఇవ్వమంటున్నాము. ఇక్కడ వాళ్లు ఏమి చేస్తున్నారు, 6 పాయింట్ ఫార్ములా పరిధిలోకి ఆర్‌టిసి రాదు ఎవరైనా అప్లయి చేసుకోవచ్చు అంటున్నారు. ఇవాళ రేపు ఉద్యోగాలు డ్రైవర్సు, కండక్టర్సు లేకపోతే కానిస్టేబుల్ ఉద్యోగాలు పడుతున్నాయి దానికి రిజర్వేషన్ లేదని గొంతు నొక్కుతున్నారు. మీకు చిత్తశుద్ధి వుంటే వెంటనే 6 పాయింట్ ఫార్ములా పరిధిలోకి తేవాలని కోరుతున్నాను. (7) 6 పాయింట్ పార్ములా మానిటర్ చేయడానికి ప్రతి డిపార్టుమెంటులో ఒక వింగ్ ఏర్పాటు చేయాలి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత జిఎడిలో ముగ్గురు అధికారులు మారినారు. 6 పాయింట్ ఫార్ములా వ్యాస్టు సబ్జెక్టు దీనిని అర్థం చేసుకోనే లోపలనే సతీష్ చంద్రను ట్రాన్సఫర్ చేసి గోసెలా గారిని వేశారు. వారిని మూడు నెలల్లో ట్రాన్సఫర్ చేసి జె.పి. మూర్తిని ఇన్‌చార్జ్ పెట్టారు. ఇది అర్థం అయ్యేవరకు అధికారులు ట్రాన్సుఫర్ అయిపోతున్నారు. అలా కాకుండా పర్మినెంట్‌గా ఉండి జిఎడి కాని ప్రతి శాఖలో 6 పాయింట్ ఫార్ములా అమలు పర్యవేక్షించడానికి ఒక వింగ్‌ను సెపరేట్‌గా ఉండాలని కోరుతున్నాను.

మ.1.00

అదేవిధంగా సిక్స్ పాయింట్ ఫార్ములాను పర్యవేక్షించటానికి ఎస్.సి., ఎస్.టి., బి.సి. కమిటీలవలె ఒక పర్మనెంట్ కమిటీని ఏర్పాటుచేయాలని కోరుతున్నాము. ఈమధ్యకాలంలో కాంట్రాక్ట్ అపాయింట్‌మెంట్‌లు, అవుట్‌సోర్సింగ్, టెంపరరీ అపాయింట్‌మెంట్‌లు స్టార్ట్ అయినాయి. టూరిజంనుండి మొదలుకుని ప్రతి శాఖలో అపాయింట్‌మెంట్స్ జరుగుతున్నాయి. దీనివలన కూడా తెలంగాణా ఉద్యోగాలు పోతున్నాయి. దానికి ఒకటే ఎగ్జాంపుల్. ఎ.పి.పి.ఎస్.లో నిన్నగాక మొన్న 20 మందిని తీసుకున్నారు. 15 మంది జూనియర్ అసిస్టెంట్లు, 5 మంది అటెండర్లను తీసుకున్నారు. వారెవరూ ఈ ప్రాంతానికి చెందినవారు కాదు. అట్లా అయితే ఎట్లా? ఈ కాంట్రక్ట్ అపాయింట్‌మెంట్స్, టెంపరరీ అపాయింట్‌మెంట్స్‌లో కూడా ఈ సిక్స్ పాయింట్ ఫార్ములాకు లోబడి చేయాలి. గిర్‌గ్లాని కమిషన్ ఏమిచెప్పింది? గిర్‌గ్లాని కమిషన్ చెప్పినదానికి వక్రభాష్యం

చెబుతున్నారు. వారు ఈ రాష్ట్రానికి చెందినవారు కాదు. ప్రక్క రాష్ట్రానికి చెందినవారు. వారికి చాలామంది అధికారులు ఇన్ఫర్మేషన్ ఇవ్వలేదు. రిటన్‌గా ఇవ్వలేదని చెప్పారు. ఆవిధంగా ఇన్ఫర్మేషన్ ఇవ్వనివారిమీద చర్య తీసుకుంటారా? గత శాసనసభలో చర్చ జరిగినప్పు పద్మాదేవేందర్‌రెడ్డిగారు దీని అమలుకొరకు ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ పెట్టండని చెబితే పెద్దలు రోశయ్యగారు వారి వాక్‌చాతుర్యంతో సమాధానం చెప్పకుండా దాటవేశారు. స్పెసిఫిక్‌గా నేను ఇప్పుడు చెప్పాను. ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్‌పెట్టి ఎప్పటిలోగా చేస్తారు? జరిగిన అవకతవకలకు అధికారులను బాధ్యులను చేస్తారా, లేదా? మేమడిగిన అయిదు, పది పాయింట్స్‌కు మినిస్టర్‌గారినుండి స్ట్రైట్ రిప్లై రావాలని కోరుతున్నాను.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి: స్పీకర్ సర్, దాదాపు 15, 16 పేజీల సమాచారంతో నేను సన్నద్ధంగా వచ్చాను. కనీసం నాకు మాట్లాడటానికి మూడు నిమిషాలైనా ఇవ్వాలి. తెలంగాణా ప్రాంతంలోని ప్రతి గ్రామంలోని ప్రతి యువతీ యువకునికి సంబంధించిన జి.ఓ. ఇది. మీరు కూడా తెలంగాణాకు చెందిన వ్యక్తే. మొత్తం తెలంగాణాలో దాదాపు 10 జిల్లాల్లోని యువతీ యువకులు కండ్లలో ఒత్తులు వేసుకుని ఈ రాష్ట్రానికి రాజశేఖరరెడ్డిగారు ఎప్పుడెప్పుడు ముఖ్యమంత్రి అవుతారా అని తెలంగాణా యావత్తూ బ్రహ్మరథం పట్టిన విషయం మీకు గుర్తుచేస్తున్నాను. ఈ రాష్ట్రం ఏర్పటినప్పటినుండి ఏ ముఖ్యమంత్రి సాహసంచేయనివిధంగా ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల విషయంలో మా తెలంగాణాకు, వెనుకబడిన తెలంగాణాకు, అణగారిన తెలంగాణాకు రూ.26,000 కోట్లు ఖర్చుచేసే విధంగా సాహసం చేసినందుకు ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు. ముఖ్యమంత్రిగారు దయచూపించి తెలంగాణాలో ఉన్నటువంటి పెండింగ్ ప్రాజెక్ట్‌లు పూర్తిచేసే కార్యక్రమాన్ని చేపట్టారు. దాదాపు మూడు కోట్లమందికి సంబంధించిన జి.ఓ.610 కూడా అమలుచేసే విషయంలో మీరు కొంచెం దయచూపాలని కోరుతున్నాను. 1919లో గుంటూరు జిల్లా కోర్టులో ఒక అటెండర్ పోస్ట్ ఖాళీ అయితే దాదాపు 8 మంది తెలంగాణావారు అప్లై చేసుకున్నారు. అప్పుడు ఉన్నటువంటి తమిళ జడ్జ్ ఒక తమిళ వ్యక్తికి ఉద్యోగం ఇస్తే ఆ ఒక్క జాబ్ విషయంలో ఆంధ్ర ఉద్యమం స్టార్ట్ అయిన విషయం ఒక్కసారి గుర్తుచేస్తున్నాను. దాదాపు 58,000 తెలంగాణా ప్రాంత ఉద్యోగాలు ఖాళీ అవుతాయంటే మాయొక్క హృదయఘోష, హృదయ ఆవేదన మీద్వారా ప్రభుత్వానికి తెలియచేయటం మా కర్తవ్యం కాదా? ఆనాటి, ఈనాటి మేటి తెలంగాణా యోధుడు, తెలంగాణా వీరుడు అయిన సత్యన్నారాయణరావుగారి అధ్యక్షతన సబ్‌కమిటి ఏర్పాటుచేయటం జరిగింది. వారు ఛైర్మన్‌గా ఉన్నటువంటి సబ్‌కమిటి దీని అమలులో ఎందుకు జాప్యం చేస్తుందో చెప్పకపోతే తెలంగాణాలో ఒక తప్పుడు సంకేతం పోతుంది.
ఈ జి.ఓ.610 అమలుకోసం ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని ప్రతి జిల్లానుండి ఒక శాసనసభ్యుని, మరొక టి.ఎన్.జి.ఓ. సభ్యునితో కూడిన ఒక కమిటివేసి మిత్రుడు చిన్నారెడ్డి చెప్పినట్లుగా ఛీఫ్ సెక్రటరీని మెంబర్ కన్వీనర్‌గాచేసి ప్రతి నెలా ఖచ్చితంగా ఈ జి.ఓ.610 అమలు పర్యవేక్షిస్తే బాగుంటుంది. 58,000 పోస్ట్‌లను ఆంధ్ర ప్రాంతానికి చెందినవారు పూర్తిగా వదిలేసి వెళ్లమని మేము చెప్పటంలేదు. గిర్‌గ్లాని కమిషన్ ఏమి చెప్పిందంటే సూపర్ న్యూమరరీ పోస్ట్‌లు క్రియేట్‌చేసి ఉద్యోగాలు ఇవ్వమని చెప్పింది. 1986 మార్చ్‌లో ఈ జి.ఓ.ను ఇస్యూచేసి కేవలం మూడు నెలల్లో దీనిని ఇంప్లిమెంట్ చేయమన్నారు. సుమారు 20 సంవత్సరాలు అవుతోంది. ఒక్క 58,000 ఉద్యోగాలే కాదు, ఇంకా ఎన్నో వేల ఉద్యోగాలను మేము కోల్పోయామని మీద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ఏకసభ్య కమిషన్ అయిన గిర్‌గ్లాని కమిషన్ రిపోర్ట్‌ను యథాతథంగా అమలుచేస్తే ఖచ్చితంగా తెలంగాణా యుకులకు అందరికీ ఉద్యోగాలు దొరుకుతాయి. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు పాదయాత్ర చేస్తున్నప్పుడు తెలంగాణాకు చెందన ప్రతి యువకుడు వారి వెంట ఉన్నారు. కనుక దానిని ఖచ్చితంగా అమలయ్యేట్లు చూడాలని కోరుతున్నాను. జానారెడ్డిగారు ఈ జి.ఓ.ను ఇంప్లిమెంట్ చేస్తున్నారు. మిగిలిన మంత్రులందరూ కూడా దీనిని ఇంప్లిమెంట్ చేయాలని, తమరు ఆవిధంగా సూచించాలని కోరుతున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల్): అధ్యక్షా, నేను ఎక్కువ సమయం తీసుకోను. చాలా విషయాలు చాలామంది సభ్యులు ప్రస్తావించారు గనుక ఆయా విషయాలను మరలా ప్రస్తావించదలచుకోలేదు. ఈ జి.ఓ.610 విషయం ఇదే శాసనసభలో ఎన్నోసార్లు చర్చించాము. మంత్రివర్గ ఉపసంఘం కూడా ఏర్పాటైనది. అయినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నది.

126 సందర్భాలలో ఈ రాష్ట్రపతి ఉత్తర్వులను యధేచ్ఛగా ఉల్లంఘించారని కమిషన్ చెప్పటం జరిగింది. కమిషన్ వీటి నివారణకు కొన్ని సిఫారసులు చేయటం జరిగింది. అయినప్పటికీ ఈ జి.ఓ. అమలుకు నోచుకోకపోవటం చాలా దురదృష్టకరం. ఇలాగే ఉల్లంఘనలు కొనసాగితే రాజకీయ ఉద్యమాలు వస్తాయి, రాజకీయ ఒత్తిడి పెరిగిపోతుంది, ప్రాంతీయ విభేదాలు తలెత్తుతాయి, పర్యవసానంగా రాష్ట్ర ఐక్యత, సమగ్రతలకు ముప్పు వాటిల్లుతుందని కమిషన్ అభిప్రాయపడింది. వాస్తవంగా దీని పర్యవసానాన్ని మనం చూస్తున్నాము. ఇంతకుముందు ఇదే హౌస్‌లో ఈ జి.ఓ.ను చిత్తశుద్ధితో అమలుచేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పటం జరిగింది. లోపం ఎక్కడ జరుగుతోంది, అధికారులు ఏవిధంగా మిస్‌గైడ్ చేస్తున్నారనేది గమనించాలి. ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి అధికారులను ఆదేశించి ఈ జి.ఓ.ను వెంటనే అమలయ్యేవిధంగా చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. తెలంగాణా ప్రాంతంలో ప్రాజెక్ట్‌లు చేపట్టిన కారణంగా తెలంగాణావాసులందరూ అభివృద్ధివైపు అడుగులేస్తున్న ఈ సమయంలో ఈ జి.ఓ. అమలుకు ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకోవాలని కోరుతున్నాను. 20 సంవత్సరాలనుండి అమలుకాని ఈ జి.ఓ.ను ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని అమలుచేయాలి. కమిటీలు వేయటం, ఇంకా కమిటీలు వేయటం, కమిటీలు వేస్తూ సమయం గడపకుండా వెంటనే దీనిపై నిర్ణయం తీసుకునే విధంగా అధికారులను ఇమ్మీడియెట్‌గా ఆదేశించాలని కోరుతున్నాను. పెద్దలు, మంత్రివర్యులు సత్యనారాయణగారు ఉపసంఘం ఛైర్మన్‌గా ఉన్నారు. దీనిపైన గత కొన్ని ఏళ్లనుండి సకాలంలో సమావేశాలు జరగటంలేదనేది ఒకటి ఉంది కాబట్టి ఆ సమావేశాలు వెంటనే నిర్ణయించాలని కోరుతున్నాను. 95% పూర్తి అయినదని చెప్పటం జరిగింది. మిగిలిన 5% కూడా తొందరగా పూర్తిచేసి, టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్‌పెట్టి ఇంత లోపు పూర్తిచేస్తామని చెప్పాలని కోరుతున్నాను.

మ.1.10

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వం జవాబు చెప్పిన దాన్ని చూస్తే ఈ ప్రభుత్వానికివున్న చిత్తశుద్ధి బయటపడుతోంది. ఏదో అందని ద్రాక్షపండు లాగా ఈ 610 జి ఒ విషయంలో ప్రభుత్వాలు వ్యవహారాలు చేస్తున్నాయి. తెల్ల పేపర్‌ను బ్లాక్‌చేయడం తప్ప ఈ సభలో అనేకసార్లు 610 జి ఒ మీద కాని, సిక్స్ పాయింట్ ఫార్ములా మీద కాని చర్చలు జరిగాయి. కాని వాటి అమలు విషయంలో ఈ ప్రభుత్వానికి ఎందుకు సిన్సియారిటీ లోపించిందో, ఎందుకు సిన్సియర్‌గా వ్యవహరించడం లేదో మనం ఆలోచించాల్సిన అవసరముంది. ఈ విషయంలో ప్రభుత్వానికి రాజకీయపరమైన దృఢ సంకల్పం వుందా? ఒక్కసారి గుండెల మీద చేయి వేసుకొని, ఆత్మపరిశీలన చేసుకొని ప్రభుత్వం చెప్పవలసిన అవసరముంది. ఏదో మన అవసరాలకు మనం మాట్లాడుతున్నామే తప్ప గిర్‌గ్లాని కమిషన్ చాలా స్పష్టంగా చెప్పింది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వున్నట్లయితే, పొలిటికల్‌గా వారు నిర్ణయం తీసుకున్నట్లయితే ఒక్క రోజు చాలు అని గిర్‌గ్లాని గారు తన నివేదికలో చాలా స్పష్టంగా ఈ 610 జి ఒ విషయంలో చెప్పడం జరిగింది. మరి ఈ రోజున ప్రభుత్వం పాము చావకూడదు- కర్ర విరగకూడదు అన్నట్లు 610 జి ఒ అమలు చెయ్యరు-తెలంగాణా ప్రజలకు న్యాయం చెయ్యరు అన్న పద్ధతిలో ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ చాలా స్పష్టంగా 610 జి ఒ విషయంలో ప్రజలకు హామీ ఇచ్చింది. ఎన్నికల తరువాత కూడా ఇదే సభలో ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. మంత్రివర్గ ఉప సంఘం అన్నారు. ఐ ఎ ఎస్ ఆఫీసర్స్ కమిటీ అన్నారు. మరి మీకు ఎందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి? ఈ ప్రభుత్వం సిన్సియర్‌గా వున్నట్లయితే ఎందుకు 610 జి ఒ అమలు విషయంలో స్పష్టమైన నిర్ణయం తీసుకోవడం లేదు. దయచేసి ఈ ప్రభుత్వం నోసర్, ఎస్ సర్ అని చెప్పకుండా సిన్సియర్‌గా ఈ 610 జి ఒ విషయంలో అన్ని విభాగాలలో అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటారా? దానిని ఇంప్లిమెంట్‌చేస్తామని దానికి సంబంధించి అనేకసార్లు ఇప్పటికే కమిటీలు వే శారు. మరొకసారి కమిటీలు వేశారు. ఇలా ఎన్నోసారు కమిటీలు వేసుకుంటుపోతూనే వున్నారు. ఈ విధంగా కమిటీల మీద కమిటీలు వేసుకుంటూ కాలయాపన చేసుకుంటూ పోతున్నారే తప్ప ఈ 610 జి ఒ అమలు విషయంలో ప్రభుత్వం సిన్సియారిటీ ఏమిటో స్పష్టం చేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్) : స్పీకర్ సర్, ప్రధాన ప్రతిపక్షంగా మా యొక్క వర్షన్ మీ ద్వారా తెలియజెయ్యాలని చాలా సేపటి నుండి మేము ట్రై చేస్తున్నాము. అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ రోజు 610 జిఒ అమలు ఒక ప్రధానమైన రాజకీయ అంశంగా ఈ రాష్ట్రంలో చర్చకు వచ్చింది. ఒకసారి ఆలోచన చేసుకోవలసిన విషయమేమంటే ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ది జి ఒ అనేది ప్రధానమైన అంశం. 1985-86లో ఇచ్చిన జి ఒను ఒకసారి ఆలోచిస్తే అనాడు ప్రభుత్వం చాలా ఆలోచన చేసిన తరువాతనే, ఆనాడు నిజంగా అన్యాయం జరిగిందని చెప్పి నిర్ధారణకు వచ్చిన తరువాతనే ఈ జి ఒ 610 ను ఇష్యూ చేయడం జరిగింది. తరువాత దాని అమలు విషయంలో కూడా దానికి సరియైన న్యాయం జరగలేదు. కాని మళ్లీ ఒకసారి ఎప్పుడైతే ఈ 610 జి ఒ చర్చకు వచ్చిందో ఆ సమయంలో ఇదేహౌస్‌లో చాలా సుదీర్ఘమైన చర్చలు జరిగాయి. ఆ చర్చలు జరిగిన సందర్భంలో స్పష్టంగా ఆనాడు ప్రభుత్వంలో హౌస్ కమిటీ కావాలని చెప్పి డిమాండ్ వచ్చినప్పుడు ఇమ్మీడియట్‌గా హౌస్ కమిటీని వేయడం జరిగింది. ఆ హౌస్ కమిటీ తరువాత ఇందులో చాలా టెక్నికాలిటీస్ వున్నాయని, ఆ టెక్నికాలిటీస్‌ను థరోగా, డిపార్ట్‌మెంటుల వారీగా స్టడీ చేయడం కోసం ఒక సీనియర్ మోస్ట్ ఐ ఎ ఎస్ ఆఫీసర్‌తో ఒన్ మ్యాన్ కమిషన్‌ను కూడా వేశాము. హౌస్ కమిటీ రెగ్యులర్‌గా మీట్ అయ్యింది. The Chief Secretary of the State was also called before the House Committee. ఎప్పుడు కూడా సామాన్యంగా ఏ చీఫ్ సెక్రటరీ హౌస్ కమిటీ ముందుకు రాలేదు. ఆ విధంగా ఆ హౌస్ కమిటి చీఫ్ సెక్రటరీని పిలిచి విషయాలన్నీ రాబట్టడానికి ప్రయత్నాలు చేసింది. ఆ హౌస్ కమిటీ రిపోర్టులో ఈ విషయాలన్నీ ప్రొజెక్ట్ చేయడం జరిగింది. అదేవిధంగా ఒన్ మ్యాన్ కమీషన్ రిపోర్టులో కూడా చాలా విషయాలు అన్నీ ఎలాబరేట్‌గా ఇవ్వడం జరిగింది. ఆరోజు మేము గవర్నమెంట్‌లో వున్నప్పుడు ఈ హౌస్ కమిటీ కానివ్వండి, ఒన్ మ్యాన్ కమిషన్ కానివ్వండి వాళ్లకు ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడానికి చాలా ఇబ్బందులు వచ్చాయి. ఎన్నో విధాలుగా మేము పిలిచి కచ్చితంగా ఇవ్వాలని వార్నింగ్స్ ఇవ్వవలసిన సందర్భాలు కూడా అనేకం వచ్చాయి. మనకు ఆ విధంగా ఎంతో కష్టపడి తయారు చేసిన ఒన్ మ్యాన్ కమిషన్ రిపోర్టును ఇమ్మీడియట్‌గా ఇంప్లిమెంట్ చేయాలనుకున్న సందర్భంలోనే అప్పుడు ఎలక్షన్లు వచ్చాయి. ఆ విధంగా ఎలక్షన్లు వచ్చిన తరువాత ఇంప్లిమెంటేషన్ కాలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈనాడు ఏమి జరుగుతున్నదో మనందరమూ చూస్తున్నాము. ఇంప్లిమెంటేషన్ విషయాన్ని పక్కన పెట్టేసేసి కొత్తగా వయెలేషన్ స్టార్ట్ చేస్తున్నారు ఈ ప్రభుత్వంలో. కనుక దీనిని ఏ విధంగా ఇంప్లిమెంట్ చేస్తారనే దానిపైన కనీసం ఈ నాడు అబౌ పొలిటికల్ లైన్‌లో ఆలోచన చేయాలి. ఆనాడు కేవలం ఫస్ట్ ఇన్‌ఫర్మేషన్ ఇచ్చింది హోమ్ డిపార్ట్‌మెంటే. ఇన్‌ఫర్మేషన్ వచ్చిన డిపార్ట్‌మెంట్ ఫస్ట్ వచ్చింది ఏదంటే it was the Home department to give the information first itself to the House Committee. ఆనాడు నేను రెగ్యులర్‌గా, కాన్‌స్టంట్‌గా మీటింగ్స్ పెట్టి రెగ్యులర్‌గా స్ట్రైవ్ చేసి పర్సనల్‌గా ఆఫీసర్లతో ఎన్నోసార్లు టెలిఫోన్లు చేసి మాట్లాడితే తప్ప ఆ రకంగా ఇన్‌ఫర్మేషన్ వచ్చేది కాదు. కనుక ఆనాడు ఆ విధంగా చేస్తేనే హౌస్ కమిటీకి ఇన్‌ఫర్మేషన్ వచ్చింది. మీరు ఇంప్లిమెంట్ చేశారా అని చెప్పి కొంతమంది మాట్లాడారు. నా మీద కూడా కొన్ని విమర్శలు చేశారు. అధ్యక్షా, జి ఒ ఫస్ట్ ఇంప్లిమెంట్ జరిగింది అంటే అది హోం డిపార్ట్‌మెంటులోనే. రిక్రూట్‌మెంట్స్ విషయంలో కూడా on the basis of 610 G.O. అని చెప్పి first department to issue the G.O. is Home Department అనే సంగతిని మరచిపోవద్దని నేను తెలియజేస్తున్నాను. ఆ తరువాత ఏ డిపార్ట్‌మెంట్లలో ఎక్కడెక్కడ ఏయే జిల్లాలలో ఎవరున్నారో అన్న వాటికి సంబంధించి థరోగా స్టాటిస్టిక్స్‌తో సహా ఈనాడు ఆ డిపార్ట్‌మెంటులో రెడీగా వున్నాయి. జానారెడ్డి గారి స్టేట్‌మెంట్ చూశాను నేను ఏ విధంగా ఇంప్లిమెంట్ జరిగిందో అని. సరే, ప్రయత్నం జరుగుతూ వుంది. చేస్తారని అనుకున్నాను. కాని ఇంప్లిమెంటేషన్ ఏ విధంగా చేస్తున్నారు? మనకు ఈచ్ డిపార్ట్‌మెంటులో ఈ రెకమెండేషన్స్‌ను ఈవిధంగా ఫాలో కావాలని చెప్పి ఇంతవరకు మీరు సమగ్రంగా ప్రయత్నం చేయలేదు. మంత్రుల కమిటీవేశారు. ఆఫీసర్ల కమిటీ మీట్ అవుతున్నది. But where is result? రిజల్ట్ విషయానికి వస్తే ఏమి జరుగుతున్నది? మీటింగులు ఒక వైపు జరుగుతూ వుంటే వయొలేషన్‌పైన కొత్తగా జి ఒ లు ఇష్యూ చేస్తున్నారు. కనుక నేను ఒకే ఒక్క డిమాండ్ చేస్తున్నాను. ఇప్పటికైనా సరే ఇది ఏదో ఆఫీసర్స్ కమిటీలున్నాయనో లేక మంత్రుల కమిటీలున్నాయనో అంటే జరగదు . మా అనుభవాలు క్లియర్‌గా చెబుతున్నాను, దాని ప్రకారం జరిగే పని కాదు. మీరు చేసే ఏ అంశమైనా సర్వీసెస్ సెక్రటరీలాంటి వాళ్లు కాగితం కూడా చూడరు . కనీసం ఇప్పుడైనా సరే ఒక స్టాండింగ్ కమిటీని వేయండి. పొలిటికల్ లెవెల్‌లోనే

ఇది ఇంప్లిమెంటు అవుతుంది కాబట్టి ఒక స్టాండింగ్ కమిటీని వేసి above political level లో ఆలోచన చేస్తే తప్ప ఇది ఇంప్లిమెంటు కాదు. కాబట్టి దీనికి సంబంధించి ఒక పొలిటికల్ డెసిషన్ ఉంటేనే ఇంప్లిమెంటవుతుంది. ఆవిధంగా చేయగలిగితేనే తప్ప ఇది ఇంప్లిమెంటు కాదు. ఆఫ్టాల్ టోటల్‌గా ఇది ఎంప్లాయ్‌మెంట్‌కు సంబంధించిన సమస్య. ఈ ప్రశ్న వేసింది ఈ ప్రాంతంలో ఇతర ప్రాంతాల వారు ఉద్యోగాలు చేయకూడదనో, లేక అలాంటి వారిని ఇక్కడి నుండి పంపించాలనో కాదు. మా యొక్క కోరిక న్యాయంగా రావలసిన ఉద్యోగాలు రావాలనే కోరిక తప్ప మరొకటి కాదు. దీనికి పొలిటికల్ డెషిషన్ వుంటేనే వస్తుంది. politicl decision can take such a decision. ఆ విధంగా చేయగలిగితేనే, గట్టిగా మందలింగచలిగితేనే ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకోగలుగుతాము తప్ప ఇది ఏదో మినిస్టర్స్ కమిటీతోనో లేక ఆఫీసర్స్ కమిటీతోనో ఏదో చేయగలుగుతామనేది భ్రమ. ఇది గతంలో కూడా నిరూపించబడింది. దాంతో ఏదో జరుగుతుందన్నది ఏమీ లేదు. ఇది ఎత్తుగడలు తప్ప మరొకటి కాదు, కాబట్టి నేను పదేపదే చెబుతున్నాను. దీనికి ముఖ్యమంత్రి గారు జవాబు చెప్పాలి. ఈ ఎత్తుగడలు, మోసాలు పనికి రావు . ఎప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఈ ప్రాంతానికి అన్యాయం , మోసం జరిగాయి. మేము సిన్సియర్‌గా ఏమి చేశామన్నది ఖచ్చితంగా చెప్పగలుగుతాను. దానిని మీరు ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం వుంది. ఇటువంటి పొలిటికల్ డెసిషన్ల విషయంలో మా పొరపాటు ఎన్నడూ లేదు. మీకు పొలిటికల్‌గా సిన్సియారిటీ ఉన్నట్లయితే మాడిమాండు మేరకు స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేయండి, let the Committee meet from tomorrow itself. ఎక్కడెక్కడ న్యాయంగా ఏమి జరగాలో ఆవిషయాలన్నీ ఇంప్లిమెంటు చేయాలని మేము కోరుతున్నాం .

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, నేను మనవి చేసేదేమంటే, ఈ 610 జీ.ఓ. అనేది 1985లో వచ్చింది. ఇంతకు ముందు దేవేందర్‌గౌడుగారు మాట్లాడారు. 15 సంవత్సరాలు వారు పరిపాలించారు. ఆ పదిహేను సంవత్సరాలలో ఎవరున్నారు అధ్యక్షా? గిర్‌గ్లానీ కమిటీ వేశామన్నారు . అవన్నీ ఇంప్లిమెంటు చేసివున్నట్లయితే ఈరోజుఈ ఇబ్బంది రాకుండా ఉండేదనేది మీదృష్టికి తీసుకొచ్చాను. మంత్రిగారు జవాబు ఇస్తూ, ఈ జవాబుతో తృప్తి లేదని, నేను కేవలం చదవడం జరిగిందని అన్నారు. అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించిన విషయానికి వస్తే ఇక్కడ ఎన్ జి ఓ స్ కొంతమంది వున్నారు. అలాగే వాళ్లే గాకుండా కొంతమంది ప్రజలు కూడా వున్నారు. ఈ ప్రజల మధ్య తగాదాలు మొదలవుతున్నాయి. కాబట్టి అలాంటి తగాదాలు లేకుండా చేయాలంటే ఈ 610 జీఓ గాని, సిక్స్ పాయింట్ ఫార్ములా అమలు విషయంలో కాని తెలంగాణా ప్రజానీకానికి నమ్మకం, విశ్వాసం ఇచ్చే విధంగా మీరు కృషి చేయవలసిన అవసరం వుంది. అలాంటి నమ్మకం, విశ్వాసం కల్పించే విధంగా ఈ జి ఒ అమలు విషయంలో మీరు ఎందుకు కృషి చెయ్యలేదని నేను వారిని ప్రశ్నిస్తున్నాను.

మ.1.20

దీని మూలంగా ప్రజలు ఆందోళన చెందడమే గాకుండా వేరే వేరే విషయాలు కూడా వస్తున్నాయి. ఇటవంటివి రాకుండా ఉండాలంటే ప్రభుత్వం ఈ 610 జీ.ఓ. ను పూర్తి స్థాయిలో అమలు చేయాలి. ఈరోజు ఇక్కడ డిస్‌కషన్ అయిపోయింది . దీని మీద గవర్నమెంటు ఉద్యోగులే గాకుండా వేరే వాళ్లు కూడా ఆర్గుమెంట్సు చేస్తున్నారు. పెద్దపెద్ద ఆలోచనలు ఎక్కడెక్కడికో పోతున్నాయి . మొదటి ప్రశ్న ఏమంటే – రాష్ట్రపతి ఉత్తర్వులను విచక్షణా రహితంగా ఉల్లంఘించిన విషయం , సిక్స్ పాయింట్ ఫార్ములాఅమలులో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వాస్తవమేనా? అంటే లేదండీ అని చెప్పారు. 610 జీ.ఓ. అమలు చేయడానికి వీలు కాదని ప్రభుత్వం చెప్పిన మాట వాస్తవమేనా? అంటే లేదండీ అన్నారు. అయితే ఈ విషయంలో ప్రభువం తీసుకున్న చర్యలేమిటని అడిగితే, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదన్నారు. తర్వాత మంత్రిగారు మాట్లాడుతూ, ఇది కరెక్ట్ కాదని చెప్పడం జరిగింది. ఈ పై సమాధానం గౌరవ ముఖ్యమంత్రిగారి ఆమోదం పొందిందని కూడా ఇక్కడ చెప్పడం జరిగింది. లేదు, లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని ముఖ్యమంత్రిగారి ఆమోదం పొందిన తర్వాత మంత్రిగారు హౌస్‌లో చదివి వినిపించడం జరిగింది. తర్వాత మళ్లీ మంత్రిగారే ఇది కరెక్ట్ కాదని కంట్రోవర్సీగా చెప్పారు. అసలు ఇది కరెక్ట్ అవునా కాదా అన్నది ముఖ్యమంత్రిగారు చెబితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, నేను ఈ సందర్భంగా మనవి చేసేదేమంటే, ఈ 610 జీ.ఓ. మీద రాజకీయ నిర్ణయం చేస్తే బాగుంటుంది. అధికారులేమి చేస్తారు సార్? రాజకీయ నాయకులు ఎలా చెబితే అలా చేస్తారు . దీనికి రాజకీయ నిర్ణయం కావాలి. హైకోర్టుకు వెళ్లినా, సుప్రీంకోర్టుకు వెళ్లినా కాలేదు. గవర్నమెంటుకు సంబంధం లేకుండా, ఉద్యోగస్తులకు సంబంధం లేకుండా బతికే ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటే దీన్ని వెంటనే పరిష్కారం చేయాలి, పరిష్కారం చేస్తే వారి నడుమ తగాదాలుండవు. ఇమ్మీడియేట్‌గా దీన్ని అమలు చేయాలి. ఈ సమాధానం ముఖ్యమంత్రిగారు అప్రూవ్ చేసిందే. మంత్రిగారేమో తనకు సంతృప్తికరంగా లేదని చెప్పారు. కావున ఈ విషయాన్ని క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి (బాపట్ల) : అధ్యక్షా, తెలంగాణాకు అన్యాయం జరిగిందనే అభిప్రాయంతోటే ఈ 610 జీ.ఓ. ను జారీ చేయడం జరిగింది. ఈ జీ.ఓ. అమలు జరగకూడదని ఎవ్వరూ మాట్లాడడం లేదు. అయితే ఈనాడు ఒక అపోహను సృష్టిస్తున్నారు. తెలంగాణా ప్రాంతంలోని ఉద్యోగాలను 50 వేలు, 60 వేల వరకు ఆంధ్రులే కాజేశారని అంటున్నారు. ఇందులో రెండు రకాలున్నాయి. అధ్యక్షా, ఈ 610 జీ.ఓ. ను అమలు చేయడానికి ఎవరికీ అభ్యంతరం లేదు, కాని ఈ సందర్భంగా నేను ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. సిక్స్ పాయింట్ ఫార్ములా కు సంబంధించిన ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు లోబడి 610 జీ.ఓ. ను అమలు చేయమని చెబుతున్నాం . దానికి ఎటువంటి అభ్యంతరం లేదని చెబుతున్నాం, తర్వాత గిర్‌గ్లానీ కమిషన్ వేశారు. అసలు తగాదాలు, పోట్లాటలు గిర్‌గ్లానీ కమిషన్‌తో టే వచ్చాయి. హైదరాబాదు సిటీలో ఉన్న డైరెక్టరేట్స్, సెక్రటేరియట్‌లో ఉనన ఉద్యోగాలన్నీ కూడా లోకల్, నాన్ లోకల్ అనే పద్ధతి గాకుండా ఇక్కడి జనాభా ప్రాతిపదికన ఈ ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం చేయడమన్నది ఎంతవరకు సమంజసమనే పాయింట్ మీదే నేను మాట్లాడుతున్నానే తప్ప వేరే ఉద్దేశ్యంతో అడగడం లేదు. అందువల్ల నేను ఇప్పటికీ చెబుతున్నాను, 610 జీ.ఓ. అమలుపరచండి, కాని ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు లోబడే దాన్ని అమలు చేయండి, మాకెటువంటి అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం . సత్యనారాయణ రావు : అధ్యక్షా, ఇది నోముల నర్సింహయ్య నుంచి మొదలైంది. తర్వాత జనార్ధన్‌రెడ్డిగారు ప్రస్తావించారు, ఇద్దరూ కూడా 610 జీ.ఓ. గురించి ప్రస్తావించారు. జవాబులు మిస్‌లీడ్ చేస్తున్నట్లున్నాయని చెప్పారు. ఈ ఆన్సర్ రాత్రి వచ్చింది, నేను ఆఫీసర్స్‌ను కాంటాక్ట్ చేసే పరిస్థితి లేదు కాబట్టి మీకు బ్యాక్‌గ్రౌండ్ అంతా చెప్పడం జరిగింది. దాని తర్వాత కూడా ఇంకా మీరు అంటే అది అన్యాయం . నన్ను మీరంతా కాంప్లిమెంటు చేస్తారని అనుకున్నాను. నోముల నర్సింహయ్య కూడా తప్పుబట్టారు, అయినా ఫర్వాలేదు. ఆన్సర్ సరిగా లేకుండా ఉండవచ్చు. No Sir, No Sir, does not arise అని చెప్పాను, అది తప్పని చెప్పి నేను మొదలే ఒప్పుకున్నాను, అందుకే బ్యాక్‌గ్రౌండ్ ఇచ్చాను. వీళ్లంతా ముఖ్యమంత్రి గారు జవాబు చెప్పాలని అంటున్నారు. ముఖ్యమంత్రిగారి తరపునుంచే చెబుతున్నాను. నేను ఎవ్వరికీ మస్కా కొట్టేవాణ్ణి కాదు మేము వేసిన కమిటీ హరీష్‌రావు himself was present. ఆరోజు విజయరామారావుగారు కేబినెట్‌లో ఉన్నారు . అప్పుడు నేను ఏమన్నాను, అయ్యా, 610 జీ.ఓ. కు సంబంధించి ఏమి కావాలంటే అది చేస్తానని చెప్పానా లేదా? చెప్పండి. నర్సింహారెడ్డీ (నాయిని), నీవు కూడా ఉన్నావు ఆనాడు . ఆరోజు మీరంతా కూర్చుని మాట్లాడుతూ, చీఫ్ మినిష్టర్‌గారు చాలా బాగా చేస్తున్నారని చెప్పారు. మా సంతోష్ రెడ్డి అయితే – ఈయన (రాజశేఖర్‌రెడ్డి) ఎప్పుడో ముఖ్యమంత్రి అయివుంటే ఈ పాటికి తెలంగాణాలో ఇరిగేషన్ ప్రాజెక్టులు వచ్చేవి గదా అని అన్నారు. అన్నీ చెబుతూనే, నాకంటె ఎక్కువగా ఆయనను తీసుకెళ్లి మీరంతా ఆకాశంలో కూర్చోబెట్టారు. అలాంటిది ఈరోజు ఖండించడం న్యాయం కాదు. కావున అందులో మిస్‌లీడ్ చేసేదేమీ లేదు. ఉన్న విషయం చెప్పడం జరిగింది. నేను ఎప్పుడూ కూడా దాపరికం లేకుండా మాట్లాడుతాను. 1985లో వీళ్లంతా రెప్రజెంట్ చేసిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి. రామారావుగారు 610 జీ.ఓ. ను ఇష్యూ చేశారు. దాన్ని కూడా నేను కాంప్లిమెంటు చేశాను. దానికి సంబంధించి మా పాత మిత్రులు చంద్రబాబు గారు 2001లో గిర్‌గ్లానీ కమిషన్ వేశారు. కమిషన్ వేస్తూ డైరెక్షన్స్ కూడా ఇచ్చారు, ఈ అన్యాయాలను తొలగించడానికి ఏమి చేయాలో సూచించాలని కూడా చెప్పారు.

అందుకే నేను విమర్శించడం లేదు. మంచి పనే చేశారంటున్నాను. మంచి చేస్తే మంచిదని, చెడు చేస్తే చెడ్డదని చెబుతాను. వాళ్లు, వీళ్లని నాకేమీ లేదు.

హరీష్‌రావుగారు ఒక విషయాన్ని ప్రస్తావించారు. నేను కరీంనగర్‌కు పోతూపోతూ సిద్ధిపేటలో ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పిన విషయం అది. అది వాళ్లు డిస్ప్యూట్ చేశారు, తప్పుగా అర్థం చేసుకున్నారో ఏమో నాకు తెలియదు. 610 కు సంబంధించి అది పోతుందా లేదా అనే వ్యవహారం కాదు, దాని బ్యాక్‌గ్రౌండు ఇచ్చాను. ఆరోజు ఫజల్ అలీ కమిషన్ రిపోర్టు తర్వాత , ఆరోజు మేము యూత్ కాంగ్రెస్‌లో వున్నాం, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు తెలంగాణా ఆంధ్ర దేశంలో వుంటే దానికి అన్యాయం జరుగు తుందని అంగీకరించి, దానికి అన్యాయం జరగకుండా, ఈ ఉద్యోగాల విషయంలో గాని ఇక్కడ వచ్చిన రెవెన్యూను డైవర్ట్ చేయ కుండా, అభివృద్ధి విషయంలో సరిగా చూడడానికి తెలంగాణా రీజినల్ కమిటీని ఏర్పాటు చేశారు. పెద్దలు రాజేశ్వరరావుగారికి ఈ విషయం తెలుసు, ఆయన సూచనే ఇది. జంటిల్‌మెన్ అగ్రిమెంటు సమయంలో తెలంగాణా రీజినల్ కమిటీని పెట్టి, it is just like a watch dog, ఏవైతే అగ్రిమెంట్స్ చేసుకుంటున్నామో అవి తూచా తప్పకుండా అమలు అవుతున్నాయా లేదా, ఏమైనా అన్యాయాలు జరుగుతున్నాయా చూడడానికి తెలంగాణా రీజినల్ కమిటీని పెట్టడం జరిగింది. అందులో ఆంధ్ర ఎంఎల్ఏ లు ఎవ్వరూ లేరు, అంతా తెలంగాణా ఎంఎల్ఏ లే. అయ్యా ఆనాడు మన తెలంగాణా లీడర్స్ గనుక సరిగా వుండి వుంటే ఈరోజు ఇవన్నీ జరిగేవి కాదు కదా అని ప్రస్తావించాను, నేను అ సందర్భంగా అన్నదది. ఆంధ్ర వాళ్లను పూజిస్తుంటారని అన్నారు, నేను విభేదిస్తున్నాను . ఇది ఆంధ్ర వాళ్ల పొరపాటు కాదు, ఇది మన పొరపాటు . మనం సరిగా చూసుకోక, మనం సరైన టైముకు స్పందించక, అన్యాయం జరుగుతున్నా పట్టించుకోని పరిస్థితుల్లో అవకాశం వచ్చింది, ఇవన్నీ చేశారు నాయనా అన్నాను. నేను చెప్పాను, దీనికి మేమే బాధ్యత వహించాలని. ఆరోజున్న తెలంగాణా నాయకులే దీనికి బాధ్యత వహించవలసి వుంటుందని చెప్పాను. ఆరోజు సరిగా, జాగ్రత్తగా చూసుకుని వుండి వుంటే ఈ అన్యాయాలు జరిగేవి కావు, తెలంగాణా ఎజిటేషన్ వచ్చేది కాదని ఆ సందర్భంలో నేను చెప్పడం జరిగింది హరీష్‌రావు గారూ ! ఇది అవుతుందా పోతుందా అని నేను అనలేదు. ఆనాటి నాయకులు చేయనందుకే ఇవన్నీ జరిగాయనే మాట చెప్పాను. 610 జీ.ఓ. ను జారీ చేసిన తర్వాత ఎందుకు దాన్ని అమలు చేయరని అంటున్నారు. చాలా మంది రిటైర్ అయ్యారు, ఎన్.టిఆర్. తోబాటు చాలా మంది పైకి కూడా పోయారు. నేను అ సందర్భంగా అన్నాను,

మ.1.30

అప్పుడున్న పెద్దవారు ఇప్పుడు చాలామంది లేరని ఆ సందర్భంలో చెప్పడం జరిగింది. ఇక ముందు భవిష్యత్తులో ఇటువంటి పొరపాటు జరగకుండా చూడవలసిన బాధ్యత మనందరిపైన ఉంది. ఇప్పుడు హరీష్‌రావు మాట్లాడుతూ ఈ హౌస్‌లో అందరికన్నా వయస్సులో చిన్న వాడినని, జూనియర్ మోస్ట్ ఎమ్ఎల్ఏనని చెప్పాడు. అతనికి బాగా నాలెడ్జ్ ఉంది. అతను సబ్‌కమిటీలో ఉండేవాడు. డేటా కూడా బాగా తెచ్చేవాడు. I complement him for that. వ్యవహారం ఏదైనా ఉండనివ్వండి. అన్నీ హుషారుగా బాగా చేసేవాడు. అందులో డౌటు లేదు. దానిని సర్టిఫై చేస్తాను. ఏ వ్యవహారమైనా ఈ 610 జి.ఒ. అమలు చేసేటప్పుడు ముఖ్యమంత్రిగారి తరపున నేను చెబుతున్నాను. We are determined to implement it.

/అంతరాయం/

20 వ తేదినాడు నేను ఈ రోజు క్యాబినెట్ మంత్రిగా, సీనియర్ మెంబర్‌గా చెబుతున్నాను. నాతో నీవు కూడా ఉన్నావు కదా ఆ రోజు . ముఖ్యమంత్రిగారి తరపున చెబుతున్నాను. In the very presence of this august House, I am telling you that 610 జి.ఒ. అమలు కాకపోతే నీకన్నా ముందు నేను కూడా ఆందోళన చేస్తాను. అది సబ్ కమిటీ. మా శ్రీను, జె.సి. దివాకర్ రెడ్డి, రంగారావుగారు అందరం సబ్‌కమిటీలో సభ్యులము. ఈ రోజు ఉదయం ముఖ్యమంత్రిగారితో చెప్పాను. 28వ తేదిన మంత్రులుండేలా చేయమని చెప్పాను. జె..సి. దివాకర్ రెడ్డి నవాబు సాహెబ్. అక్కడికి, ఇక్కడికి పోతాడని చెప్పమని

చెప్పాను. ఆరోజు అందరూ ఉంటే ఫైనల్ చేస్తామని చెప్పాను. పెద్ద మనిషి అని 8, 10 సార్లు చెప్పాను. మందలిస్తే లెక్క ఏమిటి? రిపోర్టు ఎందుకు ఇవ్వడం లేదని ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. శ్రీనివాస్ ఒక రోజు మీటింగ్ పెడితే శ్రీనివాస్ నొప్పి లేసిందని పన్నడు. ఈయన రాలేదు. 25 వతేదిన కూర్చుంటున్నాము. ఏ పని రాకుండా చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరాను. 28నాడు కూర్చుంటాము. గిర్గ్లాని వ్యవహారం అంతా తేలుస్తాము. మీరు సందేహ పడకండి. మీరు అనవసరంగా ప్రశ్నలు వేయకండి. చిత్తశుద్ధితో ఉన్నాము.

శ్రీ ఎస్.సంతోష్ రెడ్డి (ఆర్మూర్) : అధ్యక్షా, సత్యనారాయణరావు గారు పెద్దలు నా పేరు ప్రస్తావించారు. నేను ఎవరికీ మస్కా కొట్టనని వారు గొప్పగా చెప్పుకున్నారు. నాకు కూడా ఎవరికీ మస్కా కొట్టే అలవాటు లేదు, చెంచాగిరి చేసే అలవాటు లేదు. ఆరోజు శాసనసభలో బహిరంగంగా కూడా చెప్పాను. రాజశేఖర్ రెడ్డిగారు 15 సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రి అయి ఉంటే ఈ నినాదం వచ్చేది కాదని అన్నాను. సెపరేట్ తెలంగాణా కాదని అనలేదు. తెలంగాణా విషయం గురించి ప్రత్యేక వాదిని . ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమైనదని చెప్పాను. ఆ విధంగా చెప్పిన మాట వాస్తవము. ఎన్‌టిఆర్‌గారు సభలో ఉన్నప్పుడు ఆరోగ్యమంత్రిగా ఉంటూ నేను వారిని అభినందించాను. నిజామాబాదు జిల్లాలో 36 మండలాలుంటే 32 మండలాల్లో రు.5 లక్షల వ్యయంతో బస్‌స్టేషన్ నిర్మాణం చేశారు. అప్పుడు వారిని అభినందించాను. 610 జి.ఒ. విషయంలో ముఖ్యమంత్రిగారికి చిత్తశుద్ధి ఉందనే విషయంలో ఎవరికీ బేధాభిప్రాయాలు లేవు. కాని హరీష్‌రావు లేవనెత్తిన అంశాలు అందులో వాస్తవాలు కూడా ఉన్నాయి. ఏమైనప్పటికీ రాజశేఖర్ రెడ్డిగారు బాధ్యులు కారు, చంద్రబాబుగారు కూడా బాధ్యులు కారు. ఎవరుచేసినా కూడా కాదు. ఈ రోజు ముఖ్యమంత్రిగా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ఉన్నారు కాబట్టే కోరుకునేది ఒకటే. పెద్ద పెద్ద మాటలు మాట్లాడినా, తెలంగాణా నుండి ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నా మాతో కూడా చేయడానికి సాధ్యం కాదు. ఆంధ్రులు ముఖ్యమంత్రులుగా ఉంటే చిత్తశుద్ధి ఉంటే చేయాలనుకుంటే జరుగుతాయి తప్ప అయ్యేది కాదు. ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ విషయంలో ఎలా చేస్తున్నారో, ఈ విషయంలో కూడా దానికి వర్ధనీయం ఏమైనా చేయగలుగుతారు. ఆలోచించి ఈ రాష్ట్రంలో ఇక్కడ క్లిష్టమైన కష్టమైన సమస్యకు పరిష్కారం కనుక్కోవాలని తెలియ చేస్తున్నాను.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము -2)

MR.SPEAKER: The House is adjourned to meet again at 4.30 p.m. today.

(The House then adjourned at 1.36 p.m. to meet again at 4.30 p.m. today. )

**( సభ తిరిగి సా. 4.30 నిముషములకు సమావేశం అయినది)**

**(గౌరవసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

## ప్రభుత్వ బిల్లులు

## 2005, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ఆర్థిక జోన్ల బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI K. ROSAIAH, MINISTER FOR FINANCE & LEGISLATIVE AFFAIRS (DEPUTISING MINISTER FOR TOURISM, SUGAR, MAJOR INDUSTRIES, COMMERCE & EXPORT PROMOTION) : With your permission, Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Special Economic Zones Bill, 2005."

MR. SPEAKER : Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Special Economic Zones Bill, 2005."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## 2005, ఎన్.టి.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయ (సవరణ)బిల్లు

**(2005/ఎల్.ఎ.బిల్లు నెం.49)(ఆమోదించబడినది)**

SRI K. ROSAIAH, MINISTER FOR FINANCE & LEGISLATIVE AFFAIRS: Speaker Sir, with your permission, I beg to move:

"That the N.T.R. University of Health Sciences (Amendment) Bill, 2005 be taken into consideration."

MR. SPEAKER : Motion moved. Now discussion.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఎన్.టి.ఆర్ హెల్త్ యూనివర్సిటీ అని ఉన్నటువంటి దానిని డాక్టర్ ఎన్.టి.ఆర్ హెల్త్ యూనివర్సిటీ అని, వారి పట్ల ఉన్నటువంటి గౌరవంతో డాక్టరేట్ని కూడా ముందు పెడదామని అనుకున్నాము. దీనిని ఉమామహేశ్వర రావు గారు వద్దంటారని నేను అనుకోను. అది చాలా సింపుల్ అమెండ్మెంట్. I request the House to adopt it.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు: అధ్యక్షా, గౌరవనీయ ఆరోగ్య శాఖామాత్యులైన రోశయ్య గారు ప్రవేశపెట్టిన బిల్లైన ఎన్.టి.ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ని, డాక్టర్ ఎన్.టి.ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్గా మార్పు చేసారో, దానిని మనస్పూర్తిగా ఆహ్వానిస్తున్నాము. ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాము. మొన్న మంత్రి గారు గవర్నమెంట్ హాస్పిటల్కు అదే విధంగా యూనివర్సిటీకి రావడం జరిగింది. 1986లో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేసారు. ఆ రోజులలో సిద్ధార్థ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ప్రాంగణంలో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది. సంవత్సరం క్రితం ఈ యూనివర్సిటీ వారు ఇరవై అయిదు ఎకరాల స్థలం కావాలని అన్నారు. గన్నవరంలో సిద్ధార్థ యూనివర్సిటీ వారిది హాస్పిటల్ ఉంది. విజయవాడలో గవర్నమెంట్ హాస్పిటల్ ఒకటి ఉంది. అదే విధంగా ఈ పక్కన చూస్తే, జగ్గయ్యపేట, నందిగామ, ఇబ్రహీంపట్నం దగ్గరలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లేదు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ ఆలోచన రామారావు గారికి రావడం, ఆ ఆలోచనలో భాగంగా ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది. దాంట్లో భాగంగానే తమిళనాడు, పంజాబ్, మహారాష్ట్రలలో ఈ యూనివర్సిటీకి సంబంధించిన హాస్పిటల్స్ డెవలప్ చేయడం జరిగింది. ఈ యూనివర్సిటీకి సంబంధించి ఒక హాస్పిటల్ని అదే విధంగా యూనివర్సిటీ అడిగిన 25 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. భవిష్యత్తులో యూనివర్సిటి, బిల్డింగ్స్ కట్టుకొని, ఆ హాస్పిటల్ని సూపర్ స్పెషాలిటీగా డెవలప్ చేసుకున్నట్లయితే దాంట్లో సెంటర్ ఫర్ ఎక్సలెన్సీ క్రింద పబ్లిక్ హెల్త్ కోర్సు, మెడికల్ జెనిటిక్స్ క్రింద బయోటెక్నాలజీ కోర్సు అదే విధంగా మెడికల్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ ఏర్పాటు చేసినట్లయితే, వీటన్నింటికీ కూడా యూ.జి.సి ఫండ్స్ వచ్చే అవకాశం ఉంది, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నుండి డబ్బు వచ్చే అవకాశం ఉంది, సెంట్రల్ గవర్నమెంట్ ఎయిడ్ వచ్చే అవకాశం కూడా ఉంది. ఆ విషయం మంత్రి గారికి కూడా తెలుసు. విజయవాడలో వెయ్యి పడకల హాస్పిటల్ ఉంది. అక్కడ నుండి అయిదు వందల పడకలు తీసి, సిద్ధార్థ మెడికల్ కాలేజీకి డైవర్ట్ చేయడం జరిగింది. ఆ హాస్పిటల్ విజయవాడ నడిబొడ్డులో రైల్వేస్టేషన్కి, బస్ స్టాండ్కి దగ్గరగా ఉంది. ఆ హాస్పిటల్కి సంబంధించిన విభాగాలను పక్కకి తొలగించడం వల్ల అక్కడ సామాన్యులు, పేద వాళ్లు ఇబ్బంది పడుతున్నారు. మంత్రి గారు మొన్న ఓపెనింగ్కి కూడా వచ్చారు. దానిని వెయ్యి పడకల హాస్పిటల్గా మార్చాలని కోరుతున్నాను. ఎందుకంటే, మొన్న క్యాబినెట్లో చర్చకు వచ్చింది. సూపర్ స్పెలాషిటీ హాస్పిటల్ ఇక్కడ రాకుండా బయట ప్రాంతంలో వస్తుందని విన్నాము. అందువల్ల, ఈ యూనివర్సిటీ హాస్పిటల్కి సంబంధించి, ఒక హాస్పిటల్ డెవలప్ చెయ్యాలని, 25 ఎకరాల స్థలం ఇవ్వాలని కోరుతున్నాను. ఎన్.హెచ్. 9 ప్రాంతంలో అది ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఈ యూనివర్సిటీ ఏర్పాటు చేసినప్పుడు ఓన్లీ 40 ఇన్స్టిట్యూషన్స్ ఉన్నాయి, 97 మంది పర్మినెంట్ స్టాఫ్ ఉన్నారు. దగ్గర దగ్గర 240 ఇన్స్టిట్యూషన్స్ ఈ యూనివర్సిటీ పరిధిలో పనిచేస్తున్నాయి. 19 డెంటల్ కాలేజీలు, నర్సింగ్ విభాగంలో 102 కాలేజీలు, 32 మెడికల్ కాలేజీలు మొత్తం 240 ఇన్స్టిట్యూషన్స్ ఈ యూనివర్సిటీ క్రింద పనిచేస్తున్నాయి. కాబట్టి మనందరం కలిసి యూనివర్సిటీకి చక్కటి బిల్డింగ్ని, మంచి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టుకునే విధంగా, రామరావు గారి జ్ఞాపకార్థం డాక్టర్ ఎన్.టి.ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పెట్టినందుకు మనస్పూర్తిగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. అయితే, ఒక అంశానికి ప్రభుత్వం అర్థం చెప్పవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను. యూనివర్సిటీస్కి సంబంధించి మనం ప్రత్యేకంగా జోక్యం చేసుకోవడం ఉండదు. కాని, ఈ బిల్లు వచ్చిన సందర్భంగా, ఈ బిల్లు ఏ యూనివర్సిటీ కోసం ఉపయోగపడుతుందో ఆ యూనివర్సిటీకి

సంబంధించినటువంటి పరిపాలన విషయంలో కాని ఇతర విషయాలను గురించి మాట్లాడడానికి వీలు ఉంది, సాంప్రదాయం ఉంది. రెండు మాటలు చెప్పారు. పేరు మారుస్తున్నారు. సరే, దేశదేశాలలో డాక్టర్ ఎన్.టి.ఆర్ యూనివర్సిటీ అంటే దానికి ఎక్కువ వెయిటేజ్ వస్తుందనే ఆలోచన ఉంది. May be a fact. ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ విషయంలో మెరిట్‌లో ఉన్నప్పటికీ కూడా పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్స్ విషయంలో అనేక రకాల తప్పిదాలు జరుగుతున్నాయి. ఆ తప్పిదాలకు సంబంధించి సంబంధించిన శాఖలు చెప్పినా, సంబంధించిన వాళ్లు చెప్పినా యూనివర్సిటీ మాత్రం అదే పద్ధతిలో సెట్టుకుంటూ పోతుంది. దానితో నష్టం జరుగుతుంది. ముందే జాయిన్ అయిన డాక్టర్, మానసిక క్షోభకు గురవుతున్నాడు. మానసిక క్షోభకు గురి కావడం వల్ల నష్టం జరుగుతుంది. అందుకని అటువంటి విషయాలలో యూనివర్సిటీ అథారిటీస్ తగిన జాగ్రత్త తీసుకోవాలని, బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ఈ బిల్లును సమర్థిస్తూ తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, కేవలం డాక్టరేట్ బిరుదును పొందుపరచడానికి ఈ బిల్లును రూపొందించారు. నేను ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను. చాలా డీటెయిల్డ్‌గా ఈ విశ్వవిద్యాలరుం పేరు ఏర్పాటుచేసారు. ఆరోగ్యం, విజ్ఞానాకి సంబంధించినది కాబట్టి ఈ విశ్వవిద్యాలయంలో అన్ని రకాల నిపుణులను, స్కాలర్స్‌ను తయారుచేయడానికి ఉపయోగపడుతుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఎన్.టి.ఆర్ గారి జ్ఞాపకార్థం అక్కడ విశ్వవిద్యాలయం ఉంది. వారు కన్న కలలను నిజం చేయడానికి ఈ ప్రభుత్వం కూడా డాక్టరేట్ బిరుదిచ్చి, దీనిని మారుస్తుంది కాబట్టి దీని నిర్వహణ సరిగ్గా ఉండాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

సా 4.40

శ్రీ కె.రోశయ్య:- మాట్లాడిన గౌరవసభ్యులు ముగ్గురూ కూడా ఉమా మహేశ్వర రావు గారు, నోముల నర్సింహయ్య గారు, చాడా వెంకట రెడ్డి గారు ఈ బిల్లును స్వాగతిస్తూ దీనిని ఆమోదించారు. వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం కేవలం పేరును మార్చడంతోనే తృప్తి చెంది పేరు మార్చాము సరిపోయింది అన్న భావన కాకుండా యూనివర్శిటీలో కూడా నాణ్యమైన మంచి ప్రామాణికమైన వైద్యము, విద్యాబోధన కావాలన్న ఆలోచన తీవ్రంగా చేస్తున్నాము. అనేక మైన మార్పులు తీసుకువచ్చే దానికి మేము ఇటీవలి కాలంలో చాలా సందర్భాలలో ప్రతిపక్ష నాయకులను అలాగే మన శాసన సభలో డాక్టర్సుగా ఉన్న శాసన సభ్యులను, బయట నిష్ణాతులైన అనేకమంది డాక్టర్లను సంప్రదించి సలహాలు తీసుకుంటున్నాము. ఆ మార్పులను తమ అనుమతితో సభలో ఒక స్టేట్‌మెంట్ కూడా చేస్తానని కోరుతున్నాను. ఈ బిల్లును ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులను తమరి ద్వారా కోరుతున్నాను.

MR. SPEAKER : The question is:

"That the N.T.R. University of Health Sciences (Amendment) Bill, 2005 be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was Considered.

**Clauses 2 and 1, Enacting Formula and Long Title**

MR. SPEAKER : I shall now put the clauses to vote.

There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. ROSAIAH (MINISTER FOR FINANCE & LEGISLATIVE AFFAIRS) : Speaker Sir, with your permission, I beg to move:

"That the N.T.R. University of Health Sciences (Amendment) Bill, 2005 be Passed."

MR. SPEAKER : Motion moved. The question is :

"That the N.T.R. University of Health Sciences (Amendment) Bill, 2005 be Passed."

(PAUSE)

The Motion was carried and the Bill was Passed.

## 2005, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ, క్రమబద్ధీకరణ)(సవరణ)బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.50 )(ఆమోదించబడినది)

SRI K. ROSAIAH (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS) : Speaker Sir, with your permission, I beg to move:

"That the Andhra Pradesh Private Medical Care, Establishments (Registration and Regulation) (Amendment) Bill, 2005 be taken into consideration."

MR. SPEAKER: Motion moved. Discussion on consideration of the Bill.

డా. సిహెచ్ . సత్యనారాయణ మూర్తి (పాలకొల్లు):– స్పీకర్ సర్. ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ మెడికల్ కేర్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2002 బిల్ మా పార్టీ తరఫున దీనిని పూర్తిగా సమర్థిస్తున్నాము. అయితే ప్రైవేట్ హాస్పిటల్‌కు సంబంధించి కొన్ని విషయాలను మీతోటి చర్చించదలచుకున్నాను. బిల్ అయితే చాలా బాగుంది. డిస్ట్రిక్ట్ అడ్వయిజరీ కమిటీ, స్టేట్ అడ్వయిజరీ కమిటీస్ తీసుకున్నప్పుడు దాని యొక్క వివరణ కూడా చాలా చక్కగా ఉంది. సర్వీసెస్ చాలా బాగా రెగ్యులేట్ చేయాలని, మినిమమ్ స్టాండర్డ్స్ ఉంచాలని తీసుకువచ్చిన ఈ బిల్లులో కొన్ని విషయాలు సరిపోవు. దానిని లోతుగా ఆలోచించవలసిన అవసరం ఉంది. మనం స్టాండర్డ్స్ వివరణలోకి వెళ్లినట్లయితే ఫిజికల్ స్టాండర్డ్స్‌కు ఎక్కువ ఇంపార్టెన్స్ దానిలో ఇచ్చారు. నేను ఏమంటున్నానంటే ఫిజికల్ స్టాండర్డ్స్ ఒక్కటే కాకుండా సర్వీస్ స్టాండర్డ్స్, మెయిన్‌టెనెన్స్ స్టాండర్డ్స్ ఇవన్ని కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. స్టాండర్డ్స్ గురించి ఆలోచించుకుంటే ఏడు పాయింట్స్ మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. హాస్పిటల్‌కు వెళ్లి రూమ్స్ బాగున్నాయా, ఆపరేషన్ రూమ్స్ బాగున్నాయా, రూమ్ ఎంత ఉంది అని చూసేదానికన్నా ఫిజికల్ స్టాండర్డ్స్ అనే కాకుండా క్వాలిటీ ఆఫ్ సర్వీసెస్ ఎట్లా ఉంది? నాలెడ్జ్ ఆఫ్ డాక్టర్స్ ఎట్లా ఉంది?

హాస్పిటల్‌లో పని చేసే స్టాఫ్ కానీ, వారి స్కిల్స్ కాని ఎలా ఉన్నాయి? హాస్పిటల్ క్లీన్‌గా ఉందా, లేదా? ఎక్విప్‌మెంట్ ఉంటుంది కానీ ఆ ఎక్విప్‌మెంట్ వర్కింగ్ కండిషన్స్ ఉన్నాయా, లేవా ఇవన్ని తప్పనిసరిగా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఇవన్నీ కూడా పరిగణనలోకి తీసుకోవాలని అంటాను నేను. ఇంతే కాకుండా ప్రతి హాస్పిటల్‌కు కొన్ని లిమిటేషన్స్ ఉంటాయి ట్రీట్‌మెంట్ ఇవ్వడంలో. అంటే అక్కడున్నటువంటి డాక్టర్స్ యొక్క క్వాలిఫికేన్స్‌ను బట్టి కానీ లేకపోతే అక్కడున్న ఎవైలబుల్ ఆఫ్ ఎక్విప్‌మెంట్‌ను బట్టి తేకపోతే ఎమెర్జెన్సీ సర్వీస్‌లో అక్కడున్న ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేయడంలో కూడా ప్రతి హాస్పిటల్‌కు కొన్ని లిమిటేషన్స్ ఉంటాయి. ఎక్విప్‌మెంట్ లేకుండా మేజర్ సర్వీసెస్ తీసుకుంటే డెఫినెట్‌గా ప్రాబ్లమ్స్ వచ్చే అవకాశాలు ఉంటాయి. ఇవి కూడా దృష్టిలో పెట్టుకుని మనం నిర్ణయించవలసిన అవసరం ఉంటుంది. ఈ విషయాలన్నీ చూస్తే కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకువస్తాను. ముందు డాక్టర్ల సంగతి చూద్దాము. డాక్టర్ల యొక్క నాలెడ్జ్ ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండవలసిన విషయం తప్పనిసరిగా ఉంది. మన ఇండియాలో ఒక్కసారి పరీక్ష పాస్ అయితే మళ్లీ రిటైర్ అయ్యేవరకు కానీ లేదా ఏజ్ అయ్యేవరకు డాక్టర్‌కి ఏమైనా వచ్చునా లేదా అని చూసే అవసరం లేకపోయింది. అదే అదర్ కంట్రీస్‌లో అయితే ప్రతి 5 సంవత్సరాలకు ఖచ్చితంగా ఒకసారి సర్టిఫికెట్ రెన్యువల్ చేయించుకోవలసిన అవసరం ఉంటుంది. అలాగే ఇక్కడ కూడా అలా సర్టిఫికెట్ రెన్యువల్ చేయించుకునే పద్ధతి ఈ బిల్లులో పెట్టారు. కానీ రెన్యువల్ చేసేప్పుడు ఒక పద్ధతి ఉండాలి. 5 సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసేప్పుడు ప్రతి సంవత్సరం ఎటలీస్ట్ 10 పాయింట్లు డాక్టర్లు తెచ్చుకునేట్లు మనం పెట్టుకున్నట్లయితే వారు డెఫినెట్‌గా అప్‌డేటెగా స్టాండర్డ్స్ అవుతారు. ఎందుచేతనంటే ఇది చాలా ఫాస్ట్‌గా రీసెర్చ్ జరుగుతోంది. సబ్జెక్ట్ మారుతోంది. బాడీ అండర్‌స్టాండింగ్ మారుతోంది. కొత్త టెక్నాలజీ వస్తోంది. కొత్త విషయాలు ఎన్నో బయటకు వస్తున్నాయి. ఇవన్నీ డాక్టర్లకు తెలియకపోయినా ట్రీట్‌మెంట్ చేయడం కష్టం అవుతుంది. ఎవ్రీ ఇయర్ 10 పాయింట్స్ తెచ్చుకుండే పరిస్థితి ఉండాలి. ప్రతి ఊరిలో లోకల్‌గా ఐ.ఎమ్.ఏ మీటింగ్స్ జరుగుతాయి. ఆ మీటింగ్స్ జరిగినప్పుడు ఖచ్చితంగా ఒక పాయింట్ ఇవ్వండి. అదే విధంగా ఎక్కడైనా కాన్ఫరెన్సెస్‌కు వెళితే రెండు పాయింట్స్. అవి కాకుండా కంటిన్యుయస్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్స్ జరుగుతాయి. ఒకరోజు కాని , రెండు రోజులు కానీ, మూడు రోజులు కానీ ఇటువంటివి వెళితే మూడు పాయింట్స్ ఇలా ఎవ్రీ పాయింట్ పెట్టుకుని 5 సంవత్సరాలకు 50 పాయింట్లు వచ్చినట్లయితే 50 పాయింట్లు ఎవరికైతే వస్తాయో వారికి మాత్రమే రెన్యువల్ చేసే విధంగా ఉండాలి. అలాగే డాక్టర్స్ నాలెడ్జ్ ఎప్పుడూ ఖచ్చితంగా అప్‌డేట్‌గా ఉంటుంది. ఈ విషయాలన్నీ ఆలోచించాలి.

నర్సింగ్ కేర్. దురదృష్టవశాత్తు మనకు నర్సెస్ చాలా తక్కువగా ఉన్నారు. నర్సెస్ క్వాలిటీ అంత బాగాలేదు. మనకు రెండు రకాల నర్సెస్ ఉన్నారు. మెడికల్ కాలేజెస్‌లో four years course ఒకటి ఇంటర్మీడియెట్ పాస్ అయిన తరువాత ఉంటుంది. రెండవది – ఎస్.ఎల్.సి పాస్ అయిన తరువాత one and half years course ఉంటుంది. మనకు డిగ్నిటీ ఆఫ్ నర్సింగ్ లేదు. చాలా మంచి ఇంటెలిజెంట్ ఉన్న అమ్మాయిలు కానీ, అబ్బాయిలు కానీ బాగా వెల్ డెవలప్డ్ ఫ్యామిలీస్ నుంచి కానీ లేకపోతే ఎడ్యుకేటెడ్ ఫ్యామిలీస్ నుంచి వచ్చి ఎవరూ నర్సింగ్‌లో చేరడం లేదు. Unless you bring back the dignity of the profession, నర్సింగ్‌లో క్వాలిటీ తీసుకురావాలి. వేరే కంట్రీస్‌లో తీసుకుంటే 100 మంది లేడీస్ ఉంటే దానిలో మెడికల్ ప్రొఫెషన్‌కు వెళ్లేవారు 100 మంది లేడీస్ అనుకుంటే దానిలో 10 శాతం డాక్టర్స్ అవుతారు. తతిమ్మా 90 శాతం నర్సింగ్‌కే ఎక్కువ ప్రిఫరెన్స్ ఇస్తారు. మీరు చూడండి చాలా అమెరికన్ ప్రెసిడెంట్స్ దగ్గర డాక్టర్స్ నర్సింగ్ ఉన్నవారు చాలామంది ఉన్నారు. నేను చెప్పేదేమంటే నర్సింగ్ ప్రొఫెషన్‌కు ఎక్కువ ఇంపార్టెన్స్ ఇచ్చి నర్సింగ్ కాలేజెస్ ఎక్కువ చేయాలి. 2 ఇయర్స్ నర్సింగ్ కోర్సు ఉన్నా చాలు. చాలా చోట్ల నర్సింగ్ కాలేజెస్‌లో చాలా ఫెసిలిటీస్ లేవు. బెడ్స్ లేవు. మూడు రూములు ఉంటే చాలు నర్సింగ్ కాలేజ్ స్టార్ట్ చేసేస్తున్నారు. 50 మందిని చేర్చుకుంటారు. అక్కడ కేవలం థియరీ చెప్పి పంపించేస్తున్నారు. వారు బయటకు వచ్చినప్పుడు ఏమీ చేయలేకపోతున్నారు. ఈ విషయాలన్నీ కూడా ఒకసారి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. పేషెంట్స్ ట్రీట్‌మెంట్ దగ్గరకు వచ్చే సరికి ప్రైవేట్ డాక్టర్స్ ఎవరైనా పేషెంట్స్ వస్తే డాక్టర్లు ఎప్పుడూ నిర్లక్ష్యం చేయరు. పేషెంట్స్ బాగుపడాలని, మంచి పేరు తెచ్చుకోవాలని ప్రతి డాక్టర్‌కు ఉంటుంది. కానీ దురదృష్టవశాత్తు ఈ మధ్య 5, 6 సంవత్సరాల నుంచీ ఏదైనా ప్రాబ్లమ్ వస్తే లేకపోతే పేషెంట్ చనిపోయినా, ఎమర్జెన్సీ ట్రీట్‌మెంట్ వస్తే డాక్టర్ల చేతిలో ఒక్కటే ఉండదు. ఏ కారణం చేత పేషెంట్ చనిపోయాడో

అర్థం చేసుకోకుండా డాక్టర్లను నర్సులను వారి స్టాఫ్ మీద అసాల్ట్ చేయడం జరుగుతోంది. యాక్చ్యుయల్‌గా పేషెంట్ చేసేదానికన్నా బయట ఎలిమెంట్స్ వచ్చి దానిలో ఎక్కువ గొడవ చేస్తున్నారు. వారు ఎక్విప్‌మెంట్ పాడుచేస్తున్నారు. హాస్పిటల్ తలుపులు, అద్దాలు పగులగొట్టడం జరుగుతోంది. ఫర్నిచర్ పాడు చేస్తున్నారు. ఇలా చేసినందువల్ల డాక్టర్లలో మొరాలిటీ తగ్గిపోతుంది. Without any confirmation, అఫెన్స్ చేశారా లేదా అని తెలుసుకోకుండా వారిని అరెస్టు చేయడం జరుగుతోంది. సో ఇది మంచి పద్ధతి కాదని కోరుతున్నాను. కోర్టులు ఉన్నాయి. కన్స్యూమర్ ఫోరమ్స్ ఉన్నాయి. తప్పనిసరిగా అక్కడకు వెళితే న్యాయం జరుగుతుంది కాబట్టి ఈ రకంగా చూడమని అంటున్నాను.

సా.4.50

అంతే కాకుండా ఈనాడు అడ్వయిజరీ కమిటీని పెడుతున్నారు. అడ్వయిజరీ కమిటీస్‌లో డాక్టర్స్ చాలామంది వున్నారు. సమస్య వస్తే 74 గంటల లోపల ముగ్గురు డాక్టర్స్‌ను పంపించి చెక్ చేయించి ప్రిలిమినరీ రిపోర్ట్ తీసుకోండి. వెంటనే పంపిస్తే హాస్పిటల్ రికార్డ్స్ ట్యాంపర్ చేయబడవు. కనీసం ఇద్దరు డాక్టర్స్ వుంటే కరెక్ట్‌గా ఏమి చేశారో తెలుస్తుంది. ఎందుకు చెబుతున్నానంటే చాలా విషయాలు మెటీరియలిస్టిక్‌గా చూడడం కాదు. చాలా విషయాలు బయట అర్థం కాకుండా వుండేవి వుంటాయి. హాస్పిటల్‌కు వచ్చే వరకు పేషెంట్‌కు తన కండిషన్ ఏమిటో తెలియదు. చెక్ చేసే డాక్టర్స్‌కు మాత్రమే తెలుస్తుంది. పేషెంట్ కండిషన్ సీరియస్‌గా వుండి , ఒక్కొక్కసారి కాస్ట్లీ మందులు తెచ్చుకోవడానికి డబ్బులేక కాలయాపన జరుగుతుంది. తగిన ఎక్విప్‌మెంట్ లేక పేషెంట్‌ను మరొక చోటికి పంపుదామంటే 30,40 కిలోమీటర్ల దూరంలో తప్ప మంచి హాస్పిటల్ వుండదు. అందువల్ల ఒక్కొక్కసారి డాక్టర్ పేషెంట్‌ను తన వద్దనే వుంచుకొని రిస్క్ తీసుకొని వైద్యం చేయడం జరుగుతుంది. ఒక్కొక్కసారి యిమీడియేట్‌గా బ్లడ్ ఎక్కించవలసి వస్తుంది. బ్లడ్ విషయంలో కొన్ని రిస్ట్రిక్షన్స్ పెట్టాము. 30, 40కిలోమీటర్లు పోతేగాని బ్లడ్ దొరకదు. ఒక్కొక్కసారి సమస్యను టేకిల్ చేయడానికి, ఏమయినా చేయడానికి టైమ్ వుండదు. ఐదు నిముషాల్లోనే పేషెంట్ చనిపోతాడు. పేషెంట్‌కు డాక్టర్‌కు మధ్య సరియగు అవగాహన వుండాలి. కమ్యూనికేషన్ స్కిల్స్, కన్విన్సింగ్ స్కిల్స్ వుండాలి. ఇవన్నీ అర్థం చేసుకోకుండా డాక్టర్స్‌ను అసాల్ట్ చేయడం మంచిది కాదు. వారిని ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం వుంది. నేటికి కూడా హ్యూమన్ బాడీని గురించి వన్ పర్సెంట్ కూడా ఎవరికీ తెలియదు.ఎస్పెషల్లీ బ్రెయిన్ గురించి అసలు తెలియదు. ఇటువంటి పరిస్థితుల్లో వారిని ఒక్కరిని పెట్టడం మంచిది కాదు. ట్రీట్‌మెంట్‌కు సంబంధించి డాక్టర్ మరియు పేషెంట్స్ మధ్య ట్రస్ట్ వుండాలి. స్టాఫ్‌ను, డాక్టర్స్‌ను ఎసాల్ట్ చేయడం మంచిది కాదు. హాస్పిటల్‌లోని ఎక్విప్‌మెంట్‌ను పాడుచేస్తే తరువాత వచ్చే పేషెంట్‌కు ఆ ఎక్విప్‌మెంట్ వాడడానికి వుండదు. అందువల్ల పేషెంట్స్ నష్టపోతున్నారు, డాక్టర్స్ కాదు. ఇటువంటి విషయాలు జరిగినప్పుడు డాక్టర్ మొరేల్ పోవడమే కాకుండా ప్రాక్టీస్ మీద యింటరెస్ట్ పోతుంది. ఫైనాన్షియల్ లాస్ అవుతుంది. డాక్టర్స్‌ను రక్షించడానికి, ఎక్విప్‌మెంట్‌ను ప్రాపర్‌గా వుంచడానికి ‘ లా’ లో ఏమైనా యిన్‌కార్పొరేట్ చేస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. చాలా కాస్ట్లీ ఎక్విప్‌మెంట్, లైఫ్ వాచింగ్ అండ్ లైఫ్ సేవింగ్ ఎక్విప్‌మెంట్, లైఫ్ మెయిన్‌టైనింగ్ ఎక్విప్‌మెంట్ వుంటుంది. నెక్స్ట్ పేషెంట్‌కు సర్వీసెస్ యివ్వలేకపోవడానికిఎక్కువ అవకాశం వుంటుంది. మెడికల్ ప్రొఫెషనల్‌లో ఒక సౌకర్యం వుంది. యావరేజ్ హాస్పిటల్‌లో ట్రీట్ చేస్తే 99 శాతం సేఫ్టీ వున్న దాన్ని 0.5 శాతం పెంచాలంటే డాక్టర్ కోటి రూపాయలు అదనంగా ఖర్చు చేయవలసి వుంటుంది. అప్పుడు 99.5 శాతం సేఫ్టీ వుంటుంది. 0.2 శాతం సేఫ్టీ పెంచాలంటే రు. 50కోట్లు ఖర్చు చేయవలసి వుంటుంది. అప్పుడు 99. 7 శాతం సేఫ్టీ వుంటుంది. అంటే చాలా తక్కువ శాతం పెంచడానికి కూడా అంత తేడా వుంటుంది. 0.3 శాతం ఎవరి చేతిలో లేదు. ఈ విషయాలన్నీ ఆలోచించి వీటినన్నింటిని పొందుపరుస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. ఇవి కాకుండా హాస్పిటల్‌లో విద్యుత్ ఛార్జెస్ వున్నాయి. విద్యుత్ ఛార్జెస్ విషయంలో బిజినెస్ ఆర్గనైజేషన్స్‌కు వేసే ట్యారిఫ్ వర్తింపజేస్తున్నారు. ఇక్కడ డాక్టర్ మెటీరియల్‌గా వర్క్ చేయడం లేదు. to save the life or to maintain life or to sustain the life చేస్తున్నాడు. Life is very precious either rich or poor. Each incernator costs Rs. 1 1/2 lakhs. పేద అయినప్పటికీ అతని జీవితం ఆ కుటుంబానికి అత్యంత ఆవశ్యకం . విద్యుత్ ఛార్జెస్‌ను డొమెస్టిక్ క్యాటగిరీలోకి తీసుకువచ్చినట్లయితే పేషెంట్‌కు, డాక్టర్‌కు కూడా డబ్బు ఆదా అవుతుంది. యావరేజ్ హాస్పిటల్ వున్న వారు కూడా రు. 15

వేలు, రు. 20 వేలు విద్యుత్ ఛార్జెస్ చెల్లించవలసి వస్తోంది. ఇది కూడా ఆలోచించాలని తమ ద్వారా కోరుతున్నాను. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు చాలా మంది డాక్టర్స్‌కు నోటీస్ యివ్వడం జరుగుతోంది. కానీ స్పష్టమైన ప్రొవిజన్స్, గైడ్‌లైన్స్ లేవు. పొల్యూషన్ కంట్రోల్ అంటే నాలుగైదు సంవత్సరాల క్రితం అందరినీ ఇన్‌సర్‌నేటర్ వాడమనేవారు. దాని కాస్ట్ రు. 1.50 లక్షలు . ఈనాడు అవి పనికిరావని అంటున్నారు. రు.1.50 లక్షలు ఏవరేజ్ హాస్పిటల్స్ ఎలా భరించగలవు? మునిసిపాలిటీస్‌కు గాని, విలేజెస్‌కు గాని యిచ్చి వాటి మెయిన్‌టెనెన్స్ కాస్ట్ ప్రైవేట్ హాస్పిటల్స్ మీద పెడితే బాగుంటుంది. Even Govt. hospitals are not able to provide the incernators. ఈ విషయం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఫ్రీ ట్రీట్‌మెంట్‌కు సంబంధించి ఎక్కడైతే ట్యాక్స్ కన్సెషన్స్ వున్నాయో , ఎక్కడైతే కస్టమ్స్ డ్యూటీ ఎగ్జమ్షన్స్ వున్నాయో , ఎక్కడైతే ఫ్రీగా సైట్స్ యిచ్చామో , అటువంటి చోట్ల పేద ప్రజలకు ఫ్రీ ట్రీట్‌మెంట్ కావాలని అడగవలసిన బాధ్యత మనదే. యాక్చువల్‌గా ఈ హాస్పిటల్స్‌లో ఫ్రీ ట్రీట్‌మెంట్ జరుగుతుంది. బాగా డబ్బున్న రిచ్ పీపుల్, పలుకుబడి వున్నవారు ఈ ఫెసిలిటీస్ వాడుతున్నారు. ఈ హాస్పిటల్స్‌లో ఫ్రీ ట్రీట్‌మెంట్ యివ్వడానికి సపరేట్ వార్డ్ ఒకటి పెట్టినట్లయితే ఆ వార్డులో చేరడానికి రిచ్ పీపుల్ చేరరు. అందువల్ల ఫ్రీ ట్రీట్‌మెంట్ కట్ అవుతుంది. పూర్ పీపుల్‌కు బెనిఫిట్ అవుతుంది. సపరేట్‌గా ఫ్రీ ట్రీట్‌మెంట్ వార్డ్ పెట్టి సడన్ చెకింగ్స్ చేస్తూ వుంటే ఆ పేషెంట్స్ పర్సెంటేజ్ తెలుస్తుంది. అడ్వయిజరీ కమిటీలో కూడా డాక్టర్స్‌ను వేయండన్నారు. చాలా కాలం ప్రాక్టీస్ చేస్తూ వుండి మంచి ఎక్స్‌పీరియన్స్ వున్న డాక్టర్లను వేయవలసిందిగా ప్రత్యేకంగా విన్నవిస్తున్నాను. ప్రాక్టీస్ లేకుండా ఖాళీగా వున్న డాక్టర్లను వేస్తే వారు న్యాయం చేయలేరు. డాక్టర్ల నియామకం పకడ్బందీగా జరుగుతే మంచిది. మరొక విషయం తమ ద్వారా మంత్రిగారికి విన్నవిస్తున్నాను. ఇన్యూ మెడికల్ యూనివర్సిటీకి సంబంధించిందయినా టచ్ చేయడం చాలా అవసరం . చాలా కోర్సెస్ మనం పెడుతున్నాము. 30 per cent of the patients today do not need the services of the doctors but they need psycologists. దురదృష్టవశాత్తు మన దగ్గర క్లినికల్ సైకాలజిస్టులు లేరు. ప్రతి లక్షమంది పీపుల్‌కి ఒక సైకాలజిస్ట్‌ను పెట్టాలనుకున్నా మన స్టేట్‌కి మినిమం 800 మంది సైకాలజిస్ట్‌లు కావలసి వుంటుంది. బహుశా రాష్ట్రం మొత్తం మీద 80 మంది సైకాలజిస్టులు కూడా లేరు. అందువల్ల క్లినికల్ సైకాలజీ కోర్సులను పెట్టండి. చాలా దేశాల్లో కార్డియాక్ సర్జన్‌ను కన్‌సల్ట్ చేసే దానికంటే సైకాలజిస్ట్‌లను ఎక్కువగా కన్‌సల్ట్ చేస్తుంటారు. హాస్పిటల్స్ మాత్రమే కాదు, స్కూల్స్ చూడండి. చాలా మంది స్టూడెంట్స్‌కు సైకాలజిస్ట్ అవసరం వుంటుంది. పేరెంట్స్ కౌన్సిలింగ్, మ్యారేజ్ కౌన్సిలింగ్, స్పోర్ట్స్ యాక్టివిటీ వుంటే దానికి సంబంధించిన కౌన్సిలింగ్, ఈ విధంగా సైకాలజిస్ట్‌ల అవసరం ఎంతయినా వుంది. హైదరాబాద్ వంటి నగరాల్లో కనీసం 50 మంది దాకా సైకాలజిస్ట్‌లు కావలసి వుండగా యిద్దరు , ముగ్గురు మాత్రమే వున్నారు. తప్పకుండా క్లినికల్ సైకాలజిస్ట్ కోర్స్ పెట్టండి. మనకు రెండే మెంటల్ హాస్పిటల్స్ వున్నాయి. ప్రతి సంవత్సరం బియస్‌సి సైకాలజీ పాసైన వారిని అడ్మిట్ చేసుకొని, వారితో ఎంయస్‌సి సైకాలజీ చేయించి, క్లినికల్ సైకాలజీ ట్రైనింగ్ యిప్పిస్తే బాగుంటుంది. ఈ విషయం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ముగిస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, హౌస్ కమిటీ రిపోర్ట్‌ను బేస్ చేసుకొని మంత్రిగారు ఈ బిల్లును యింట్రడ్యూస్ చేశారు. హౌస్ కమిటీకి అప్పుడున్న అధ్యక్షుడు నాగం జనార్దనరెడ్డి యిప్పుడు సభలో వుండి, చర్చల్లో పార్టిసిపేట్ చేస్తే బాగుండేది. ఈ బిల్ స్వాగతించవలసిన బిల్. ఈ బిల్ చట్టం అయిన తరువాత దీని ప్రభావం పేద ప్రజలపై చాలా, చాలా స్వల్పంగా వుంటుందని భావించవలసి వుంటుంది. హౌస్ కమిటీవారు కేటగారికల్‌గా 12 రికమండేషన్స్ చేశారు. ఈ కమిటీ చాలాసార్లు వేరియస్ నర్సింగ్‌హోమ్స్ విజిట్ చేసి , వాటిలోని మంచిచెడ్డలను ఆలోచించి ఈ రిపోర్ట్ యిచ్చింది. దీనిలో ప్రధానంగా చెప్పింది, దిగుమతి చేసుకునే పరికరాలకు కస్టమ్స్ డ్యూటీ లేకుండా ఫ్రీగా యిచ్చే సదుపాయం చేశారు. మంచిదే. వారు ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్ పెట్టుకొని వైద్యం చేస్తున్నారు. దీనిలో ఫ్రీ ట్రీట్‌మెంట్ పూర్ పీపుల్‌కు చేయాలని అన్నారు. ఫ్రీ ట్రీట్‌మెంట్‌కు సంబంధించి జిల్లా హాస్పిటల్స్ కార్పొరేట్ హాస్పిటల్స్‌కు తీసిపోవు. వారు ప్రభుత్వం నుండి లక్షలాది రూపాయల కన్సెషన్స్ పొందుతున్నప్పటికీ పేద ప్రజలకు కనీస వైద్య సౌకర్యం అందించడం లేదు. ఇది ఎవరు చూడాలి? ఒక కమిటీని ఏర్పాటు

చేస్తున్నారు. కమిటీకి సంబంధించిన వివరాలు బిల్‌లో చెబుతున్నారు. రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. కమిటీ కంటే ముందు ఈ రికమండేషన్స్ రెండు, మూడు వున్నాయి.

సా.5.00

కమిటీల కంటే ముందు ఒకటి, రెండు రికమెండేషన్స్ ఉన్నాయి సార్. ఆదాయానికి ఒక పరిమితి కూడా పెట్టారు. 1996లో నెలకు రూ.500 ఉండాలన్నారు. కాబట్టి ఆదాయ పరిమితికి సంబంధించి స్పష్టమైన విషయాన్ని మనం బిల్లులో పెట్టి ఉండి ఉంటే బాగుండేది. రికమెండేషన్స్‌ను ఒకసారి చూసినపుడు, ఎంత ఉపయోగకరమైనవి చేశారంటే, That the treatment is given at the reasonable rate for others depending on their income. తరువాత, 10% of the beds are allotted for free treatment of inpatients whose income is less than Rs. 500/- per month. సార్, దీంట్లో ఇంకా చెపుతున్నారు. ఎక్కడయితే ప్రత్యేకంగా డక్కన్ మెడికల్ కాలేజీకి సంబంధించిన అపోలో హాస్పిటల్‌కు మనం ఎకరానికి రూ.8500 చొప్పున 30 ఎకరాల స్థలం ఇచ్చాము. కాబట్టి వాళ్లు ఖచ్చితంగా 15 బెడ్స్‌ను పేదలకు కేటాయించి ఉచిత వైద్యం చేయాలి. కాని అలా బెనిఫిట్స్ పొందిన కార్పొరేట్ హాస్పిటల్స్ పేదలకు ఉచితంగా వైద్య చేస్తున్నాయా అంటే అత్యంత బాధాకరం సార్. వారం రోజుల క్రితం సభా వాయిదా తీర్మానం కూడా పెట్టవలసిన దుస్థితి ఏర్పడింది. ఎందుకంటే ఈ కార్పొరేట్ హాస్పిటల్‌కు ట్రీట్‌మెంట్ కోసమని వెళ్లిన ఒక పేద రోగి చనిపోతే, డెడ్ బాడీ కూడా ఇవ్వలేదు. మాకు లక్ష రూపాయల బిల్లు పే చేస్తేనే నీకు డెడ్ బాడీ ఇస్తామని అన్నారు. పేదవాడికి ఉండే సెంటిమెంట్స్ పేదవాడికి ఉంటాయి. కాని డెడ్ బాడీ కొరకు డబ్బులు వసూలు చేసే కార్యక్రమాలు కూడా పెట్టారు సార్. హౌజ్ కమిటీ వేసి, వాటి రికమెండేషన్స్ వచ్చిన తరువాత కూడా వాటిపై చర్య గైకొనకుండా అట్టే పెట్టి ఉంచడం అత్యంత బాధాకరం. ఇప్పుడైనా ప్రభుత్వం ముందుకు వచ్చింది కాబట్టి అది ఎఫెక్టివ్ ఫంక్షనింగ్‌గా ఉండాలి. మనం కార్పొరేట్ హాస్పిటల్స్ తప్పు పడుతున్నామని కాదు. అయితే వాటికీ బాధ్యతలు ఉంటాయి. బాధ్యతగా వ్యవహరించవలసిన అవసరం ఉంది అని చెప్పేసి మనం ఆలోచించాలి. అందుకోసం ప్రభుత్వం తరఫున వారి మీద తగిన విధమైనటువంటి అజమాయిషీ ఉండవలసిన అవసరం ఉంది.

ఇక కమిటీల విషయానికి వస్తే, జిల్లా స్థాయిలో ఇప్పటికే కమిటీలున్నాయి. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టరు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి అని అందరి అధికార్ల పేర్లు చెపుతున్నారు. జిల్లా కలెక్టరు ఛైర్మన్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సభ్యుడు–కన్వీనర్‌గా ఉంటారు. జిల్లా కలెక్టరు ఈ క్రింది వారి నుండి నామ నిర్దేశము చేయబడు సభ్యులు -- భారతీయ వైద్య అసోసియేషన్ నుండి ఇద్దరు, ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ నర్సింగ్ హోమ్‌ల అసోసియేషన్ నుండి ఇద్దరు, ఆరోగ్య రంగంలో మరియు తత్సంబంధ కార్యకలాపాల్లో పనిచేస్తున్న ప్రఖ్యాతి చెందిన ప్రభుత్వేతర సంస్థల నుండి ఇద్దరు, జిల్లా సమాఖ్య నుండి ఇద్దరు, న్యాయవాద వృత్తిదారులు మరియు వినియోగదారుల సంస్థల నుండి ఇద్దరు అని చెప్పి చెప్పారు. దీనిని ఒకసారి పరిశీలన చేస్తే, ఇందులో అసలు పబ్లిక్ రిప్రజెంటేషన్ లేదు. పబ్లిక్ రిప్రజెంటేషన్ మొత్తం నెగ్లెక్ట్ చేయబడింది. జిల్లా స్థాయిలో ఉండే ఎం.ఎల్.ఏ.లను కాని, ఎం.పి.లను కాని పెట్టకపోవడం అంటే పబ్లిక్ ఒపీనియన్ మొత్తాన్ని నెగ్లెక్ట్ చేసే పరిస్థితి ఉంటే, కొంత ప్రతిబింబించే విధంగా ఉండదు. ప్రజల భావం ప్రతిబింబించే విధంగా ఉండాలంటే తప్పనిసరిగా పబ్లిక్ రిప్రజెంటేషన్ కూడా ఉండాలి. జిల్లా కలెక్టరుకు ఇప్పటికే మనం సవాలక్ష పనులు అప్పజెప్పాము. కాబట్టి జాయింట్ కలెక్టరును పెట్టండి. కొన్ని జిల్లాల్లో జిల్లా కలెక్టర్లు డెలిగేట్ చేయని పరిస్థితులు కూడా ఉన్నాయి. కర్నూలు హాస్పిటల్‌కు సంబంధించి అడ్వయిజరీ కమిటీ ఉంది. 20 నెలలు అయినా ఇంతవరకు ఒక్కసారి కూడా సమావేశం కాలేదు. మా మారెప్పగారు ఉంటే దానిని రీకలెక్టు
చేసుకోవాలి. మేము మొన్న అస్యూరెన్స్ కమిటీతో వెళ్లినపుడు, అక్కడ వాళ్లతో మాట్లాడినపుడు ఒక్క రోజు కూడా సమావేశం కాలేదని చెప్పారు. కాబట్టి కలెక్టరు ఈక్వెలెంట్ కేడర్‌ను పెట్టడం వల్ల ప్రయివేట్ హాస్పిటల్స్ యొక్క దుస్థితికి సంబంధించి ఏదో ఒకటి బయటకు వస్తుంది. ఇప్పుడు మాట్లాడిన మిత్రులు చాలా మంచి విషయాలు చెప్పారు. ఆయనకు ప్రొఫెషనల్‌గా అనుభవం ఉంది కాబట్టి చెప్పారు. నేను అనేదేమిటంటే, వైద్యుల యొక్క ప్రొఫెషనల్ నెగ్లిజెన్స్ కూడా చూడాలి. ప్రొఫెషనల్

నెగ్లిజెన్స్ ఉంటే అది అన్యాయం కదా! అటువంటి సందర్భాల్లో తప్పకుండా క్రిమినల్ యాక్షన్‌ను ఇనీషియేట్ చేయాలి. నేను ఈ మధ్య చూశాను. ప్రయివేట్ మెడికల్ కాలేజీలు అనేకం వచ్చాయి. ప్రొఫెషర్ల వేషాలు వేసి డాక్టర్లుగా చూపించారు. కాబట్టి విద్యా ప్రమాణాలకు సంబంధించి వైద్య విషయంలో ఎటు వైపు వెళ్లుతున్నామో కూడా మనం ఖచ్చితంగా ఆలోచించాలి. అటు వైపు నుండి చూడాలి.

రాష్ట్ర స్థాయి కమిటీలో కూడా అదే పరిస్థితి. ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖను నిర్వహించుచున్న ప్రత్యేక ప్రధాన కార్యదర్శి/ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి/ప్రభుత్వ కార్యదర్శి, న్యాయశాఖ, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ నుండి ఒక్కొక్కరు చొప్పున ప్రభుత్వముచే నామ నిర్దేశము చేయబడు ప్రభుత్వ ఉప–కార్యదర్శి హోదాకు తక్కువ కాని హోదా గల నలుగురు అధికారులు, వైద్య, విద్యా డైరక్టరు ఈ విధంగా చెప్పుకుంటూ పోయారు. నేను అనేదేమిటంటే, దీనికి ఒక కార్యదర్శి ఉంటాడు. ప్రిన్సిపల్ సెక్రటరీకి ఎక్కువుగా ఉండి, సెక్రటరీకి తక్కువుగా ఉండే విధులను మనం ఖచ్చితంగా ఆ సెక్రటరీకి అప్పజెప్పే విధంగా mandadatory provision ఉండవలసిన అవసరం ఉంది. మీరు చెప్పుతున్న రాష్ట్ర స్థాయి కమిటీలో కూడా పబ్లిక్ రిప్రజెంటేషన్ లేదు. పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ లేకుండా పబ్లిక్ ఒపీనియన్ రిఫ్లెక్ట్ అవుతుందని ఆలోచిస్తే, అది సవ్యంగా ఉండదేమో ? అసలు ఈ కమిటీలో నియమించే సభ్యుల విషయంలో క్రైటేరియా ఏమిటి? క్రైటేరియా లేకుండా మనం వారిని పెడితే, మంత్రిగారి మనుష్యులనో, మరొకరినో, మరొకరినో వేయడం వల్ల బూడిదలో పోసిన పన్నీరు మాదిరిగానే తయారవుతుంది. కాబట్టి క్రైటేరియా కూడా ఫిక్స్ అప్ చేయండి. దాని వల్ల కొంత ప్రయోజనం కల్గుతుంది.

సార్ ఏదేమైనా సరే, ఒక విషయం మాత్రం చెప్పకతప్పదు. ప్రయివేట్ హాస్పిటల్స్ పనితీరును పరిశీలించేందుకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయి కమిటీలతోపాటు, ఈ బిల్లులో ఇంకొకటి కూడా చేర్చవలసిన అవసరం ఉంది. అది టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం. దానిని ఏర్పాటు చేసినట్లయితే కార్పొరేట్ హాస్పిటల్స్ ఏ విధంగా పనిచేస్తున్నాయి, పని అవుతున్నదా లేదా అని పర్యవేక్షించడానికి అవకాశం ఉంటుంది. కొన్ని కోట్లాది రూపాయల విలువ చేసే 30 ఎకరాల భూమిని తీసుకున్నా, పేదలకు ఉచిత వైద్యం అందించడం లేదు. అది బ్రీచ్ ఆఫ్ ట్రస్టు కాదా? క్రిమినల్ యాక్షన్ తీసుకోవడానికి వీలు లేదా? ఆ రకంగా ఉన్నప్పుడు, టాస్క్‌ఫోర్స్ వేసి పూర్తి వివరాలు తీయండి. ఆ పేరుతో వారిని హరాస్ చేయవలసిన అవసరం లేదు. వారి కర్తవ్యాన్ని గుర్తు చేయడం కోసం, మన బాధ్యతల్ని మనం స్వీకరించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

డాక్టర్స్‌కు సంబంధించి, డాక్టర్ అయిన తరువాత వారు హిపోక్రిటిక్ ఓత్ కూడా తీసుకోవాలి. మనం ఒక రకమైన ఓత్ తీసుకుంటాము, న్యాయవాదులు ఒక రకమైన ఓత్ తీసుకుంటారు. అదే విధంగా డాక్టర్లు కూడా. ఓత్ తీసుకున్న తరువాత నైతికమైన విషయాల్లో సరిగా ఉండవలసిన అవసరం ఉంది. దురదృష్టం ఏమిటంటే, అనైతికంగా వ్యవహరిస్తున్న పరిస్థితి కూడా ఉంది. ప్రొఫెషనల్ జెలసీతో అనేక నష్టాలు జరుగుతున్న పరిస్థితి కూడా ఉంది. వాటన్నింటిని కంట్రోలు చేయడం కోసం, కర్బ్ చేయడం కోసం రాష్ట్ర , జిల్లా స్థాయి కమిటీలు ఉండాలని చెప్పేసి, రికమెండేషన్స్‌ల్లో ఇంకా చాలా ఉన్నాయి. అందులో ఉపయోగపడే వాటిని తగిన విధంగా ప్రజలకు పనికి వచ్చే విధంగా బిల్లులో ఇన్‌కార్పొరేట్ చేస్తే బాగుండేదని చెప్పేసి తమరి ద్వారా తెలియచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

డా.కె. నగేష్: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ వైద్య సంరక్షణ సంస్థల చట్టము, 2002 చాలా చక్కటి చట్టము. ఎన్నో సంవత్సరాల నుండి వైద్యుల మీద ఉన్న అపోహలకు, ప్రయివేటు హాస్పిటల్స్ మీద ఉన్నటువంటి అపోహలకు, అదే విధంగా వైద్యం చేసేటటువంటి డాక్టర్ల మీద, హాస్పిటల్స్ మీద జరిగే దాడులకు ఈ చట్టం చక్కటి సమాధానం చెపుతుందని నేను భావిస్తున్నాను.

సా. 5.10

ఇంతకు ముందు మాట్లాడిన డాక్టర్ సత్యనారాయణ, నోముల నర్సింహయ్య గారు చెప్పినవి చెప్పకుండా కొన్ని ముఖ్యమైన విషయాలు చెబుతాను. మంత్రి గారు దయచేసి, ఇంపార్టెంట్ పాయింట్సు కాబట్టి వినాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

దీనిలో చిన్న క్లినిక్‌కి పెద్ద కార్పొరేట్ స్థాయి ఆసుపత్రికి కూడా సమానంగా శిక్ష పడే పరిస్థితి ఉంది. దీనిని కేటగారికల్‌గా డిఫైన్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఒక్క రూం ఉన్న క్లినిక్ అయినా, 10 రూమ్సు ఉన్న ల్యాబ్ అయినా, ఆఖరుకి షుగర్, బ్లడ్ టెస్టులు చేసేవి, ఎమ్మారై పెట్టిన ల్యాబ్ అయినా సమాన స్థాయిలో ఈ చట్టాన్ని ఇంప్లిమెంటు చేసే పరిస్థితి ఉంది. దీనిని సరైన పద్ధతిలో డిఫైన్ చేయాల్సిన పరిస్థితి ఉంది. అయితే ఏ ప్రైవేటు ఆసుపత్రి అయినా కేంద్ర ప్రభుత్వం ద్వారా గాని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గాని రాయితీలు పొందేక ఇంతమంది పేద వారికి, బిలో పావర్టీలైన్ వారికి ఉచితంగా సేవ చేసేమని చెప్పిన సందర్భం, గణాంకం ఒక్కటి కూడా లేదు. పోయిన సారి మేము అసెంబ్లీలో ప్రశ్న వేస్తే ఒక్క మెడినోవా తప్ప ఏదీ రికార్డు లేదు. అపోలో, మెడ్విన్ వంటివి, మొత్తం ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం గాని, కస్టమ్సు డ్యూటీ ఎగ్జంప్షను తీసుకున్న ఏ సంస్థ కూడా ప్రభుత్వానికి ఇంతమంది పేదవాళ్లకు లెక్కలు చూపించలేదు. కాబట్టి కరెక్టుగా ఒక విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంటు టీమ్‌ని పెట్టుకోవలసిన అవసరం ఉంది. అయితే ఈ రోజు రాష్ట్ర స్థాయి సలహా కమిటీ, జిల్లా స్థాయి సలహా కమిటీ వేసి, ప్రభుత్వం సరైన నివేదికలు తీసుకుని, వాటి ద్వారా ఈ ప్రైవేటు విధానంలో అవకతవకలను తొలగించి, ప్రజలు ఏ మాత్రం ఇబ్బంది పడకుండా చేయడం కోసం చాలా ఉపయోగపడుతుంది. అయితే కమిటీలో మంచిగానే వేశారు. చీఫ్ సెక్రటరీ గారు గాని, స్పెషల్ చీఫ్ సెక్రటరీ గారు గాని ఛైర్మన్ గా ఉంటారు కాబట్టి కంట్రోల్ చేసుకునే పరిస్థితి ఉంటుంది. అయితే దీనిలో న్యాయశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, వికలాంగుల సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, జనజాతుల సంక్షేమ శాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలలో సభ్యులను కేవలం 4 మందిని మాత్రమే వేశారు. ఈ 6 శాఖలలో వారిని సభ్యులుగా తీసుకుంటే బాగుంటుంది. ఇద్దరు ఎక్కువైనంత మాత్రాన నష్టం ఏమీ లేదు. ఆర్థిక పరమైనదేమీ కాదు. గ్రామీణ క్షేత్ర స్థాయిలో ఫీల్డు వర్కు చేసేటప్పుడు కరెక్టుగా ఇన్‌ఫర్మేషను తెచ్చుకోడానికి ఉపయోగపడుతుంది. కాబట్టి ఈ 6 శాఖల నుంచి 6 గురు సభ్యులను తీసుకుంటే బాగుంటుంది.

అలాగే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నుంచి తీసుకుంటామని చెబుతున్నారు. అదే విధంగా ప్రైవేట్ నర్సింగ్ హోం నుంచి, వినియోగదారుల నుంచి, ఎక్స్‌పర్టు డాక్టర్సును, ఎమినెంట్ పర్సన్సును తీసుకుంటామని చెప్పారు. అయితే రాష్ట్ర స్థాయిలో తీసుకునే సలహా మండలి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులను ఒకరిని అయినా తీసుకోగలిగితే, మెడికల్ కౌన్సిల్‌కు సంబంధించిన అంశాలను అక్కడే తెలుసుకునే అవకాశం ఉంటుంది. వాస్తవాలు తెలుస్తాయి. దీనికి, దానికి ఇంటర్‌లింక్ ఉంది కాబట్టి, మెడికల్ కౌన్సిల్ సభ్యులను కూడా దీనిలో భాగస్వాములను చేస్తే బాగుంటుంది. సలహా కమిటీ కాబట్టి.

అదే విధంగా ఇండియన్ మెడికల్ కౌన్సిల్ అంటే అల్లోపతి మాత్రమే ఉంటారు. ఆయుష్, అనగా ఆయుర్వేదం, హోమియో, యునాని డాక్టర్లు గ్రామ స్థాయిలో బాగా సేవ చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు, ఆరోగ్య శాఖ మంత్రి గారు మంచి నిర్ణయం తీసుకున్నారు. ప్రైమరీ హెల్తు సెంటర్సులో హోమియో, ఆయుర్వేదం డాక్టర్లను కూడా పెట్టి , పిహెచ్‌సి కంట్రోల్ పెట్టి అన్నిటినీ సింగిల్ విండో లాగా ట్రీట్‌మెంటు ఇప్పించి, ఎవరికి ఏది అవసరం అనుకుంటే దానిని సమకూర్చి మంచి ఆలోచన చేశారు. హోమియో, ఆయుర్వేదం డాక్టర్లను కూడా దీనిలో సభ్యులుగా తీసుకుంటే దానిలో కష్టనష్టాలు, లీగల్‌గా వచ్చే సమస్యలను మంచి పద్ధతిలో సాల్వ్ చేసే పరిస్థితి ఉంటుంది. హోమియో, ఆయుర్వేదం డాక్టర్లు తక్కువ ధరకి ఎక్కువ మందికి

ఉపయోగపడుతున్నారు. తరతరాలుగా అలవాటు పడిన వారు. వాళ్లకుండే పరిస్థితులను అధ్యయనం చేయడానికే కాకుండా దాడులు నివారించే పరిస్థితి ఉంటుంది. డాక్టర్సుకు చెడ్డ పేరు రాకుండా మంచిగా ఉపయోగించుకునే పరిస్థితి ఉంటుంది.

ఒక కొత్త కాన్సెప్ట్‌తో ప్రభుత్వం వస్తోంది. విలేజ్ మెడికల్ ప్రాక్టిస్ అనే కాన్సెప్ట్. విమెన్ వాలంటీర్‌ను పెట్టి, గ్రామాలలో వెయ్యి మందికి వైద్య ఆరోగ్య సమస్యలు తీర్చడానికి పెడుతున్నారు. విలేజ్ మెడికల్ ప్రాక్టీస్‌ను కంట్రోల్ చెయ్యడానికి ఆయుష్ వాళ్లను కూడా ఇన్‌క్లూడ్ చేస్తే, వాళ్ల ఇచ్చే ట్రీట్‌మెంట్, మంచిగా కోఆర్డినేట్ చేస్తారని, ఆయుర్వేదం, హోమియో, యునాని సిస్టమ్సు నుంచి డాక్టర్సును సభ్యులుగా తీసుకుంటే బాగుంటుంది.

అదే విధంగా రాష్ట్ర సలహా సంఘంలో గాని, జిల్లా సలహా సంఘంలో గాని ఎమ్మెల్యేలలో డాక్టర్లు ఉంటే వాళ్లను కూడా ఇన్‌క్లూడ్ చేస్తే బాగుంటుంది. అక్కడ సలహాలు ఇవ్వడం వల్ల మళ్లీ అసెంబ్లీలో సభా సమయం డిస్‌కషను రాకుండా, సలహా సంఘాలలోనే సమస్యలు తీరిపోతాయి. జిల్లా కమిటీ లలో ఏ సిస్టంలో పాసైనప్పటికీ డాక్టర్సు అయిన ఎమ్మెల్యేలు ఉంటే ఆ జిల్లాలో కమిటీ సభ్యులుగా తీసుకుంటే ఇన్‌ఫర్మేషను ఉంటుంది. రాష్ట్ర స్థాయిలో ఎవరు మంచిగా అనిపిస్తే వారిని ఆ సలహా కమిటీలో పెడితే చాలావరకూ ఎక్జిక్యూషన్ ప్రాబ్లెమ్సు, టెక్నికల్ ప్రాబ్లెమ్సు రాకుండా, న్యాయబద్ధమైన ప్రాబ్లెమ్సు రాకుండా ఉంటుందని భావిస్తున్నాను.

ఇంకా గ్రామాలలో డాక్టర్సుకు చాలా కష్టాలు ఉన్నాయి. గైనకాలజిస్టు ఉంటే జనరల్ సర్జన్ పిల్లల సంచి ఆపరేషను చేసే పరిస్థితి లేదు. జనరల్ సర్జన్ ఉంటే ఎంబిబిఎస్ డాక్టరు పిల్లల సంచి ఆపరేషను చేసే అవకాశం లేదు. ఎందుకంటే గైనకాలజిస్టు ఉంటే వేరే డాక్టరు ఆపరేషను చేసే పరిస్థితి లేదు. కన్స్యూమర్ ఫోరంలో రైట్‌గా చట్టంలో ఉంది. దీని వల్ల ఇబ్బందులు వస్తాయి కాబట్టి, కన్స్యూమర్ ఫోరమ్ గైడ్‌లైన్సును ఈ సలహా మండలి ఖచ్చితంగా అప్లయ్ చేసే విధంగా ఈ చట్టాన్ని నిర్వర్తించే విధంగా చర్యలు చేపట్టాలి.

జిల్లా స్థాయిలో కూడా కలెక్టరు నామినేట్ చేస్తారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా సలహా కమిటీలు ఉండటానికి ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాలి. డిస్ట్రిక్ట్ లెవెల్‌లో ఇండియన్ మెడికల్ కౌన్సిల్ , ఆయుష్ డాక్టర్సును పెట్టాలని కోరుతున్నాను.

నోముల నర్సింహయ్య గారు చెప్పారు, విజిలెన్స్ కమిటీ ఉంటే తప్ప వాస్తవాలు ప్రజలకు తెలియవని అన్నారు. దానిని మేము కూడ ఒప్పుకుంటున్నాము. అయితే ఈ విజిలెన్సు కమిటీ ర్యాండమ్‌గా పోతున్నామని కాకుండా జిల్లా కమిటీ యొక్క సలహాలు తీసుకుని, వారి రిపోర్టు ఆధారంగా దాడులు చేయాలే తప్ప రాజకీయంగా, కక్ష సాధింపు చర్యలు చేయకూడదు. ర్యాండమ్ సర్వే గాని, స్క్వాడ్ గాని ఇబ్బందులు కలుగజేయకూడదు. డాక్టర్సు ఎంత మంచి పేరు తెచ్చుకున్నా, 70 ఏళ్లు ప్రజాసేవ చేసినా, ఒక్క కేసు ఫెయిల్ అయితే ప్రజలు దాడి చేస్తే, అతడు తట్టాబుట్టా సర్దుకోవలసిందే. దాడులు చేసే వారు అక్కడి సలహా కమిటీ సలహాలను, నివేదికలను చూసి ఆ ప్రకారం దాడులు చేస్తే బాగుంటుంది. విజిలెన్సు టీములో డాక్టర్సును పెట్టాలి. డాక్టర్సుగా ఉన్న ఎమ్మెల్యేలు ఉంటే పొలిటికల్‌గా గాని, రాజకీయంగా గాని సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించే అవకాశం ఉంటుంది. దయచేసి వీటిని గమనంలోకి తీసుకోవాలి. డాక్టర్సు ఆఖరి నిముషం వరకూ రోగిని బ్రతికించడానికే ప్రయత్నం చేస్తాడు. కాని డబ్బులు తీసుకుని చంపడు. మొన్న టాగూర్ అనే సినిమాలో వచ్చిందని, రకరకాలుగా డాక్టర్లను ఆడిపోసుకున్నారు. డాక్టరు గ్రామీణ స్థాయిలో ప్రాణం పోయడానికి ప్రయత్నం చేస్తాడే తప్ప ప్రాణం తియ్యడానికి ప్రయత్నించడు. కార్పొరేట్ హాస్పిటల్సులో కూడా ఎట్టి పరిస్థితులలో బ్రతికించడానికే ప్రయత్నిస్తారు. అయితే కొందరు ఫోర్సు చేసి, వెంటిలేటర్సు మీద పెట్టి, ముహూర్తాలు, సంతకాలు అంటూ ఆ రకంగా ఫోర్సు చేయడం వల్ల కొంతమంది కార్పొరేట్

హాస్పిటల్సులో తప్పు చేసే పరిస్థితి ఉంటుంది తప్ప, గ్రామీణ ప్రాంతాలలో ఆయుర్వేదం, హోమియో డాక్టర్లు ఎవరూ కూడా ప్రాణం పోయడానికి సిద్ధంగా ఉంటారే తప్ప మరొకటి కాదు.

ఈ బిల్లును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను. ఉత్తర తెలంగాణాలో వరంగల్‌లో వెయ్యి పడకలు ఉన్న ఎంజిఎం హాస్పిటల్‌కు సలహా కమిటీ లేదు. మా హనుమకొండ ఎమ్మెల్యే గారు ప్రయత్నించినప్పటికీ జరగలేదు. ఆలేరులో 6 పడకలున్న హాస్పిటల్ ఉంది. అక్కడ కమిటీ ఉంది. మాట్లాడుకుంటాము. కాని వెయ్యి పడకలున్న ఎంజిఎం హాస్పిటల్‌కు లేదు. కాబట్టి రాజకీయంగా కాకుండా ప్రజలకు సేవ చేయడానికి అవకాశం గల ప్రతి అంశాన్ని ఆర్థికంగా ముడి పెట్టకూడదు కాబట్టి, దానిని గమనంలోకి తీసుకుని, ఈ చట్టాన్ని స్వాగతిస్తూ, పకడ్బందీగా ఎలాంటి తప్పులు జరగకుండా అందరూ చెప్పే సలహాలను తీసుకుని, మెడికల్ కౌన్సిల్ సభ్యులను, డాక్టర్ ఎమ్మెల్యేలను కూడా సభ్యులుగా తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ముగిస్తున్నాను.
సా . 5 . 20

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, 1996 సంవత్సరంలో సభాసంఘం నివేదిక ఇస్తే , 9 సంవత్సరాల తరువాత అయినా ప్రభుత్వం ఈ ప్రైవేటు హాస్పిటల్స్ , కార్పొరేట్ హాస్పిటల్స్, నర్సింగ్‌హోమ్స్ పైన ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకుని రావాలని ఆకాంక్షించినపుడు ఈ బిల్‌ను స్వాగతిస్తున్నాను . ఇందులో కొన్ని సూచనలు, సలహాలు ప్రభుత్వం కొంత లోతైన, పరిశీలనాత్మకమైన ఆలోచన చేయడం సబబుగా ఉంటుందని తమరిద్వారా మంత్రివర్యులను, వారు చాలా అనుభవం కలిగిన వారు, ఈ శాఖ వారి స్వాధీనంలోకి వచ్చిన తరువాత సంస్కరణలు తేవడానికి ప్రయత్నం చేస్తున్నారు . ప్రధానంగా ఈ రోజు జనాభా పెరుగుదలకు అనుగుణంగా ప్రభుత్వ హాస్పిటల్స్ సంఖ్య పెరగడంలేదు . ప్రైవేటు హాస్పిటల్స్ మాత్రం విపరీతంగా, కో కొల్లలుగా వెలుస్తున్నాయి . హద్దు, అదుపు లేకుండా వెలుస్తున్నాయి . 1994 వరకు అనేక రాయితీలు భూములలో, విద్యుత్, పరికరాలలో రాయితీలు ఇచ్చిన పరిస్థితి పూర్తిగా చెప్పాల్సిన అవసరం లేదు . అయితే ప్రభుత్వ హాస్పిటల్స్‌లో కూడా పేదలకు సరైన వైద్య సదుపాయం దొరకడంలేదు . వైద్యుల పోస్టులు ఖాళీగా ఉండడం, సిబ్బందిని భర్తీ చేయకపోవడం వలన ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు వైద్యం అందే పరిస్థితి లేదు కనుక తప్పనిసరి పరిస్థితిలో ప్రైవేటు హాసిటల్స్ మీద ఆధారపడివలసి వస్తుంది . కన్సల్టేషన్ ఫీజుతో ప్రారంభించి టెస్టుల పేరుతో విపరీతంగా గుంజుతున్నారు . ఈ రకమైన పరిస్థితిలో పేదవాడు మరింత దరిద్రంలోకి నెట్టబడుతున్నాడు . అనారోగ్యం పాలైతే జీవచ్ఛవం మాదిరిగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఉంది . గుండెజబ్బు వస్తే చావడం తప్ప వేరే మార్గం లేదు . ఇటువంటి దారుణమైన, దౌర్భాగ్యకరమైన పరిస్థితి ప్రైవేటు హాస్పిటల్స్‌లో ఉండడం వలన వీటిపై నిఘా ఏర్పాటుచేయడానికి రాష్ట్రస్థాయి కమిటీలు చాలాసార్లు ఏర్పాటుచేశారు . ఈ కమిటీ స్వరూపం ఎలా ఉండాలి, నిఘా ఎలా ఉండాలనేదానిపై నేను, 1, 2 విషయాలు చెప్పదలచుకున్నాను . మనకు తెలుసు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం లేకుండా అధికారులే ఈ కమిటీలో వుండి వారు చాలా చక్కగా విధులు నిర్వహిస్తారు అనుకుంటే నాకేమీ అభ్యంతరం లేదు . మంత్రిగారికి అనుభవం ఉంది . అధికారులు ఎంతసేపు బ్యూరోక్రాట్స్ ఏ రకమైన ఆలోచన ఉన్నారు, అనేది చూస్తున్నారు ప్రజా ప్రతినిధులందరూ బాధ్యతాయుతంగా వున్నారని చెప్పడంలేదు . బ్యూరోక్రాట్స్ అందరూ ఒకే విధంగా ఉంటారని కూడా అనడంలేదు . అధికారులతో కమిటీ వేస్తే, బ్రహ్మాండంగా హాస్పిటల్స్ పైన నిఘా ఉంటుంది, సేవ జరుగుతుంది అనే అభిప్రాయం ఉంటే అది కరక్టు కాదు . దీనికి కొన్ని నియమ నిబంధనలు ఉండాల్సిన అవసరం ఉంది . గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులను ఇందులో భాగస్వాములను చేయడంద్వారా న్యాయం జరుగుతుంది . జిల్లా ఫుడ్ ఎడ్వయిజరీ కమిటీలు ఉన్నాయి, అందులో పొలిటికల్ పార్టీల, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయడం వలన వారు కేవలం సలహాలకు మాత్రమే ఉంటారు . అమలుచేసేది యంత్రాంగం . ఈ కమిటీలలో స్థానిక ప్రజా ప్రతినిధులు మండల స్థాయిలో, రాష్ట్రస్థాయిలో ఈ రకమైన కమిటీలలో మంత్రుల భాగస్వామ్యం ఉండడం ద్వారా కమిటీకి న్యాయం చేయడానికి వీలుంటుంది అని అభిప్రాయపడుతున్నాను . మనకు తెలుసు . ప్రైవేటు హాస్పిటల్స్‌లో ఏ రకమైన ఇబ్బంది జరుగుతుంది అనేది చెప్పాల్సిన

అవసరం లేదు . గిరిజన ప్రాంతాలలో ఏమీ తెలియని పరిస్థితి ఉంటే, హాస్పిటల్స్‌కు పోతే ఆపరేషన్ అవసరం అయితే, ఒకచోట మూడువేలు, మరొక చోట ఏడువేలు, మరొక చోట నాలుగువేలు , పదివేలు, ఈ రకంగా ఒక సిస్టం లేకుండా ఉన్న పరిస్థితి ఉంది . అందువలన ముఖ్యంగా తెల్లకార్డు ఉన్నవారికి నెలకు ఆదాయం రు 500 లు కాకుండా రు 24,000 సంవత్సరాదాయంగా పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది కాబట్టి దానినే హాస్పిటల్స్‌లో వైద్యానికి వచ్చే పేదలకు కూడా వర్తింపజేస్తే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను . సివిల్ సప్లయిస్ నిఘా విభాగం ఉంది . నిత్యావసరం వస్తువులను బ్లాక్‌మార్కెట్‌కు తరలించకుండా కంట్రోల్‌ధరలకు ఇచ్చేదానికి ఈ విభాగం ఉంది . హాసిటల్స్‌పై నిఘా ఉండడానికి, హాస్పిటల్స్ పనితీరు పర్యవేక్షించడానికి ప్రత్యేకమైన నిఘా విభాగం ఏర్పాటుచేయడం సబబుగా ఉంటుందని అభిప్రాయపడుతున్నాను . వీటిని జోడించడం ద్వారా మన ఆంధ్రప్రదేశ్‌లో మనకు తెలుసు, నూటికి 50 శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు . వారికి న్యాయ సమ్మతంగా, చట్టాల ద్వారా, చట్టం అమలుపరచడంలో, చట్టం ఉన్నవారి చుట్టం కాకుండా ఉండి, పేదలకు చట్టం న్యాయంగా వర్తింపజేసే విధంగా ఉండాలని తమద్వారా మంత్రిగారిని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు అభినందనలు తెలయజేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ పి . శశిధర రెడ్డి : స్పీకర్ సర్, ఒక వెల్ఫేర్ స్టేట్ యొక్క ప్రథమ కర్తవ్యం , ప్రాథమిక విద్య, ప్రజల ఆరోగ్యం . ఇందులో ఈ బిల్‌ను పూర్తిగా సమర్థిస్తూ, ప్రైవేటు హాస్పిటల్స్, నర్సింగ్‌హోంలు వారి ఇష్టం వచ్చినట్లు రోగుల వీక్‌నెస్ గమనించి ఫీజు వసూలుచేసే విషయంలో ఈ యాక్ట్ ద్వారా నియంత్రణ జరుగుతుందని అనుకొంటున్నాను . ముఖ్యంగా రాష్ట్రంలో అనేక ప్రైవేటు హాస్పిటల్, నర్సింగ్ హోంలు పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తున్నాయని మనకు తెలుసు . దీనికి కారణం ప్రభుత్వ హాస్పిటల్స్ పెరగకపోవడం ప్రధానమైనది . దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాలి . హాస్పిటల్స్ ఉంటే మందులు ఉండవు, డాక్టర్లు ఉండరు, స్టాఫ్ ఉండరు . ఇలాంటి తరుణంలో ప్రజలకు ఆరోగ్యం చాలా ముఖ్యమైనది కాబట్టి వారు తప్పనిసరిగా ప్రైవేటు హాస్పిటల్స్‌కు వెళ్లవలసి వస్తున్నది . ఈ ప్రైవేటు హాస్పిటల్స్ మీద కనీసం 8, 9 సంవత్సరాల తరువాత అయినా కూడా సభా సంఘం ఇచ్చిన నివేదికను అనుసరించి చట్టం తయారుచేసి సభముందుంచడం చాలా హర్షించదగిన విషయం . అయినప్పటికీ కొన్ని సూచనలు తమరిద్వారా ప్రభుత్వానికి అందిస్తున్నాను . ప్రైవేటు హాస్పిటల్స్ మొట్టమొదట రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలో , హాస్పిటల్ రన్ చేయడానికి కావలసిన అన్ని పరికరాలు ఉన్నాయా లేవా చూసుకున్న తరువాత ప్రైవేటు హాస్పిటల్స్‌కు, నర్సింగ్‌హోంలకు పర్మిషన్ ఇవ్వాలి . ముఖ్యంగా ఆర్ . ఎం . పి డాక్టర్లు వి . ఎం . పి డాక్టర్లు డిగ్రీ లేని చాలామంది గ్రామాలలో వైద్యం చేస్తున్నారు . వారి ప్రాక్టీస్ గురించి, క్రమబద్ధీకరణ గురించి ఇందులో పొందుపరచలేదు . దానిని వెంటనే ఇందులో చేర్చాలని కోరుతున్నాను . ఎడ్వయిజరీ కమిటీల విషయంలో గతంలో సభ్యులు చెప్పారు . అయినప్పటికీ కూడా కార్పొరేట్ హాస్పిటల్స్‌లో గాని, ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్ గానీ పేద రోగులకు సంబంధించిన విషయంలో, ఫిజికల్లీ హ్యాండిక్యాప్డ్ రోగులకు ఉచితంగా వైద్యం అందించే విషయంలో పొందుపరచలేదు . దానిని కూడా చేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ, నియంత్రణ ఉండాలని ప్రభుత్వం, ప్రత్యేకమైన ఈ చట్టం తేవడం జరిగినందున, ఆ నియంత్రణ జరుగుతుందని ఆశిస్తున్నాను .

శ్రీ జి . కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ బిల్‌ను పూర్తిగా సమర్థిస్తున్నాను . అయితే బిల్‌కు సంబంధించి కొన్ని మార్పులు, చేర్పులు చేయాల్సిన అవసరం ఉందని తమరిద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను . ప్రధానంగా ప్రైవేటు వైద్యశాలల పరిస్థితిపై హౌస్‌కమిటీ చేసిన రికమండేషన్స్ పైన ఈ బిల్ రూపొందించడం జరిగింది . ఈ రోజు రోగులు హాస్పిటల్స్‌కు వెళ్లడం వరకే వారికి స్వాతంత్ర్యం ఉంది గానీ వారికి ఏ రకమైన ట్రీట్‌మెంట్ ఇవ్వాలి, ఏ రకమైన టెస్ట్‌లు చేయాలి, ఎంత బిల్ వారు వేస్తారు అనే విషయం పూర్తిగా పేషెంట్‌కు ఆ బిల్ చెల్లించే ఆర్థికస్థోమత ఉందా లేదా ఆపరేషన్ అవసరమా కాదా, ఆపరేషన్ చేయించకుండా బయటకు పంపుతారా లేదా వంటి విషయాలలో పేషెంట్‌కు ఏ రకమైన స్వాతంత్ర్యం లేకుండా లోపలకు

వెళ్లినప్పటి నుండి పద్మవ్యూహంలో చిక్కుకున్నట్లుగా పేషెంట్ గిలగిల కొట్టుకుంటున్న పరిస్థితి ఈ రోజు కార్పొరేట్ హాస్పిటల్స్‌లో మనకు చాలా స్పష్టంగా కనిపిస్తున్నది .

సా.5.30

ఈ పరిస్థితులలో ఈ బిల్లును తెస్తున్నారు. పేద ప్రజలు, ప్రధానంగా మిడిల్ క్లాస్ ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. హైదరాబాదు నగరం, దాని చుట్టు ప్రక్కలా వున్న ప్రదేశాలలో బిల్డింగ్‌లలో పని చేసే కార్మికులు కూడా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లకుండా ఏదో ఒక ప్రైవేటు ఆసుపత్రికి వెళితే తన ఆరోగ్యం బాగుపడుతుందనే భ్రమలో వున్నారు. మరి ఆ ప్రైవేటు ఆసుపత్రుల వారు ఆ పేద వాడిని పీడిస్తున్నారు, అతనికి ఆర్థిక స్తోమత వుందా లేదా అనేది చూడకుండా విపరీతమైన ఫీజులు వసూలు చేస్తున్నారు. అతని ఆర్థిక స్తోమత గురించి ప్రైవేటు ఆసుపత్రుల వారు ఆలోచించే పరిస్థితి లేదు.

ఈ పరిస్థితులలో ఈ బిల్లు కొంత మేరకు ఆ ప్రైవేటు ఆసుపత్రుల మీద అజమాయిషీ చేయడానికి, వారి పని తీరును పర్యవేక్షించడానికి ఏ రకమైన ప్రజా వ్యతిరేక కార్యక్రమాలూ చేయకుండా చూడడానికి వీలుగా ఈ బిల్లు ఉపయోగపడుతుంది. అయితే ఈ బిల్లును అడ్డం పెట్టుకుని మన బ్యూరోక్రసీ ప్రైవేటు ఆసుపత్రుల వారి మీద అజమాయిషీ చేసి, అధికార దుర్వినియోగం చేసే ప్రమాదం వుంది కాబట్టి, ఆ విధంగా చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. దానితోపాటుగా డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వైజరీ కమిటీలు కాని, స్టేట్ లెవెల్ అడ్వైజరీ కమిటీలు కాని, వాటికి సంబంధించి కొన్ని అమెండ్‌మెంట్‌లను నేను తమరి ద్వారా ప్రభుత్వానికి ఇచ్చాను. నా కంటే ముందు మాట్లాడిన శాసన సభ్యులు అనేక మంది నేను ఇచ్చిన అమెండ్‌మెంట్లకు అనుకూలంగా ప్రతిస్పందించారు కాబట్టి శాసన సభ్యులను కూడా ఆయా కమిటీలలో వేయవలసిన అవసరం వుంది.

ఇప్పటికే ప్రైవేటు ఆసుపత్రుల మీద కొంత అజమాయిషీ చేయడానికి మనం గతంలో ప్రవేశపెట్టిన బిల్లులో అవకాశం వుంది. 2002 లో ఈ బిల్లును ప్రవేశ పెట్టారు. దానికి అమెండ్‌మెంట్ చేస్తూ ఈ బిల్లును పెట్టాము కాబట్టి, అందులో శాసన సభ్యులను జిల్లా లెవెల్, స్టేట్ లెవెల్ కమిటీలలో పెడుతూ, పంచాయతీరాజ్ సిస్టమ్ నుంచి వచ్చిన వారిని, మునిసిపల్ సంస్థల నుంచి వచ్చిన వారిని కాని కనీసం ఇద్దరు ముగ్గురిని పెట్టవలసిన అవసరం వుంది. స్థానిక సంస్థల ప్రతినిధులను ఈ కార్పొరేటు ఆసుపత్రులకు సంబంధించిన కమిటీలలోనూ, ప్రైవేటు ఆసుపత్రులకు సంబంధించిన కమిటీలలోనూ భాగస్వాములను చేయవలసిన అవసరం వుంది.

73, 74 భారత రాజ్యాంగ సవరణల ప్రకారం స్వర్గీయ రాజీవ్ గాంధీ గారు చెప్పినట్లుగా స్థానిక సంస్థలకు అధికారాల బదలాయింపు విషయానికి సంబంధించి, వైద్యం సబ్జెక్ట్ కూడా వుంది కాబట్టి, స్థానిక సంస్థల నుంచి ఎన్నికైన ప్రతినిధులకు ఈ కమిటీలలో ప్రాతినిధ్యం కల్పించినట్లయితే, 73, 74 రాజ్యాంగ సవరణల ప్రాముఖ్యతను మనం కొద్దో, గొప్పో గుర్తించిన వాళ్లమవుతాము, గౌరవించిన వాళ్లమవుతాము.

మరి ఈ రోజు ప్రభుత్వ పరంగా నిర్వహించబడుతున్న ' నిమ్స్ ' ఆసుపత్రి ఏ విధంగా వుంది ? ప్రైవేటు ఆసుపత్రుల గురించి మనం మాట్లాడుకుంటున్నాము. అక్కడ పొరపాట్లు జరుగుతున్నాయని మనం చర్చించుకుంటూ, వాటిని సరి దిద్దడానికి ఏమి చేయాలని ఆలోచిస్తున్నాము. కాని ప్రభుత్వ అజమాయిషీలో వున్న ' నిమ్స్ ' ఆసుపత్రిలో ఏ రకంగా ఫీజులు వసూలు చేస్తున్నారు, ఏ రకమైన సేవలను అందిస్తున్నారు అనే విషయాలను గురించి మనం ఆలోచించాలి. ప్రైవేటు ఆసుపత్రులను, కార్పొరేటు ఆసుపత్రులను కాలదన్నే విధంగా ' నిమ్స్ ' లో ఫీజులు వసూలు చేస్తున్నారు. అక్కడ పేదలకు ఉచితంగా ట్రీట్‌మెంట్ ఇస్తున్నారా ? కనీసం 50 శాతం మందికి ఉచిత వైద్యం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అనేక విధాలుగా

బడ్జెట్‌కు సంబంధించిన చర్చలు వస్తున్నాయి. బడ్జెట్‌ను పెంచాలి. ఇతర రాష్ట్రాలతో పోల్చినట్లయితే మన రాష్ట్రంలో వైద్య రంగానికి బడ్జెట్ చాలా తక్కువగా వుంది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత సుమారుగా సంవత్సరం పాటు మంత్రే లేకుండా ఈ శాఖ వుంది. రోశయ్య గారు వచ్చిన తరువాత కొన్ని సంస్కరణలను ప్రవేశపెడుతున్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలకు భారతీయ జనతా పార్టీ తరపున మద్దతును ఇస్తున్నాము.

ప్రభుత్వం ఏ విషయం మీదనైనా కేవలం ఒక చట్టాన్ని తయారు చేయడమో, లేక జి.ఒ.ను విడుదల చేయడమో చేసినంత మాత్రాన సరిపోదు. చేసిన చట్టాలు ఏ విధంగా అమలు పరచబడుతున్నాయో ఎప్పటికప్పుడు సమీక్షించాలి. డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తరువాత అచీవ్‌మెంట్స్ విషయంలో 3వ స్థానంలో వున్నారు. గుండె జబ్బులు వున్న చిన్న పిల్లలకు ఆపరేషన్లు జరుపవలసిన విషయంలో అనేక రకాలుగా ఉద్యమాలు జరిగిన తరువాత నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తరువాత పలు ఆపరేషన్లు జరిగాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 2 లక్షల మంది పసిపిల్లలు గుండె జబ్బులతో బాధ పడుతున్న వారున్నారు. అందులో 8000 మందిని మొదటి ఫేజ్‌లో గుర్తించాము.

గుర్తించబడిన 8000 మందిలో ఇప్పటి వరకూ 3000 మందికి కూడా ఆపరేషన్లు పూర్తి కాలేదు. ఫస్ట్ ఫేజ్ స్క్రీనింగ్‌లో 8000 మంది వుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా 1.92 లక్షల మంది పేషెంట్లు వున్నారు. వారికి ఎప్పుడు ఆపరేషన్లను చేస్తాము. ఈ రోజు జిల్లా స్థాయిలో వున్న మెడికల్ కాలేజీలు, ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేస్తామని అన్నారు. ఒక్కొక్క ఆసుపత్రికి రు.2 కోట్ల చొప్పున ఇచ్చి పేద వర్గాలకు చెందిన చిన్న పిల్లలకు వైద్యాన్ని అందిస్తాము, శస్త్ర చికిత్సలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆ విధంగా ప్రభుత్వం ప్రకటించి సంవత్సరం దాటిపోయింది. ఇంత వరకూ అప్‌గ్రేడేషన్ లేనే లేదు. ఆపరేషన్లు చేయడానికి కావలసిన డాక్టర్లు ప్రేవేటు ఆసుపత్రులలో వున్నారు. వారిని తీసుకురావాలనే ఆలోచన చేయవలసిన అవసరం వుంది. అదే విధంగా ఇంకా మిగిలిన వున్న పసి పిల్లలకు ఆపరేషన్లను చేయవలసిన అవస రం వుంది. ఇంత వరకూ స్టేట్ లెవెల్‌లో ఈ ఆపరేషన్లకు ఎవరూ ఇన్‌ఛార్జ్ లేరు. గాంధీ ఆసుపత్రిని ఇన్‌ఛార్జ్‌గా పెట్టారు. గాంధీ ఆసుపత్రి వారు ప్రైవేటు ఆసుపత్రులకు పిల్లలను పంపిస్తారు. కాని గాంధీ ఆసుపత్రి వారు పంపిస్తుంటే, ప్రైవేటు ఆసుపత్రుల వారు ఎవరూ ఖాతరు చేయడం లేదు. వారు ఆపరేషన్లను ఎప్పుడు చేస్తారో ఎవరూ చెప్పడం లేదు.

ఈ రోజు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తరువాత ప్రైవేటు ఆసుపత్రుల వారికి రీయంబర్స్‌మెంట్ చేయాలని నిర్ణయం తీసుకున్న తరువాత పసి పిల్లలను తీసుకుని, ప్రభుత్వం ఇచ్చిన రికమండేషన్ లెటర్ తీసుకుని కార్పొరేటు ఆసుపత్రుల చుట్టూ వారి తల్లితండ్రులు తిరుగుతున్నారు. నెలల తరబడి తిరుగుతున్నా వారు ఆపరేషన్లను చేయడం లేదు. ఈ రకంగా కార్పొరేటు ఆసుపత్రులూ, ప్రైవేటు ఆసుపత్రులూ పేద వారి జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. ఈ ఆసుపత్రులకు సంబంధించి ఒక సమగ్రమైన కోఆర్డినేషన్ లేకపోవడం వల్ల ఈ విధంగా జరుగుతున్నాయి.

మనం మన బడ్జెట్‌లో రు.8 కోట్లను కేటాయించాము. ఆ డబ్బును ఎందుకు వెంటనే రీయంబర్స్ చేయరు ? ఎందుకు క్లారిటీని తీసుకు రారు ? ప్రైవేటు ఆసుపత్రుల వారికి రీయంబర్స్‌మెంట్ చేయడంలో ఎందుకు ఆలస్యం జరుగుతోంది ? ఈ విధంగా ఆలస్యం జరుగుతున్నందువల్ల పసి పిల్లలు చనిపోతున్నారు కాబట్టి , ప్రభుత్వమే ఈ చట్టాన్ని తెచ్చినందువల్ల, మార్పులు తెచ్చినందువల్ల వాటిలో పర్యవేక్షణ వుండే విధంగా ప్రభుత్వం ఆలోచించాలి. ప్రభుత్వం చట్టం తెచ్చినంత మాత్రాన సరిపోతుందని అనుకుంటే అది పొరపాటే అవుతుంది. దానిని సమగ్రంగా, చిత్తశుద్ధితో అంకిత భావంతో ప్రభుత్వం కాని, అధికారులు కాని, బాధ్యతలు తీసుకుని చట్టాన్ని ఇంప్లిమెంట్ చేయవలసిన అవసరం వుంది. అప్పుడు మాత్రమే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని మనవి చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, ఈ బిల్లును పూర్తిగా సమర్ధిస్తూ, ప్రభుత్వానికి కొన్ని సూచనలనూ, సలహాలనూ ఇవ్వడానికి మీ అనుమతిని కోరుతున్నాను. ప్రైవేటు ఆసుపత్రులు, కార్పొరేట్ ఆసుపత్రుల పైనా ప్రభుత్వానికి పూర్తి అజమాయిషీ వుండాల్సిన అవసరం వుంది. తమ వద్దకు వచ్చే రోగుల యొక్క ఆర్ధిక స్తోమత చూడకుండా, ఆ రోగి ఇవ్వగలడా లేదా అనేది ఆలోచన చేయకుండా ప్రైవేటు ఆసుపత్రుల వారు రోగులపైన విపరీతమైన భారాలు మోపుతున్నారు. ఒక్కొక్క సారి రోగి ప్రాణం పోయినప్పటికీ, వెంటిలేటర్ మీదనే వుంచి, ఫీజులు వసూలయ్యే వరకూ వారిని పంపించడం లేదు. మర్చురీ నుంచి శవాలను ఇవ్వాలంటే కూడా తమకు రావలసిన ఫీజులు మొత్తం కడితే కాని శవాలను కూడా ఇవ్వని సందర్భాలు వున్నాయి.
సా..5.40

ఇటువంటి సందరర్బాల్లో, కార్పోరేటు ఆసుపత్రులపై పూర్తి నియంత్రణ తీసుకోవాల్సిన అవసరం ఉంది. రోగి ఆసుపత్రిలో అడ్మిట్ అయితే, అవసరం ఉన్నా లేకపోయినా వివిధ పరీక్షలు నిర్వహిస్తున్నారు. వీటికిగాను వేలాది రూపాయలను వసూలు చేస్తున్నారు. దీన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ప్రయివేటు ఆసుపత్రులు ఎటువంటి నియమ నిబంధనలు లేకుండా పుట్టుకురావడం జరుగుతోంది. వాటిని నియంత్రించడానికి కొన్ని గైడ్‌లైన్స్ ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. ప్రైవేటు ఆసుపత్రుల్లో అనెస్థటిస్ట్‌లు, ఆపరేషన్ ఆపరేటస్ వంటి అవసరమైన పరికరాలు ఉన్నాయా లేదా అన్నవి చూడాలి. ప్రైవేటు ఆసుపత్రులకు అనుమతి ఇచ్చే ముందు ఇటువంటి అన్ని విషయాలను పరిశీలించి అనుమతి ఇవ్వాలి. ఆర్.ఎమ్.పి.లు డిగ్రీ లేని వారు వైద్యం చేస్తున్నారు. దీనిని క్రమబద్ధీకరించే నిబంధనలను పొందుపరచాలని కోరుతున్నాను. ఫిజికల్లీ హ్యాండీకాప్డ్, వైట్ కార్డు ఉన్న వారికి, బి.పి.ఎల్. వారికి ఉచితముగా ప్రైవేటు ఆసుపత్రులో ట్రీట్‌మెంట్ ఇచ్చెట్లు ఒప్పందాలు కుదుర్చుకొని అమలు చేయాలని కోరుతున్నాను. నర్సింగ్ ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయి. గవర్నమెంట్ హాస్పటల్స్‌లో అనుభవం ఉన్న డాక్టర్లు ఉన్నా, వారు ప్రైవేటు ఆసుపత్రుల్లో పనిచేస్తూ, వచ్చిన పేషంట్స్‌కి గవర్నమెంట్ ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ చేయకుండా, ప్రయివేటు ఆసుపత్రిలో ఆపరేషన్స్ నిర్వహించి డబ్బు దండుకొంటున్నారు. ప్రయివేటు ఆసుపత్రిలో ప్రత్యేకమైన నిఘా పెట్టి నియంత్రించాలని కోరుతున్నాను. మొదటిసారి ప్రవేశపెట్టిన ఈ బిల్‌ని పూర్తిగా సమర్ధిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు (తాడికొండ) :- Andhra Pradesh Private Medical care Establishment Registration and Regulation Act పై గౌరవ మంత్రి గారు కొన్ని ముఖ్యమైన అమెండ్‌మెంట్స్‌ని సజస్ట్ చేశారు. స్టేట్ లెవల్ అడ్వయిజరీ కమిటి, డిస్ట్రిక్ట్ లెవల్ అడ్వయిజరీ కమిటి, ముఖ్యమైన అమెండ్ మెంట్. వీటి ద్వారా ఈ యాక్ట్‌ని ప్రజాస్వామ్య యుతంగా మార్చారు. కమిటిలో విస్తృతమైన సభ్యులు ఉండేట్లు చేశారు. ఇది మంచి బిల్ అని తెలియజేస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా పుట్ట గొడుగుల్లా నర్సింగ్ హోమ్స్ వస్తున్నాయి. ప్రజలకు ఎటువంటి మేలు జరుగుతోందనేది, చట్టపరంగా కొన్ని చర్యలు తీసుకొంటే బాగుంటుంది. హౌజ్ కమిటి నివేదికను ఆధారంగా చేసుకొని దీన్ని తీసుకు వచ్చారు. ఈ బిల్లు ద్వారా కమిటీలను వేశారు. దీని వల్ల ప్రభుత్వానికి కొంత బాధ్యత, కమాండ్ ఉంటుంది. ఆ ఇన్‌స్టిట్యూష్యన్, ఒక పద్ధతి ప్రకారం నడుచుకొనేట్లు, ప్రభుత్వం చర్యలు తీసుకొనే ఏకైక అవకాశం ఉంటుంది. ఈ బిల్‌ని తెచ్చినందుకు మంత్రి గార్ని అభినందిస్తున్నాను.

డా. సిహెచ్. వంశీకృష్ణ (అచ్చంపేట) :- ఈ రోజు ప్రత్యేకంగా మెట్రోపాలిటన్ సిటీస్‌లో కార్పోరేటు వైద్యం చాలా ఖరీదు అయింది. వీరికి ప్రభుత్వం అనేక రాయితీలు ఇస్తోంది. వారు ఆసుపత్రులకు కావాల్సిన ఇక్విప్‌మెంట్‌ని తెప్పించుకొనే సందర్భంలో ప్రభుత్వం నుండి అనేక రకాలైన కస్టమ్స్, ఇన్‌కం ట్యాక్స్, వంటి రాయితీలను పొందుతున్నారు. వారు 15శాతం మంది పేదలకు ఉచితంగా ట్రీట్‌మెంట్ ఇస్తామని ఈ సందర్భంగా ప్రకటిస్తూ, ఇన్‌వెస్టిగేషన్స్, ఆపరేషన్స్ పైన ఒక పద్ధతి లేకుండా ఎక్కువగా బిల్లులు వేసి చాలా ఇబ్బందులకు వారిని గురిచేస్తున్నారు. ఇది వాస్తవం. ఈ రాష్ట్ర ప్రభుత్వం, ఇంత మంచి బిల్‌ని తీసుకురావడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగం ఉంటుందని తెలియజేస్తున్నాను. స్టేట్ లెవల్, జిల్లా స్థాయి ప్రజా ప్రతినిధులతో ఒక మానిటరింగ్ కమిటీని వేసి, తద్వారా రేట్ల విషయంలో నియంత్రణ, తగు క్రమబద్ధీకరణ చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. కొన్ని

ఆసుపత్రులు కమర్షియల్‌గా పనిచేస్తున్నాయి. ఒకప్పుడు వైద్యానికి మంచి విలువ ఉండేది. 'వైద్యో నారాయణో హరి' అనేవారు. నేడు దాని అర్థం మారిపోయింది. వైద్యో నారాయణో 'హరీ' అనే పరిస్థితి వచ్చింది. ఇది రాష్ట్రంలో కొనసాగుతోంది. దీనిపైన ముఖ్యంగా కార్పోరేటు వైద్యంలో చాలా వరకు పేద ప్రజలకు న్యాయం జరగడం లేదు. అర, కొర వసతులు ఉన్న ఆసుపత్రులకు వెళ్లకుండా, కార్పోరేటు ఆసుపత్రులకు వెళితే రోగుల ముక్కు పిండి మరీ డబ్బు వసూలు చేస్తున్నారు. దీనికి విరుగుడుగా ఈ అమెండ్‌మెంట్స్‌తో బిల్‌ని తీసుకువస్తున్నందు వల్ల పేద ప్రజలకు న్యాయం జరిగే అవకాశం ఉంది. ఈ బిల్ చేసిందుకు మేము హర్షం వ్యక్తం చేస్తున్నాను. జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో కమిటి వేసి, క్రమబద్ధీకరణ చేస్తే పేద ప్రజలకు ఇంకా లాభం ఉంటుందని తెలియజేస్తున్నాను. ఈ విధమైన బిల్లుని మానీటరింగ్ రెవ్యూ కమిటి వేస్తే ఇంకా బాగుంటుంది. ఈ బిల్లు ప్రవేశపెట్టడం వల్ల పేద ప్రజలకు నూటికి నూరు శాతం బాగుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, 2002వ సంవత్సరంలో మన ఆంధ్ర ప్రదేశ్ పాస్ చేసుకొన్న ఒక చట్టానికి కొద్దిపాటు సవరణలు చేస్తూ అమెండ్‌మెంట్ బిల్ తీసుకు వచ్చాను. చాలా చిన్న అమెండ్‌మెంట్ విశాల దృక్పధంతో ప్రజాబాహుళ్యానికి మెరుగైన సేవలు అందించడానికి అందరూ ఉండాలనే ఆలోచన చేస్తే తీసుకు విచ్చన అమెండ్‌మెంట్‌పై మాట్లాడిన 9మంది కూడా హృదయ పూర్వకంగా బలపరిచారు. మంచి మంచి సలహాలు ఇచ్చారు. వారి సలహాలను దృష్టిలో పెట్టుకొని తగు ఇధంగా ముందు ముందు ఆలోచన చేద్దామని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో దేశం మొత్తం మీద కూడా ప్రభుత్వ వైద్యం సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా ఉంది. మేము ప్రయత్నం చేస్తున్నప్పటికి ఇంకా కొంత గ్యాప్ ఉంది. ఈ బ్యాక్‌గ్రౌండ్‌లో ప్రయివేటు ఆసుపత్రులు వస్తున్నాయి. హైదరాబాద్‌కి సంబంధించినంత వరకు, ఇది ఒక 'మెడికల్ హబ్' గా డెవలప్ ఔతోంది అనడంలో అతిశయోక్తి కాదు. Not only Capital City అయిన హైదరాబాద్, సికింద్రాబాద్‌లే కాకుండా జల్లా హెడ్ క్వార్టర్స్‌లో వస్తున్నాయి. విశాఖపట్టణంలో అనేక హాస్పటల్స్ వస్తున్నాయి. విజయవాడ, గుంటూరు, వరంగల్‌లలో పెద్ద పెద్ద పట్టణాల్లో చాలా పెద్ద సంఖ్యలో ఆసుపత్రులు వస్తున్నాయి. వీటికి తోడుగా క్వాలిఫికేషన్స్ లేకుండా, చిన్న చిన్న రెండు గదులు తీసుకొని, లోపల ఇక్విప్‌మెంట్ ఏమి ఉందో ఎరికి తెలియదు, స్పెషాలిటీ ఆసుపత్రి పేరుతో పెడుతున్నారు. ప్రజలు మోసపోతున్నారు. వీటిపై నియంత్రణ లేకుండా 2002 నాటికి ప్రభుత్వం నియంత్రణ తీసుకురావాలని1996లో హౌస్ కమిటి చేసిన సిఫార్సులను దృష్టిలో పెట్టుకొని, ఇతరత్రాగా సలహాలు తీసుకొని చట్టము చేయడం జరిగింది.

సా. 5.50

ఐతే ఆ చట్టం పాస్ అయినా కానీ దానికి అనుబంధంగా జారీ కావలసిన నిబంధనలు ఈ నాటి వరకూ ఒక్కటి కూడా జారీ కాలేదు. గత 4-5 మాసాలుగా రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా , తాను స్వయంగా డాక్టరుగా కొంత కాలం ప్రాక్టీసు చేసిన అనుభవంతో , ఆ అనుభవాన్ని తన దృష్టిలో పెట్టుకుని ఈ నిబంధనలు ఎందుకు జారీ కాలేదు, అందుకు కారణాలు ఏమిటి, అవి ఎక్కడ ఆగిపోతున్నాయి అన్న విషయంపై పరిశీలన చేయాలని ప్రయత్నం చేస్తే , తర్వాత నేను కూడా ఆ ప్రయత్నాలను కొనసాగించడంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు కానీ, మెడికల్ ప్రొఫెనులో ఉన్న ఎక్స్‌పర్ట్స్‌ను, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారిని, గవర్నమెంట్ డాక్టర్సు అసోసియేషన్ వారిని, ఈ విధంగా వివిధ వర్గాల వారితో సంప్రదింపులు చేసిగానీ ఈ చట్టంలో నింబంధనానియమావళి జారీ చేయబోయే ముందు కొద్దిపాటి మార్పులు చేయాలన్న ఆలోచనతో ఈ బిల్లు తెచ్చాము. ఇందులో పెద్ద మార్పులు లేవు.

అసలు చట్టంలో ప్రతి నర్సింగ్ హోం , హాస్పిటల్, మెడికల్ ఎస్టాబ్లిష్‌మెంట్‌గానీ రిజిష్టర్ చేసుకోవాలి. ఇప్పటి వరకూ ఆ పద్ధతి లేదు. చిన్న దుకాణాన్ని పెట్టుకోవాలన్నా మన వారికి ఎ.పి.జి.ఎస్. యాక్ట్ ఉంది. ఇప్పుడు ఈ రోజు వ్యాట్ యాక్ట్ ఉంది. అందులో తప్పకుండా రిజిష్టర్ చేసుకోవాలి . లేకపోతే మునిసిపల్ అథారటీ ఉంది. అందులో రిజిష్టర్ చేసుకోవాలి. అలా కొన్ని నింబంధనలు దుకాణాలు పెట్టుకోవడానికి ఉంటాయి. కానీ మెడికల్‌లో హాస్పిటల్స్ , నర్సింగ్ హోమ్స్ పెట్టుకోవడంలో

వ్యక్తిగతంగా తానే పెట్టాలన్న ఆలోచనతో డాక్టరు చేస్తున్నాడు. అందువల్ల దాని పైన నియంత్రణ లేదు. కాబట్టి దీనికి రిజిస్ట్రేషన్ అన్నది తీసుకోవాలి ఒకటి.

రెండవది దీనిలో ఒక ప్రధానమైన అంశంపై మిత్రులు అందరూ మాట్లాడారు. గతంలో అంటే 1994 వ సంవత్సరం వరకూ కూడా ఇతర దేశాల నుంచి మెడికల్ ఎక్విప్‌మెంట్ దిగుమతి చేసుకునే వాళ్లం. ఇప్పుడు అది లేదు. రాష్ట్రంలో వైద్య సేవలు అందించబోతున్నాము. హాస్పిటల్ పెట్టబోతున్నాము. అంటే నామినల్ రేటుకు స్థలాలు మంజూరు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆ విధంగా ప్రభుత్వం నుండి ల్యాండు సౌకర్యాలను పొందిన వారు కస్టమ్స్ డ్యూటీ ఎగ్జంప్షన్ పొందుతున్నారు. ఆ విధంగా వారు సౌకర్యాలు పొందేప్పుడు వారు గవర్నమెంటుకు అండర్ టేకింగ్ లాంటిది ఇచ్చారు. అవి మేము 30 శాతం , ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా , కొంచెం వ్యత్యాసం ఉన్నప్పటికీ, కొందరు 30 శాతం అవుట్ పేషెంట్స్‌గా ఉన్నటువంటి వారిని, వైట్ కార్డు హోల్డర్సు, వూరర్ సెక్షన్స్ వారికి ఉచితంగా వైద్యం చేస్తామని చెప్పారు. 10 నుంచి 15 శాతం ఇన్‌పేషెంట్స్‌ను ట్రీట్ చేస్తామని కొందరు అన్నారు. ఆ విధంగా వారు అండర్ టేకింగ్ ఇచ్చి సదుపాయాలు పొందడం జరిగింది. కానీ దురదృష్టవశాత్తూ 1994 వ సంవత్సరం తర్వాత కస్టమ్స్ డ్యూటీ సిస్టమ్స్‌లో మార్పు రావడం వల్ల , వారు మన దగ్గరకు రావలసిన అవసరం లేకుండా పోయింది. ఎన్.ఓ.సి తీసుకోవలసిన అవసరం ఏదీ లేకుండా పోయింది. మన వద్ద , రాష్ట్ర ప్రభుత్వం ఎన్.ఓ.సి . తీసుకుని కేంద్ర ప్రభుత్వం నుంచి సదుపాయాలను టాక్సెస్ రూపంలో పొంది, లేకపోతే నామినల్ రేటుకు వారు స్థలాలను పొందిన తర్వాత అండర్ టేకింగ్ ఇచ్చిన ప్రకారం, కండిషన్సు ప్రకారం వైద్యం చేస్తున్నారా లేదా? అంటే చాలా మంది అలాంటి సేవలు అందించడం లేదు. ఐతే 1–2 హాస్పిటల్స్ మాత్రం వారి నివేదికలను మనకు పంపుతున్నారు. 30 శాతం ఫలానా వారికి సర్వీసు చేశామని, 10 శాతం చొప్పున చేశామని కొన్ని నివేదికలు మాకు వస్తున్నాయి. ఐతే మొత్తం వీటన్నిటిని కంపెల్ చేసి క్రాస్ చెక్ చేయడం, పీరియాడికల్‌గా మనం చెక్ చేయడానికి ఇంతవరకూ ఎటువంటి మెకానిజం మనకు లేకుండా పోయింది. ఈ బిల్లులో అలాంటి మెకానిజం పెట్టాలని , పీరియాడికల్‌గా చెక్ చేయడానికి మనం ఇచ్చిన సదుపాయాలు ఉపయోగిస్తున్న వారు ప్రాక్టికల్‌గా ప్రజానీకానికి అందించవలసిన సేవలు అందిస్తున్నారా లేదా చెక్ చేయడానికి ఒక అమెండ్‌మెంట్‌ను ఇందులో పొందుపరచాము.

అలాగే స్టేట్ లెవెల్ అడ్వైజరీ కమిటీని పెట్టారు. పెద్దలు చెప్పారు. ఇందులో నాన్ అఫిషియల్స్ ఉంటే మంచిదని చెప్పారు. నిజమే. కంజ్యూమర్స్ ఫోరం తరఫున ఇద్దరు ఉంటారు. అంటే కేవలం రాజకీయ పార్టీల నుంచి కాకుండా రాజకీయ పార్టీల వాళ్లను పెట్టుకోకూడదని కాదు. రాజకీయపార్టీల వారు ఎన్నికైనటువంటి శాసన సభ్యులు, జిల్లా హాస్పిటల్స్‌లో , మన ఏరియాలో ఉన్న హాస్పిటల్స్‌లో, మన పరిధిలో ఉన్న హాస్పిటల్స్‌లో డెవలెప్‌మెంట్ లో శాసన సభ్యులుగా మనం ఉన్నాము. దానికి తోడు కంజ్యూమర్సు ఫోరం నుంచి చాలా విస్తృతమైన రిప్రెజెంటేషన్సు ఇచ్చాము. అలాగే మెడికల్ ప్రొఫెషను ఒకటి. ఈ చట్టం తీసుకు రావడం ఏదో ప్రైయివేటు హాస్పిటల్సు వారిపై పెత్తనం తీసుకోవాలని కానీ, సర్వే చేయాలని కానీ, వాటిని మనం నియంత్రించాలని కానీ ఉద్దేశ్యం ఈ ప్రభుత్వానికి ఉందని ఎవరికీ అపోహ కలుగకూడదని, వారందరి సహాయం కూడా ఉండాలన్న సదుద్దేశ్యంతో ముందుకు వచ్చేట్లు సరళంగా పెట్టుకున్న సమయంలో ఈ చట్టం తీసుకున్నాము. ఇందులో సవరణలు లేవు. మూడేళ్ల తర్వాత ఇప్పుడు ఈ బిల్లు తీసుకు వస్తున్నాం కాబట్టి ఇందులో చిన్నచిన్న సవరణలను ప్రతిపాదించాము. అవసరాన్ని బట్టి ఇంకా కొన్ని మార్పులు చేర్పులు చేసుకోవడానికి ఎప్పుడూ అవకాశం ఉంటుంది. ఈ చట్టాన్ని సవరించిన తర్వాత నిబంధనా నియమావళిని ఒక రెండు వారాలు దాటకుండా జారీ చేయడానికి ప్రయత్నిస్తున్నామని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, సత్యనారాయణ మూర్తి గారు స్వతహాగా డాక్టరు కాబట్టి వారు చాలా సజెషన్సు ఇచ్చారు. రెవ్యూ చేయడంలో ప్రొసీజరు ట్రాన్స్‌పరెంటుగా ఉండాలన్న మాట చెప్పారు. తప్పకుండా ట్రాన్స్‌పరెంట్‌గా ఉంటుంది. అడ్వైజరీ

కమిటీ తగిన సలహాలు గానీ, పరిశీలన గానీ చేయడం మంచిదనేది మనవి చేస్తున్నాను. మరొక మాట చెప్పారు. నర్సింగ్ కాలేజీలను పెంచడంతోబాటు, పేరా మెడికల్ కౌన్సిల్ త్వరలోనే రాష్ట్రంలో ఏర్పడబోతున్నది. అది వచ్చిన తర్వాత వారి నియమ నింబంధనలకు అనుగుణంగా నర్సింగ్ కాలేజీలను పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాం . ఈ రోజు బిఎస్‌సి నర్సింగ్ ఉంది. అదే కాకుండా ఎమ్ఎస్‌సి నర్సింగ్ కోర్సు కూడా ఉంది. అందులో మన వద్ద కేవలం 6 సీట్లు మాత్రమే ఉన్నాయి. ఆ 6 సీట్ల ను వచ్చే సంవత్సరానికి 60 సీట్లుగా పెంచుతున్నాము. దానివల్ల క్వాలిటీ నర్సింగ్ సదుపాయాలు మొత్తం మన రాష్ట్రంలో లభ్యం అవుతాయి. అందుకోసం ఎమ్ఎస్‌సి నర్సింగ్ సీట్లను పెంచడం జరుగుతోంది. ఈ కోర్సు చేసిన వారు స్వయంగా ఎక్కడయినా ఉపాధి పొందే అవకాశాలు ఉన్నాయి. వారు స్వయంగా గానీ, దేశంలోని ఏ ప్రాంతంలోనైనా గానీ, ఇతర దేశాలలో గానీ ఉపాధి పొందడానికి వారికి అవకాశం ఉంటుంది. ఈ నాడు డాక్టర్సుకు ఎంతైతే డిమాండు ఉందో వీరికి కూడా అంత డిమాండు ఉంది. కాబట్టి ఈ కోర్సును స్ట్రెంగ్తెన్ చేసి, సీట్లు ఎక్కువ చేసేందుకు ఆలోచిస్తున్నాము.

నోముల నర్సింహయ్య గారు ఒక మాట చెప్పారు. అడ్వైజరీ కమిటీలో ఇంకా కొంచెం బ్రాడెన్ బేస్డ్‌గా ఉంటే మంచిదన్న సలహా ఇచ్చారు. అసలు చట్టం మొట్టమొదటి 2002 సంవత్సరంలో చేసినప్పటికీ , ఇందులో ప్రావిజను లేదు. ఇప్పుడు దీనిలోఈ ప్రావిజను పెట్టారు. కంజ్యూమయ్స ఫోరం నుంచి ఇతర వర్గాల నుంచి ఇద్దరు, వారికి తోడు అధికారుల నుంచి ఇద్దరిని పెట్టి దీనిలో చేస్తున్నాము. We have tried to involve Indian Medical Association also. అంతేగాకుండా ఫ్రీ ట్రీట్‌మెంట్‌కు ఏదైతే అండర్ టేకింగ్ ఇచ్చారో దానిని కొంచెం మానిటర్ చేయడానికి , రాష్ట్ర స్థాయిలో కూడా ఒక కమిటీని వేయడం, అందులో కలెక్టరే కాకుండా అధికారులను పెట్టాము. నర్సింహయ్య గారు ఒక మాట చెప్పారు. కలెక్టర్సుకు అనేక డ్యూటీలు ఉంటాయి, కాబట్టి దీనిని జాయింట్ కలెక్టరును పెడితే బాగుంటుందని సలహా చెప్పారు. దాని గురించి చూద్దాము. కొంత కాలం పాటు చూద్దాము. కలెక్టర్ ఈజ్ ఎ కలెక్టరు. అతను మొత్తం జిల్లా అడ్మినిస్ట్రేటర్, మేజిస్ట్రేట్‌గా ఉండేటువంటి వారు. విస్తృతమైన అధికారాలు జిల్లాలో వారికి ఉంటాయి. కలెక్టరనే ఆ గౌరవం అదీ వేరుగా ఉంటుంది అయినా ప్రతి రోజూ కలెక్టరు ఈ కార్యక్రమాలను చూడవలసిన అవసరం లేదు . ఎట్‌లీస్ట్ 6 నెలలకు ఒకసారి ఈ కమిటీ మీట్ అయితే పరిస్థితులను కొంత పరిశీలన చేస్తే కొంత బాగుంటుందనే మాట మేము ఆలోచించాము.

అనుభవజ్ఞులు చాలా మంది మాట్లాడారు. అరుణ గారు మిగిలిన వారు ఒక మాట చెప్పారు. ప్రైయివేటు హాస్పిటల్స్‌కు వెళితే వారు చేరేప్పుడు చార్జ్ ఏమిటో తెలియడం లేదు. ముందు నార్మల్‌గా ఉన్నప్పటికీ, చేరిన తర్వాత రోగి మరణించినట్లయితే ఇంత డబ్బు కడితే తప్ప శవాలను ఇవ్వమనే పరిస్థితి ఉంది అని చెప్పారు. పేపర్లలో కూడా వార్తలు వస్తున్నాయి. ఇది చాలా బాధాకరమైన విషయం . నర్సింగ్ హోం డాక్టర్సుతో మాట్లాడితే వారు మేము ప్రైయివేటుగా హాస్పిటల్ పెట్టుకున్నాము. ఇది ధర్మ సత్రమా వైద్యం ఫ్రీగా చేయడానికి అన్న వాదన వారు చేస్తున్నారు. అందువల్ల గవర్నమెంటు ఒక ఆలోచన చేసింది. ప్రజల ఈతిబాధలను, రోగుల నుంచి వచ్చే ఆర్తనాదాలను విని వారి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని పరిస్థితులను కొంచెం బ్యాలెన్సింగ్ చేయడానికి ప్రతి నాన్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో గాని, నర్సింగ్ హోమ్స్‌లో గానీ వారు వేస్తున్న చార్జీల రేట్ల మీద స్పష్టీకరణ చేయాలి దానికి మించి చార్జ్ చేయకూడదు. కానీ అడ్వయిజరీ కమిటీలను కూడా ఓవర్‌సీజ్ చేసి ట్రీట్‌మెంట్ చేయడానికి అవకాశం లేకుండా డాక్టర్సు కూడా సహాయంగా ఉండాలి. కొందరు డాక్టర్సు ఇందులో ఈ విధంగా రిజిడ్‌గా ఉండటానికి ఆస్కారం ఉండదు.

సా.6.00

స్థితిలో పెట్టుకుని రఈ నిబంధనలు జజాంరీ

ఇలా కొన్ని ఆలోచనలు చేస్తున్నాము. ఇంకా చేయవలసిన ఆలోచనలు అనుభవాలలో ఏమైన సమస్యలు ఎదురైతే వాటిని మరింత కొంత కాలంలో మనం మార్చుకోవచ్చు. భారత రాజ్యాంగాన్ని అనేకసార్లు మార్చుకున్నాము. మన చట్టాలని మార్చుకున్నాము. అలాగే మన నిబంధనలు మార్చుకోవడంలో పెద్ద కష్టం ఏమి లేదని నేను మరొకసారి మనవిచేస్తున్నాను. ఇది ఒక ఎటెంప్టు

సదుద్దేశ్యంతో చేస్తున్నటువంటి ఒక ప్రయత్నం, ఈ ప్రయత్నానికి మీరందరు మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు. దీనిని ఆమోదిస్తే త్వరలోనే నిబంధనావళిని జారీ చేస్తామని అవి మీ అందరికి కూడా పంపడం జరుగుతుంది. అవి చూచిన తరువాత ఇంకా రూల్సులో ఏమైనా మార్చుకోవాలని మీరు భావిస్తే కూడా మీరు సలహాలు ఇవ్వవచ్చు ప్రభుత్వం తప్పకుండా సరైనటువంటి రీతిలో పరిశీలన చేస్తుందని చెప్పి మనవిచేస్తున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు: అధ్యక్షా, మీ ద్వారా చిన్న సూచన జిల్లా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రులలో కమిటీలు ఉన్నాయి. జిల్లా కలక్టర్సుకు టైము లేక 5,6 మాసాలు కూడా అడ్వైజరీ కమిటీలు పెట్టడం లేదు. కనీసం రెండు నెలలుకైన కమిటిలు జరిగేటట్లు ఒక నిబంధనావళి పెట్టాలి. ప్రతి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో కంప్లైంటు బాక్స్ పెట్టాలి. ఎందుకంటే పేషంట్సు ఎవరి మీద అయినా సరే డైరక్టుగా చెప్పాలి అంటే వారికి సరిగా చూడరని భయంతో చెప్పడానికి భయపడతారు. తప్పనిసరిగా ప్రతి ఆసుపత్రిలో కంప్లైంటు బాక్స్ వుంటే కొంతవరకు ఎవరు బాగా చేస్తున్నారు, ఎవరు కరప్టు చేస్తున్నారు తెలుస్తుంది. జిల్లా కలక్టరు జిల్లా ఆసుపత్రులకు చైర్మన్‌గా వుంటారు. జిల్లా కలక్టరు ఒకే పార్టీకి చెందిన శాసన సభ్యులను ఆ క మిటిలో సభ్యులుగా వేయడంవల్ల కొంత నష్టం కూడా జరుగుతుంది. అన్ని పార్టీలకు చెందిన వాళ్లు వుంటే మంచి సలహాలు ఇచ్చి ఆ కమిటి మీటింగ్సులో కూడా మంచి చర్చలు జరగడానికి అవకాశం వుంటుంది. కాబట్టి తప్పనిసరిగా జిల్లా కలక్టరు ఆధ్వర్యంలో కమిటిలు ఏర్పడుతున్నాయి అన్ని పార్టీలకు చెందిన శాసన సభ్యులను అందులో వుంటే చర్చలు బాగా జరిగి ఇంకా దీని ఉద్దేశ్యం బాగా అమలు జరగడానికి అవకాశం వుంటుంది. వీటిపైన మంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, టీచింగ్ ఆసుపత్రులలో డెవలప్‌మెంటు సొసైటీలలో three Members to be nominated by the Chairman -- చైర్మన్‌గా జిల్లా కలెక్టరు మాత్రమేకాదు , జిల్లా కలెక్టరు వుండవచ్చు లేకపోతే senior officer to be nominated by the Government -- ఆయన చైర్మన్‌గా వుంటారు. వారు ముగ్గురు ఎంఎల్‌ఏలను నామినేట్ చేస్తారు. అలాగే జిల్లా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిలో two Members of Legislative Assembly of the district including the local M.L.A. but లోకల్ ఎంఎల్ఏ అధికార పార్టీయా కాదా అలాంటి ఆలోచన ఏమిలేదు. లోకల్ ఎంఎల్ఏ వుంటారు మరొక ఎంఎల్ఏ ఇప్పుడు -- another M.L.A., to be nominated by the Chairman. దీనికి ప్రాతినిధ్యం వున్నది. ఈ ప్రాతినిధ్యం ప్రాక్టీసింగా అందరు ఒకే పార్టీకి చెందిన వాళ్లే ఉండాలి అని అంటే మేము 294 నియోజకవర్గాలలో గెలవలేదు. అచ్చన్నాయుడుగారికి తెలుసు, మీరు ఉన్న చోట మీరు వుంటారు. మా వాళ్లు ఉన్నచోట మావాళ్లు వుంటారు. మిగిలిన పార్టీ వాళ్లు ఎంఎల్‌ఏలుగా వారు తప్పకుండా జిల్లాలో వారు కమిటిలో వుంటారు మాట మనవిచేస్తున్నాను. కంప్లైంట్ బాక్సు గురించి తప్పకుండా ఆలోచిద్దాము.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ట్రైబుల్ ఏరియా లో ఉన్నటువంటి ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ హెడ్ క్వార్టర్ ఉన్నచోట గతంలో లోకల్ ఎంఎల్ఏ చైర్మన్‌గా ఉన్నారు. 2003 సంవత్సరం ప్రారంభం నుంచి లోకల్ ఎంఎల్ఏ మామూలు సభ్యుడిగా పిల్చే పరిస్థితి కి వచ్చారు. జిల్లా కలక్టరు తరువాత అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ జాయింట్ కలక్టరు, పి.ఒ.గారు వుంటారు. ఐటిడిఏ ప్రాజెక్టు హెడ్ క్వార్టర్సు భద్రాచలం, రంపచోడవరం, పాడేరు, ఇలాంటి హెడ్ క్వార్టర్సులో లోకల్ ఎంఎల్ఏ చైర్మన్ స్థానాన్ని నుంచి తొలగించారు. ప్రాజెక్టు ఆఫీసరును వేయడంవల్ల ఇబ్బంది అవుతుంది. గతంలో కానిస్ట్యూట్ చేశారు. పోయిన ప్రభుత్వం 2003 సంవత్సరంలో దానిని తొలగించారు. ఈ మూడు సంవత్సరాల నుంచి మామూలు సభ్యులుగా పిలుస్తున్నారు, నేను వెళ్లడం లేదు. లోకల్ ఎంఎల్ఏ భాగస్వామ్యం అయితే దానివల్ల అందరి అవసరాలు తీర్చడానికి వీలువుంటుంది. ఏజన్సీ ప్రాంతంలో నియోజకవర్గం హెడ్ క్వార్టర్సులో ఎంఎల్ఏ చైర్మన్‌గా కొనసాగించే దానికి మీరు అనుమతి ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి.దేముడు: అధ్యక్షా, ఏజన్సీ ఏరియాలో ప్రధానంగా హెడ్‌క్వార్టర్సు ఆసుపత్రులలో ప్రాజెక్టు ఆఫీసరు చైర్మన్‌గా ఉన్నారు. ఇది పాడేరు హెడ్‌క్వార్టర్సు గవర్నరింగ్ మీటింగ్ జరుగుతుంది. ఈ ఆసుపత్రులలో పి.ఒ. వుండడంవలన అనేక పనులు వుండడంవలన ఏమి జరుగుతుందో చూసుకోలేరు. లోకల్ శాసన సభ్యులకు చైర్మన్‌గా ఇవ్వాలని అడిగాము. నేను చింతపల్లిలో చేస్తున్నాను. మిగతా అన్ని ఆసుపత్రులలో పి.ఒ.లు చేస్తున్నారు.

డా.కె.నగేష్: అధ్యక్షా, ప్రయివేటు ఆసుపత్రి సిస్టమ్‌లో ఇండియన్ మెడిసిన్ వున్నది. ఆయుర్వేదం, హోమియోపతి, కూడా వైద్య సేవలు చేస్తున్నారు. వాళ్ల సలహాలు కూడా తీసుకోవాలని చెప్పి మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. దాని గురించి స్పదించలేదు. డాక్టర్ ఎంఎల్‌ఏలను రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ఎంతమంది డాక్టర్సు వుంటే అంతమందిని ఇన్‌క్లూడ్ చేసినట్లయితే అసెంబ్లీలో ఈ సమస్యలు రావు. అక్కడనే సమస్యలు సాల్వుఅయి ప్రభుత్వానికి సరైన పద్ధతిలో సలహాలు వస్తాయి కాబట్టి దయచేసి ఆర్థిక మంత్రిగారు స్పందించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎం .సత్యనారాయణరెడ్డి (హన్మకొండ): అధ్యక్షా, వరంగల్ నగరం ఉత్తర తెలంగాణా జిల్లాలకు కేంద్రం . ఎంజిఎం ఆసుపత్రి ఉన్నది. ఈ మధ్యనే ప్రభుత్వం 100 పడకల ఆసుపత్రిగా చేసింది. కంటి ఆసుపత్రి, టి.బి. ఆసుపత్రి, రెండు మెటర్నిటి ఆసుపత్రులు ఉన్నాయి. ఇంతవరకు ఆసుపత్రుల అడ్వైజరీ కమిటీలు లేవు. నేను నాలుగు సార్లుచెప్పా ను . ప్రతిపాదనలు పంపమంటే పంపాము. ఇంతవరకు వేయలేదు. పోయిన కలక్టరు వేయలేదు, ఇప్పుడు వచ్చిన కలక్టరు వేయలేదు. వారు మాదగ్గర ఏమి లేదు అంటారు. ఏక్కడ ఏమి లేనిదే మా దగ్గర ఇస్తారో లేదో అంటారు. ఉన్నదయ్యా మిగతా చోట్ల పనిచేస్తున్నారు. అడ్వైజరీ కమిటీలు గురించి ఇక్కడ వాళ్లు వినడం లేదు.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, అసుపత్రి అడ్వైజరీ డెవలప్‌మెంటు కమిటీస్, సొసైటీలు కాని నామ మాత్రంగానే ఉన్నాయి పనిచేయడం లేదని చాలా మంది గౌరవ సభ్యుల దగ్గర వింటున్నాము. రివైజ్డు ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చి తప్పకుండా వీటివి యాక్టివిగా పనిచేసే టట్టు ఆ కమిటీలు నుంచి ఏ ఉదేశ్యంతో పెట్టుకున్నామో ఆ ఉద్దేశ్యాలు నెరవేరడానికి తగినటువంటి ప్రధాన చర్య తీసుకోమని కోరుతాను. ఏజన్సీ ఏరియాలో ముఖ్యంగా పి.ఒ., ఐ.టి.డి.ఎ. వారు చైర్మన్‌గా వుండి శాసన సభ్యులు మామూలు వైస్ ప్రెసిడెంటో లేకోపోతే మెంబరుగా ఉన్నారు అనే మాట చెప్పారు. నేను డిపార్టుమెంటు వారితో ఎగ్జామిన్ చేసి ఆ మార్పు ఎందుకు చేశారో, ఏ కారణంతో జరిగింది అనేది పరిశీలన చేసి ఒకసారి చూచి తగ్గినటువంటి రీజన్ లేకుండానే శాసన సభ్యులను ప్రక్కన పెట్టి పి.ఒ., ఐటిడిఎ పెట్టి ఇట్టి మార్పు చేయడానికి ప్రయత్నం చేసింది అనే మాట, ఆ ప్రయత్నం చేయబోయే ముందు అసలు ఏమి జరిగింది అనేది తెలుసుకొవలసిన అవసరం వున్నది. నగేష్‌గారు ఆయుర్వేదం, హోమియోపతి, నేచరోపతి ఈ రంగాల నుంచి కూడా ఈ అడ్వైజరీ కమిటీలలో ప్రాతినిధ్యం వుంటే మంచిదని సూచన చేశారు. తప్పకుండా అది కూడా పరిశీలించడం జరుగుతుంది.

సా.6.10

శ్రీ నోముల నర్సింహయ్య: మంత్రిగారు తన వయసుకు మించి ఎక్కువ శ్రమ తీసుకుంటున్నారు, కాదని అనను. నిమ్స్ హాస్పటల్‌లో కనీసం 10% ఉచితంగా ఇవ్వాలంటున్నారు. ఆస్తులు, బిల్డింగ్స్ మనవే కనుక కనీసం 50% అయినా ఇవ్వాలి. సోదరుడు కిషన్‌రెడ్డిగారు స్పష్టంగా చెప్పారు. ఆరోజు పాపం రాఘవరెడ్డిగారు 50% ఇవ్వాలనే క్లాజ్ పెట్టమని లబలబమని మొత్తుకున్నప్పటికీ గజపతిరాజుగారు పెట్టలేదు. దానివల్ల పేదలు అన్యాయమైపోతున్నారు. వారు ప్రైవేట్ హాస్పటల్‌గానే ట్రీట్ చేస్తున్నారు. ఇది మందికి సంబంధించిన హాస్పటల్ అయినా అటానమస్ స్టేటస్ ఇచ్చారు. దీనిగురించి ఆలోచన చేయటానికి వీలుందా? మీరు నర్సింగ్‌కు రూ.10,000 ఫీజుపెడితే వారు రూ.60,000 వసూలుచేస్తున్నారు. రిజిస్ట్రార్‌ను అడిగితే మేమేమి

చేస్తామని అంటున్నారు. ఆలోచించండి. మీరు పెట్టిన ఈ బిల్లులో కేటగారికల్‌గా 10% అని ఉన్నది. బిల్లు, ఫీజులలో ఇంత పర్సంటేజ్ అని చెప్పలేదు. మీరు హౌస్ కమిటి రికమండేషన్స్‌ను బేస్ చేసుకుని చేస్తున్నారు. మీరు ఏ హాస్పటల్‌కు వ్యతిరేకం కాదు, కార్పొరేట్ హాస్పటల్స్‌కు అసలు వ్యతిరేకం కాదు. మనకు వారిపై అపారమైన ప్రేమ ఉన్నది. శిక్ష అనేది ఉండాలి. మా బ్రదర్ అడ్వకేట్ ఒకరు తన ఫాదర్‌కు సడన్‌గా హార్ట్ స్ట్రోక్‌వస్తే తీసుకెళ్లి కార్పొరేట్ హాస్పటల్‌లో చేర్చారు. అతనిని వారు మూడు రోజులపాటు ట్రీట్‌చేశారు. వీరెవరినీ చూడనీయలేదు. మూడు రోజుల తరువాత చనిపోయాడని చెప్పారు. షేవింగ్ చేసుకుని హాస్పటల్‌లో జాయిన్ అయిన వ్యక్తికి మూడు రోజులైనా గడ్డం మొలవలేదు. దానితో మూడు రోజుల క్రితం చనిపోయినప్పటికీ ఆ విషయం చెప్పలేదు. అందరూ కాకపోయినప్పటికీ, కొంతమంది ఇటువంటివి చేస్తున్నారు కనుక దీంట్లో శిక్ష ఉండే క్లాజ్ పెట్టాలి. హాస్పటల్‌కు తీసుకెళ్లిన పేషెంట్‌వద్దకు ఎవ్వరినీ రానీయరు. సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్‌లో యాక్సిడెంట్ అయి ఎవరైనా జాయినైనప్పటికీ వారిని చూడటానికి రానీయరు. మా ట్రీట్‌మెంట్ చూడవద్దని అంటారు. ఈ రకమైన ఇబ్బందులు ఉన్నాయి. కనుక ఇటువంటి క్లాజ్ పెట్టినట్లయితే మెరుగైన సేవలు అందుతాయి.

శ్రీ కె. రోశయ్య: నిమ్స్ సంబంధించి నోముల నర్సింహయ్యగారు ప్రస్తావించారు. సాధ్యపడితే, వారు ఊర్లో ఉన్నట్లయితే, హౌస్ ఎడ్‌జర్న్ అయిన తరువాత మిమ్మల్ని, నిమ్స్ డైరెక్టర్‌ను పిలిపించి మాట్లాడటానికి నాకెటువంటి అభ్యంతరం లేదు. వారికి ఇవ్వవలసిన సూచనలు, సలహాలు ఇవ్వటానికి నాకెటువంటి అభ్యంతరం లేదు. రెండవ విషయం నర్సింగ్ కాలేజెస్ ఫీజ్‌లగురించి చెప్పారు. వాటిని నియంత్రించేందుకై త్వరలోనే పారామెడికల్ కౌన్సిల్ రాబోతోంది. ఈ కౌన్సిల్ ఏర్పాటుచేసుకున్న తరువాత నియంత్రణ రావటానికి అవకాశం ఉన్నది. 1996లో హౌస్ కమిటి చేసిన సిఫారసులలో 10% ప్రైవేటువారు ఇవ్వాలని చెప్పారు. ఈనాడు వారి హాస్పటల్ ఏమిటో, వారి ఎక్విప్‌మెంట్ ఏమిటో, వారి డాక్టర్స్ ఎవరోవంటి ఏ ఇన్ఫర్మేషన్ మనకు తెలియదు. తొలి ప్రయత్నం చేస్తున్నాము. మరికొంత కాలం తరువాత మీరు చెప్పిన విషయం కూడా ఆలోచిద్దాము.

THE ANDHRA PRADESH PRIVATE MEDICAL CARE ESTABLISHMENTS (REGISTRATION & REGULATION) (AMENDMENT) BILL, 2005.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Private Medical Care Establishments (Registration & Regulation) (Amendment) Bill, 2005 be taken into consideration"

(Pause)

Motion was adopted and the Bill was considered.

**CLAUSE 2**

CHAIRMAN: There is no amendment to Clause 2 and it is before the House.

(Pause)

Motion was adopted and the Clause 2 was added to the Bill.

**CLAUSE 3**

CHAIRMAN: There are two non-official amendments notices given by Sri G. Kishan Reddy to Clause 3. The question is:

"Add the following in Clause 3 under Section 5A (1) (iv) after (e): "(f) 5 MLAs recommended by the Hon'ble Speaker of the Legislative Assembly" is before the House".

(Pause)

Motion was adopted and the amendment was lost.

The question is:

"Add the following in Clause 3 under Section 5A(2)(iii) after (e):"(f) All the MLAs of the District and two representatives of the local body one each from Municipality and Panchayat Raj"

(Pause)

Motion was adopted and the amendment was lost.

The question is:

"That the Clause 3 do stand part of the Bill"

(Pause)

Motion was adopted and the Clause 3 was added to the Bill.

**CLAUSES 4 & 5, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE**

The question is:

"That there are no amendments to Clauses 4 & 5, Clause 1, Enacting Formula & Long Title and they do stand part of the Bill"

(Pause)

Motion was adopted and the Clauses 4 & 5 Clause 1, Enacting Formula & Long Title were added to the Bill.

SRI K.ROSAIAH: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Private Medical Care Establishments (Registration & Regulation) (Amendment) Bill, 2005 be passed"

CHAIRMAN:. The question is:

"That the Andhra Pradesh Private Medical Care Establishments (Registration & Regulation) (Amendment) Bill, 2005 be passed"

(Pause)

Motion was adopted and the Bill was passed.

## 2005, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక బాధ్యత, బడ్జెట్ నిర్వహణ (సవరణ) బిల్లు
(ప్రతిపాదించబడినది)

THE ANDHRA PRADESH FISCAL RESPONSBILITY AND BUDGETARY MANAGEMENT (AMENDMENT) BILL, 2005

SRI K.ROSAIAH: Mr. Chairman, Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Fiscal Responsibility and Budgetary Management (Amendment) Bill, 2005"

CHAIRMAN: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Fiscal Responsibility and Budgetary Management (Amendment) Bill, 2005"

(Pause)

Motion was adopted and the Bill was introduced.

## ప్రకటన

CHAIRMAN: The following Bills will be taken-up tomorrow and the amendments to the said bills will be received up to 8.30 a.m. on Tuesday, the 20th December, 2005.

1. The Andhra Pradesh Special Economic Zones Bill, 2005
2. The Andhra Pradesh Fiscal Responsibility and Budgetary Management (Amendment) Bill, 2005.

Now the statement by the Minister for Finance, Legislative Affairs, Medical Health & Family Welfare.

సా.6.20

## వివరణ

### ఆరోగ్య రంగంలో సంస్కరణలపై ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె.రోశయ్యగారి వివరణ

ప్రభుత్వం, రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను గురించి సమీక్షిస్తున్నది. ముఖ్యంగా నిరుపేదలకు, మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్యాన్ని, ఆరోగ్య సంరక్షణను అందించగలిగేందుకు మార్గాలను అన్వేషిస్తున్నది. ఈ సంస్కరణల ప్రక్రియలో భాగంగా, కొన్ని చర్యలను ఇప్పటికే తీసుకోవడమయింది. మరి కొన్ని పరిశీలనలో ఉన్నాయి.

2. వైద్య రంగానికి గత సంవత్సరం కేటాయించిన రూ. 1,658 కోట్లతో పోల్చినట్లయితే, ప్రస్తుతం ఈ రంగానికి కేటాయించిన బడ్జెట్ (రూ.1825 కోట్లు)లో పెరుగుదల ఉన్నప్పటికీ, మరిన్ని ఆర్థిక వనరులు అవసరమయ్యే మౌలిక సదుపాయాల కల్పన, సిబ్బంది విషయంలో బాగా కొరత ఉన్నట్లు ప్రభుత్వం గ్రహించింది. ఆ విధంగా, ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సంస్థలను అభివృద్ధిపరచడానికి నాబార్డు నుండి రూ.100 కోట్ల సహాయాన్ని వినియోగించడమవుతున్నది. భారతీయ వైద్య మండలి నిర్దిష్టపరచిన కనీస ప్రమాణాల స్థాయికి వైద్య కళాశాలలు, బోధనా ఆసుపత్రులను తీసుకు వచ్చేందుకు హడ్కో నుండి రూ.165 కోట్ల రుణాన్ని వినియోగించడమవుతున్నది. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్

డిపార్టుమెంటు (డిఎఫ్ఐడి) నుండి రూ.850 కోట్ల గ్రాంటుతో ఆరోగ్య రంగ సంస్కరణలకు సంబంధించి ఐదు సంవత్సరాల కార్యక్రమాన్ని చేపట్టడమవుతున్నది. ఈ నిధులన్నింటి వల్ల, అన్ని ఆసుపత్రులలో ప్రస్తుతమున్న సౌకర్యాలు మెరుగవుతాయి. ప్రధాన ఆసుపత్రులలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సమకూరుతుంది.

3. రెగ్యులరు ప్రాతిపదికపై వైద్యులు, పారామెడికల్ సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడమవుతున్నది. ఇప్పటి వరకు వైద్యులు లేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 780 మంది వైద్యులను ఏర్పాటు చేయడమయింది. ఈ ఆరోగ్య కేంద్రాలలో 1200 మంది నర్సులు చేరుతున్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలలో వైద్య సేవలందించడానికి వీలుగా, ఈ ప్రాంతాలకు 152 మంది వైద్యులను పోస్టు చేయడమయింది. వీరిలో 130 మంది ఇప్పటికే బాధ్యతలను చేపట్టారు. గతంలో అప్‌గ్రేడు చేయబడి, అవసరమైన సిబ్బందిని సమకూర్చడానికి వీలుపడని సంస్థలతోపాటు అన్ని ఆరోగ్య సంరక్షణా సంస్థలకు వచ్చే సంవత్సరం నాటికి పూర్తిగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది.

4. ఆరోగ్య సంరక్షణలో స్థిరమైన నాణ్యతకు అత్యంత మెరుగైన వైద్య విద్య పునాది అని గుర్తించిన ప్రభుత్వం, మెరుగైన బోధన, విద్యకు మంచి వాతావరణాన్ని కల్పించాలని నిర్ణయించింది. వృత్తిపరంగా ఫ్యాకల్టీ యొక్క పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు మంచి నాణ్యత గల పరికరాలను, సౌకర్యాలను, అవకాశాలను సమకూర్చడమవుతున్నది. పదవీ విరమణ చేసినప్పటికీ అనుభవం గల, ప్రత్యేకత గల ఫ్యాకల్టీ సభ్యులను కళాశాలలోని ఎంపిక చేసిన శాఖలలో తిరిగి ఉంచడమవుతుంది. యు.జి.సి. వేతన స్కేళ్లతో సమానం చేయడానికి బోధనా ఫ్యాకల్టీ వేతన స్కేళ్లను పెంచాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

5. ప్రయివేటు ప్రాక్టీసు విషయంలో ప్రభుత్వం కొంత కాలం నుండి దృష్టి కేంద్రీకరిస్తున్నది. శాసనసభ్యులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వైద్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం వంటి సంస్థలతో జరిపిన విస్తృత స్థాయి సంప్రదింపులు, ప్రయివేటు ప్రాక్టీసుపై ప్రస్తుతమున్న పూర్తి నిషేధం సహేతుకం కాదని, దానిని సమీక్షించాల్సిన అవసరముందని ఏకాభిప్రాయానికి వచ్చేందుకు తోడ్పడ్డాయి. ఈ సౌకర్యాన్ని అనుమతించబడిన వైద్యులు కొంత మంది ఉన్నారు. అయితే, 1987లో పూర్తి నిషేధంపై ప్రభుత్వ విధానం అమలులోకి వచ్చిన తర్వాత పెద్ద సంఖ్యలో వైద్యులు చేరారు. ఈ వ్యత్యాసాన్ని తొలగించడానికిగాను, హాజరీని, ఆసుపత్రి పనివేళలలో ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలుపరచాలని, ఆసుపత్రి డ్యూటీ తర్వాత తమ నివాసాలలో కన్సల్టేషను ప్రాక్టీసు చేసుకోవడానికి వైద్యులను అనుమతించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దాదాపు అన్ని ఇతర పొరుగు రాష్ట్రాలలో ఇదే విధమైన మినహాయింపు ఉంది.

6. ప్రస్తుతం ఒక హేతుబద్ధ సిబ్బంది విధానం ఉండాలని ప్రభుత్వం గుర్తించింది. అనేక సంవత్సరాలుగా, గణనీయమైన అడ్‌హాకిజమ్ ఉంది. ఫలితంగా, బోధనా పదవులలోకి అర్హత లేని సిబ్బంది ప్రవేశించడం, విభిన్న ప్రత్యేకత కావలసిన ఉద్యోగాలలో శిక్షణ పొందిన స్పెషలిస్టులను పోస్టు చేయడం జరిగింది. స్పెషలైజ్డు శిక్షణ, పదవికి కావలసిన అర్హతల మధ్య పొంతన లేదు. అందువల్ల, భారతీయ వైద్య మండలి నిబంధనలకు అనుగుణంగా పోస్టు గ్రాడ్యుయేటు అర్హత ఉన్న వైద్యులను మాత్రమే వైద్య కళాశాలల్లో పోస్టు చేయాలని ఎంబిబిఎస్ అర్హత, ప్రజారోగ్యంపై అవగాహన ఉన్న వైద్యులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేయాలని, గైనకాలజిస్టులు, అనెస్తీటిస్టులు, పీడియాట్రిషన్లు వంటి స్పెషలిస్టులు ఏరియా, జిల్లా ఆసుపత్రులలో పనిచేయాలని నిర్ణయించడమయింది. అంతిమంగా ఒక కేడరు రూపొందుతుంది. ఈ మూడు విధానాల వల్ల, సరైన వ్యక్తిని సరైన పదవిలో నియమించడానికి, మొత్తం వ్యవస్థలో తమ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి వీలు కల్గుతుంది.

7. నైపుణ్యం పెంపొందించుకోవడానికి, ఉన్నత అర్హతలను పొందడానికి ఇప్పటికే ప్రాథమిక ఆరోగ్య సంరక్షణలో పనిచేస్తున్న డాక్టర్లను ప్రోత్సహించడానికి వీలుగా, సర్వీసులో ఉన్న అభ్యర్థులకు రిజర్వు చేసిన పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులలోని సీట్ల శాతాన్ని

పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. క్లినికల్ విభాగంలో 30 శాతం సీట్లను, నాన్-క్లినికల్ విభాగంలో 50 శాతం సీట్లను సర్వీసులో ఉన్న అభ్యర్థులకు కేటాయించడమవుతుంది. ప్రస్తుతం వారికి వరుసగా 15 శాతం, 30 శాతం సీట్లను మాత్రమే సమకూర్చడమవుతున్నది. ఈ చర్య మానవ వనరులను పెంపొదించడానికి, యువకులైన డాక్టర్లు స్వయంగా వృత్తిపరమైన సామర్థ్యాన్ని పెంపొదించుకోవడానికి ప్రేరేపిస్తుంది.

8. మన వ్యవస్థ అర్హత కల్గిన స్పెషలిస్టులను కలిగి ఉండటానికి వీలుగా పోస్టు గ్రాడ్యుయేషను తరువాత ఆదేశిక సర్వీసు ఉండాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. ఆ వివరాలను ఖరారు చేయడమవుతున్నది.

9. ప్రభుత్వం " ప్రజారోగ్యం ", " ఆసుపత్రి నిర్వహణ " లో ప్రత్యేక కోర్సులను ప్రవేశపెడుతున్నది. అందువల్ల సంస్కరణ ప్రక్రియను కొనసాగించడానికి సుశిక్షితులైన వైద్య నిపుణుల కేడరు ఏర్పడుతుంది.

10. ఉన్నత ప్రమాణాలు కల్గిన నర్సులను, నిపుణులైన ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లతో కూడిన సమర్థవంతమైన పారామెడికల్ సిబ్బందిపై ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ సామర్థ్యం చాలా వరకు ఆధారపడి ఉంటుంది. పారామెడికల్ విద్యలో నాణ్యతను పర్యవేక్షించడానికి ప్రభుత్వం, త్వరలోనే పారా మెడికల్ కౌన్సిల్ కొరకు ప్రణాళిక రూపొందించి, ఏర్పాటు చేస్తుంది.

11. ఈ సదుపాయాలపై మన జనాభాలో అనేక మంది ఆధారపడుతున్నందున ప్రయివేటు ఆరోగ్య రక్షణను కల్పించే వారితో సన్నిహితంగా పనిచేయడం ప్రస్తుతం చేపట్టవలసిన చర్య అని ప్రభుత్వం విశ్వసిస్తున్నది. కనీస నాణ్యత ప్రమాణాలను కలిగి ఉండేటట్లు చూడడానికి మెరుగైన ప్రణాళికను రూపొదించటానికి ఆరోగ్య సంరక్షణ సదుపాయాల డేటాబేస్‌ను రూపొందించడం అనేవి, 2006, జనవరి నుండి ప్రయివేటు వైద్య సంస్థలన్నింటి కోసం ప్రవేశపెడుతున్న కొత్త రిజిస్ట్రేషను విధానంలోని ప్రధాన ఉద్దేశ్యాలు. ప్రభుత్వం, క్రమంగా నమ్మకమైన వ్యవస్థను రూపొందించే దిశగా పనిచేయాలి. అందువల్ల వినియోగదారుల అభీష్టం మేరకు సరైన వైద్య సహాయాన్ని కోరవచ్చును.

12. ఆసుపత్రులలో పరికరాల నిర్వహణ అనేది సత్వర చర్య చేపట్టడానికి గుర్తించిన అంశంగా ఉన్నది. ఉత్పత్తిదారులు లేదా కంపెనీలు అత్యున్నత పరికరాలను నెలకొల్పినపుడు పేద రోగులపై అయిన ఖర్చులను ప్రభుత్వం చెల్లిస్తూ, భరించగల్గిన వారి నుండి సబబైన మొత్తాన్ని ఛార్జి చేయడానికి కంపెనీని అనుమతిస్తున్న పశ్చిమ బెంగాల్, తమిళనాడు వంటి వివిధ రాష్ట్రాలలో ఉన్న వ్యవస్థను ప్రభుత్వం గమనించింది. ఫలితంగా సాధారణ ప్రజలకు సబబైన ధరలకు, పేద ప్రజలకు ఉచితంగా అధునాతన డయాగ్నొస్టిక్ సదుపాయాలు లభ్యమవుతున్నాయి. ఈ విధానాన్ని సత్వరమే అన్ని ప్రధాన ఆసుపత్రులలోనూ ప్రవేశపెట్టడం జరుగుతుంది.

13. ఆసుపత్రి అభివృద్ధి సంఘాలను లోగడ యూజర్ ఛార్జీలుగా వసూలు చేసిన మొత్తాలకు సమానమైన మొత్తాలలో ఆర్థిక సహాయం అందించడంతోపాటు ఈ క్రింది మూడు సర్వీసుల నిర్వహణలో కూడా పటిష్టపరచాలని ప్రభుత్వం అభిలషిస్తున్నది.

ఎ) పారిశుద్ధ్యం
బి)భద్రత
సి)రోగికి మార్గదర్శకత్వం వహించి, సహకరించడం.

దాతలు, సంరక్షకులు, కార్పొరేటు సంస్థల నుండి వనరులను సేకరించాలని కూడా హెచ్‌డిఎస్‌లను ప్రోత్సహించడువుతుంది.

14. రోగులకు మంచి ఆరోగ్య సేవలను అందించడానికి ఆసుపత్రుల సామర్థ్యాన్ని మెరుగుపరిచే ఉద్దేశ్యంతో, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మెడికల్ షాపులను నెలకొల్పేందుకు/సమర్థవంతంగా నిర్వహించేందుకు కొన్ని సమగ్ర మార్గదర్శక సూత్రాలను తాజాగా జారీ చేయడమయింది. రాత్రింబవళ్లు పనిచేస్తున్న ప్రతి మెడికల్ షాపులో ఇద్దరు/ముగ్గురు ఫార్మసిస్టులను ఏర్పాటు చేయాలని/నియమించాలని, ప్రభుత్వ ఆసుపత్రులు/అటానమస్ ఆసుపత్రులలో ఈ క్రింది విధంగా ఒకటి లేదా రెండు మెడికల్ షాపులను అదనంగా ఏర్పాటు చేయడం ద్వారా ఆసుపత్రులలో మెడికల్ షాపుల సంఖ్యను కూడా పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఎ) 500 కంటే తక్కువ పడకలు గల ఆసుపత్రులు ... ఒక షాపు
బి) 500 నుండి 1000 పడకలు గల ఆసుపత్రులు ... రెండు షాపులు
సి) 1000కి మించిన పడకలు గల ఆసుపత్రులు ... మూడు షాపులు

ఈ షాపుల కేటాయింపు రెండు సంవత్సరాలకు మించని కాలంపాటు పారదర్శకమైన బహిరంగ టెండరు ప్రక్రియపై ఉంటుంది.

15. భారతీయ వైద్య విధానాన్ని బాగా ప్రోత్సహించి, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో పూర్తిగా ఏకీకృతం చేయాల్సిన అవసరం ఉన్నదని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. మామూలు వ్యాధులకు ఈ మందులను పంపిణీ చేయడానికి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు, మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు, ఎ.ఎన్.ఎం.లకు శిక్షణను ఇవ్వడం జరుగుతుంది. స్పెషలిస్టులందరు ఒకే చోట లభ్యంగా ఉండేలా చూడటానికి పి.హెచ్.సి.లలో ఆయుర్వేద, హోమియో, యునాని వైద్యులను కూడా ఏర్పాటు చేయడం జరుగుతంది.

16. హెచ్.ఐ.వి./ఎయిడ్స్ రాష్ట్రంలో ప్రధాన సవాలుగా రూపొందింది. అవగాహన, ప్రవర్తన మార్పు, వైద్య సేవలు అందించడం, మద్దతు సౌకర్యాలు, సంరక్షణను సార్వత్రికం చేయడం, సురక్షిత రక్తం, ఇంజెక్షను పద్ధతులు వంటి వాటిని పెద్ద ఎత్తున చేపట్టడమవుతున్నది. శాసనసభ్యుల ఫోరం ముఖ్యమైన సందేశాలను మరింత సమర్థవంతంగా ప్రచారం చేసే విషయాన్ని వేగవంతం చేయగలదు.

17. ప్రతి తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడవలసిన అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించింది. రాబోయే అయిదు సంవత్సరాలలో సుమారుగా రూ.800 కోట్ల వినియోగంతో కేంద్ర ప్రభుత్వంతో ఆర్థిక సహాయం చేసే ముమ్మర పునరుత్పత్తి, శిశు ఆరోగ్య కార్యక్రమం (ఆర్.సి.హెచ్)ను ప్రారంభించడమయింది. ఈ కార్యక్రమం క్రింద 65000 మంది మహిళా వాలంటీర్లను గుర్తించి, వారికి శిక్షణను ఇవ్వడమవుతున్నది. కష్టతరమైన ప్రసవాలను నిర్వహించడానికి అవసరమైన సౌకర్యాలతో 108 కాంప్రెహెన్సివ్ ఎమర్జెన్సీ అబ్‌స్టెట్రిక్స్, నియోనాటల్ కేటర్ (సిఇఎంఒసి) సెంటర్లను నెలకొల్పడమవుతున్నది. అన్ని ఇతర ఆసుపత్రులకు గైనకాలజిస్టులు, ఎనస్టెటిస్టులు, పెడ్రియాట్రిషియన్లు వంటి అవసరమైన స్పెషలిస్టు సిబ్బందిని ఇవ్వాలని ప్రతిపాదించడమయింది.

సా.6.30

ప్రసూతి, శిశు మరణాలను తగ్గించడానికి, వివాహ వయస్సును పెంచడానికి ముమ్మర కార్యక్రమాన్ని చేపట్టడమవుతు న్నది. ఏకీకృత ప్రసూతి, శిశు ఆరోగ్య విషయంలో 1,30,000 మంది అంగన్‌వాడీ వర్కర్లకు శిక్షణ నివ్వడమవుతున్నది. ఎఎన్ఎం లకు స్టెతోస్కోప్, ఫెటోస్కోప్, వెయింగ్ స్కేల్స్ వంటి అదనపు పరికరాలను ఇవ్వడమవుతున్నది. ఈ కార్యక్రమం క్రింద, రాష్ట్రంలోని

10,000 లకు పైబడిన ఉన్నత పాఠశాలల్లో యవ్వనదశ లోని హెల్త్ కౌన్సిలరును నియమించడమవుతున్నది. అత్యవసర పరిస్థితులలో రోగులను తరలించేందుకు వీలుగా 432 వాహనాలను వినియోగించడమవుతున్నది. సంస్థాగత ప్రసవాలతో ప్రసూతి అనంతర రెగ్యులర్ చెకప్ వల్ల ప్రసూతి మరణాలు గణనీయంగా తగ్గుతాయి. సంస్థాగత ప్రసవాలకే వెళ్లవలసిందిగా పేద, గ్రామీణ మహిళలను ప్రోత్సహించడానికి వీలుగా, ప్రభుత్వం, జననీ సురక్షా యోజన క్రింద కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ. 700/-లతో సుఖీభవ కార్యక్రమం క్రింద ఇస్తున్న రూ. 300/- లను కలుపుతూ ప్రతి మహిళకు మొత్తం రూ. 1000/- లను సమకూరుస్తున్నది.

అవగాహనతోబాటు ముందు జాగ్రత్త చర్యలు, ఆరోగ్య సంరక్షణ పద్ధతులలో చాలా వ్యాధులను నివారించవచ్చును. ప్రసూతి, శిశు మరణాలను నిరోధించవచ్చును. కుటుంబాన్ని పరిమితం చేయవచ్చును. యుక్త వయస్సులోని వారందరికీ మెరుగైన పౌష్టికాహారం, పరిశుభ్రత పై అవగాహన ద్వారా ఇవన్నీ సాధ్యమవుతాయి . వ్యాధులను నిరోధించి, ఆరోగ్య సంరక్షణ పద్ధతులను మెరుగుపరచడం కోసం ప్రజలను చైతన్యపర్చడానికి పాఠశాల, కళాశాల స్థాయిలో సందేశాలు, పరిజ్ఞాన ప్రవర్తనలు, జీవన నైపుణ్యాల ప్యాకేజీలో చేర్చడానికి పెద్ద ఎత్తున కృషి చేయడం ముఖ్యం . ఈ ప్రభావవంతమయిన వ్యూహం ప్రభుత్వ కొత్త ఆరోగ్య సంరక్షణ సంస్కరణల ప్రణాళిలను ధృవపరస్తున్నది. సంస్థాగత వ్యవస్థను రూపొందించడానికి వీలుగా ఒక రాష్ట్ర ఆర్యోగ్య సంస్థను ఏర్పాటు చేసుకోవాలి. ఈ సంస్థలో శాసనసభ్యులు, ప్రొఫెషనల్ ప్రాక్టీషనర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఎన్‌జిఓలు, మేధావుల ప్రమేయం, పాత్ర వుంటుంది. రాష్ట్రంలోని ప్రజలందరికీ వైద్య చికిత్స అందుబాటులోకి తెచ్చేందుకోసం నిర్దిష్ట కాలవ్యవధి చర్యను తీసుకోవడానికి ఈ సంస్థకు అనుబంధ సబ్ కమిటీలు, టాస్క్‌ఫోర్స్‌లు ఉంటాయి. సెలవు .

CHAIRMAN : Now the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e. Tuesday 20th December, 2005.

( The House then adjourned at 6.34 p.m. to meet again at 8.30 a.m. on Tuesday, 20th December, 2005).

**************